
'పేదలందరూ పక్కా ఇళ్లలో ఉండాలన్నదే నా అభిమతం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50

సంపుటి: 17 సంచిక: 338

శుక్రవారం 28-2-2025

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



వానతో ముగిసిన పాక్ ఆట

బంగ్లాదేశ్‌తో చివరి వన్డే రద్దు.. చివరి స్థానం సాధించిన ఆతిథ్య జట్టు - 13లో



బంగారు కొండ దిగొస్తోంది!

ఒక్కరోజే రూ.1,150 డౌన్.. 10 గ్రాముల ధర రూ.88,200 - 13లో



అసౌకర్యానికి గురైతే క్షమించండి

మహా కుంభమేళా విజయవంతమైందని ప్రధాని మోదీ అన్నారు. అసౌకర్యం కలిగితే క్షమించాలని భక్తులను కోరారు.

వివరాలు 6లో ▸



అపరిచితులకు చూపించలేం

ప్రధాని మోదీ బ్యాచిలర్ డిగ్రీని హైకోర్టుకు చూపిస్తామని.. ఆర్టీఐ కింద అపరిచితులకు చూపించలేమని ఢిల్లీ వర్సిటీ తేల్చిచెప్పింది.

వివరాలు 6లో ▸



గాజా నుంచి వైదొలగబోం

గాజా ప్రాంతంలోని వ్యూహాత్మక ప్రదేశాల నుంచి తమ సైన్యం వైదొలిగే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

వివరాలు 6లో ▸



ఈయూపై 25 శాతం సుంకాలు

యూరోపియన్ యూనియన్ దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

వివరాలు 6లో ▸

కూటమి సర్కార్ వికటాట్టహాసం



అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్‌స్టేషన్‌కు పోసానిని తీసుకువచ్చిన పోలీసులు

పదేళ్ల క్రితం నంది అవార్డును తిరస్కరిస్తూ చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు కేసా?

పోసానిని ఉగ్రవాదిలా 9 గంటలపాటు ఎస్పీ విచారిస్తారా?

భావ ప్రకటన హక్కు ఓ వర్గం వారికేనని హుంకరింపు

పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్టే ఇందుకు నిదర్శనం

ప్రశ్నించే వారికి వేధింపులా? రేపటి తేదీ వేసి ఈ రోజే అరెస్టా?

ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఎత్తుకు రావడమేంటి?

15 గంటల పాటు ఎక్కడుంచారో చెప్పకుండా కక్ష సాధింపా?

పోసానిపై నమోదైంది దేశ ద్రోహం కేసా? హత్య కేసా?

విచారించే చోటుకు స్వయంగా జిల్లా ఎస్పీ రావడమేంటి?

న్యాయవాదులు, వైఎస్సార్‌సీపీ నేతలు పోసానితో మాట్లాడకూడదా?

ఆరోగ్యం బాగోలేని వ్యక్తిని 9 గంటలపాటు విచారిస్తారా?

ఇవన్నీ రెడ్‌బుక్ రాజ్యాంగంలోని ఆర్టికల్స్ కావా?

ఇదంతా చూస్తుంటే ఇది ప్రభుత్వ పెద్దల పక్కా కుట్రేనని స్పష్టం

మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచిన పోలీసులు..

అర్ధరాత్రి 2 గంటలైనా కొనసాగుతున్న వాదనలు

2 లో



ధైర్యంగా ఉండండి.. మేమంతా తోడుగా ఉన్నాం

పోసాని సతీమణి కుసుమలతను ఫోన్లో పరామర్శించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2 లో

ఇది రెడ్ బుక్ కుట్రే

- 2015లో నంది అవార్డు తిరస్కరించిన పోసాని
- అవార్డుల కమిటీ కూర్పు నచ్చలేదని వ్యాఖ్య
- సినీ పరిశ్రమలో కులాలు లేవని స్పష్టీకరణ
- 2015లో చేసిన వ్యాఖ్యలపై 2025లో ఫిర్యాదు.. వెంటనే అక్రమ అరెస్టు 11 లో

బూతులు తిడుతూ

నీతులు

వైఎస్ జగన్ సహా ఎవరినీ వదలకుండా పచ్చ పరివారం బండ బూతులు 11 లో

దౌర్జన్యాలు.. దొంగ ఓట్లు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమి పార్టీల నేతల అక్రమాలు

పోలింగ్ బూత్‌లోనే ఓటర్లకు డబ్బుల పంపిణీ

- ఉత్తరాంధ్రలోనూ అదే తీరు.. గుడ్లప్పగించి చోద్యం చూసిన పోలీసులు.. పల్నాడులో పీడీఎఫ్ ఏజెంట్లను తరిమేసిన వైనం
- పెదవేగిలో పీడీఎఫ్ ఏజెంట్‌పై కూటమి నేతల దాడి
- పోలింగ్ కొనసాగుతుండగా బూత్‌ల వద్ద కూటమి నేతల ప్రచారం
- బాపట్ల మున్సిపల్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో యథేచ్ఛగా రిగ్గింగు.. అడ్డుకున్న సీఐటీయూ నేత.. పోలీసుల ఎదుటే పీడీఎఫ్ నేతలపై దాడి
- భట్టిప్రోలులోనూ పీడీఎఫ్ ఏజెంట్‌పై టీడీపీ నేతల దాడి
- పీవీపాలెం, అడవులదీవి, బాపట్ల, రేపల్లె ప్రాంతాల్లో యథేచ్ఛగా దొంగ ఓట్లు.. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో బూత్‌ల వద్ద టీడీపీ ఎమ్మెల్యేల హల్‌చల్
- చివరిలో గుంపులుగా వెళ్లిన దొంగ ఓట్ల బ్యాచ్‌లు..
- ఉత్తరాంధ్ర టీచర్ల నియోజకవర్గంలో 92.40 శాతం..
- ఉభయగోదావరి, కృష్ణా–గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గంలో 60 శాతం దాటిన పోలింగ్

14 లో



పిఠాపురంలో ఓటర్లకు డబ్బులు పంచుతున్న టీడీపీ నేత

మా ఏజెంట్లను బూత్‌ల నుంచి వెళ్లగొట్టారు

14 లో పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు



బెంగాల్ ఓటర్ల జాబితాలో గోల్‌మాల్

- ఎన్నికల్లో నెగ్గడానికి బీజేపీ అడ్డదారులు
- ఎన్నికల సంఘం అండతో నకిలీ ఓటర్లను చేర్పిస్తున్నారు
- సరిదిద్దకపోతే ఈసీ ఆఫీసు వద్ద నిరవధిక దీక్ష చేస్తా
- పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ హెచ్చరిక

- వివరాలు 6లో

నేడు బడ్జెట్..

ఉదయం పది గంటలకు అసెంబ్లీలో 2025-26 వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి కేశవ్




- వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టనున్న మంత్రి అచ్చెన్నాయుడు
- కూటమి సర్కారు రెండో బడ్జెట్ ఇది..
- హామీలు ఎగ్గొట్టడం, మేనిఫెస్టోను మాయం చేయడంలో మాస్టర్ చంద్రబాబు
- బడ్జెట్‌లో అరకొర కేటాయించి మమ అనిపించడం ఆయనకు మామూలే..
- ఈ బడ్జెట్‌లోనూ మరోమారు అలాంటి గారడీకి బాబు సిద్ధం
- వలంటీర్లను కొనసాగిస్తామని, రూ.10వేలు ఇస్తామని హామీ ఇచ్చి అసలు వ్యవస్థనే మాయం చేసిన బాబు

11 లో



తాగునీటికే తొలి ప్రాధాన్యం



- కృష్ణా జలాల్లో మిగిలిన నీరు సాగులో ఉన్న పంటలకు.. ఉమ్మడి ప్రాజెక్టుల్లో నీటి వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్ష
- 15 రోజులకోసారి ఈఎన్‌సీలు, నెలకోసారి ఉన్నతాధికారుల భేటీ
- కృష్ణా బోర్డు చైర్మన్ అతుల్ జైన్ దిశానిర్దేశం
- సాగర్ కుడి కాలువ నుంచి 8 వేల క్యూసెక్కుల వాడకానికి ఈఎన్‌సీల నిర్ణయం
- ఎడమ కాలువ నుంచి 7 వేల క్యూసెక్కులు వాడుకోవాలని నిర్ణయం

14లో



..సంపద సృష్టిస్తున్నారు..!

సిద్ధవటం.. అప్పట్లో ప్రఖ్యాత శైవక్షేత్రం

పురావస్తు శాఖ పరిశీలనలో వెలుగులోకి ఆశ్చర్యకరమైన విషయాలు

- లంకమల అభయారణ్యంలో ఉత్తర భారత లిపిలో తొలి శాసన ఫలకాలు.. బండరాయిపై 4-16 శతాబ్దాల మధ్య సందర్శించిన యాత్రికుల పేర్లు
- ఉత్తరాది సిద్ధమాతృక లిపిలో కళాత్మకంగా లిఖించిన వైనం.. లేఖనంలో కుషానుల కాలం నాటి కళాత్మకత
- తొలి విడతలో 12 శాసనాల కాపీలు తీసిన పురావస్తు బృందం

2 లో



లంకమల అభయారణ్యంలో బండరాయిపై చెక్కి ఉన్న యె.ధర్మజ అనే పేరు





టీడీఎస్‌పై 'ఐటీ' నిఘా

మూలం వద్ద (టీడీఎస్ / టీసీఎస్) పన్ను మొత్తం సేకరణ జరిగినా.. దాన్ని తిరిగి ఐటీ శాఖకు చెల్లించని వ్యక్తులు, వ్యాపారస్తులపై ఆదాయపు పన్ను శాఖ దృష్టి సారించింది. 2022–23, 2023–24లలో పన్ను మినహాయింపు పొందినవారిలో సుమారు 40,000 మందిపై ఐటీ శాఖ నిఘా వేసింది. గత 5 ఏళ్లలో నికర పన్నులో టీడీఎస్ శాతం తగ్గుతూ వస్తోంది. 2023–24లో ఏకంగా మూడో వంతుకు పడిపోయింది.

సంవత్సరం	టీడీఎస్	నికర పన్ను (లక్షల కోట్లలో)
2019-20	4.80	10.51
2020-21	4.70	9.47
2021-22	6.34	14.12
2022-23	8.18	16.64
2023-24	6.52	19.60

క్లుప్తంగా...

చంద్రబాబుది నియంత పాలన

- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి వేణు ఫైర్



రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్రంలో ప్రభుత్వ అరాచకం కట్టలు తెంచుకుంటోందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. సీఎం చంద్రబాబు కక్షలతో రాజకీయ ప్రత్యర్థులను, కళాకారులను, విశ్లేషకులను అరెస్టు చేస్తూ నియంత పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని దుయ్యబట్టారు. వేణుగోపాలకృష్ణ గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రముఖ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్టుతో చంద్రబాబు కక్షపూరిత రాజకీయాలు పతాక స్థాయికి చేరాయన్నారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు కొన్ని నెలల క్రితమే పోసాని ప్రకటించారని తెలిపారు. గొంతు ఆపరేషన్ చేయించుకున్నారని, అనారోగ్యంతో ఉన్నారని, అయినా చంద్రబాబు సర్కారు క్రూరంగా అరెస్టు చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

రాష్ట్ర ప్రభుత్వానిది రౌడీయిజం

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్



ఒంగోలు టౌన్: ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం రౌడీయిజానికి పాల్పడుతోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతులను అణచివేస్తోందని, అందులో భాగమే ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణ మురళి అరెస్టు అని చెప్పారు. జూపూడి గురువారం ఇక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోసాని దొంగో, నేరస్తుడో కాదని, ఒక రచయితగా, సినిమా దర్శకుడిగా, నటుడిగా ప్రజలకు అండగా నిలబడి మాట్లాడారని, ఆయన అరెస్టు అక్రమమేనని చెప్పారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాపై వ్యక్తిగత దూషణలు చేసిన చంద్రబాబు సంగతేమిటని ప్రశ్నించారు. చంద్రబాబు ఎంతటి వారినైనా విమర్శిస్తారుగానీ.. ఆయన మీద విమర్శలు చేస్తే అరెస్టులు చేయిస్తారా అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాలు, అణచివేతలకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ పోరాటాలు చేస్తుందని జూపూడి తెలిపారు.

ఆత్మకూరులో అతిసారం.. ఇద్దరి మృతి

మరొకరి పరిస్థితి విషమం



రహంతుల్లా (ఫైల్)

ఆత్మకూరు రూరల్ : నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో అతిసారం ప్రబలి ఇద్దరిని బలి తీసుకుంది. పట్టణంలో పేదలు ఎక్కువగా ఉండే నీటి తొట్ల వీధిలో కలుషిత నీరు తాగడంతో వాంతులు, విరోచనాలై కాలనీకి చెందిన ఏడుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో వారిని కర్నూలు ఆస్పత్రికి తరలించారు. వీరిలో రహంతుల్లా (45), బసిరూన్(56)లు ప్రాణాలు విడిచారు. రహంతుల్లా ఓ టింబర్ డిపోలో కట్టర్‌గా పని చేస్తుండగా, బసిరూన్ వ్యవసాయ కూలీ. ఇద్దరి మృతదేహాలను రాత్రి ఆత్మకూరు పట్టణానికి చేర్చారు. నూర్‌అహ్మద్ అనే మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా నలుగురూ కర్నూలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాలనీలో చిన్న నీటి తొట్లు శుభ్రం చేయకపోవడంతో నీరు కలుషితమైనట్లు కాలనీ వాసులు చెబుతున్నారు.

సిద్ధవటం.. అప్పట్లో ప్రఖ్యాత శైవక్షేత్రం



దేవనాగరి లిపిలో కళాత్మకంగా రాయిపై చెక్కబడిన శ్రీ విశిష్ఠ కంకణధారి పేరు

పురావస్తు శాఖ పరిశీలనలో వెలుగులోకి ఆశ్చర్యకరమైన విషయాలు ■ లంకమల అభయారణ్యంలో ఉత్తర భారత తొలి శాసన ఫలకాలు



లంకమల అభయారణ్యం గోపాలస్వామి కొండపై లేబుల్ శాసనాల కాపీ తీస్తున్న పురావస్తు శాఖ బృందం

వెలుగులోకి ఆశ్చర్యకర విషయాలు

పురావస్తు శాఖ బృందం పరిశీలనలో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ప్రాంతం ఒకప్పుడు పవిత్ర శైవక్షేత్రంగా, దేశవ్యాప్తంగా ఖ్యాతి గడించిన ప్రాంతంగా బృంద సభ్యులు గుర్తించారు. ఉత్తర భారతదేశానికి మాత్రమే పరిమితమైన దేవనాగరి లిపిని బండరాయిపై కళాత్మకంగా చెక్కిన తీరును బట్టి ఇది దక్షిణ భారతదేశంలో వెలుగు చూసిన తొలి లేబుల్ శాసనంగా బృందం తేల్చింది. ఇక్కడి ఆధారాలు ఆశ్చర్యకరమైన, లంకమల ప్రాంత గొప్పతనాన్ని చెబుతున్నాయి. లంకమలలోని గోపాలస్వామి కోన, నిత్యపూజల కోన ప్రాంతాలు ఇప్పటికీ ప్రసిద్ధి చెందినవే.

గోపాలస్వామికొండపై ఆలయానికి పశ్చిమాన ఎత్తైన కొండపై రెండు బండరాళ్లు ఉన్నాయి. వాటిలో శ్రీ విశిష్ఠ కంకణధారి, యె ధర్మజ, చంద్రహాస తదితర పేర్లు కలిగిన లేబుల్ శాసనాలు ఉన్నాయి. ఇవి దేవనాగరి లిపికి చెందినవి కాగా.. క్రీ.శ. 4–16 శతాబ్దాల మధ్య ఇక్కడికి వచ్చిన యాత్రికుల పేర్లను బండపై చెక్కినట్టు లభ్యమైన లిపి ఆధారంగా నిర్ధారించారు. ఈ పేర్లు ఉత్తర భారతం నుంచి లంకమల ఆలయాల దర్శనం కోసం వచ్చిన యాత్రికులవై ఉంటాయని భావిస్తున్నారు. ఇందులో 4వ శతాబ్దానికి చెందిన బ్రాహ్మిలిపి పరిణామ క్రమాన్ని గుర్తించడం విశేషం.

తొలి శాసనం ఇదే

ఉత్తర భారతానికి చెందిన యాత్రికులు లంకమలకు వచ్చినట్టు వెల్లడిస్తున్న తొలి చారిత్రక ఆధారం ఈ శాసనాలే అని పురావస్తు బృందం నిర్ధారించింది. దక్షిణ భారతంలో ఏకైక ఉత్తర భారత యాత్రికుల పేర్లు సిద్ధమాతృకలో రాసి ఉన్న ఇవి ఏకైక శాసన ఆధారమని పేర్కొంటున్నారు. ఈ శాసన అధ్యయనం దక్షిణ భారత చరిత్రలో మొదటిసారి కాబోతోందని వెల్లడించారు. శాసనాల అధ్యయనం నిపుణుడు యేసుబాబు మాట్లాడుతూ వీటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తే మరిన్ని ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

బి.కొత్తకోట: వైఎస్సార్ జిల్లా సిద్ధవటం అటవీ రేంజిలోని లంకమల అభయారణ్యం ఒకప్పుడు దేశంలోనే అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రాలతో వర్ధిల్లిందని భారత పురావస్తు శాఖ గుర్తించింది. బెంగళూరు, చెన్నై పురావస్తు కేంద్రాల నుంచి వచ్చిన పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ కె.మునిరత్నంరెడ్డి, వివిధ విభాగాల్లో నిష్ణాతులైన యేసుబాబు, మేకా వి.రాఘవేంద్రవర్మ, సిద్ధవటం అటవీ రేంజి ఆఫీసర్ బి.కళావతితో కూడిన బృందం లంకమల అభయారణ్యం పరిధిలోని శాసనాలను అధ్యయనం చేసేందుకు గురువారం పర్యటించింది. బృందం ఇక్కడ పరిశీలన జరిపి లేబుల్ శాసనాల (బండరాయిపై చెక్కబడిన పేర్లు)ను సేకరించింది. అట్లూరు మండల పరిధిలోకి వచ్చే సుమారు 3,200 అడుగుల ఎత్తులోని లంకమలలోని గోపాలస్వామి కొండ, పరిసరాల్లో రెండు బండలపై సిద్ధమాతృక, శంఖులిపి, దేవనాగరి లిపిలలో ఉత్తర భారతీయ యాత్రికుల పేర్లు చెక్కబడ్డాయి. వీటిని ప్రత్యేక యాత్రికులకు చెందిన శాసనాలుగా నిర్ధారించారు. వీటిపై చెక్కబడిన 12 లేబుల్ శాసనాలను పరిశీలించిన బృందం వాటి కాపీలను తీసుకుంది.

కుషానుల కాలం నాటి కళాత్మకత

లేబుల్ శాసనాల్లో పేర్లు చెక్కిన తీరు పురావస్తు శాఖ అధికారులను ఆశ్చర్యానికి గురి చేసింది. అత్యంత కళాత్మకంగా చెక్కబడిన ఈ పేర్లను పరిశీలించాక 6వ శతాబ్దంలో అప్పటి కుషాను రాజుల కాలం నాటి కళాత్మకత కనిపిస్తోందని అధికారులు వెల్లడించారు. కుషానుల కాలం నాటి బొటనవేలి మొన శైలిలో తలకట్టును ఉపయోగించి పేర్లను చెక్కినట్టు గుర్తించారు. ఇది 5–6 శతాబ్దాల నాటి ఉత్తర భారత సిద్ధమాతృక లిపి అని నిర్ధారించారు. క్రీస్తు పూర్వం 3వ శతాబ్దం నుంచి క్రీ.శ. 4–5 శతాబ్దాల వరకు బ్రాహ్మి లిపిని వాడినట్టు కూడా ఆధారాలు ఉన్నాయి. కశ్మీర్, పంజాబ్‌లో శారద లిపి, ఒడిశాలో గౌడ, బెంగాల్‌లో ప్రోటోబెంగాలి లిపిగా ఉండేవి. తర్వాత ఉత్తర భారతంలో 8–9 శతాబ్దాల్లో మనుగడలో ఉన్న సిద్ధ మాతృక లిపి దేవనాగరిలిపిగా పరిణామం చెందినట్టు భావిస్తున్నారు. లంకమలలో వెలుగుచూసిన లేబుల్ శాసనాల్లో ఈ విషయాలు స్పష్టమయ్యాయి.

నేడు గుహలు, శాసనాల పరిశీలన

సిద్ధవటం అటవీ రేంజి పరిధిలోని లంకమల అభయారణ్యంలో వెలుగు చూసిన ప్రాచీన కాలపు శాసనాలపై భారతీయ పురావస్తు శాఖ పరిశోధన, అధ్యయన బృందం శుక్రవారం సిద్ధవటం మండలంలోని నిత్యపూజలకోన కొండపై శాసనాలు, గుహలు, రాతి విగ్రహాలను పరిశీలించనుంది. ఈ బృందం సిద్ధవటం నుంచి పంచలింగాలకోనకు చేరుకుని అక్కడి నుంచి సుమారు 4 కిలోమీటర్లు కాలినడకన నిత్యపూజల కోనకు చేరుకుంటుంది. అక్కడ ప్రాచీన మానవులు నడయాడిన జాడలు, వెలుగులోకి వచ్చిన ఆధారాలను పురావస్తుశాఖ అధికారులు కాపీ చేసుకోనున్నారు. అనంతరం చరిత్రను పరిశోధించి అధ్యయనం చేస్తారు.

లంకమల అభయారణ్యంలో శాసనాల కాపీలను తీసుకుంటున్న పురావస్తు శాఖ బృందం వీడియో కోసం స్కాన్ చేయండి

కూటమి సర్కార్ వికటాట్టహాసం

రాజ్యాంగ విలువలకు తూట్లు పొడిచిన చంద్రబాబు ప్రభుత్వం

పోసాని కృష్ణ మురళి అక్రమ అరెస్టే ఇందుకు నిదర్శనం

పదేళ్ల క్రితం నంది అవార్డును తిరస్కరిస్తూ చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు కేసా?

అర్ధ రాత్రి 2 గంటలైనా కొనసాగుతున్న వాదనలు

- రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలకు కూటమి సర్కారు పాతరేసింది. భావ ప్రకటన హక్కు ఓ వర్గం వారికేనని హూంకరిస్తోంది. రాజకీయాలు అన్న తర్వాత విమర్శలు, ప్రతి విమర్శలు.. కామెంట్లు సహజం అన్న స్ఫూర్తిని మంటగలిపింది. ప్రశ్నించే వారిని వేధించడమే లక్ష్యంగా పెట్టుకుంది. పోలీసులను అడ్డు పెట్టుకుని రాక్షస పాలన సాగిస్తోంది. చట్టం, కోర్టులు అంటే ఏమాత్రం గౌరవం లేనట్లు లెక్కలేనితనంతో బరితెగించింది. పదేళ్ల కిందట నంది అవార్డు తిరస్కరిస్తూ వ్యాఖ్యలు చేస్తే.. దానిపై సంబంధం లేని వారెవరో ఇప్పుడు ఫిర్యాదు చేస్తే.. మరెక్కడో కేసు.. పొరుగు రాష్ట్రంలో అరెస్టు.. స్వయంగా జిల్లా ఎస్పీ పర్యవేక్షణ.. సినీ నటుడు పోసాని కృష్ణ మురళిది అక్రమ అరెస్టు అని చెప్పేందుకు ఇంత కంటే నిదర్శనం అవసరమా?
- పక్కా కుట్రతోనే చంద్రబాబు ప్రభుత్వం పోసానిని వేధిస్తోందని స్పష్టమవుతోంది. అతనో అంతర్జాతీయ టెర్రరిస్ట్ అన్నట్లు పోలీసులు వ్యవహరించిన తీరు నివ్వెర పరుస్తోంది. రేపటి తేదీ వేసి ఈ రోజే (27వ తేదీ వేసి.. 26నే) అరెస్ట్ చేయడం.. అదీ వేరే రాష్ట్రంలో ఆ రాష్ట్ర పోలీసుల ప్రమేయం లేకుండా బలవంతంగా ఇంట్లోకి చొరబడి భయభ్రాంతులకు గురి చేయడం.. ముందస్తు నోటీసు ఇవ్వకుండా అక్కడి నుంచి ఎత్తుకు రావడం.. 15 గంటల పాటు ఎక్కడుంచారో చెప్పక పోవడం.. తుదకు ఓబులవారిపల్లె పోలీస్‌స్టేషన్‌లో విచారిస్తున్నప్పుడు ఏకంగా జిల్లా ఎస్పీ రావడం.. ఉన్నతాధికారులు గంట గంటకూ ఆరా తీయడం.. ఇవన్నీ చూస్తుంటే ఓ వ్యూహం ప్రకారం ప్రభుత్వ పెద్దలే వెనకుండి నడిపించారని తేటతెల్లమవుతోంది.
- పోసానిపై ఇచ్చిన ఫిర్యాదు దేశ ద్రోహానికి సంబంధించింది కాదు.. స్మగ్లింగ్‌కు సంబంధించిందీ కాదు.. హత్యా నేరం అంతకంటే కాదు.. ఆయన వయసు 66 ఏళ్లు.. పైగా గుండె సమస్యతో బాధ పడుతున్నారు.. ఇలాంటి వ్యక్తిని ఇంతగా వేధించాల్సిన అవసరం ఏముంది? ఒక మామూలు కేసు ఇది.. ఇలాంటి కేసులో ఇంత హంగామా, భయభ్రాంతులకు గురి చేయడం అవసరమా? రాత్రిళ్లు అరెస్టు చేయడం ఏమిటి? విచారణ జరుగుతున్న చోటుకు ఎస్పీ విద్యాసాగర్ నాయుడు రావడం ఎంత వరకు అవసరం? న్యాయవాదులను, వైఎస్సార్‌సీపీ నేతలను పోసానితో మాట్లాడటానికి ఎందుకు అంగీకరించ లేదు? ఇదంతా కుట్ర కాదా? ఇవన్నీ రెడ్‌బుక్ రాజ్యాంగంలోని ఆర్టికల్స్ కావా? దీనిని బరితెగింపు అనాలా.. కండ కావరం అనాలా.. అధికార మదం అనాలా.. లేక ఇంకేమనాలి?



ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌కు పోసాని కృష్ణమురళిని తీసుకొస్తున్న పోలీసులు

సాక్షి, అమరావతి/ఓబులవారిపల్లె/రైల్వేకోడూరు అర్బన్/ సాక్షి, రాయచోటి: రెడ్‌బుక్ రాజ్యాంగమే పరమావధిగా రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం బరితెగించింది. సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై కక్ష సాధించడం కోసం నిబంధనలకు తిలోదకాలు వదిలింది. తమను అడిగే వారే లేరని, ఎవరైనా ప్రశ్నిస్తే అంతు చూసేదాకా వదలమన్నట్లు వ్యవహరిస్తోంది. పోలీసులను అడ్డం పెట్టుకుని కక్ష సాధింపుకు పాల్పడుతోంది. ఎప్పుడో పదేళ్ల కిందట నంది అవార్డును తిరస్కరిస్తూ చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడెవరో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయడమే ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలో బుధవారం రాత్రి 8.45 గంటలకు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఆయన నివాసంలోకి అన్నమయ్య జిల్లా సంబేపల్లె ఎస్‌ఐ భక్తవత్సలం ఆధ్వర్యంలోని పోలీసు బృందం అక్రమంగా చొచ్చుకెళ్లి, అదుపులోకి తీసుకున్నది మొదలు.. గురువారం మధ్యాహ్నం సుమారు 12 గంటల వరకు ఎక్కడెక్కడో తిప్పుతూ భయభ్రాంతులకు గురి చేసింది. 15 గంటల తర్వాత ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చింది. అప్పటి వరకు ఆయన్ను ఎక్కడ ఉంచారో, ఎవరి వద్దకు తీసుకెళ్లారో బయటకు పొక్కకుండా సస్పెన్స్ కొనసాగించింది. జనసేన పార్టీ నేత జోగినేని మణి చేసిన ఫిర్యాదుపై ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లో పోసానిపై క్రైం నంబరు 65/2025, అండర్ 196, 353(2), 111 ఆర్/డబ్ల్యూ 3(5) ఆఫ్ ది బీఎన్‌ఎస్ యాక్టు–2023 కింద కేసు నమోదైతే సంబేపల్లె ఎస్‌ఐ భక్తవత్సలం ఆధ్వర్యంలో బృందాన్ని పంపడం సందేహాలకు తావిస్తోంది. మహా శివరాత్రి పండుగ రోజు అని కూడా చూడకుండా పైశాచికంగా వ్యవహరించారు. ఎన్నికల అనంతరం రాజకీయాలకు స్వస్తి చెప్పి, ఏ పార్టీతో సంబంధం లేకుండా కొనసాగుతున్నానని చెప్పినప్పటికీ వినకుండా, అదే రోజు రాత్రికి రాత్రే జిల్లాకు తీసుకు వచ్చిన తీరుపై సర్వత్రా ఆగ్రహం వెల్లువెత్తుతోంది. పైగా నోటీసులో 27వ తేదీ వేసి, 26వ తేదీన అదుపులోకి తీసుకోవడం పట్ల న్యాయవాద వర్గాలు విస్తుపోతున్నాయి.

ఒత్తిడికి గురిచేయొద్దన్న వైద్యులు

పోసానిని అన్నమయ్య జిల్లా పోలీసులు ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌కు తీసుకు వచ్చిన అనంతరం తొలుత వైద్య పరీక్షలు నిర్వహించారు. గతంలో గుండె సంబంధిత సమస్యలు ఉన్న నేపథ్యంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యుడు గురు మహేష్.. బీపీ, షుగర్, పల్స్ పరిశీలించారు. అన్నీ సాధారణంగానే ఉన్నాయని, తీవ్రమైన అనారోగ్య సమస్యలు లేవని తెలిపారు. అయితే గుండె సమస్య కారణంగా సాఫ్ట్‌గా విచారించడం మంచిదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైతే పోసాని కృష్ణమురళి ఆరోగ్యం నార్మల్‌గానే ఉందని వైద్యులు తెలియజేశారు. కాగా, పోసానిని కలవడానికి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి, మాజీ అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సుదర్శన్‌రెడ్డి, పార్టీ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ నాగిరెడ్డి తదితరులను పోలీసులు అనుమతించ లేదు. తాము పోసానికి వ్యక్తిగత న్యాయవాదులమని, పోసాని వద్ద కాకుండా పక్క గదిలో ఉంటామని చెప్పినా పోలీసులు ఒప్పుకోలేదు. ఈ సందర్భంగా లీగల్ సెల్ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగినా వినిపించుకోలేదు. రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఇతర నేతలను సైతం పోలీసులు అడ్డుకున్నారు.

హైకోర్టు ఆదేశాల ధిక్కారం

'కేసులో నిందితుడిని న్యాయవాది కలిసి మాట్లాడవచ్చు. లేదంటే పక్క గదిలో కూర్చోవచ్చు' అన్న హైకోర్టు ఆదేశాలను పోలీసులు ధిక్కరించారు. పోసాని కృష్ణ మురళి ఏం చేశారని అతడిపై ఈ సెక్షన్లతో కేసు నమోదు చేశారు? అసలు ఫిర్యాదు ఎవరు చేశారన్నది చెప్పాలి కదా.. ఎవరి ఆదేశాలతో ఇలా చేస్తున్నారు?' అని వైఎస్సార్‌సీపీ లీగల్ అడ్వయిజర్ నాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కూటమి ప్రభుత్వం 9 నెలల పాలనలో సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయలేదు. దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే డైవర్షన్ రాజకీయాలు చేస్తోంది.' అని కొరముట్ల శ్రీనివాసులు మండిపడ్డారు.

ధైర్యంగా ఉండండి.. మేమంతా తోడుగా ఉన్నాం

పోసాని సతీమణి కుసుమలతను ఫోన్లో పరామర్శించిన వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: సినీ నటుడు పోసాని కృష్ణ మురళి అరెస్ట్‌ను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఖండించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని పోసాని భార్య పోసాని కుసుమలతతో గురువారం ఫోన్లో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పాలన నిరంకుశంగా సాగుతోందని, ఈ అరెస్ట్ విషయంలో పోసాని కృష్ణ మురళికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జరుగుతున్న వ్యవహారాలను ప్రజలు, దేవుడు చూస్తున్నారని, తామంతా తోడుగా ఉంటామని ధైర్యం చెప్పారు. కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలన్నారు. పార్టీ తరుపున న్యాయ పరంగా సహాయం అందిస్తామని, ఇప్పటికే పార్టీకి సంబంధించిన సీనియర్ న్యాయవాదులకు ఈ వ్యవహారాన్ని అప్పగించామని తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌కు జిల్లా ఎస్పీ



ఓబులవారిపల్లె స్టేషన్‌కు వచ్చిన ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌కు పోసాని కృష్ణ మురళిని తీసుకొచ్చిన అనంతరం జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు అక్కడికి చేరుకున్నారు. ఆయన నేరుగా పోలీస్ స్టేషన్ లోపలికి వెళ్లి కేసు పూర్వాపరాలను పరిశీలించడంతోపాటు పోసానిని కూడా విచారించినట్లు సమాచారం. ప్రభుత్వ న్యాయవాదులను స్టేషన్‌కు పిలిపించి మంతనాలు సాగించారు. ఈ కేసులో ఎలా వ్యవహరించాలన్న దానిపై ఇటు పోలీసులకు, అటు న్యాయవాద వర్గాలకు మార్గ నిర్దేశం చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్‌స్టేషన్ నుంచి సమీపంలోని ప్రధాన రహదారి వరకు అటు, ఇటుగా పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి ఎవరినీ అనుమతించలేదు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు పోలీసు స్టేషన్ సమీపంలో ఆందోళనకు దిగాయి. వయోభారం, ఆరోగ్యం బాగోలేని వ్యక్తిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఇబ్బందులు పెట్టడం సరికాదని నేతలు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం కావాలనే కక్ష సాధింపుగా కేసులు నమోదు చేసిందని ధ్వజమెత్తారు.



ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్ వద్ద బందోబస్తు

అర్ధరాత్రి 2.. కొనసాగుతున్న వాదనలు

పోసాని కృష్ణ మురళిని ఓబులవారిపల్లె పోలీసుస్టేషన్‌లో విచారణ పేరుతో గురువారం మధ్యాహ్నం 12 నుంచి రాత్రి 9.10 గంటలకు వరకు వేధింపులకు గురి చేశారు. ఆయనకు కొంత మేర అనారోగ్య సమస్యలున్నా అన్ని గంటలపాటు పోలీస్ స్టేషన్‌లోనే ఉంచారు. పోలీసుస్టేషన్ ద్వారం వద్దకు వాహనాన్ని తీసుకెళ్లి పోసానిని ఎక్కించుకుని రైల్వేకోడూరులోని మెజిస్ట్రేట్ వద్దకు తీసుకెళ్లారు. పోసాని తన వెంట తెచ్చుకున్న బ్యాగుతో వాహనంలో ఎక్కి కూర్చున్నారు. పోసాని కొంత మేర నిస్సత్తువతో కనిపించారు. రాత్రంతా వాహనంలో జర్నీ చేయడం, నిద్రలేమితోపాటు అనారోగ్య సమస్యలు, మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు విచారణ పేరుతో కూర్చోబెట్టడంతో నీరసించిపోయారు. కాగా అర్ధరాత్రి 2 గంటలైనప్పటికీ వాదనలు కొనసాగుతూనే ఉన్నాయి.

త్రిబుల్ వన్ సెక్షన్ల దుర్వినియోగం



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి ప్రజలు అధికారం ఇచ్చింది హామీలు నెరవేర్చడానికని, అయితే వాటిని గాలికి వదిలేసి ఇష్టంలేని వ్యక్తులపై త్రిబుల్ వన్ (111) సెక్షన్‌లతో కేసులను నమోదు చేస్తోంది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది. ప్రతిపక్ష నాయకులపై మూడేళ్ల క్రితం నమోదైన కేసులను తిరగదోడి వేధిస్తోంది. అధికారం మారాక అధికార బలంతో కేసులు పెడుతున్నారా.. అని సుప్రీంకోర్టు తప్పు పట్టినప్పటికీ, 111 సెక్షన్‌ను దుర్వినియోగం చేస్తోంది. వైఎస్సార్‌సీపీ నాయకులపై వ్యవస్థీకృత నేరాలకు సంబంధించిన కేసులను పెడుతోంది. వైఎస్సార్‌సీపీ నాయకులు, వారి కుటుంబ సభ్యులు, మహిళలపై పెట్టిన పోస్టులకు సంబంధించి ప్రతి జిల్లాలో ఫిర్యాదులు చేసినా, కూటమి ప్రభుత్వం బుట్టదాఖలు చేయలేదా? పోసాని కృష్ణ మురళి పోస్టులకు సంబంధించి కోర్టులు చూసుకుంటాయి. 111 సెక్షన్ దుర్వినియోగం అవుతోందన్న పిటిషన్లు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం ఇలా చేయడం చట్ట వ్యతిరేకం. మా అధినేత వైఎస్ జగన్ ఆదేశాల మేరకు పార్టీలకు అతీతంగా వచ్చాం.

– పొన్నవోలు సుధాకర్ రెడ్డి, మాజీ అసిస్టెంట్ అడ్వొకేట్ జనరల్

బెడ్ ఎక్కిస్తున్న ప్రాసెస్డ్ ఫుడ్

దేశంలో మధుమేహం, ఊబకాయం, గుండె సమస్యలు



సాక్షి, అమరావతి: దేశంలో సంప్రదాయ ఆహారపు అలవాట్లు పాశ్చాత్య జీవనశైలి వైపు మారుతున్నాయి. ప్రాసెస్డ్ ఫుడ్, చక్కెర పానీయాల వినియోగం సర్వసాధారణమైంది. పండ్లు, కూరగాయలు తినడం తగ్గుతోంది. ఫలితంగా ఆహారంలో పోషకాల తగ్గి.. అధిక కేలరీలకు దారి తీస్తోంది. దీంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా 20–40 ఏళ్ల వయస్కుల్లో ప్రాసెస్డ్ ఫుడ్ ఆరోగ్యాన్ని దిగజారుస్తున్నట్టు చెబుతున్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల ప్రజలు ప్రాసెస్డ్ ఫుడ్ వైపు మొగ్గు చూపడం ఆందోళన కలిగిస్తోంది.

పెరిగిన ఖర్చు

చక్కెర పానీయాలు, ప్రాసెస్ చేసిన ఆహారాలపై పెరిగిన ఖర్చు మధుమేహం, ఊబకాయం, హృదయ సంబంధ సమస్యలు వంటి నాన్–కమ్యూనికబుల్ వ్యాధుల పెరుగుదలతో ముడిపడి ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజా గృహ వ్యయ సర్వేలో గ్రామీణ భారతంలోని నెలవారీ ఖర్చులో 47 శాతం ఆహారం కోసం వెచ్చిస్తున్నారు. ఇందులో ఏకంగా 10 శాతం మొత్తాన్ని ప్రాసెస్ చేసిన ఆహారానికి కేటాయించడం గమనార్హం. ఇది పండ్లు (3.85 శాతం), కూరగాయలు (6.03 శాతం), తృణధాన్యాలు (4.99 శాతం), గుడ్లు, చేపలు, మాంసంపై (4.92 శాతం) కంటే అధికంగా ఉంటోంది. పట్టణ ప్రాంతాల్లోనూ ఇదే ధోరణి కనిపిస్తోంది. నెలవారీ ఖర్చులో 39 శాతం ఆహారం కోసం వెచ్చిస్తే ఇందులో పానీయాలు, ప్రాసెస్డ్ ఫుడ్‌పై 11 శాతం వరకు ఖర్చు చేస్తున్నారు. ఇది పండ్లు (3.87 శాతం), కూరగాయలు (4.12 శాతం), తృణధాన్యాలు (3.76 శాతం), గుడ్లు, చేపలు, మాంసం (3.56 శాతం) ఖర్చును అధిగమించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆహారంపై సగటు నెలవారీ తలసరి వ్యయం 2022–23లో 46.38 శాతం నుంచి 2023–24లో 47.04 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో 39.17 శాతం నుంచి 39.68 శాతానికి వృద్ధి చెందింది.

ప్రమాదంలో ప్రజారోగ్యం

గత ఏడాది నాన్–కమ్యూనికబుల్ వ్యాధులు (ఎన్‌సీడీ) రిస్క్ ఫ్యాక్టర్ సహకారంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రచురించిన లాన్సెట్ అధ్యయనం ప్రకారం 2022లో.. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌లోనే అత్యధికంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వారిలో 62 శాతం మందికి ఎటువంటి చికిత్స అందటం లేదని ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా స్థూలకాయంతో బాధపడుతున్న దేశాల్లో భారత్ మూడవ స్థానంలో ఉంది. దాదాపు 8 కోట్ల మంది స్థూలకాయ బాధితులు ఉంటే.. 5–19 సంవత్సరాల వయస్కుల్లో కోటి మంది ఉండటం గమనార్హం. ఈ సమస్యతో ఏటా 60 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

అనారోగ్యాలపై 6 ట్రిలియన్ల ఖర్చు

ఇలా దీర్ఘకాలిక అనారోగ్యాలపై 2030 నాటికి 6 ట్రిలియన్ డాలర్ల వరకు ఖర్చు పెరుగుతుందని అంచనా. దేశంలో అత్యున్నత వైద్య ప్యానల్ అయిన ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) కూడా మొత్తం వ్యాధుల్లో 56.40 శాతం అనారోగ్యకర ఆహారాలతో ముడిపడి ఉన్నాయని పేర్కొంది. మరోవైపు ఒత్తిడి, నిశ్చల జీవనానికి విఘాతం కలిగించే అలవాట్లు కూడా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలోనే ఉప్పు, చక్కెరలను పరిమితంగా తీసుకోవడం, సమతుల్య ఆహారాన్ని పెంచడం, క్రమం తప్పకుండా శారీరక శ్రమ చేయాలని నివేదికలు సిఫారసు చేస్తున్నాయి.

10 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ

ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు కేవలం 10 నిమిషాల్లోనే భోజనాన్ని అందిస్తున్నాయి. ఇదే ఆహార ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇలా డెలివరీ చేసే ఆహార పదార్థాల నాణ్యతపై ఆందోళనలు రేకెత్తుతున్నాయి. వాస్తవానికి ఫుడ్ డెలివరి ప్లాట్‌ఫామ్‌లతో దేశంలో ప్రాసెస్డ్ ఫుడ్, పానీయాల వినియోగం పెరిగింది. అంతర్జాతీయ ఫాస్ట్ ఫుడ్ చైన్లు పాశ్చాత్య ఆహార ధోరణులను భారతీయ గృహాలకు పరిచయం చేశాయి. ఇక్కడే ఫుడ్ డెలివరీ మార్కెట్ 2030 నాటికి రూ.2.12 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. పైగా దేశంలో ఆదాయం పెరగడంతో పాటు ఖర్చు కూడా పెరుగుతుంది. ఫిచ్ సొల్యూషన్స్ నివేదిక ప్రకారం భారతదేశ గృహ వ్యయం 2027 నాటికి 3 ట్రిలియన్ల డాలర్లను దాటనుంది. అప్పటికి.. దాదాపు 25.80 శాతం భారతీయ కుటుంబాల్లో సాధారణ ఖర్చులు పోనూ రూ.86 వేలు అదనంగా వ్యయం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండనుంది. రెండు దశాబ్దాల కిందటి వరకు గ్రామీణ భారతం జంక్ ఫుడ్ కోసం కేవలం 4 శాతం మాత్రమే ఖర్చు చేసేది. పట్టణ ప్రాంతాల్లో ఇది 6.35 శాతంగా ఉండేది. 2004–05, 2009–10 మధ్య కాలంలో పెద్దఎత్తున జంక్ ఫుడ్ ధరలు, వినియోగం కూడా పెరిగాయి.

30న కళాకారులకు ఉగాది పురస్కారాలు

సాక్షి, అమరావతి: ఏపీ సృజనాత్మకత, సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో మార్చి 30న ఉగాది వేడుకలు నిర్వహించనున్నట్టు సంస్థ సీఈవో మల్లికార్జునరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కళారంగాల్లో నిష్ణాతులు, కవులను కళారత్న, ఉగాది పురస్కారాలతో సత్కరించనున్నట్టు పేర్కొన్నారు. కళాకారులు మార్చి 15వ తేదీలోగా పూర్తి వివరాలను apculture.ugadi2025@gmail. comకు మెయిల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి రోజూ తాజాదనం ఇస్తుంది మెప్పు
మీ మొదటి కప్పు.



ఆర్టీసీ ఎండీగా ద్వారకా తిరుమల రావు

సాక్షి, అమరావతి: రిటైర్డ్ ఐపీఎస్ సీహెచ్.ద్వారకా తిరులమరావును ఆర్టీసీ ఎండీగా ప్రభుత్వం పునర్ నియమించింది. ఆయన ఆ పదవిలో ఏడాదిపాటు కొనసాగుతారని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

దివాకర్ రోడ్‌లైన్స్‌కు హైకోర్టులో చుక్కెదురు

సాక్షి, అమరావతి: టీడీపీ నేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డికి చెందిన దివాకర్ రోడ్ లైన్స్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. బస్సులకు సంబంధించిన సర్వీస్ ట్యాక్స్ వివాదాల పరిష్కారం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సబ్‌కా విశ్వాస్ పథకం –2019కి ప్రయోజనాలను వర్తింప చేయాలంటూ దివాకర్ రోడ్ లైన్స్ చేసిన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. పథక ప్రయోజనాలను వర్తింప చేసేందుకు నిరాకరిస్తూ తిరుపతిలోని సెంట్రల్ ట్యాక్స్, జీఎస్టీ కమిషనర్ (డిజిగ్నేటెడ్ కమిటీ) ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యానికి హైకోర్టు నిరాకరించింది. డిజిగ్నేటెడ్ కమిటీ ఉత్తర్వులను సవాల్ చేస్తూ దివాకర్ రోడ్‌లైన్స్ వ్యాపార భాగస్వామి జేసీ ఉమారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ నూనెపల్లి హరినాథ్ ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది.

మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు పోలీసుల నోటీసులు

- గత ఏడాది నవంబర్‌లో మాధవ్‌పై వాసిరెడ్డి పద్మ విజయవాడలో ఫిర్యాదు
- మూడు నెలల అనంతరం నోటీసులిచ్చిన బెజవాడ పోలీసులు
- మార్చి 5న విజయవాడలో విచారణకు రావాలంటూ నోటీసులు


నోటీసు చదువుతున్న మాధవ్, పక్కన పోలీసులు

అనంతపురం: ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగంలో మరో అంకానికి రంగం సిద్ధమైంది. ఇప్పటికే మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, సినీ నటుడు పోసాని కృష్ణ మురళి సహా అనేక మంది వైఎస్సార్‌సీపీ నేతలు, సోషల్ మీడియా యాక్టివిస్టులను అరెస్టు చేయించిన చంద్రబాబు సర్కారు.. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ప్రయోగించింది. వాసిరెడ్డి పద్మ ఫిర్యాదుపై పోలీసులు మాధవ్‌కు నోటీసులు ఇచ్చారు. గోరంట్ల మాధవ్ పోక్సో కేసులో బాధితురాలి పేరు చెప్పారనే ఆరోపణతో 2024 నవంబర్ 2న వాసిరెడ్డి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఆయనపై బీఎన్ఎస్ సెక్షన్లు 72, 79 కింద కేసులు నమోదు చేశారు. మూడు నెలల అనంతరం గురువారం అనంతపురంలోని మాధవ్ ఇంటికి వచ్చి నోటీసులు అందజేశారు. మార్చి 5వ తేదీన సైబర్ క్రైం పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని చెప్పారు. మాధవ్‌కు విజయవాడ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు ఖండిస్తున్నారు. కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

భయపడే ప్రసక్తే లేదు: మాజీ ఎంపీ మాధవ్

రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే వైఎస్సార్‌సీపీ నేతలపై కేసులు నమోదు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అన్నారు. తమ పార్టీ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తమకు అండగా ఉన్నారన్నారు. ఇలాంటి తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. భావ ప్రకటన స్వేచ్ఛను అనుసరించే మాట్లాడానని తెలిపారు. ప్రభుత్వం అసలు ముద్దాయిలను వదిలేసి, ప్రశ్నించిన వారిపైనే కేసులు కడుతోందని, ఇందులో భాగంగానే విజయవాడ పోలీసులు తనపై కేసు నమోదు చేశారని చెప్పారు. మార్చి 5న విజయవాడ పోలీసు స్టేషన్‌లో విచారణకు రావాలంటూ ఇచ్చిన ఆ నోటీసులు తీసుకున్నానని అన్నారు. పత్రికల్లో, మీడియాలో, సోషల్ మీడియాలో బాధితురాలి పేరుతో వచ్చిన కథనాలనే తాను ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ కేసులో అసలైన ముద్దాయిలను శిక్షించకుండా.. ప్రశ్నించిన వారిపైనే కేసులు నమోదు చేశారన్నారు. తమ పార్టీలోనే ఉన్న వాసిరెడ్డి పద్మ టీడీపీలోకి వెళ్లి, ఆ పార్టీ పెద్దల ప్రమేయంతోనే ఫిర్యాదు ఇచ్చి ఉంటారని భావిస్తున్నానని మాధవ్ వెల్లడించారు.

నన్ను అందరూ ఉన్న సెల్‌లోకి మార్చండి

- ఒంటరిగా ఉన్నా.. ఆస్తమాతో బాధపడుతున్నా
- న్యాయమూర్తి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కీలక వ్యాఖ్యలు
- సెల్ మార్చే విషయంపై రెగ్యులర్ కోర్టులో మెమో వేయమన్న న్యాయమూర్తి
- ముగిసిన మూడ్రోజుల కస్టడీ
- కస్టడీకి మళ్లీ పిటిషన్ వేస్తామన్న ఏసీపీ

విజయవాడ లీగల్ : మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మూడ్రోజుల పోలీసు కస్టడీ ముగిసింది. వైద్య పరీక్షల అనంతరం పోలీసులు వంశీని గురువారం రెండవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వద్ద ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. జైలు బ్యారక్‌లో తనను ఒంటరిగా ఉంచారని, ఆస్తమా సమస్యతో బాధపడుతున్నట్లు తెలిపారు. భద్రతాపరంగా తనకు ఇబ్బంది లేనప్పటికీ అందరూ ఉన్న సెల్‌లోకి తనను మార్చాలని కోరారు. తాను ఇన్‌ఛార్జి న్యాయమూర్తిగా ఉన్నందున వేరేవారిని సెల్‌లో ఉంచేందుకు ఉత్తర్వులు ఇవ్వలేనని న్యాయమూర్తి తెలిపారు. సెల్ మార్చాలనే అంశంపై రెగ్యులర్ కోర్టులో మెమో దాఖలు చేసుకోవాలని సూచించారు. ఇక తనను కేసుతో సంబంధంలేని ప్రశ్నలు అడిగారని.. సత్యవర్ధన్‌కు నార్కో అనాలసిస్ పరీక్షలు నిర్వహిస్తే అసలు నిజాలు బయటకొస్తాయని న్యాయమూర్తికి వంశీ చెప్పారు. కాగా.. వంశీ ఆరోగ్యం దృష్ట్యా ఒక వార్డెన్‌ను ఏర్పాటుచేయడానికి తమకు అభ్యంతరంలేదని.. ఆయన భద్రత దృష్ట్యా మాత్రమే ఆయన్ను సెల్‌లో ఒంటరిగా ఉంచినట్లు ప్రభుత్వ న్యాయవాదులు తెలిపారు.

ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ ఇవ్వలేదు: వంశీ సతీమణి

ఈ కేసుకు సంబంధించి వంశీని ఎందుకు అరెస్టుచేశారో ఇంతవరకు తమకు తెలీదని.. ఇప్పటివరకు తమకు ఎఫ్ఐఆర్ కూడా ఇవ్వలేదని, ఏ విషయంలో అరెస్టుచేశారో కూడా తెలీడంలేదని వల్లభనేని వంశీ సతీమణి పంకజశ్రీ మీడియాకు తెలిపారు. మూడ్రోజుల కస్టడీలో పోలీసులు తన భర్తను అర్థం పర్థంలేని ప్రశ్నలతో విసిగించారని ఆమె తెలిపారు.

వంశీని ప్రభుత్వం టార్గెట్ చేసింది..

మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం కావాలనే వంశీని టార్గెట్ చేసిందని, అందులో భాగంగానే అక్రమ కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలందరికీ ఈ విషయం అర్థమైందన్నారు. న్యాయవాది తానికొండ చిరంజీవి మాట్లాడుతూ.. కేసుకు సంబంధించిన సమాచారం లేకుండా కేవలం సెక్షన్లు మాత్రమే పెట్టారని.. ఏ విషయంలో పెట్టారో తమకు సమాచారం ఇవ్వకపోవడం కూడా అక్రమ నిర్బంధం కిందకు వస్తుందన్నారు.

వంశీ కస్టడీకి మళ్లీ పిటిషన్ వేస్తాం : ఏసీపీ

వంశీ, అతని అనుచరులు సత్యవర్ధన్‌ను బెదిరించి, భయపెట్టి కేసును తారుమారు చేయాలని చూసినట్లు సీసీ కెమెరా ఫుటేజీ, సాంకేతిక ఆధారాలను సేకరించామని ఏసీపీ దామోదర్ మీడియాకు వివరించారు. విచారణలో కొన్ని ప్రశ్నలకు అవునని చెప్పిన వంశీ, మరికొన్నింటికి తెలీదని, గుర్తులేదని చెప్పారన్నారు. తమకు పూర్తి సమాచారం రావాల్సి ఉన్నందున కస్టడీ కోరుతూ మరోసారి పిటిషన్ వేస్తామని చెప్పారు. ఇదిలా ఉంటే.. సత్యవర్ధన్ కేసులో మరో ఇద్దరు నిందితులు వంశీబాబు వీర్రాజులను 10 రోజుల కస్టడీకి కోరుతూ పోలీసులు గురువారం పిటిషన్ వేశారు.

JSW Steel

వాట్సాప్‌లో మోసపూరితమైన సందేశాల నుంచి జాగ్రత్త

''జెఎస్‌డబ్ల్యూ సంబంధ్'' అనే పేరుతో వాట్సాప్ ద్వారా మోసగాళ్లు జెఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్రతినిధులమని చెప్పుకుంటూ మా వినియోగదారులను సంప్రదిస్తున్నట్లు మాకు తెలిసింది. వారు తప్పుడు లెటర్‌హెడ్స్‌తో నకిలీ కొటేషన్స్, ఇన్వాయిసెస్ మరియు చెల్లింపు అభ్యర్థనలను పంపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో మీరు జాగ్రత్తగా వ్యవహరించి అలాంటి మోసగాళ్లను జాగ్రత్తగా ఎదుర్కోవలసిందిగా కోరడం జరుగుతుంది.

ఎల్లప్పుడూ గుర్తించుకోండి!

- జెఎస్‌డబ్ల్యూ ఎట్టిపరిస్థితులలో కూడా వాట్సాప్ పైన చెల్లింపులను అడగదు
- ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్ జాబితాను తెలుసుకునేందుకు, సందర్శించండి: **www.jswneosteel.in**
- నిజాయితీతో కూడిన విచారణల కోసం ఫోన్ చేయవలసిన మా టోల్–ఫ్రీ నం.: **1800-225-225**

సాక్షి ఉద్యోగ అవకాశాలు

ADITYA UNIVERSITY
Aditya Nagar, ADB Road, Surampalem - 533 437, Kakinada, Andhra Pradesh

YES, WE ARE HIRING
Looking for faculty candidates who are self motivated, research oriented and are capable of imparting quality education as well as contribute to the holistic development.

Professors, Associate Professors & Assistant Professors

School of Engineering
- Computer Science and Engineering & Allied Branches
- Electronics and Communication Engineering
- Agricultural Engineering
- Mathematics
- Physics

School of Sciences
- Forensic Psychology
- Cyber Forensic

School of Business
- Business Analytics
- Digital Marketing
- Human Resources
- Marketing
- Finance

School of Pharmacy
- Pharmaceutical Chemistry
- Pharmacognosy

- Qualification & Salary as per UGC / AICTE norms.
- The candidates of Non-CSE Specializations, having certifications and capable of teaching the Courses related to AIML, Data Science Programming languages can also apply.
- We offer strong support and facilitation for research by providing incentives and seed grant.
- Staff Welfare : Staff Quarters, Free Transport, Medical Insurance, Subsidized School/College Education to Childern.

Apply on or before 02-03-2025 @ http://adityauniversity.in/careers
For Enquiry 96186 76663, 77299 93858

WANTED TEACHERS

A renowned brand for IIT Foundation that has created All India IIT-JEE & NEET toppers is looking for a team with commitment and passion for educational excellence to work at Viswabharati, Gudivada or Viswabharati WISEWOODS, (CBSE), Vanapamula (7 km from Gudivada).

POST	SALARY
Vice Principal-P.G, B.Ed with 5 years Teaching experience.	₹ 60,000 to ₹ 75,000 + Perks
Expertised faculty for IIT Foundation Maths, Physics, Chemistry	₹ 80,000 to ₹ 1,50,000
Experienced High School Teachers: Mathematics, Physics, Chemistry, Biology, English, Social Studies	₹ 35,000 to ₹ 50,000
Telugu & Hindi Pandits	₹ 30,000 to ₹ 40,000
M.Sc & B.Tech freshers as Trainee teachers. Basic subject skill in Mathematics, Physics or Chemistry required.	Training period ₹ 25,000 to ₹ 30,000
Primary & Kindergarten trained teachers with good communication skills Art & Craft teachers. Qlf.BFA	₹ 18,000 to ₹ 25,000
Computer Faculty	
Class Incharges Qlf: PG / Degree	₹ 15,000 to ₹ 20,000 + Perks
P.E.T's	
Computer Operators (D.T.P / M.S. Office. Typing in Telugu & English)	₹ 12,000 to ₹ 18,000 + Perks

Walk in for an Interview with original Certificates
March 1st, 2nd, 15th, 16th, 22nd, 23rd, 29th, 30th
April 5th, 6th, 12th, 13th - 2025
Timings: 9.00 am to 4.00 pm at our campus.
(Age Limit: Below 50)

VISWABHARATI 55
Estd: 1968
ENGLISH MEDIUM HIGH SCHOOL
IIT/ MEDICAL FOUNDATION
Gudivada, Krishna Dist., A.P
Ph: +9163099 85555, 86884 60657

Viswabharathi
WISEWOODS SCHOOL
(Affiliated CBSE)
Vanapamula, Near by Gudivada
Ph: +91 6309998742, email: wisewoods2016@gmail.com

APPOINTMENTS
ప్రతి మంగళ, శుక్రవారాలలో ప్రత్యేక ఫరణి సాక్షిలో ఉద్యోగ ప్రకటనలు



N.B.K.R. INSTITUTE OF SCIENCE & TECHNOLOGY
(AUTONOMOUS)
Affiliated to JNTUA, Anantapuramu
Accredited by NAAC with 'A' Grade
Courses Accredited by NBA under TIER-1
VIDYANAGAR - 524413, TIRUPATI - Dist. (A.P)
Estd : 1979
www.nbkrist.org   Ph: 8985382247, 8985159547

FACULTY RECRUITMENT   EAPCET CODE NBKR

Applications are invited for the posts of Professors, Associate Professors, Assistant Professors in

CSE, AI & DS	M.Tech/Ph.D
ENGLISH, PHYSICS	PG/Ph.D

Detailed resumes along with copies of relevant certificates and passport size photograph should be sent by e-mail on or before 14-03-2025.

Vidyanagar 24-02-2025   e-mail jobs@nbkrist.org   CORRESPONDENT

Expert in Teaching ?
Master in Administrative Skills ?
This BIG news is exclusively for YOU
We've Unlocked Salary Barriers
for the truly exceptional !

KESHAVA REDDY
EDUCATIONAL INSTITUTIONS
Leading name in School Education since 1993
ANDHRA PRADESH & TELANGANA

To add to their Passionate team of teachers 'Keshava Reddy Pariwaar' and to meet the overwhelming admissions

REQUIRE

Principals	Post Graduation/Graduation with B.Ed. Salary - 50,000 to 1,00,000, even more
Vice Principals Academic Deans Primary Incharges Pre-Primary Incharges	Post Graduation/Graduation with B.Ed. Post Graduation/Graduation with B.Ed. Post Graduation/Graduation with B.Ed. Post Graduation/Graduation with B.Ed./PPTTC Salary - 30,000 to 60,000, even more
Faculty for IIT(JEE)/NEET Foundation Classes	Post Graduation/Graduation with B.Ed. Salary - 45,000 to 1,00,000, even more
High School Teachers for All Subjects	Post Graduation/Graduation with B.Ed. Salary - 40,000 to 60,000, even more
Mid School Teachers	Post Graduation/Graduation with B.Ed. Salary - 25,000 to 50,000, even more
Primary Teachers	Post Graduation/Graduation with B.Ed. Salary - 20,000 to 35,000, even more
Pre-Primary Teachers	Graduation with B.Ed./PPTTC Salary - 15,000 to 25,000, even more
English Mentors	Any Post Graduation with good Communication Skills. Salary - 25,000 to 50,000, even more
Computer & Calligraphy Trainers	Graduation (Freshers also can apply) Salary - 25,000 to 40,000, even more
PETs, Masters for Dance (Western & Classical), Music (Vocal & Instrumental), Karate/Taekwondo, Yoga, Art & Craft, Librarians	Graduation with B.P.ED. or relevant qualification Salary - 20,000 to 30,000, even more
Non-Academic: Receptionists, Record Assistants, DTP Operators, Accountants, Store Incharges, Wardens (Male & Female), Caretakers (Male & Female)	Graduation with relevant experience (Freshers also can apply) Salary - 10,000 to 20,000, even more

OTHER ATTRACTIVE PERKS
- Free Boarding & Lodging
- Free Education to Children
- Encouraging Increments
- EPF Scheme and...

What not for the Worthy?

WALK-IN-INTERVIEW on
8 9 March 2025   12 13 26 27 April 2025
from 9.00 a.m. onwards in the following Keshava Reddy Campuses

Bachupally (V&M), Hyderabad, TS. **Cell: 91000 32844**
Kandi, Sangareddy, TS. **Cell: 91000 32843**
Appanapally (V), Mahabubnagar, TS. **Cell: 96186 05345**
Manneguda (Chevella), Vikarabad, TS. **Cell: 78930 74111**
Balaji Complex, Nandyal, AP. **Cell: 78937 90606**
Maruthi Nagar, Anantapur, AP. **Cell: 77029 99049**
Shanthi Nagar, M.R.Palli, Tirupati, AP. **Cell: 99638 40999**
Chemmumiyapeta, Kadapa, AP. **Cell: 91007 66688**
YMR Colony, Proddatur, AP. **Cell: 96185 14234**
Dhavaleswaram, Rajahmundry, AP. **Cell: 78930 98883**
Nimmanapalli (M), Annamayya, AP. **Cell: 78930 79444**
New Balaji Colony, Chittoor, AP. **Cell: 91000 32807**
Venkataramana Colony, Kurnool, AP. **Cell: 91000 32810**
Etcherla, Srikakulam, AP. **Cell: 96189 94345**

Attend with Originals | Onward journey payable to the selected on producing tickets | Remember... Proficiency weighs more than experience!

Drop your Resume @ amo@keshavareddy.com, headacademics@keshavareddy.com

OUR OTHER CAMPUSES- Andhra Pradesh: Sai Nagar, Vadiyampeta @Anantapur, Jaya Nagar, Mamandur, Chandragiri @Tirupati, Muruganpalli @Chittoor, Panyam, Tekke @Nandyal, Ampolu, Arasavalli @Srikakulam, Chittari Street, Madam Street, New Krishna Nagar, Old Krishna Nagar, Sankalbagh, Sri Lakshmi Nagar @Kurnool

భూమిని విస్తరింపజేసి, దానిలో స్థిరమైన పర్వతాలను నాటాము.
అందులో అన్నిరకాల మనోహరమైన వృక్షకోటిని ఉత్పత్తి చేశాము.
– ఇస్లాం ధర్మం

సాక్షి
శుక్రవారం, 28 ఫిబ్రవరి 2025

పునర్విభజన పేచీ తేల్చేదెలా?

ఎప్పటినుంచో చర్చకొస్తున్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ అంశంపై ఎట్టకేలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నోరువిప్పారు. ఈ ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగబోదని హామీ ఇచ్చారు. దీనిపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని కూడా అన్నారు. ఏ విషయమైనా వివాదాస్పదమైనప్పుడు వెంటనే వివరణనిచ్చి సందేహాలను తొలగించటం ప్రభుత్వాల బాధ్యత. 2023 సెప్టెంబర్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా డీఎంకే నాయకురాలు కనిమొళి దీన్ని ప్రస్తావించారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన ప్రక్రియ అమలు చేస్తే దక్షిణాదికి, ముఖ్యంగా తమిళనాడుకు అన్యాయం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆ సమస్యే తలెత్తదని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఇప్పుడు అమిత్ షా అయినా, గతంలో మోదీ అయినా అన్యాయం జరగబోదని వాగ్దానం చేస్తున్నారు. మంచిదే. మరైతే పునర్విభజన ఎలా ఉండబోతోంది? ఏ ప్రాతిపదికన చేస్తారు? అది చెప్పనంత కాలమూ ఈ సంశయాలు సమసిపోవు. జనాభా ప్రాతిపదికనే తీసుకుంటే అన్యాయం జరుగుతుందన్నది దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న సందేహం. అందుకు ఇతరత్రా ప్రాతిపదికలు తీసుకోబోతున్నామని తేటతెల్లం చేసినప్పుడే అందరికీ స్పష్టత వస్తుంది. దక్షిణాదితో పోలిస్తే ఉత్తరాది రాష్ట్రాలు చాలా అంశాల్లో సాపేక్షంగా వెనకబడి వున్నాయి. విద్య, వైద్యం, ఆర్థికం వగైరాల్లో దక్షిణాదిదే ముందంజ. ఇదంతా జనాభాను అదుపు చేయటం వల్లనే సాధ్యమైంది. 2011 జనాభా లెక్కల ప్రకారం బిహార్‌లో జనాభా పెరుగుదల రేటు 25 శాతంగావుంటే, కేరళలో అది 5 శాతం మాత్రమే. ఎన్నికలు జరిగినప్పుడల్లా బీజేపీ 'డబుల్ ఇంజన్ సర్కారు'ను తెరపైకి తెస్తుంది. ఆ సంగతెలా వున్నా దేశానికి 'గ్రోత్ ఇంజన్' దక్షిణాది అని చెప్పవచ్చు. అందుకే పునర్విభజనపై ఉన్న సందేహాలను పారదోలటం అవసరం.

జనాభా లెక్కల సేకరణ జరిగి గణాంకాలు వెల్లడైనప్పుడల్లా ఆ ప్రాతిపదికన నియోజకవర్గాల హద్దులు, చట్టసభల్లో స్థానాల సంఖ్య మార్చాలని రాజ్యాంగం నిర్దేశిస్తోంది. దానికి అనుగుణంగా 1951, 1961, 1971 సంవత్సరాల జనాభా లెక్కల ప్రాతిపదికన లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రాల అసెంబ్లీల్లోని స్థానాల సంఖ్య మారుతూ వచ్చింది. నియోజకవర్గాల పరిధులు కూడా మారాయి. కానీ 1976లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దీనికి బ్రేక్ వేశారు. ఆత్యయిక స్థితి కొనసాగుతున్న వేళ 42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి 2001 వరకూ పునర్విభజన ప్రక్రియను స్తంభింపజేశారు. అధిక జనాభా ఉన్న రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసి జనాభా పెరుగుదలను అరికడితే ఏ రాష్ట్రమూ స్థానాల సంఖ్యను కోల్పోకుండా ఉంటుందని ఆమె ప్రభుత్వం భావించింది. కానీ ఎప్పటిలా దక్షిణాది రాష్ట్రాలే జనాభా అదుపులో ముందున్నాయి. 2001లో తప్పనిసరై పునర్విభజన ప్రక్రియ మొదలెట్టినా అది కేవలం నియోజకవర్గాల పరిధుల్లో మార్పులకే పరిమితమైంది. స్థానాల సంఖ్య యథాతథంగా ఉండిపోయింది. దక్షిణాది రాష్ట్రాల ఆందోళనను దృష్టిలో ఉంచుకునే ఆ పనిచేశారు.

జనాభా పెరుగుదల రేటులో అసమతౌల్యం చాలా సమస్యలకు దారితీస్తోంది. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో ఒక ఎంపీ సగటున 30 లక్షలమంది జనాభాకు ప్రాతినిధ్యం వహించాల్సి వుంటుంది. అదే తమిళనాడులో అయితే దాదాపు 18 లక్షలమంది జనాభాకు ప్రతినిధిగా ఉంటారు. అంటే పునర్విభజన ప్రక్రియ ప్రాతిపదిక అన్ని అంశాల్లోనూ సమతుల్యతను సాధించాల్సి వుంటుంది. 1977 నాటి లోక్‌సభలో ప్రతి ఎంపీ సగటున 10.11 లక్షల జనాభాకు ప్రాతినిధ్యం వహించారు. అయితే అన్ని నియోజకవర్గాలూ ఈ చట్రంలో ఇమిడే అవకాశం ఉండదు గనుక కాస్త అటూ ఇటూగా నిర్ణయించారు. జనాభా లెక్కల సేకరణలో ఇప్పటికే మనం నాలుగేళ్లు వెనకబడి వున్నాం. కానీ కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ అంచనా ప్రకారం ప్రస్తుత జనాభా దాదాపు 143 కోట్లు. ఈ జనాభాకు 1977 నాటి ప్రాతిపదికన ఎంపీ స్థానాలు నిర్ణయించాల్సివస్తే వాటి సంఖ్య ఇంచుమించు 1,400కు చేరుతుంది. దీని ప్రకారం యూపీ స్థానాల సంఖ్య (ఉత్తరాఖండ్ కలుపుకొని) 85 నుంచి మూడురెట్లు పెరిగి 250కి చేరుతుంది. బిహార్‌కు (జార్ఖండ్ కలుపుకొని) ప్రస్తుతం ఉన్న 25 స్థానాలూ 82కు చేరుతాయి. తమిళనాడుకు దాదాపు రెట్టింపు సీట్లు పెరిగి 39 నుంచి 76 అవుతాయి. కేరళకు మాత్రం ప్రస్తుతం ఉన్న 20 కాస్తా 36 అవుతాయి. నియోజకవర్గానికి 20 లక్షల జనాభా ఉండాలనుకుంటే మొత్తం స్థానాలు 707 అవుతాయి. కానీ అలా జరిగితే తమిళనాడు స్థానాల సంఖ్య ఇప్పుడున్న మాదిరే ఉండిపోతుంది. కేరళ మాత్రం రెండు స్థానాలు కోల్పోతుంది. యూపీ మాత్రం 126కు చేరుతుంది. మన నూతన పార్లమెంటు భవనం 888 మంది ఎంపీలు ఆసీనులు కావటానికి వీలుగా నిర్మించారు. ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగకుండా, ఉన్న స్థానాలు కోల్పోకుండా పునర్విభజన ఉంటుందని అమిత్ షా చెప్పటం ఊరట కలిగిస్తుంది. కానీ జమ్మూ, కశ్మీర్‌లో జరిగిందేమిటి? అక్కడ అసెంబ్లీ స్థానాలు (లద్దాఖ్ మినహా) 83 నుంచి 90కి చేరుకున్నాయి. కొత్తగా పెరిగిన 7 స్థానాల్లో హిందువులు అధికంగా వున్న జమ్మూకు 6 వస్తే, ముస్లింల ప్రాబల్యంవున్న కశ్మీర్‌కు ఒక్కటి మాత్రమే పెరిగింది. అందుకే కేవలం అన్యాయం జరగదన్న హామీ మాత్రమే సరిపోదు. పునర్విభజన ప్రక్రియకు ఇక ఎంతో సమయం లేదు గనుక దానికి అనుసరించే ప్రాతిపదికలేమిటో తేటతెల్లం చేయటం అవసరం. అది చేయనంత కాలమూ సందేహాలు ఉత్పన్నమవుతూనే ఉంటాయి. వాటిని అబద్ధాలుగా కొట్టిపారేసినంత మాత్రాన సమసిపోవు.

కుల గణన చర్చలో పస ఎంత?

అభిప్రాయం



ప్రొ॥ కంచ ఐలయ్య షెపర్డ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆర్థిక, సామాజిక, విద్య, కులాల వారీగా తీసిన లెక్కల గురించి కొన్ని ప్రతిపక్ష పార్టీలు, ముఖ్యంగా బీజేపీ కేంద్ర మంత్రులు పెద్ద రాద్ధాంతం చేసే సమస్య... ముస్లిం ఓబీసీలు. ఇతరులు చర్చనీయాంశం చేసేది... ఓసీ కులాల సంఖ్య.

56 ప్రశ్నలతో, వందలాది ఎనుమరేటర్లతో 50 రోజులు చేయించిన సర్వే ఇది. 150 కుటుంబాలను ఒక బ్లాక్‌గా గుర్తించారు. అంటే ఒక్క ఎనుమరేటర్ ఆ బ్లాక్‌లో 50 రోజుల్లో ప్రశ్నావళిలో ఇచ్చిన కులాల పేర్ల ఆధారంగా 56 ప్రశ్నలకు సమాధానాలు తీసుకున్నారు. ప్రజల సంతకాలతో ప్రశ్నల చిన్న పుస్తకాన్ని కోడింగ్ సెంటర్లకు చేర్చారు. ఈ విధంగా తీసిన లెక్కలను, 4 ఫిబ్రవరి నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ లెక్కలను, 2014లో అధికారంలోకి రాగానే టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక్క రోజులో ఇంటింటి సర్వే పేరుతో జరిపిన తంతుతో పోల్చి కొందరు చర్చల యుద్ధం చేస్తున్నారు.

ముస్లింలను విస్మరిస్తారా?

అందులో మొదటిది ఆనాటి లెక్కల్లో ముస్లింలంతా ఓసీలే. ఇప్పుడు 10.08 శాతం బీసీలు ఎట్లా అయ్యారు? ముస్లింల బీసీ–ఈ కులాల పేర్ల జాబితాను వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా తయారు చేసింది! అందులో బీసీ–ఈ ముస్లింలను 14 గ్రూపులుగా విభజించి వారి కులాల పేర్లను లిస్టులో పొందుపర్చారు. అందులో అచ్చుకట్టలవాండ్లు, అత్తర్ సాయబులు, ధోభి ముస్లిమ్, ఫకీర్, బుడ్‌బుడ్కి, గుర్రాలవాళ్ళు, గోసంగి ముస్లింలు, నజావ్, నాయిలబ్బి, కటిక్, షేక్, సిద్ధి, జింక సాయిబులు, తుర్క కాష వరకు దాదాపు 60 కులాలు ఉన్నాయి. వీరంతా వివిధ దశల్లో, ముఖ్యంగా తెలంగాణలో నిజాం కాలంలో ముస్లింలుగా మారి బతుకుదెరువు వెతుక్కున్నవారు. ఇందులో చాలా కులాలు ఆరెస్సెస్/బీజేపీ వారు హిందువులుగా గుర్తించి, బీసీ కులాల్లాగా కులవృత్తులతో జీవించిన వారు. భిక్షాటన సంస్కృతితో జీవించే కులాలు కూడా ఇందులో ఉన్నాయి. గుడ్డేలుగులను ఆడించేవాళ్లు, ఊబిది పొగవేస్తూ ఇండ్లు తిరిగేవాళ్లు, దర్గాల దగ్గర పీర్‌సాయబులుగా బతికేవాళ్లు ఉన్నారు. అందులో అతిపెద్ద కులం దూదేకులవాళ్లు. వీళ్లలో పింజారీలు కూడా ఒక భాగం. ఆంధ్ర ప్రాంతంలో ప్రఖ్యాత బుర్రకథ యోధుడు నాజర్ ఈ కులానికి చెందిన సాంస్కృతిక సారథి. ఆయన జీవిత చరిత్ర 'పింజారి' చదివితే ఆయన ఎంత కిందిస్థాయి నుంచి ఎదిగాడో అర్థమౌతుంది. ఆయన తల్లి తిండిలేక ఆత్మహత్యకు ప్రయత్నించింది.

బీజేపీ వాళ్లు రేపు ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేస్తే రాజశేఖరరెడ్డి ప్రభుత్వం తయారు చేసిన ఈ ముస్లిం కులాల లిస్టును పక్కన పెట్టి మొత్తం వారిని ఓసీల్లో చూపిస్తారా? వారికిచ్చే 4 శాతం రిజర్వేషన్లు ఎత్తివేస్తామని తెలంగాణలో మోదీ, అమిత్ షా ఎన్నికల సమయంలో గొంతు చించుకొని మాట్లాడారు. ఇప్పుడు బండి సంజయ్, కిషన్ రెడ్డి అదే అంశాన్ని పదే పదే చెబుతున్నారు. తెలంగాణలో చేసినట్లే ఆంధ్రప్రదేశ్‌లో కూడా రచ్చ చేస్తారా? బతుకుదెరువు, విద్య లేని వారిని అభివృద్ధి చేయాల్సిన పథకాల్లో చేర్చకుండా వాళ్ళను ఆకలిచావులకు గురిచెయ్యాలా? మానవత్వ విలువలు కూడా ఈ దేశానికి లేకుండా చేద్దామా?



ఈ జనగణనలో 2.48 శాతం ముస్లింలు ఓబీసీలుగా తమను తాము ఐడెంటిఫై చేసుకోలేదు. వీరిలో పఠానులు, మొగలులు, షేక్‌లు, సయ్యద్‌లు ఉంటారు. వీళ్లు నిజాం కాలం నుండి ఫ్యూడల్, రాజరిక లక్షణాలతో బతుకుతున్నవాళ్లు. మత సమానత్వం మాట్లాడుతున్నప్పటికీ కుల అణచివేత, దోపిడీ ముస్లింలలో చాలా ఉంది. బీసీ ముస్లింలు తిరుగుబాటు చెయ్యకుండా, వారికి ఇంగ్లిష్ విద్య రాకుండా మతం ముసుగుతో ఈనాటికీ అణచివేస్తూనే ఉన్నారు. రాజ్యం వారిని విముక్తుల్ని చేసేందుకు రిజర్వేషన్లు, ఇంగ్లిష్ మీడియం విద్యను అందించాలి. ముస్లిమేతర బీసీ మేధావులు కూడా వారి రిజర్వేషన్‌కు అండగా నిలబడాల్సిన అవసరముంది.

ఓసీల జనాభా ఎందుకు పెరిగింది?

ఇక రెండో చర్చనీయాంశం ముస్లిమేతర బీసీలు 46.25 శాతమే ఎలా ఉంటారు? తెలంగాణలో ఓసీలు 13.31 శాతం ఎందుకు ఉంటారు అనేది బీసీ మేధావులు అడిగే ప్రశ్న. 2014 లెక్కల్లో టీఆర్‌ఎస్ ఓసీలు 7 శాతమన్నది కదా, ఇప్పుడు 13.31 శాతం ఎలా పెరిగిందని అడుగుతున్నారు. అసలు 2014 లెక్క పెద్ద బోగస్. ఒక్కరోజులో లెక్కలు తీశామని చెప్పి, బయటికి పర్సెంటేజీలు కూడా అధికారికంగా చెప్పలేదు. మొత్తం ముస్లింలను ఓసీలలో చూపించిన లెక్కల్లో బీసీ–ఈ కులాలు ఏమైనట్లు? ఈ విధంగా చర్చించడం బీజేపీని బలపర్చడమే. ఆనాడు టీఆర్‌ఎస్ బీజేపీలా వ్యవహరించింది.

తెలంగాణలో మొత్తం బీసీలు 46.25 శాతం మాత్రమే ఉంటారా అనేది ఎలా చూడాలి? 1931 జనాభా లెక్కల తరువాత తెలంగాణలో మొదటి కులగణన ఇది. 1931 నాటి లెక్కల అంచనా గానీ, టీఆర్‌ఎస్ 2014 లెక్కలు గానీ ఇప్పుడు చూడలేము. ఈ లెక్క తప్పు అని చెప్పడానికి ఆధారం ఏంది? కొన్ని దశాబ్దాలుగా కుల నాయకులు, మేధావులు ఇష్టమొచ్చిన లెక్కలు చెప్పుకొంటున్నారు. తెలంగాణ కులాల లెక్కలు విడుదల అయ్యాక కూడా 'మా కులం గింతేనా?' అని వాదించడం ఉంటుంది. 1980 దశకంలో మండల్ కమిషన్ దేశంలోని అన్ని శూద్ర కులాలను... రెడ్డి, వెలమ, కమ్మ, కాపులతో సహా – 52 శాతం ఓబీసీలు అని అంచనా వేసింది. ఇప్పుడు రిజర్వేషన్ బయట ఉన్న ముస్లిమేతర ఓసీ కులాలు 13.31 శాతం. అయితే ఓసీలు 7 నుండి 13.31 శాతం ఎలా అయ్యారు అనేది కొందరి ప్రశ్న. అసలు సరిగ్గా వాళ్ళది 7 శాతమే ఉండింది అని పూర్తి సర్వే ఎవరు చేశారు? అదొక ఊహాజనిత సంఖ్య. టీఆర్‌ఎస్ సర్వే, సర్వే కాదు.

ఇకపోతే 2014 నుండి 2025 నాటికి హైదరాబాద్‌కు బయట రాష్ట్రాల నుండి వలస వచ్చిన ఓసీ కులాల సంఖ్య గణనీయంగా ఉంటుంది. ప్రశ్నపత్రంలోని 31వ పేజీలో అయ్యర్/అయ్యంగార్ నుండి మొదలుకొని వెలమల వరకు అక్షరక్రమంలో 18 కులాల పేర్ల ద్వారా ఎనుమరేషన్ జరిగింది. 2014 ఒక్క రోజు లెక్కల డ్రామాలో కులాల పేర్లు అడుగలేదు. ఎనుమరేటర్లకు కులాల పేర్ల లిస్టు ఇవ్వలేదు. అలాంటిది ఒక జాతీయ పార్టీ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని జనాభా లెక్కలు తీయిస్తే బీసీ మేధావులే ఇది బూటకపు లెక్క అని ప్రచారం చేస్తే ఎవ్వరికి మేలు జరుగుతుంది? అసలు 2021 నుండి ఇప్పటి వరకు దేశ జనాభా లెక్కలే చెయ్యని బీజేపీకి లాభం చెయ్యడానికే ఈ వాదనంతా పనికొస్తుంది. ఒకవేళ కోర్టుపై ఒత్తిడి తెచ్చి కులజనాభా లెక్కలు తీయిస్తే ఆ లెక్కలను, ఈ లెక్కలను పోల్చి చూడవచ్చు. ముందు తెలంగాణ కులగణన ఆధారంగా కేంద్రం మీద కదా ఒత్తిడి చేయాల్సింది! బీసీల కోసమే చేసిన ఈ కులగణనను తామే నిర్వీర్యం చెయ్యడం సరైంది కాదు.

ఈ లెక్కల ఆధారంగా ఆర్థిక రంగంలో, కాంట్రాక్టుల్లో, నిధుల కేటాయింపుల్లో, లోకల్ బాడీల్లో వాటా కావాలి అని అడగటం సమంజసం. తెలంగాణ రాష్ట్ర కులగణన దేశంలోనే రాజ్యాంగ రక్షణ, సామాజిక న్యాయరేటును పెంచడం అనే సిద్ధాంత పోరాటంలో భాగంగా చేసింది. ఇది అన్నింటికంటే కీలకం!

వ్యాసకర్త ప్రముఖ రచయిత, సామాజిక విశ్లేషకుడు

- 150 కుటుంబాలను ఒక బ్లాక్‌గా గుర్తించి, 56 ప్రశ్నలతో, వందలాది ఎనుమరేటర్లతో తెలంగాణ ప్రభుత్వం 50 రోజులు చేయించిన సర్వే ఇది. ఆర్థిక, సామాజిక, విద్య, కులాల వారీగా తీసిన లెక్కలు ఇవి.
- ఒక జాతీయ పార్టీ కుల గణన అంశాన్ని సీరియస్‌గా తీసుకొని జనాభా లెక్కలు తీయిస్తే, బీసీ మేధావులే ఇది బూటకపు లెక్క అని ప్రచారం చేస్తే ఎవ్వరికి మేలు జరుగుతుంది?
- కులాల లెక్కల ఆధారంగా ఆర్థిక రంగంలో, కాంట్రాక్టుల్లో, నిధుల కేటాయింపుల్లో, లోకల్ బాడీల్లో వాటా కావాలి అని బీసీలు అడగటం సమంజసం.

సోషల్ మీడియా



అందుకే వద్దు!

ఎన్ని భారతీయ భాషలను హిందీ మింగేసిందో తెలుసా? భోజ్‌పురి, మైథిలీ, అవధి, బ్రజ్, బుందేలి, గఢ్ వాలీ, కుమావునీ, మగాహీ, మార్వాడీ, మాల్వీ, ఛత్తీస్ గఢీ, సంథాలీ, అంగిక, హో, ఖడియా, ఖోరఠా, కుర్మాలీ, కుడుఖ్, ముండారీ... ఉత్తరప్రదేశ్, బిహార్ కేవలం 'హిందీ నెలవులు' కావు. వాళ్ల నిజభాషలు ఇప్పుడు గత కాలపు అవశేషాలు. ఇది ఎక్కడ ఆగుతుందో తెలుసు కాబట్టే తమిళనాడు హిందీని రుద్దడాన్ని వ్యతిరేకిస్తోంది.

– ఎం.కె. స్టాలిన్, తమిళనాడు సీఎం

ఎందుకు కొంటారు?



మీ దగ్గర 5 మిలియన్ డాలర్లు (44 కోట్లు) ఉంటే, మీరిక్కడే 10 కోట్లకు బీచ్ పక్కన లగ్జరీ విల్లా కొనుక్కోవచ్చు. మిగతా డబ్బు మ్యుచువల్ ఫండ్స్‌లో పెట్టి ఏటా 2–3 కోట్ల ఆదాయం పొందొచ్చు. రెండుసార్లు విదేశీయానం చేయొచ్చు. ఇండియాలో ఉండొద్దనుకుంటే యూఏఈ, ఆగ్నేయాసియా, కరీబియన్‌లో కూడా ఇవే అవకాశాలు ఉన్నాయి. అలాంటప్పుడు ఇంత డబ్బుతో యూఎస్ గోల్డ్ కార్డ్ కొని, మళ్లీ సున్నా నుంచి జీవితాన్ని ఎవరు మొదలుపెడతారు?

– విక్రమ్ చంద్ర, సంపాదకుడు

ఇంకా ఆదాయ పన్నా?



ఇరవై ఒకటో శతాబ్దంలో ఆదాయ పన్ను అనేది అనాగరికం, రెండు విధాల మోసం. అవినీతిని, వేధింపులను తగ్గించడానికి దాన్ని ఎత్తేయాలి. ఆ, ఊ లేదు. దాన్ని ఎత్తేయాల్సిందే!

– సుబ్రహ్మణ్య స్వామి, కేంద్ర మాజీ మంత్రి

ట్రంప్ రాకపోయేది!



ఒకవేళ ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను కొనకపోయివుంటే, ఈపాటికి కమలా హ్యారిస్ అమెరికా అధ్యక్షురాలయ్యేది. భయం కలిగించే ఆలోచన!

– హెయిదీ బ్రయోనెస్, రచయిత్రి

ముందు అవి కావాలి!



ఇండియాకు కావాల్సింది జనాభా ప్రాతిపదికన ఎంపీ సీట్లు కాదు, జనాభా ప్రాతిపదికన ప్యాసెంజర్ రైళ్లు.

– రవి, వ్యాఖ్యాత

ప్రజల చేతిలో ఆయుధం సైన్స్

మన దేశంలో 'నేషనల్ సైన్స్ డే' (ఎన్‌ఎస్‌డీ) 1987 ఫిబ్రవరి 28 నుంచి ప్రతి ఏడాదీ నిర్వహించుకుంటున్నాం. అదే రోజు మన భారత శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ తన పరిశోధనల్ని 'రామన్ ఎఫెక్ట్' పేరుతో 28 ఫిబ్రవరి 1928న ప్రతిపాదించారు. దీనికే ఆయనకు నోబెల్ బహుమతి వచ్చింది. ఇది భారత్‌కే కాదు మొత్తం ఆసియా ఖండానికే దక్కిన మొదటి నోబెల్ బహుమతి.

సైన్స్ డే సందర్భంగా నిర్వహించుకోవాల్సిన కార్యక్రమాలు: 1. నిత్య జీవితంలో సైన్సు ప్రాముఖ్యతను గ్రహించే విధంగా కార్య క్రమాలు రూపొందించుకోవాలి. 2. మానవాభ్యుదయానికి ఉపయోగపడే వైజ్ఞానిక పథకాలకు రూపకల్పన చేసుకోవాలి. 3. సమాజంలో వైజ్ఞానిక అవగాహన పెంచడానికి కృషి చేసిన, చేస్తున్న వారి అభిప్రాయాలు తెలుసుకుంటూ ఉండాలి. వాటికి ప్రాధాన్యత కల్పించాలి.



సర్ సీవీ రామన్

సైన్స్ డే పాఠశాలలకు, కళాశాలలకు, విశ్వవిద్యాలయాలకు మాత్రమే పరిమితం కాదు. అన్ని పౌర సంఘాల్లో దీన్ని ఘనంగా జరుపు కోవాలి. దేశ పౌరుల్లో ముఖ్యంగా బాల బాలికల్లో సైన్సుపట్ల ఆసక్తిని పెంచడానికి దీన్ని ఉపయోగించాలి. సైన్స్ డే సందర్భంగా ఉప న్యాసాలు, ఊరేగింపులు, వైజ్ఞానిక ప్రదర్శనలు, సైన్స్ సంబంధిత పోటీలు నిర్వహించి జనంలో అవగాహన పెంచాలి.

మన విద్యా విధానంలో ఉన్న ప్రధాన లోపమేమంటే, క్లాస్ రూంలో సైన్స్ సూత్రాలు మాత్రమే చెబుతారు. అంతేగానీ, ఒక శాస్త్రవేత్త ఎన్ని ఒడిదుడుకులను ఎదుర్కొని ఆ పరిశోధనలు చేయగలిగాడన్నది మాత్రం సంక్షిప్తంగానైనా చెప్పరు. ఈ ధోరణి మారాలి.

ప్రపంచమంతా వైజ్ఞానికంగా ముందుకు దూసుకుపోతున్న తరుణంలో కొందరు మన దేశ పౌరులు మన ప్రభుత్వ పెద్దలు మూఢ నమ్మకాలకు పెద్ద పీట వేస్తున్నారు. దేశాన్ని మూడు వేల ఏళ్ళ నాటి అనాగరిక సమాజంలోకి లాక్కుపోతున్నారు. ఆ ప్రమాదంలోంచి దేశాన్ని రక్షించుకోవాలంటే దేశ పౌరులంతా వివేకం ప్రదర్శించాలి. సైన్సును ఒక వెన్నెముకగా చేసుకుని ప్రగతి పథంలోకి నడవాలి.

మూఢత్వాన్ని వదిలి, చేతనత్వం లోకి రావాలంటే – మనం మన రాజ్యాంగంలో రాసుకున్న 51ఏ (హెచ్) స్ఫూర్తిని నిలుపు కోవాలంటే, ప్రతి పౌరుడూ చిత్తశుద్ధితో పని చేయక తప్పదు. ఇప్పటి దేశ కాల పరిస్థితులను చూస్తుంటే, ఇక ఆ దిశలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచించి ఆచరించాల్సిన అవసరం వచ్చిందని అనిపిస్తోంది.

ఇప్పుడు ప్రజల చేతిలో ఉన్న ఆయుధం – ప్రశ్న! ప్రశ్నలోంచి ఎదు గుతూ వచ్చిందే సైన్సు!! ఈ సైన్సు అంత ముఖ్యమైందిగా ఎందుకయ్యిందీ? అంటే చీకటిలోంచి వెలుగులోకి వెళ్ళాలంటే సైన్సే ఆసరా కాబట్టి. అనాగరికతనూ, మూర్ఖత్వాన్నీ వదిలి విశాల విశ్వంలో అత్యాధునిక మానవులుగా నిలబడాలంటే సైన్సు తప్ప మరో మార్గం లేదు. అన్యాయాల్ని, అబద్ధాల్ని, దుర్మార్గాల్ని ఛేదించాలంటే తీసుకోక తప్పదు సైన్సు సహాయం. అలాగే ఇప్పుడు ప్రభుత్వాల మూఢత్వం బద్దలు కొట్టాలన్నా, మనకున్నది ఒక్కటే పదునైన ఆయుధం – అదే సైన్స్!

– డా॥ దేవరాజు మహారాజు, సాహితీవేత్త, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్
(నేడు నేషనల్ సైన్స్ డే)

పాలనలో సమన్వయ లోపం

అభిప్రాయం



జాన్‌సన్ చోరగుడి

ఈ నెల 11న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అధ్యక్షతన ప్రభుత్వ కార్యదర్శులు, శాఖాధిపతులు, మంత్రుల సమీక్షా సమావేశం 12 గంటల పాటు జరిగింది. గత అనుభవంతో సీబీఎస్ త్వరితంగా పరిస్థితుల్ని అదుపులోకి తెచ్చుకోవలసి ఉండగా, ఇప్పటికీ మూడుసార్లు కలెక్టర్ల సమావేశాలు నిర్వహించి, ఎనిమిది నెలలుగా నిత్యం ఏదో ఒక శాఖ సమీక్ష చేస్తున్నా... మళ్ళీ మరో సమన్వయ సమావేశం ఎందుకు నిర్వహించినట్లు? నిజానికి ఐదేళ్ళ వైసీపీ పాలన తర్వాత 'బ్యురోక్రసీ' వైఖరితో 'కూటమి' ప్రభుత్వం సమన్వయ సమస్య ఏదైనా ఎదుర్కొంటున్నదా? అనేది ఇక్కడ కీలకం.

కొత్తగా 13 జిల్లాలు ఏర్పడిన 2022 ఉగాది నాడు జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జగన్ మోహన్ రెడ్డి– 'సస్టెయినబుల్ డెవలప్మెంట్ గోల్స్' సాధించే దిశలో 'స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్' (ఎస్‌ఓపీ) పాటించి తీరాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. 'సరళీకరణ' కాలంలో పొలిటికల్ ఎగ్జిక్యూటివ్ అధికారులను 'మార్గదర్శక నిబంధనలు దాటడానికి వీలులేదు' అనే మాట పైకి అనడం చిన్న విషయం కాదు. ఈ మార్పుకు కారణం, గతంలో పాలన 'పిరమిడ్' తరహాలో పైన ఒక్కరిదే నిర్ణయమైతే, దిగువ పలు అంచెల్లో దాన్ని అమలుచేసే యంత్రాంగం ఉండేది. వైసీపీ ప్రభుత్వంలో పైన ఉండే నిర్ణయ శిఖరం 'చతురస్రం'గా మారింది. విధాన నిర్ణయంలో సమష్టి బాధ్యత వచ్చింది. మండల గ్రామ సచివాలయ సిబ్బంది నిర్ణయాల అమలుకు దఖలు పడ్డారు. సీబీఎస్ శైలి దీనికి పూర్తిగా భిన్నమైంది.



రాజకీయ నాయకుల నిర్ణయాల అమలుకు మాత్రమే ఐఏఎస్‌లను పరిమితం చేస్తే, తదుపరి పరిణామాలకు జడిసి కొందరు అధికారులు పోస్టులు మారుతున్నారు. సీఎం తనది 'పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్' అని కలెక్టర్ల సమావేశంలో చెప్పడం అంటే, అది 'నీతి ఆయోగ్' అయినా, ప్రపంచ బ్యాంకు షరతులు అయినా మాకు వర్తించవు' అని చెప్పడమే అవుతుంది. సీఎం కలెక్టర్లకు చెప్పిందే సెక్రటరీలకు వర్తిస్తుంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వంలో బహుశా వేగంగా కదలని 'ఫైళ్ళు' ఈ సమావేశ నిర్ణయానికి కారణం కావొచ్చు.

అయితే, అధికారులు ఉన్నదే వారు తమ బాధ్యతలు తాము నిర్వర్తించడానికి కనుక... ఇక్కడ 2019 ఎన్నికల ముందు జరిగింది ఒకటి చెప్పాలి. 'సొసైటి ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ' ('సెర్ప్') సంస్థ 2019 ఫిబ్రవరి 16 నాటికి 'ఆంధ్రప్రదేశ్ రూరల్ ఇంక్లూజివ్ గ్రోత్ ప్రాజెక్టు, సోషల్ మేనేజ్మెంట్ ఫ్రేం వర్క్' పేరుతో ఒక డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. ఈ పనిలో ప్రపంచ బ్యాంక్‌ది ప్రధాన భూమిక. రాష్ట్ర విభజన జరిగిన నాలుగున్నర ఏళ్ల తర్వాత, ఎన్నికల ముందు పేదరిక నిర్మూలన కొరకు రూపొందించిన అధికారిక 'డాక్యుమెంట్' ఇది. ఇది జరిగిన నాలుగు నెలలకు రాష్ట్రంలో ప్రభుత్వం మారింది.

మనకు 'నెట్'లో అందుబాటులో ఉన్న ఈ పత్రం– 'వైరుధ్య – ఆంధ్రప్రదేశ్' అనే ముందుమాటతో మొదలవుతుంది. అందులో – 'ఇక్కడ ఒకపక్క వృద్ధి స్పష్టంగా కనిపిస్తున్నది. విద్యుత్తు, మౌలిక వసతుల కల్పన, పరిశ్రమలు, ఐటీ వృద్ధికి పబ్లిక్–ప్రైవేట్ పెట్టుబడులు మెండుగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో పేదరికం కూడా తగ్గుతున్నది. కానీ ఇక్కడి వ్యవసాయ రంగంలో రైతుల వెతలు అలాగే ఉన్నాయి. సామాజిక మానవీయ విలువల సూచీ అట్టడుగున ఉంది. ఇక్కడి మహిళా స్వయం సహాయ సంఘాల చొరవ గొప్ప మార్పుకు నాంది పలికినా అది ఎస్సీ, ఎస్టీల విషయంలో సామాజిక పెట్టుబడిగా రూపాంతరం చెందలేదు. దాంతో వారి ఆరోగ్యం, విద్య, పారిశుద్ధ్య వసతుల మెరుగుదలను అది ఏ మాత్రం ప్రభావితం చేయలేక మినిమమ్ డెవలప్మెంట్ గోల్స్ (ఎండీజీ) వద్దకు వారిని చేర్చలేకపోయింది.'

ఇది చదివాక, మన కామన్ సెన్స్‌కు వచ్చే ప్రశ్నలు రెండు. ఈ పత్రంలోని అంశాలు తన ప్రభుత్వ కృషి ఫలితం అని సీబీఎస్... పైకి అనకపోవడానికి కారణం ఏమిటి? ఈ నివేదికలో గుర్తించిన వ్యత్యాసాలను అధిగమించేలా తదుపరి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తమ పథకాలను అమలు చేసింది. అయితే వాటిలో లోపాలు ఉంటే వాటిని చూపడం కాకుండా, 'సంక్షేమమేనా... అభివృద్ధి ఏదీ?' అంటూ ముప్పేట దాడి చేయడం ఏమిటి? ఈ 'పత్రం' సీబీఎస్ ప్రాధాన్యాలలోని అంశం కాకపోవచ్చు. అలాగే పేదలకు మేలు చేసేది కనుక వైసీపీ దాన్ని తన మేనిఫెస్టోలో చేర్చి ఉంటుంది. ఇప్పుడు కూడా 'కూటమి' దాని ఊసు ఎత్తడం లేదంటే దాన్ని అమలుచేసే ఆలోచన లేక కావొచ్చు.

వ్యాసకర్త అభివృద్ధి–సామాజిక అంశాల వ్యాఖ్యాత

విశేషాల శుభమాసం

పవిత్ర రమజాన్ అత్యంత శుభప్రదమైన నెల. మానవుల మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి, జీవన సాఫల్యానికి కావలసిన అనేక అంశాలు దీనితో ముడిపడి ఉన్నాయి. మానవాళికి మార్గదర్శనం చూపే పవిత్ర ఖురాన్ ఈ నెలలోనే అవతరించింది. 'రోజా' వ్రతం విధి గావించబడిందీ ఈ నెలలోనే. వెయ్యి నెలలకన్నా విలువైన రాత్రి అని చెప్పబడిన 'లైలతుల్ ఖద్ర్ / షబెఖద్ర్' ఈ నెలలోనే ఉంది. ఈ నెలలో చేసే ఒక్కో మంచి పనికి అనేక రెట్ల పుణ్యఫలం లభిస్తుంది. సహజంగా ఈ నెలలో అందరూ సత్కార్యాలవైపు అధికంగా మొగ్గుచూపుతారు. దుష్కార్యాలు గణనీయంగా తగ్గిపోతాయి. సమాజంలో ఒక మంచి మార్పు కనబడుతుంది. ఫిత్రా ఆదేశాలు కూడా ఈ నెలలోనే అవతరించాయి. 'ఫిత్రా' అన్నది పేద సాదల హక్కు. దీనివల్ల వారికి కాస్తంత ఆర్థిక వెసులుబాటు లభిస్తుంది. ఎక్కువ శాతం మంది 'జకాత్' కూడా ఈ నెలలోనే చెల్లిస్తారు. ఇదికూడా పేదసాదల ఆర్థిక అవసరాలు తీర్చడంలో గణనీయంగా తోడ్పడుతుంది. ఈ నెలలో 'తరావీహ్' నమాజులు ఆచరించబడతాయి. అదనపు పుణ్యం మూటకట్టుకోడానికి ఇదొక సువర్ణ అవకాశం. ఈ నెలలో చిత్తశుద్ధితో రోజా (ఉపవాస దీక్ష) పాటించేవారి గత అపరాధాలన్నీ మన్నించబడతాయి. ఉపవాసులు 'రయ్యాన్' అనే ప్రత్యేక ద్వారం గుండా స్వర్గప్రవేశం చేస్తారు. ఈ విధమైన అనేక ప్రత్యేకతలు ఉండబట్టే దేవుడు ఈ నెలను బహుళ ప్రయోజనకారిగా తీర్చిదిద్దాడు. మానవుల ఇహపర ప్రయోజనాలకు, సాఫల్యానికి ఇతోధికంగా దోహదపడే నెల రమజాన్.



కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోడానికి శక్తివంచన లేని కృషి చెయ్యాలి. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఉపవాసవ్రత ఉద్దేశ్యాన్ని, లక్ష్యాన్ని కూడా దేవుడు చాలా స్పష్టంగా విశదీకరించాడు. మానవ సమాజంలో భయభక్తుల వాతావరణాన్ని, నైతిక, మానవీయ విలువలను, బాధ్యతాభావం, జవాబుదారీతనాన్ని పెంపొందించడమే ఉపవాసాల ధ్యేయం. మానవ సహజ బలహీనతల వల్ల ఏవైనా చిన్నాచితకా తప్పొప్పులు దొర్లిపోతూ ఉంటాయి. ఈ లోపాల నుండి ఉపవాసాన్ని రక్షించి పరిశుద్ధ పరచడానికి ముహమ్మద్ ప్రవక్త(స) ఫిత్రాలు చెల్లించమని ఉపదేశించారు.

– యండి. ఉస్మాన్ ఖాన్
(రమజాన్ మాసం ప్రారంభం కానున్న సందర్భంగా)

గ్రహం అనుగ్రహం శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిర ఋతువు, మాఘ మాసం, తిథి: అమావాస్య ఉ.7.17 వరకు, తదుపరి ఫాల్గుణ శుద్ధ పాడ్యమి తె.5.30 వరకు (తెల్లవారితే శనివారం), నక్షత్రం: శతభిషం ప.3.05 వరకు, తదుపరి పూర్వాభాద్ర, వర్జ్యం: రా.9.10 నుండి 10.38 వరకు, దుర్ముహూర్తం: ఉ.8.43 నుండి 9.31 వరకు, తదుపరి ప.12.38 నుండి 1.26 వరకు, అమృత ఘడియలు: ఉ.8.10 నుండి 9.42 వరకు; రాహుకాలం: ఉ.10.30 నుండి 12.00 వరకు, యమగండం: ప.3.00 నుండి 4.30 వరకు, సూర్యోదయం: 6.24, సూర్యాస్తమయం: 6.01.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును. టోల్ ఫ్రీ నం: 1800 425 9899

జగన్ హయాంలో టూవీలర్ల జోరు

ఆంధ్రప్రదేశ్‌లో 2019-24 మధ్య వైఎస్ జగన్ పాలనలో సంక్షేమం - అభివృద్ధి జోడు గుర్రాలుగా పాలన సాగించడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు గతంలో ఎన్నడూ లేని విధంగా పెరిగాయి. అందుకు నిదర్శనం.. రాష్ట్రంలో ద్విచక్ర వాహనం ఉన్న కుటుంబాల సంఖ్య 2016 నుంచి 2024 మధ్య దాదాపు రెట్టింపు కావడమే. మరే రాష్ట్రంలోనూ ఈ స్థాయి పెరుగుదల నమోదు కాలేదు. 2024లో దేశంలో ద్విచక్ర వాహనాలున్న కుటుంబాల సగటు 59.2 శాతం కాగా ఏపీలో ఇది 75 శాతం.

రాష్ట్రం	సంవత్సరాల వారీగా ద్విచక్ర వాహనాలు ఉన్న కుటుంబాల శాతం		
	2018	2022	2024
పంజాబ్	77.7	81.9	86
తమిళనాడు	67.5	77.2	80.4
ఆంధ్రప్రదేశ్	47.9	65.7	75
హర్యానా	65.2	70.8	73.7
కర్ణాటక	57.7	68.1	73.6
గుజరాత్	55.1	78.6	72.7
రాజస్థాన్	53	68.4	72.4
తెలంగాణ	53.8	71.3	71.8



ఆధారం : అసర్ 2024 నివేదిక

జర్నలిస్టుల అక్రెడిటేషన్ల గడువు పొడిగింపు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో జర్నలిస్టుల అక్రెడిటేషన్ గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తున్నట్లు ప్రభుత్వం గురువారం ప్రకటించింది. గతంలో ఇచ్చిన అక్రెడిటేషన్ పొడిగింపు గడువు నేటితో ముగియనుండటంతో తాజాగా..మే 31 వరకు వీటి గడువును పొడిగించింది. కొత్త అక్రెడిటేషన్‌లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం గతంలో ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీ నిబంధనలను తయారు చేసి ప్రభుత్వానికి ఇచ్చింది. ఈ క్రమంలోనే తొలుత ఈ ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకూ 2 నెలలు పాత అక్రెడిటేషన్ల గడువు పొడిగించింది. ప్రభుత్వం ఇప్పటికీ ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో మరో మూడు నెలలు గడువు పొడిగించాల్సి వచ్చింది.

5న కౌలు రైతుల సమస్యలపై ధర్నా

సాక్షి, అమరావతి : సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు మార్చి 5న జిల్లా కేంద్రాల్లోనూ, మార్చి 10న గుంటూరులో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాలను విజయవంతం చేయాలని ఏపీ కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి జమలయ్య గురువారం పిలుపునిచ్చారు. కౌలు రైతులకూ పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఆర్బీఐ నిబంధనల సాకుతో కౌలు రైతులకు హామీ లేకుండా పంట రుణాలు ఇవ్వటం లేదన్నారు. సాగు చేయని వారికి కిసాన్ క్రెడిట్ కార్డులిచ్చి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

వీవీఐపీల ప్రయాణాలకు రూ.18.70 కోట్లు

సాక్షి, అమరావతి: వీవీఐపీలు వినియోగించిన హెలికాప్టర్, ఎయిర్ క్రాఫ్టల చార్జీల నిమిత్తం ప్రభుత్వం రూ.18.70 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ (రాజకీయ) ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఉత్తర్వులిచ్చారు. ఈ ఆర్థిక ఏడాదిలో మూడు, నాలుగో త్రైమాసికంలో వీవీఐపీల హెలికాప్టర్, ఎయిర్ క్రాఫ్టల చార్జీలు చెల్లించడానికి ఈ మొత్తాన్ని ఏపీ ఏవియేషన్ కార్పొరేషన్‌కు గ్రాంట్‌గా చెల్లిస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. వీవీఐపీలంటే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ హెలికాప్టర్‌ను, ఎయిర్ క్రాఫ్టలను ఎక్కువగా వినియోగిస్తున్న విషయం తెలిసిందే. సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసం నుంచి సచివాలయానికి వెళ్లేందుకు కూడా హెలికాప్టర్ వినియోగిస్తున్నారు.

'సర్వే' విధులు నిర్వహించకుంటే క్రమశిక్షణ చర్యలే

గ్రామ/వార్డు సచివాలయ శాఖ ఆదేశాలు

సాక్షి అమరావతి: గ్రామ/వార్డు సచివాలయ శాఖ ద్వారా నిర్వహించే పలు రకాల సర్వే కార్యక్రమాల్లో గ్రామ/వార్డు సచివాలయాల్లో పనిచేసే అన్ని కేటగిరీ ఉద్యోగులు పాల్గొనేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆ శాఖ డైరెక్టర్ శివప్రసాద్ గురువారం ఆదేశాలిచ్చారు. పలు కేటగిరీ ఉద్యోగులు వారి మాతృశాఖకు సంబంధించి విధుల్లో పాల్గొంటున్నారని, సర్వే విధుల్లో పాల్గొనని కారణంగా ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో ఆయా సర్వేలు పూర్తవలేకపోతున్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. సచివాలయ ఉద్యోగులందరూ తమ మాతృశాఖకు సంబంధించిన విధులతో పాటు సర్వే విధుల్లో కూడా పాల్గొనాలని, అలా పాల్గొనని సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించాలని కలెక్టర్లను ఆదేశించారు.

'ఉత్పత్తులకు' అధిక ధరలు కల్పించాలి: మంత్రి కొండపల్లి



సాక్షి, అమరావతి: స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతు ఉత్పత్తి సంస్థలు తయారు చేసిన ఉత్పత్తులకు అత్యధిక ధర పొందేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, తగిన కార్యాచరణతో ముందుకు సాగాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులకు సూచించారు. ఆయన గురువారం రాష్ట్ర సచివాలయంలోని తన చాంబరులో సెర్ప్ అధికారులు, ఫాంవేద, మిల్లెట్ బ్యాంక్, క్యాపిటల్ మేనేజ్‌మెంట్ సర్వీస్, ఫ్లిప్‌కార్ట్ కంపెనీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతు ఉత్పత్తి సంస్థల సభ్యుల ఆలోచనలకు అనుగుణంగా అధికారుల కార్యాచరణ ఉండాలని మంత్రి సూచించారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును

No. : B/SG.Tender Notice/ 32-34/2024-25, తేది : 27.02.2025

PUB/0213

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం దారు దిగువ తెలిపిన పని కొరకు తేది : 24.03.2025న 15.30 గం.ల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం. 1 : టెండరు ప్రకటన నం. : SCR-BZA-SNT-E32-OT24-25, తేది : 27.02.2025, పనిపేరు : విజయవాడ డివిజన్ : విజయవాడ డివిజన్‌లో మచిలీపట్నం, నర్సాపూర్, భీమవరం టౌన్ మరియు గుడివాడ స్టేషన్ల వద్ద ప్రతిపాదిత 12 మీ. వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకు సంబంధించిన టెలికాం ఏర్పాట్లు. **బయానా :** రూ. 30,800/-. **మొత్తం :** రూ. 15,37,167.00, **పూర్తి చేయు కాలము :** 06 నెలలు, **CTB :** రూ. లేదు.

క్ర.సం. 2 : టెండరు ప్రకటన నం. : SCR-BZA-SNT-E34-OT24-25, తేది : 27.02.2025, పనిపేరు : విజయవాడ డివిజన్ : విజయవాడ డివిజన్‌లో అనకాపల్లి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, సామర్లకోట, అనపర్తి, కాకినాడ టౌన్, తెనాలి, సింగరాయకొండ, ఒంగోలు, గుణదల, బాపట్ల మరియు చీరాల స్టేషన్ల వద్ద ప్రతిపాదిత 12 మీ. వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకు సంబంధించిన టెలికాం ఏర్పాట్లు. **బయానా :** రూ. 91,800/-. **మొత్తం :** రూ. 45,90,655.64, **పూర్తి చేయు కాలము :** 12 నెలలు, **CTB :** రూ. లేదు.

వివరణ : ముగింపు తేది మరియు సమయం . సమయం : 15.30 గం.లు, తేది : 24.03.2025.

1. కాగోరు టెండరుదారులు ఏదైనా టెండరు కొరకు ఏవైనా మార్పులు / సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేది ముందు వెబ్‌సైట్ "www.ireps.gov.in"ను దర్శించాలని సూచించడమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (S&T), విజయవాడ

A0275

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

ఇమామ్, మౌజాన్లకు గౌరవ వేతనం ఇచ్చేశాం..

మంత్రి ఫరూక్ వెల్లడి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఇమామ్, మౌజాన్లకు ఆరు నెలల గౌరవ వేతనం చెల్లింపు ప్రక్రియను పూర్తి చేసినట్లు న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు వేల మంది ఇమామ్‌లు, ఐదువేల మంది మౌజాన్లకు ఆరు నెలల గౌరవ వేతనం చెల్లిస్తూ ప్రభుత్వం ఈ నెల రూ.18న రూ.45కోట్లు విడుదల చేసిందని తెలిపారు. గౌరవ వేతనాన్ని అందుకున్న ఇమామ్‌లు, మౌజాన్లు రంజాన్ ముందు చంద్రన్న కానుక అందిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

సాక్షి, అమరావతి: స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని డిస్కంలు ప్రతిపాదించిన స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తప్పనిసరి చేస్తూ ఏపీఈఆర్సీ ఇచ్చిన తీర్పును సీపీఎం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఈ తీర్పును తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్సీ. జి2.217/2024 తేది: 25-02-2025.

ఫారము-6(ఎ)

2013 వ సంవత్సరము 30వ చట్టం భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టంపరిహారం పొందేహక్కు పారదర్శకత చట్టములో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2018 లోరూల్-19 సబ్రూల్-(1) ను అనుసరించి.

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్‌లో చూపబడిన **శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గుడ్లూరు మండలం, చేవూరు** గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా **ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్, కాకినాడ వారు పారిశ్రామిక కూడలి/ పరిశ్రమలు** స్థాపించుట కొరకు భూములు అవసరమై ఉన్నవని కోరినందున మరియు శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు అవసరమని భావించినందున భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలో పునరుపాధికల్పన చట్టం - 2013 నందలి II వ విభాగపు I వ ఉప విభాగములలోని నిబంధనలనుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఎరుక నిమిత్తము ఇందుమూలంగా నోటీసు జారీ చేయడమైనది.

2018 భూసేకరణ, పునరావాసము, పునఃస్థాపనలో నిష్పాక్షిక నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పునః‌లో నిష్పాక్షిక నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013లో 30 వ చట్టం) సెక్షన్ 10ఎ ప్రకారము **గుడ్లూరు మండలం, చేవూరు** గ్రామం నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియూ లేవు.

పై చట్టం లోని సెక్షన్ 11 (4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి **శ్రీయుత జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మరియు శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ (యల్.ఎ.యూనిట్), కావలి** వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకము మరియు కొనుగోలు (క్రయ విక్రయాలు) ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టం లోని సెక్షన్ -15 ననుసరించి భూ సేకరణ పై ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములోగా శ్రీయుత జిల్లా కలెక్టరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మరియు **శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ (యల్.ఎ.యూనిట్), కావలి** వారి ఎదుట అభ్యంతరాలు దాఖలు చేసుకొనవచ్చును.

పై అవసర నిమిత్తమై **గుడ్లూరు మండలం, చేవూరు గ్రామము** నందు గల ఈ క్రింద పొందుపరచిన విధముగా **య.407.61సెంట్ల** భూమిని భూసేకరణ కొరకు నోటిఫికేషన్ జారీ చేయడమైనది

షెడ్యూల్

జిల్లా : యస్.పి.యస్.ఆర్ నెల్లూరు మండలం:గుడ్లూరు గ్రామం: చేవూరు

వరుస సంఖ్య	సర్వే నెం	మొత్తం విస్తీర్ణం ఎకరాలు	భూమి వర్గీకరణ	సేకరించిన విస్తీర్ణం ఎకరాలు	సంబంధిత ఆసామి పేరు మరియు పట్టాదారుని చిరునామా పట్టాదారు/అనుభావదారు	సరిహద్దులు దక్షిణం	ఉత్తరం	తూర్పు	పడమర	చెట్లు మరియు ఇతర నిర్మాణాలు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	13	1.68	పట్టా	0.19	ఇతరులు	12	399	11	14	
2	279	2.99	పట్టా	0.82	ఇతరులు	281	341	280	278	
3	280	3.84	పట్టా	0.17	పమిడిపద్మజ (కోటేశ్వరరావు)	281	340	339	279	
4			పట్టా		నూతలపాటిరవి (అంతయ్య)	281	340	339	279	
5			పట్టా		నూతలపాటిరమాదేవి (కొండపనాయుడు)	281	340	339	279	
6			పట్టా		నూతలపాటిజయమ్మ (వెంకయ్య)	281	340	339	279	
7			పట్టా		ఉప్పుగోపాలరాజు (పెద వెంకయ్య)	281	340	339	279	
8	319	1.70	పట్టా	0.09	ఇతరులు	318	320	352	316	
9	320	1.73	పట్టా	0.27	నక్కలవెంకటేశ్వర్లు (వెంకయ్య)	319	321	352	322	
10			పట్టా		నలగర్లసరోజనమ్మ (వెంకటేశ్వర్లు)	319	321	352	322	
11	333	8.56	పట్టా	0.02	ఇతరులు	321	334	352	332	
12	340	6.40	పట్టా	0.93	రాయణివెంకమ్మ (పాపారావు)	280	348	338	342	
13			పట్టా		శెట్టిపల్లిమరియమ్మ (వెంకటేశ్వర్లు)	280	348	338	342	
14			పట్టా		రాయణిపిచ్చయ్య (చిన్నయ)	280	348	338	342	
15			పట్టా		రాయనిపిచ్చయ్య (చిన సుబ్బయ్య)	280	348	338	342	
16			పట్టా		రాయణిపద్మ (శేషయ్య)	280	348	338	342	
17			పట్టా		రాయణిసుబ్బారావు (పాపయ్య)	280	348	338	342	
18			పట్టా		రాయనిసుబ్బమ్మ (వెంకటేశ్వర్లు)	280	348	338	342	
19			పట్టా		రాయణిచెంచయ్య (పాపయ్య)	280	348	338	342	
20			పట్టా		రాయనిహనుమంత రావు (పాపారావు)	280	348	338	342	
21			పట్టా		రాయినికోటేశ్వరి (సుబ్బారావు)	280	348	338	342	
22			పట్టా		రాయనిశ్రీదేవి (వెంకటేశ్వరరావు)	280	348	338	342	
23	341	1.69	ఇనామ్	0.02	ఇతరులు	279	343	342	272	
24	343	1.19	పట్టా	0.01	ఇతరులు	341	344	347	271	
25	346	1.85	పట్టా	0.47	ఇతరులు	347	549	351	345	
26	347	2.58	పట్టా	0.49	ఇతరులు	348	344	350	343	
27	349	3.12	పట్టా	0.82	ఇతరులు	340	347	350	348	
28	370	3.07	పట్టా	0.11	ఇతరులు	371	369	374	352	
29	371	3.21	పట్టా	0.15	ఇతరులు	372	370	374	373	
30	373	0.62	పట్టా	0.40	ఇతరులు	374	370	372	352	
31	384	5.53	పట్టా	0.62	ఇతరులు	385	375	388	383	
32	388	7.69	పట్టా	0.28	ఇతరులు	397	375	390	386	
33	396	2.17	పట్టా	0.03	ఇతరులు	397	395	405	388	
34	397 -2	5.86	పట్టా	0.08	ఇతరులు	399	396	398	387	
35	397 -3	1.62	పట్టా	0.29	ఇతరులు	399	396	398	387	
36	397 -4	0.58	పట్టా	0.13	ఇతరులు	399	396	398	387	
37	403 -1	3.00	చుక్కల భూమి	0.18	ఇతరులు	404	415	చెన్నయపాలెం	409	
38	424	2.29	పట్టా	0.24	ఇతరులు	375	426	423	425	
39	426	3.22	పట్టా	0.02	ఇతరులు	424	427	423	425	
40	430	2.46	పట్టా	0.13	దాసరిరమణమ్మ (తిరుపాలు)	425	431	429	374	
41			పట్టా		నక్కలశేషయ్య (యలమానియా)	425	431	429	374	
42			పట్టా		కాపులూరి అనురాధ (శ్రీనివాసులు)	425	431	429	374	
43	494	8.00	చుక్కల భూమి	0.13	ఇతరులు	495	510	490	498	
44	509	5.72	చుక్కల భూమి	0.11	ఇతరులు	498	510	494	508	
45	513	14.08	చుక్కల భూమి	0.12	ఇతరులు	514	రుద్రకోట	512	519	
46	515	18.10	చుక్కల భూమి	0.05	ఇతరులు	510	514	517	516	
47	540	6.08	చుక్కల భూమి	0.70	ఇతరులు	543	539	538	541	
48	550	1.63	చుక్కల భూమి	0.01	ఇతరులు	345	551	549	553	
49	554	1.12	చుక్కల భూమి	0.14	ఇతరులు	557	869	553	555	
50	559	1.67	పట్టా	0.11	ఇతరులు	560	558	553	561	
51	560	4.22	పట్టా	0.05	ఇతరులు	270	559	553	561	
52	563	6.94	పట్టా	0.25	ఇతరులు	562	564	557	565	
53	565	0.94	చుక్కల భూమి	0.15	ఇతరులు	573	566	563	572	
54	570	3.96	చుక్కల భూమి	0.09	ఇతరులు	571	569	566	853	
55	571	1.23	పట్టా	0.99	ఉప్పుటూరిలక్ష్మమ్మ (వెంకటసుబ్బయ్య)	576	572	574	852	
56	572	1.92	పట్టా	0.44	గోచిపటాలమోష (రామయ్య)	574	570	565	570	
57			పట్టా		చేబ్రోలుయానాది నాయుడు (రామయ్య)	574	570	565	570	
58			పట్టా		చేబ్రోలుశ్రీనివాసులు (తాతయ్య)	574	570	565	570	
59			పట్టా		చేబ్రోలుమల్లిక (శ్రీ రాములు)	574	570	565	570	
60			పట్టా		చేబ్రోలువెంకటేశ్వర్లు (రామయ్య)	574	570	565	570	
61			పట్టా		చేబ్రోలుకృష్ణయ్య (రామయ్య)	574	570	565	570	
62	574	1.81	పట్టా	1.68	గుమ్మడిదలవిజయ (కొండలరావు)	575	572	573	576	
63			పట్టా		ఉప్పుటూరిలక్ష్మమ్మ (వెంకటసుబ్బయ్య)	575	572	573	576	
64			పట్టా		ఇతరులు	575	572	573	576	
65	575 -1	0.36	పట్టా	0.36	గొడపేరు ఆనందరావు (వేమయ్య)	233	574	234	576	
66			పట్టా		ఇతరులు	233	574	234	576	
67	575 -2	0.06	పట్టా	0.60	గొడపేరు ఆనందరావు (వేమయ్య)	233	574	234	576	
68	576	2.18	పట్టా	2.18	గుమ్మడిల విజయ (కొండలరావు)	580	571	574	577	
69			పట్టా		ఉప్పుతూరిలక్ష్మమ్మ (వెంకటసుబ్బయ్య)	580	571	574	577	
70			పట్టా		ఇతరులు	580	571	574	577	
71	578	3.42	పట్టా	3.42	చేవూరువెంకట సుబ్బారావు (వెంకట రమణయ్య)	579	552	577	849	
72			పట్టా		ఇతరులు	579	552	577	849	
73	581	5.68	చుక్కల భూమి	6.68	తాళ్లపల్లి రోహినమ్మ (అచ్చయ్య)	225	848	580	582	
74			చుక్కల భూమి		ఇతరులు	225	848	580	582	
75	582	2.15	పట్టా	2.15	పీసీడిపీరబాబు (సోమనాయుడు)	601	586	581	583	
76			పట్టా		పినిడిశ్రీహరి బాబు (బ్రహ్మయ్య)	601	586	581	583	
77			పట్టా		పీసీడుహరిబాబు (వెంకయ్య)	601	586	581	583	
78			పట్టా		ఇతరులు	601	586	581	583	
79			పట్టా		బానంవెంకటేశ్వర్లు (నరసపనాయుడు)	601	586	581	583	
80	583	6.40	పట్టా	6.33	యల్లంటివెంకటేశ్వర్లు (చిన కొండయ్య)	601	585	582	584	
81			పట్టా		పీసీడిపీరబాబు (సోమనాయుడు)	601	585	582	584	
82			పట్టా		పినిడిశ్రీహరి బాబు (బ్రహ్మయ్య)	601	585	582	584	
83			పట్టా		ఇతరులు	601	585	582	584	
84	585	19.52	పట్టా	0.41	ఇతరులు	583	593	850	584	
85	586	6.00	పట్టా	6.00	శింగమనేని వెంకట సుజాత (గోపాల కృష్ణమూర్తి)	582	850	849	583	
86			పట్టా		మాలేపాటిరమణారావు (వెంకట నరసయ్య)	582	850	849	583	
87			పట్టా		ఇతరులు	582	850	849	583	
88	587	5.66	పట్టా	0.01	ఇతరులు	867	589	532	872	
89	595	13.73	చుక్కల భూమి	0.09	ఇతరులు	596	594	585	600	
90	597	4.66	చుక్కల భూమి	3.97	ఇతరులు	181	181	601	181	
91	597		చుక్కల భూమి	0.69	సుదర్శి అదిలక్ష్మమ్మ (రమణయ్య)	181	181	601	181	
92	599	3.90	చుక్కల భూమి	3.90	ఇతరులు	606	881	881	600	
93	604	2.01	పట్టా	2.01	ఇతరులు	605	603	605	603	
94	613	3.36	పట్టా	3.36	షేక్ షఫీ అహ్మద్ (హాజీబాషా)	614/ఏ	923	614/బి	924	
95			పట్టా		షేక్ ఖాజా రహంతుల్లా (జమాల్ సాహెబ్)	614/ఏ	923	614/బి	924	
96			పట్టా		షేక్ ఐజాజ్ అహ్మద్ (హజ్జీ బాషా)	614/ఏ	923	614/బి	924	
97			పట్టా		షేక్ అబ్దుల్ షఫీ (అజీజ్ బాషా)	614/ఏ	923	614/బి	924	
98	614 -A	2.84	చుక్కల భూమి	2.84	ఇతరులు	926	737/బి	607	614/ఏ	
99	619	10.56	చుక్కల భూమి	3.30	బొద్దు జయలక్ష్మి (హరి బాబు)	615	904	620	615	
100			చుక్కల భూమి	2.80	సొర్ణ చెన్నమ్మ (వెంకటేశ్వర్లు)	615	904	620	615	
101			చుక్కల భూమి	2.60	పత్రియానదమ్మ (రమణయ్య)	615	904	620	615	
102			చుక్కల భూమి	1.86	ఇతరులు	615	904	620	615	
103	621	3.57	పట్టా	1.19	తుమ్మలచిన మాల కొండయ్య (నారయ్య)	906	934	622	935	
104			పట్టా	2.38	ఇతరులు	906	934	622	935	
105	622	2.00	పట్టా	0.58	వేజల్ల శ్రీనివాసరావు (వెంకటేశ్వర రాజు)	905	934	648	621	
106			పట్టా	0.58	వనపాలవిజయలక్ష్మి (వెంకటేశ్వర రాజు)	905	934	648	621	
107			పట్టా	0.09	తుమ్మలచిన మాల కొండయ్య (నారయ్య)	905	934	648	621	
108			పట్టా	0.75	ఇతరులు	905	934	648	621	
109	623	2.03	పట్టా	1.52	వనపాలవెంకటేశ్వర్లు (కృష్ణం రాజు)	624	648	626	622	
110			పట్టా	0.51	వెజెల్లాసత్యవతి	624	648	626	622	
111	624	0.83	పట్టా	0.55	పత్రేపార్వతమ్మ (చంద్రయ్య)	911	623	625	908	
112			పట్టా	0.28	వెజెల్లాసత్యవతి	911	623	625	908	
113	625	1.97	పట్టా	1.97	వనపలవెంకటేశ్వర్లు (కృష్ణం రాజు)	911	627	626	624	
114	626	2.61	పట్టా	0.12	కటకంతిరుపతిరావు (వెంకటేసు)	911	627	628	625	
115			పట్టా	0.12	కటకంవెంకట్రావు (వెంకటేసు)	911	627	628	625	
116			పట్టా	0.48	నల్లపులమమత (వెంకట సుబ్బయ్య)	911	627	628	625	
117			పట్టా	0.23	కటకంలీలాకుమారి (లక్ష్మయ్య)	911	627	628	625	
118			పట్టా	1.66	వనపాలరాఘవరాజు (కృష్ణంరాజు)	911	627	628	625	
119	627	2.01	పట్టా	1.01	కట్టాసుబ్బమ్మ (వెంకయ్య)	648	623	648	625	
120			పట్టా	1.00	పత్రేఆదిలక్ష్మి (వెంకటయ్య)	648	623	648	625	

(మిగతా 7వ పేజీలో...)

కొంచెం అతి ఖర్చుకు 100 కోట్ల మంది దూరం

అత్తెసరు ఆదాయమే అందుకు కారణం

- భారత్‌లో 10 శాతం మంది దగ్గరే 57.7 శాతం సంపద
- 50 ఏళ్ల కనిష్టానికి మధ్యతరగతి వర్గం పొదుపు
- వారిలో సగం మందికి పదేళ్లుగా వేతన పెంపే లేదు
- అనూహ్యంగా విస్తరిస్తున్న అసమానతలు: బ్లూమ్ వెంచర్స్

ఆసియాలోనే మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌లో వినియోగదారుల వర్గం పెరగడం లేదు. సంపన్నుల సంపద మాత్రమే పెరుగుతోంది. ఏకంగా 100 కోట్ల మంది వద్ద వస్తువులు, సేవల మీద వెచ్చించేందుకు డబ్బు లేదు! బ్లూమ్ వెంచర్స్ సంస్థ నివేదిక ఈ మేరకు వెల్లడించింది. 143 కోట్ల జనాభాలో అత్యవసరం కాని వస్తువులు, సేవలపై, అంటే ఓ మాదిరి విలాసాలపై ఖర్చు చేసే ప్రజల సంఖ్య చాలా తక్కువని తెలిపింది. వెంచర్ క్యాపిటల్ నివేదిక ప్రకారం దేశంలో 13 నుంచి 14 కోట్ల మందే 'వినియోగ వర్గం'గా ఉన్నారు. కనీసావసరాలకు మించి కొనుగోలు చేయగల సామర్థ్యం వీరికే ఉంది. ఈ వినియోగదారుల వ్యయంపైనే దేశ జీడీపీ ఎక్కువగా ఆధారపడి ఉందని నివేదిక పేర్కొంది. డిజిటల్ చెల్లింపుల సౌలభ్యంతో ఎక్కువ వెచ్చిస్తున్నా చాలావరకు అది అత్యవసర సేవల కోసమే ఉంటోందని తెలిపింది. కొత్త స్టార్టప్‌ల సేవలకు వారు డబ్బు వినియోగించడం లేదని తెలిపింది. భారత్‌లో వినియోగదారుల మార్కెట్ విస్తృతంగా విస్తరించడం లేదని, సంపన్నుల సంఖ్య పెరగడం లేదని, ఉన్నవారే మరింత సంపన్నుల వుతున్నా రని ఈ సర్వే మరోసారి తేల్చిందని నిపుణులంటున్నారు. ఈ మార్పు వ్యాపార ధోరణులను ప్రభావితం చేస్తోందని చెబుతున్నారు.

మధ్యతరగతిపై రోకటిపోటు

1990లో జాతీయాదాయంలో 34 శాతంగా ఉన్న భారతీయ సంపన్నుల వాటా ఇప్పుడు ఏకంగా 57.7 శాతానికి పెరిగింది. దిగువ సగం జనాభా వాటా 22.2 శాతం నుంచి 15 శాతానికి పడిపోయింది. ఆర్థిక పొదుపు కూడా క్షీణిస్తోంది. మెజారిటీ భారతీయుల రుణాలు పెరుగుతున్నాయి. ఆర్థికంగా ఎదుగుతున్న వినియోగదారులు కొనుగోళ్ల కోసం దాదాపుగా రుణాలపై ఆధారపడుతున్నారు. ఈ నేపథ్యంలో అరక్షిత రుణాల నిబంధనలను ఆర్బీఐ కఠినతరం చేయడం వారిని బాగా ప్రభావితం చేస్తోంది. వినియోగదారుల డిమాండ్‌కు ప్రధాన చోదకశక్తిగా ఉన్న మధ్యతరగతి కుంచించుకుపోతోంది. దేశంలో పన్ను చెల్లించే మధ్య తరగతిలో సగం మందికి దశాబ్దం కాలంగా వేతనాల్లో పెరుగుదల లేదు. పైపెచ్చు ద్రవ్యోల్బణంతో పోలిస్తే వారి ఆదాయాలు సగానికి పడిపోయాయి. ఈ ఆర్థిక మాంద్యం మధ్యతరగతి పొదుపును దాదాపుగా నాశనం చేసేసింది. భారతీయ కుటుంబాల నికర ఆర్థిక పొదుపు 50 ఏళ్ల కనిష్టానికి చేరిందని ఆర్బీఐ పదేపదే చెబుతోంది. దాంతో మధ్యతరగతి గృహ వ్యయాలతో ముడిపడ్డ ఉత్పత్తులు, సేవలకు మున్ముందు గడ్డుకాలమేనని నివేదిక సూచిస్తోంది.

ఏఐ దెబ్బ...

సాంకేతికత, యాంత్రీకరణ దెబ్బకు వైట్ కాలర్ ఉద్యోగాలు శరవేగంగా మాయమవుతున్నట్టు మార్సెలస్ నివేదిక హెచ్చరిస్తోంది. క్లరికల్, సెక్రటేరియల్ పోస్టులను క్రమంగా కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత వ్యవస్థలు భర్తీ చేస్తున్నాయి. దాంతో తయారీ రంగంలో పర్యవేక్షక ఉద్యోగాలూ తగ్గుతున్నాయి. ఏఐ తాలూకు ఈ దుష్ప్రభావం గురించి ఆర్థిక సర్వే–2025 కూడా పేర్కొంది. ఏఐ వల్ల ఉత్పాదకత పెరుగుతున్నా కార్మికులపై ఆధారపడే మన ఆర్థిక వ్యవస్థను ఇది దెబ్బ తీస్తుందని హెచ్చరించింది. వృద్ధిని కూడా ఇది దెబ్బ తీస్తుందని ఐఎంఎఫ్ హెచ్చరించింది. పరిస్థితిలో మార్పు రావాలంటే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు, విద్యా సంస్థల మధ్య సహకారం, సమగ్ర విధానం అవసరమని నివేదిక పేర్కొంది. ఉద్యోగాలపై ఏఐ ప్రభావం విషయంలో అలసత్వం చూపితే భారత్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించింది.

– సాక్షి, నేషనల్ డెస్క్

అసౌకర్యానికి గురైతే క్షమించండి

- మహా కుంభమేళా భక్తులకు ప్రధాని నరేంద్ర మోదీ విజ్ఞప్తి
- దేశ ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసిందని వెల్లడి



న్యూఢిల్లీ: ప్రయాగ్‌రాజ్‌లో 45 రోజులపాటు జరిగిన మహా కుంభమేళా విజయవంతంగా ముగియడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. దేశ ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసిందంటూ ప్రధాని గురువారం సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మహాకుంభమేళా ఇచ్చిన స్ఫూర్తిని ఎప్పటికీ కొనసాగించాలని, 'వికసిత్ భారత్' లక్ష్య సాధన కోసం ఆత్మవిశ్వాసం, ఐక్యతతో దేశ ప్రజలంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. త్రివేణి సంగమంలో ఊహకందని రీతిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని వెల్లడించారు. ఈస్థాయిలో భక్తులు వస్తారని ఎవరూ ఊహించలేదన్నారు. నూతన శక్తితో మనం ముందుకు కదలాలని, దేశానికి నూతన భవిష్యత్తును లిఖించే కొత్త యుగంలోకి నవ్యోత్సాహంతో అడుగు పెట్టాలన్నారు. కుంభమేళాలో ఏదైనా అసౌకర్యం కలిగినట్లు భక్తులు భావిస్తే క్షమించాలని ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. సేవల్లో లోపాలు గానీ, పూజల్లో పొరపాట్లు గానీ తలెత్తితే తమను క్షమించాలంటూ గంగా మాత, యమున మాత, సరస్వతి మాతతోపాటు ప్రజలను కూడా ప్రార్థిస్తున్నానని చెప్పారు. ఎందుకంటే ప్రజలు సైతం తమకు దేవుళ్లేనని స్పష్టంచేశారు. ఇంతటి భారీ కార్యక్రమం నిర్వహించడం అంత సులువు కాదన్నారు. అమెరికా జనాభా కంటే రెండు రెట్ల జనం ఈ వేడుకల్లో పాల్గొన్నారని గుర్తుచేశారు. మహా కుంభమేళాను విజయవంతం చేసినందుకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి, ప్రజలకు, కార్మికులకు ప్రధానమంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. చక్కటి ఏర్పాట్లు చేసినందుకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను ప్రశంసించారు. మేనేజ్‌మెంట్ నిపుణులకు, ప్లానింగ్, పాలసీ నిపుణులకు కుంభమేళా ఒక అధ్యయన అంశం అవుతుందన్నారు. కుంభమేళా తరహాలో భారీ సామూహిక వేడుక ప్రపంచంలో ఇంకెక్కడా జరగలేదన్నారు. 45 రోజుల పాటు జరిగిన మహా కుంభమేళా కోసం 140 కోట్ల మంది ప్రజలు విశ్వాసంతో ఏకతాటిపైకి వచ్చిన తీరు నిజంగా అద్భుతం, అపూర్వం అంటూ మోదీ భావోద్వేగానికి గురయ్యారు.

మోదీ డిగ్రీ సర్టిఫికెట్‌ను
అపరిచితులకు చూపించలేం

- హైకోర్టుకు చూపించడానికి అభ్యంతరం లేదు
- ఢిల్లీ హైకోర్టుకు తెలియజేసిన ఢిల్లీ యూనివర్సిటీ
- తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభ్యసించిన బ్యాచిలర్ డిగ్రీని ఢిల్లీ హైకోర్టుకు చూపించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఢిల్లీ యూనివర్సిటీ వెల్లడించింది. అయితే, సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కింద ఈ డిగ్రీని అపరిచితులకు చూపించలేమని తేల్చిచెప్పింది. దీంతో మోదీ డిగ్రీకి సంబంధించిన కేసుపై తీర్పును న్యాయస్థానం రిజర్వ్ చేసింది. 1978లో ఢిల్లీ యూనివర్సిటీలో బీఏ పరీక్ష ఉత్తీర్ణులైన వారి వివరాలు ఇవ్వాలంటూ నీరజ్ అనే వ్యక్తి కేంద్ర సమాచార కమిషన్(సీఐసీ)ని కోరారు. ఆర్టీఐ కింద దరఖాస్తు చేసుకున్నారు. నరేంద్ర మోదీ 1978లో బీఏ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. నీరజ్ వినతిపై సీఐసీ సానుకూలంగా స్పందించింది. 1978లో బీఏ పరీక్ష రాసి ఉత్తీర్ణులైన విద్యార్థుల రికార్డులను తనిఖీ చేసుకోవడానికి అంగీకారం తెలిపింది. అందుకు సహకరించాలని ఢిల్లీ యూనివర్సిటీని ఆదేశించింది. ఈ మేరకు 2016 డిసెంబర్ 21న ఆదేశాలు జారీ చేసింది. సీఐసీ ఆదేశాలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఢిల్లీ యూనివర్సిటీ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. సీఐసీ ఆదేశాలను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. దీంతో సీఐసీ ఆదేశాలపై హైకోర్టు 2017 జనవరి 23న స్టే విధించింది. సీఐసీ ఇచ్చిన ఆదేశాలు న్యాయబద్ధమేనని పిటిషనర్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి చదువుకు సంబంధించిన వివరాలు తెలుసుకొనే హక్కు ఆర్టీఐ చట్టం కింద దేశ ప్రజలకు ఉందని స్పష్టం చేశారు. ఈ అంశంపై ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సచిన్ దత్తా గురువారం విచారణ జరిపారు. ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. 'తెలుసుకొనే హక్కు' కంటే 'గోప్యత హక్కు' మిన్న అని వెల్లడించారు. ప్రధానమంత్రికి ఉన్న గోప్యత హక్కు దృష్ట్యా ఆయన డిగ్రీని ఆర్టీఐ చట్టం కింద అపరిచితులకు చూపించడం సాధ్యం కాదని చెప్పారు. హైకోర్టుకు చూపించడానికి అభ్యంతరం లేదన్నారు. కొందరు వ్యక్తులు రాజకీయపరమైన ఉద్దేశాలతో ప్రధానమంత్రి సర్టిఫికెట్‌ను కోరుతున్నారని ఆక్షేపించారు. సీఐసీ ఉత్తర్వులను తిరస్కరించాలని విన్నవించారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ.. ఈ కేసులో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

పాక్ నోట ఉపన్యాసాలా!

- అదో విఫలరాజ్యం, ఉగ్రవాదానికి మారుపేరు
- జమ్మూ కశ్మీర్ మాదే, ఆ పేరెత్తే అర్హతే లేదు
- ఐరాస వేదికపై దాయాదికి తలంటిన భారత్


క్షితిజ్ త్యాగి

జెనీవా: ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (యూఎన్‌హెచ్‌ఆర్‌సీ) 58వ సమావేశంలో పాకిస్తాన్ ప్రదర్శించిన వాచాలతను భారత్ దీటుగా తిప్పికొట్టింది. స్వీయ మనుగడ కోసం అంతర్జాతీయ సాయంపై ఆధారపడే ఓ విఫల రాజ్యానికి ఇతర దేశాలకు ఉపన్యాసాలిచ్చే అర్హత లేదంటూ గట్టిగా నలుగు పెట్టింది. జెనీవాలో జరుగుతున్న ఈ భేటీలో పాక్ షరామామూలుగా జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తింది. అక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని పాక్ న్యాయ మంత్రి ఆజం నజీర్ తరార్ ఆరోపించారు. దీనిపై జెనీవాలో భారత్ తరఫున ఐరాస శాశ్వత మిషన్ క్షితిజ్ త్యాగి నిప్పులు చెరిగారు. పాక్ సైన్యం అందజేసే అవాస్తవాలనే చిలక పలుకుల్లా వల్లించే ఆనవాయితీని ఆ దేశ నాయకత్వం ఇంకా కొనసాగిస్తోందని ఎద్దేవా చేశారు. అంతర్గత సంక్షోభాలను పరిష్కరించుకోకుండా కేవలం భారత్ వ్యతిరేక ప్రసంగాల కోసం అంతర్జాతీయ వేదికలను పాక్ దుర్వినియోగం చేస్తోందని తూర్పారబట్టారు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు భారత్‌లో అంతర్భాగమని త్యాగి పునరుద్ఘాటించారు. ''జమ్మూకశ్మీర్‌లో కొన్నేళ్లుగా అపూర్వమైన రాజకీయ, సామాజిక, ఆర్థిక పురోగతి జరుగుతోంది. దశాబ్దాలపాటు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంతో అతలాకుతలమైన ఆ ప్రాంతంలో సాధారణ పరిస్థితులను తిరిగి తేవాలన్న భారత ప్రభుత్వ నిబద్ధతకు, దానిపై ప్రజల నమ్మకానికి అది నిదర్శనం'' అన్నారు. ''ప్రజాస్వామ్యం, పురోగతి, ప్రజలకు గౌరవం కల్పించడమే భారత ప్రాథమ్యాలు. ఆ విలువలను పాక్ కూడా నేర్చుకుంటే మంచిది'' అంటూ ఆయన హితవు పలికారు. మైనారిటీలను హింసించడం, రాజకీయ అసమ్మతిని అణచివేయడం, అంతర్జాతీయంగా నిషేధిత ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడం వంటి అంశాల్లో ముందున్న పాక్‌కు మానవ హక్కులు, ప్రజాస్వామ్యంపై మాట్లాడే అర్హత గానీ, విశ్వసనీయత గానీ అసలే లేవని పునరుద్ఘాటించారు. పాక్ తన సొంత పాలన, ప్రజలకు న్యాయం అందించడంపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు.

బెంగాల్ ఓటర్ల జాబితాలో గోల్‌మాల్

- ఎన్నికల్లో నెగ్గడానికి బీజేపీ అడ్డదారులు
- ఎన్నికల సంఘం అండతో నకిలీ ఓటర్లను చేర్పిస్తున్నారు
- సరిదిద్దకపోతే ఈసీ ఆఫీసు వద్ద నిరవధిక దీక్ష చేస్తా
- పశ్చిమ బెంగాల్ సీఎం మమత హెచ్చరిక



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ(టీఎంసీ) అధినేత మమతా బెనర్జీ ఆరోపించారు. విపక్ష బీజేపీ ఎన్నికల సంఘం అండతో ఇతర రాష్ట్రాల నుంచి జనాన్ని తీసుకొచ్చి ఓటర్లుగా చేర్పిస్తోందని మండిపడ్డారు. నకిలీ ఓటర్లను తక్షణమే తొలగించాలని, ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దాలని సూచించారు. లేకపోతే ఎన్నికల సంఘం కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షకు దిగుతానని హెచ్చరించారు. గురువారం కోల్‌కతాలో జరిగిన టీఎంసీ సమావేశంలో మమతా బెనర్జీ మాట్లాడారు. ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్ నియామకం పట్ల అనుమానాలు వ్యక్తంచేశారు. ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఎన్నికల సంఘం మద్దతుతో ఓటర్ల జాబితాను బీజేపీ ఇష్టానుసారంగా మార్చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. ఇలాంటి అక్రమాలను సహించే ప్రసక్తే లేదన్నారు.

మరోసారి 'ఖేలా హోబే'

మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గడానికి ప్రయోగించిన కుయుక్తులను బెంగాల్‌లోనూ పునరావృతం చేయాలన్నదే బీజేపీ కుట్ర అని మమతా బెనర్జీ మండిపడ్డారు. ఢిల్లీలో హరియాణా ప్రజలను, మహారాష్ట్రలో గుజరాత్ ప్రజలను ఓటర్లుగా చేర్పించి, అడ్డదారిలో నెగ్గిందని బీజేపీపై ఆగ్రహం వ్యక్తంచేశారు. బెంగాల్‌లో స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తే బీజేపీ ఎట్టిపరిస్థితుల్లోనూ గెలిచే అవకాశమే లేదన్నారు. అందుకే మరో గత్యంతరం లేక ఎన్నికల్లో నెగ్గడానికి నకిలీ ఓటర్లను నమ్ముకుందని దుయ్యబట్టారు. బీజేపీ కుట్రలకు ఎన్నికల సంఘం సహకరిస్తుండడం దారుణమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నకిలీ ఓటర్లను బహిర్గతపర్చి, బీజేపీ బండారం బయట పెడతామని మమతా బెనర్జీ పేర్కొన్నారు. మహారాష్ట్ర, ఢిల్లీలో బీజేపీ కుట్రలను అక్కడి పార్టీలు పసిగట్టలేకపోయాయని అన్నారు. బెంగాల్‌లో బీజేపీ నిర్వాకాలను తాము గుర్తించామని చెప్పారు. మహారాష్ట్ర, ఢిల్లీలో అక్రమంగా గెలిచిన బీజేపీ ఇప్పుడు బెంగాల్‌పై కన్నేసిందని, ఆ పార్టీకి తాము గట్టిగా బదులిస్తామని అన్నారు. మరోసారి ఖేలా హోబే(ఆట మొదలైంది) తప్పదని వ్యాఖ్యానించారు. గత ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించామని, రాబోయే ఎన్నికల్లోనూ తగిన గుణపాఠం నేర్పబోతున్నామని పేర్కొన్నారు.

మన లక్ష్యం 215 ప్లస్ సీట్లు

వచ్చే ఏడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాలకు గాను 215కు పైగా సీట్లు గెలుచుకోవడమే లక్ష్యంగా పెట్టుకోవాలని టీఎంసీ శ్రేణులకు మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. బీజేపీ బలాన్ని మరింతగా తగ్గించాలన్నారు. బీజేపీతోపాటు సీపీఎం, కాంగ్రెస్ అభ్యర్థులకు ఈ దఫా డిపాజిట్లు కూడా దక్కకుండా చూడాలన్నారు. గతంలో ఎన్నికలప్పుడు కాషాయదళ నేతలు ఇచ్చిన నినాదాలను ఆమె గుర్తు చేశారు. '2021 ఎన్నికల్లో బీజేపీ నేతలు '200 సీట్లకు మించి'అనే నినాదంతో ప్రచారం చేసుకున్నప్పటికీ ఓటమి పాలయ్యారు. 2024 లోక్‌సభ ఎన్నికలప్పుడు '400కు మించి' అనే నినాదంతో ప్రచారం చేసుకున్నప్పటికీ ఆ పార్టీ కనీసం మెజారిటీని సైతం సాధించలేకపోయింది. 'ఈ దఫా ఎన్నికల్లో మనం, మూడింట రెండొంతుల మెజారిటీ తెచ్చుకుంటాం. కానీ, అంతకుమించి మెజారిటీ సాధించేందుకు మీరు కృషి చేయాలి. ఈసారి బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కకూడదు' అని మమత స్పష్టంచేశారు.


బుధవారం వాషింగ్టన్‌లో అమెరికా కేబినెట్ భేటీలో మాట్లాడుతున్న ట్రంప్

ఈయూపై 25 శాతం సుంకాలు

ఈయూ నుంచి వైదొలిగినందుకు బ్రిటన్‌పై ట్రంప్ ప్రశంసలు

వాషింగ్టన్: అమెరికా సుంకాల దెబ్బ యూరోపియన్ యూనియన్ (ఈయూ)నూ తాకింది. ఈయూ దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. బుధవారం తొలి కేబినెట్ మీటింగ్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ ప్రకటన చేశారు. ఈయూతో వాణిజ్యంలో అమెరికాకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ''27 దేశాలున్న ఈయూ అమెరికా కార్లు, వ్యవసాయోత్పత్తులను అంగీకరించదు. కానీ మేం మాత్రం వారి నుంచి అన్నీ దిగుమతి చేసుకుంటున్నాం. అమెరికా వాహన దిగుమతులపై ఈయూ 10 శాతం సుంకం విధిస్తోంది. ఈయూ ప్యాసింజర్ కార్ల దిగుమతులపై మేం విధిస్తున్న దానికంటే ఇది 4 రెట్లు ఎక్కువ'' అంటూ మండిపడ్డారు. అసలు అమెరికాను ఇరుకున పెట్టేందుకే ఈయూ పుట్టిందని ట్రంప్ ఆరోపించారు.

గట్టిగా బదులిస్తాం: ఈయూ

ట్రంప్ వ్యాఖ్యలపై ఈయూ కార్యనిర్వాహక విభాగమైన యూరోపియన్ కమిషన్ దీటుగా స్పందించింది. ''మాది ప్రపంచంలోనే అతి పెద్ద స్వేచ్ఛా విపణి. అమెరికాకు ఈయూ వరం. చట్టబద్ధం, విచక్షారహితం అయిన మా విధానాలను ఎదుర్కొనేందుకు సుంకాలను ఉపయోగిస్తే, స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక వాణిజ్యానికి అడ్డంకులు కలిగిస్తే ఈయూ గట్టిగా బదులిస్తుంది'' అని కమిషన్ అధికార ప్రతినిధి ప్రకటించారు.

అమెరికా, ఈయూ ఉద్రిక్తతలు

రెండు ప్రపంచ యుద్ధాలతో దెబ్బతిన్న ఐరోపా ఖండంలో ఘర్షణలకు తెర దించేందుకు 1993లో ఈయూ ఏర్పాటైంది. అమెరికా కూడా దీన్ని ఓ చరిత్రాత్మక విజయంగానే చూసింది. ఐరోపా సమైక్యతను దశాబ్దాలుగా ప్రోత్సహించింది. కానీ రెండింటి మధ్య కొంతకాలంగా విభేదాలు పెరిగిపోతున్నాయి. ట్రంప్ రాకతో ఉక్రెయిన్‌కు మద్దతు విషయంలో అమెరికా ఉన్నట్టుండి యూటర్న్ తీసుకోవడంతో కూటమి దేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఉక్రెయిన్ యుద్ధంపై ఐరాస తాజా తీర్మానం విషయంలోనూ రష్యాకు అనుకూలంగా అమెరికా నిలవడం నివ్వెరపరిచింది. ఈయూపై సుంకాల ప్రకటనను ఈ విభేదాలకు కొనసాగింపుగా చూస్తున్నారు. అమెరికాలో పర్యటిస్తున్న ఈయూ విదేశీ విధాన వ్యవహారాల సారథి కాజా కలాస్ ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో భేటీ కావాల్సి ఉండగా సమయాభావం సాకుతో అది రద్దయింది!

యూఎస్ ఎయిడ్ కాంట్రాక్టుల్లో
90 శాతం రద్దు!

ట్రంప్ యంత్రాంగం ప్రకటన

వాషింగ్టన్: అమెరికా అంతర్జాతీయ విదేశీ సహాయ నిధి (యూఎస్ ఎయిడ్)కు ఇప్పటికే మంగళం పాడిన డొనాల్డ్ ట్రంప్ సర్కారు, దానికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 90 శాతానికి పైగా కాంట్రాక్టులను రద్దు చేస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. ఈ దెబ్బతో 6,200 కాంట్రాక్టుల్లో 54 బిలియన్ డాలర్ల విలువైన 5,800 పై చిలుకు ఒక్కసారిగా బుట్టదాఖలయ్యాయి. యూఎస్ ఎయిడ్ కాంట్రాక్టుల మొత్తం విలువ 60 బిలియన్ డాలర్లని సర్కారు వెల్లడించింది. యూఎస్ ఎయిడ్ రద్దును సవాలు చేస్తూ పలు స్వచ్ఛంద సంస్థలు ఇప్పటికే కోర్టుల తలుపులు తట్టాయి. సదరు కాంట్రాక్టులకు సంబంధించి నిలిపేసిన బిలియన్ల కొద్దీ డాలర్లను తక్షణం విడుదల చేయాల్సిందిగా డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి ఒకరు మంగళవారం తీర్పు ఇచ్చారు. కానీ దానిపై ట్రంప్ యంత్రాంగం బుధవారం సుప్రీంకోర్టుకు వెళ్లింది. దిగువ కోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు దన్నుగా నిలిచే యూఎస్ ఎయిడ్ కార్యక్రమాన్ని అమెరికా 60 ఏళ్లకు పైగా కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే.

ఖాళీకి పావుగంట

ఉద్వాసన పలికిన, దీర్ఘకాలిక సెలవులపై పంపిన యూఎస్ ఎయిడ్ సిబ్బందికి తమ డెస్కులను ఖాళీ చేసేందుకు గురు, శుక్రవారాల్లో ప్రభుత్వం కేవలం 15 నిమిషాల గడువిచ్చింది. దాంతో సిబ్బంది ఒక్కొక్కరుగా సంస్థ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. తమ కార్యాలయాన్ని, డెస్కును చివరిసారిగా చూసుకుంటూ భారమైన మనసుతో నిట్టూర్చారు. ఇది తమను మరింతగా అవమానించడమేనని వాపోయారు.

భారత గ్రాడ్యుయేట్ల కోసం...
గోల్డ్ కార్డు కొనండి

అమెరికా కంపెనీలకు ట్రంప్ సూచన

వాషింగ్టన్: హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి అత్యుత్తమ యూనివర్సిటీల్లో చదివే ప్రతిభావంతులైన భారత పట్టభద్రులకు ఉద్యోగాలిచ్చేందుకు గోల్డ్ కార్డ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా అమెరికా కంపెనీలకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు. 50 లక్షల డాలర్లు (రూ.43.67 కోట్లు) చెల్లించి గోల్డ్ కార్డు కొనుగోలు చేస్తే అమెరికా పౌరసత్వమిస్తామని ఆయన తాజాగా ప్రకటించడం తెలిసిందే. ''అమెరికాలోని అత్యున్నత వర్సిటీల్లో చదివే భారత్, చైనా, జపాన్ విద్యార్థులకు ఇక్కడి కంపెనీలు ఆకర్షణీయమైన జాబ్ ఆఫర్లు ఇచ్చి నిలుపుకునే అవకాశం ప్రస్తుత ఇమిగ్రేషన్ వ్యవస్థలో లేదు. దాంతో వారు స్వదేశాలకు వెళ్లి వ్యాపారాలు ప్రారంభించి బిలియనీర్లుగా ఎదుగుతున్నారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. అలాంటి వారి కోసం అమెరికా కంపెనీలే ఇకపై గోల్డ్ కార్డు కొనుగోలు చేయొచ్చు. తద్వారా వారికి ఉపాధి కల్పించి అట్టిపెట్టుకోవచ్చు'' అని పేర్కొన్నారు. గోల్డ్ కార్డు పథకం రెండు వారాల్లో అమల్లోకి రానుంది.

గాజా నుంచి వైదొలగబోం

ఒప్పందంపై ఇజ్రాయెల్ యూ టర్న్

- శాంతిసాధన ప్రక్రియకు విఘాతమే!
- రెండో దశ చర్చలకు సిద్ధం: హమాస్
- నలుగురు ఇజ్రాయెలీల మృతదేహాల అప్పగింత
- 600 మంది ఖైదీలను విడుదల చేసిన ఇజ్రాయెల్
- కాల్పుల విరమణ తొలి దశకు శనివారంతో తెర

ఖాన్ యూనిస్: గాజాలో శాంతిస్థాపన ప్రక్రియ మళ్లీ డోలాయమానంలో పడింది. గాజాలోని ఫిలడెల్ఫీ తదితర వ్యూహాత్మక ప్రాంతాల నుంచి తమ సైన్యం వైదొలగే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ గురువారం కుండబద్దలు కొట్టింది. ఆయుధాల స్మగ్లింగ్ తదితరాల నిరోధానికి ఇది తప్పనిసరి పేర్కొంది. నలుగురు ఇజ్రాయెలీ బందీల మృతదేహాలను హమాస్ రెడ్‌క్రాస్‌కు అప్పగించిన కొద్ది గంటల్లోనే ఇజ్రాయెల్ అధికారి ఒకరు ఈ మేరకు మీడియాకు వెల్లడించారు. దాంతో తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందం శనివారం ముగియనున్న వేళ ఇజ్రాయెల్, హమాస్ మధ్య శాంతి చర్చలు అనుమానంలో పడ్డాయి. ఒప్పందం మేరకు ఫిలడెల్ఫీ తదితర ప్రాంతాల నుంచి వైదొలిగే ప్రక్రియకు ఇజ్రాయెల్ శనివారమే శ్రీకారం చుట్టాల్సి ఉంది. చర్చలు ముందుకు సాగాలంటే గాజా నుంచి ఇజ్రాయెల్ సైన్యం వైదొలగాల్సిందేనని హమాస్‌తో పాటు చర్చల మధ్యవర్తి ఈజిప్ట్ కూడా స్పష్టం చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే. హమాస్ మాత్రం రెండో దశ కాల్పుల విరమణపై చర్చలకు సిద్ధమని ప్రకటించింది. తమ వద్ద బందీలుగా ఉన్న డజన్ల కొద్దీ ఇజ్రాయెలీలు విడుదలవ్వాలంటే చర్చలకు, ఒప్పందానికి కట్టుబడి ఉండటమే ఇజ్రాయెల్ ముందున్న ఏకైక మార్గమని పేర్కొంది. కాల్పుల విరమణ నుంచి వెనక్కి తగ్గే ఏ ప్రయత్నమైనా బందీలకు, వారి కుటుంబాలకు మరింత నష్టాన్ని కలిగిస్తుందని హెచ్చరించింది. మరోవైపు ఇజ్రాయెల్ చెరలో ఉన్న 600కు పైగా పాలస్తీనా ఖైదీలు కూడా గురువారం తెల్లవారుజామున విడుదలయ్యారు. దాంతో ఖాన్ యూనిస్‌లో ఆనందం నెలకొంది. ఆరు వారాల తొలి దశ కాల్పుల విరమణలో భాగంగా హమాస్ ఇప్పటిదాకా 25 మంది ఇజ్రాయెలీ బందీలను, 8 మృతదేహాలను అప్పగించింది. బదులుగా దాదాపు 2,000 మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది. రెండో దశపై ఫిబ్రవరి తొలి వారంలోనే చర్చలు మొదలవ్వాల్సి ఉండగా ఇప్పటిదాకా ఎలాంటి పురోగతీ లేదు. హమాస్ తాజాగా అప్పగించిన నలుగురు ఇజ్రాయెలీల మృతుల్లో ఒకరు 2023 అక్టోబర్ 7న దాడిలోనే చనిపోయారు. మృతదేహాన్ని హమాస్ మిలిటెంట్లు గాజాకు తరలించారు. మిగతా ముగ్గురు సజీవంగా అపహరణకు గురయ్యారు. వారి మరణానికి కారణాలు తెలియాల్సి ఉంది. హమాస్ వద్ద కనీసం మరో 59 మంది ఇజ్రాయెలీలు బందీలుగా ఉన్నట్టు చెబుతున్నారు. వారిలో 32 మందికి పైగా మరణించి ఉంటారని అనుమానిస్తున్నారు.

ప్రధాన మీడియాకు ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు...
పరిహారం ఇవ్వాల్సిందే

సమాచార, ప్రసార మంత్రి వైష్ణవ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: కొత్త తరాన్ని ఆకట్టుకునేందుకు పుంఖానుపుంఖాలుగా పుట్టుకొస్తున్న ఆన్‌లైన్ మీడియా ప్లాట్‌ఫాంల వల్ల వార్తాపత్రికలు, వార్తా చానళ్ల వంటి సంప్రదాయ ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు ఆర్థికంగా నష్టపోతున్నాయని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అభిప్రాయపడ్డారు. ''సంప్రదాయ మీడియా సంస్థలకు సంబంధించిన కంటెంట్‌ను ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు విస్తారంగా వాడుకుంటున్నాయి. ఇందుకు వాటికవి సముచిత పరిహారం చెల్లించాల్సి ఉంటుంది'' అని స్పష్టం చేశారు. ఈ దిశగా చర్యలు తీసుకునేందుకు కేంద్రం కృషి చేస్తోందని వెల్లడించారు. గురువారం స్టోరీబోర్డ్18 డీఎన్‌పీఏ సదస్సును ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంప్రదాయ మీడియా పెను సవాళ్లను ఎదుర్కొంటోందని అభిప్రాయపడ్డారు. ''ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు కృత్రిమ మేధ (ఏఐ) తదితరాల సాయంతో కంటెంట్‌ను అత్యంత ఆకర్షణీయంగా రూపొందిస్తూ పాఠకులు, వీక్షకులను ఆకట్టుకుంటున్నాయి. దాంతో యువత సంప్రదాయ మీడియా నుంచి పూర్తిగా డిజిటల్ మీడియా వైపు మళ్లుతోంది. ఈ పరిస్థితుల్లో సంప్రదాయ మీడియా తన పాత్రను సమీక్షించుకోవాల్సి ఉంది. శరవేగంగా చోటుచేసుకుంటున్న కొత్త తరం మార్పులకు అనుగుణంగా తనను తాను మార్చుకోవాలి. ఇది చాలా ముఖ్యం'' అని సూచించారు. ఈ మార్పిడి క్రమంలో సంప్రదాయ మీడియాకు అన్నివిధాలా దన్నుగా నిలిచేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని వెల్లడించారు. డిజిటల్ ప్లాట్‌ఫాంలు తమ ఆదాయంలో సంప్రదాయ ప్రధాన స్రవంతి మీడియా సంస్థలకు సముచిత వాటా ఇచ్చేలా పలు దేశాల్లో ఇప్పటికే చట్టాలు అమల్లో ఉన్నాయని సమాచార ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ''భారత్‌లో మాత్రం ఇంకా ఆ పరిస్థితి లేదు. డిజిటల్ మీడియా ప్లాట్‌ఫాంలకు ఇప్పటికీ ప్రధాన స్రవంతి సంస్థల కంటెంటే ప్రధాన వనరు. కానీ వాటి ఆదాయంలో మాత్రం ప్రధాన మీడియా సంస్థలకు తదనుగుణంగా అందడం లేదు'' అన్నారు.

100 రోజులుగా.. నిరంతరాయంగా..

విద్యుదుత్పత్తిలో కృష్ణపట్నం 'ఎస్డీఎస్టీపీఎస్' యూనిట్-3 సరికొత్త రికార్డు


83 శాతం పీఎల్ఎఫ్‌తో ఇప్పటివరకూ 1,596.30 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి

మూడు యూనిట్లూ కలిపి మొత్తం రోజుకు 45 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి

ఈ ప్రాజెక్టు ఏపీ జెన్‌కో నిర్వహణ సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యం, విశ్వసనీయతకు ప్రతీక

ఫలితాలిస్తున్న గత ప్రభుత్వం చర్యలు

ఏపీ జెన్‌కో థర్మల్ కేంద్రాల మొత్తం ఉత్పత్తిలో కృష్ణపట్నం వాటా 40 శాతం


కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం

సాక్షి, అమరావతి : నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ (ఎస్డీఎస్టీపీఎస్)లోని యూనిట్-3 తన కమర్షియల్ ఆపరేషన్ డేట్ (సీఓడీ) అయిన 2024 నవంబరు 18 నుంచి నిరంతరాయంగా 100 రోజుల పాటు విద్యుత్‌ను ఉత్పత్తిని చేసి సరికొత్త రికార్డును నమోదు చేసిందని ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు గురువారం వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ఏపీ జెన్‌కో నిర్వహణ సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యం, విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచిందని ఆయన కొనియాడారు. వాస్తవానికి.. ఏపీ జెన్‌కో ఈ ఏడాది జనవరి నుంచి రోజుకి 110 మిలియన్ యూనిట్లకు పైగా స్థిర విద్యుదుత్పత్తిని కొనసాగిస్తూ, ఫిబ్రవరి 22న 123 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తితో సరికొత్త రికార్డు నెలకొల్పిందని ఎండీ వివరించారు. ఇప్పటివరకూ 1,596.30 మిలియన్ యూనిట్ల మేర విద్యుదుత్పత్తి చేయగా, సగటున 83 శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్)తో అత్యుత్తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోందన్నారు. ఈనెల 18న ఇదే యూనిట్‌లో 95 శాతం పీఎల్ఎఫ్‌తో 18,234 మిలియన్ యూనిట్ల గరిష్ఠ విద్యుత్ సాధించి రికార్డు సృష్టించిందని చక్రధర్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక ఎస్డీఎస్టీపీఎస్‌లోని మూడు యూనిట్లు కలిపి మొత్తం రోజుకు 45 మిలియన్ యూనిట్లు విద్యుదుత్పత్తి చేస్తున్నాయి. అంటే.. ఏపీ జెన్‌కో థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాల మొత్తం ఉత్పత్తిలో కృష్ణపట్నం వాటా 40 శాతంగా ఉంది.

వైఎస్ జగన్ విజన్‌కు నిదర్శనం..

ఇది మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజన్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్రంలో విద్యుదుత్పత్తికి ఎలాంటి ఆటంకం కలగకుండా చేయడంతో పాటు భవిష్యత్తులోనూ కొరత రాకుండా చేయాలనే సంకల్పంతో రెండు 800 మెగావాట్ల యూనిట్లతో 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని గత ప్రభుత్వంలో ఆయన అదనంగా సమకూర్చారు. అందులో ఎస్డీఎస్టీపీఎస్‌లోని యూనిట్-3 కూడా ఒకటి. 2023లోనే అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ యూనిట్‌ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అక్కడితో ఆగకుండా.. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ ఎన్టీటీపీఎస్ (నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్)లో 800 మెగావాట్ల యూనిట్ నిర్మాణంపైనా దృష్టిసారించారు. అదే ఏడాది డిసెంబరులో దానినీ అందుబాటులోకి తెచ్చారు. దీంతో ఏపీ జెన్‌కో రాష్ట్ర విద్యుత్ అవసరాల్లో దాదాపు 45 శాతం సమకూర్చే స్థాయికి చేరింది.

జగన్ హయాంలో పెరిగిన విద్యుదుత్పత్తి..

ఇక చంద్రబాబు గత హయాం 2018–19తో పోలిస్తే వైఎస్ జగన్ హయాం 2023–24 నాటికి ఏపీ జెన్‌కో వృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది. 2019లో చంద్రబాబు దిగిపోయే నాటికి జెన్‌కో విద్యుదుత్పత్తి సామర్థ్యం 7,213 మెగావాట్లు ఉంటే.. అది జగన్ హయాంలో 8,789 మెగావాట్లకు పెరిగింది. ఇందులో కృష్ణపట్నంలోని ఎస్డీఎస్టీపీఎస్‌లోని 800 మెగావాట్ల యూనిట్, ఎన్టీటీపీఎస్‌లోని 800 మెగావాట్ల యూనిట్ ఉన్నాయి. చంద్రబాబు హయాంలో మొత్తం విద్యుదుత్పత్తి 2018–19లో 27,197 మిలియన్ యూనిట్లు ఉంటే.. జగన్ హయాంలో 2023–24లో 34,181 మిలియన్ యూనిట్లుగా ఉంది. అంటే.. 6,984 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి పెరిగింది. ఈ మేరకు విద్యుత్ పంపిణీ సంస్థలకు విద్యుత్ కొనుగోలు ఖర్చు తగ్గింది. ప్రజలకు ఇంధన సర్దుబాటు చార్జీల భారం కూడా తప్పింది.

పుట్టపర్తిలో రెడ్‌బుక్ రాజ్యాంగం


- రెచ్చగొట్టిమరీ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులు
- రాడ్‌తో తల పగులుగొట్టిన వైనం


తీవ్రంగా గాయపడిన హరికృష్ణ

పుట్టపర్తి అర్బన్: ప్రశాంతతకు మారుపేరైన పుట్టపర్తిలోనూ కూటమి ప్రభుత్వం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తోంది. తమకిష్టమొచ్చినట్లు వ్యవహరిస్తూ అమాయకులను వేధిస్తోంది. ప్రశ్నిస్తే భౌతికదాడులకు దిగుతోంది. ఈ క్రమంలోనే పుట్టపర్తి మండలం చెర్లోపల్లిలో టీడీపీ నాయకులు రెచ్చిపోయారు. బుధవారం రాత్రి శివరాత్రిని పురస్కరించుకుని జాగరణ చేసే సమయంలో నిద్ర రాకుండా ఉండేందుకు చిన్న చిన్న ఆటలు (పులి మేక, నక్కా ముష్టి) ఆడుకుంటున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేసి ఇద్దరిని గాయపరిచారు. బాధితులు హరికృష్ణ, జయకృష్ణ ఇచ్చిన సమాచారం మేరకు.... శివరాత్రి సందర్భంగా గ్రామంలోని సచివాలయం వద్ద వీధి లైట్ల కింద పలువురు కూర్చొని ఆటలు ఆడుకుంటున్నారు. అక్కడకు వచ్చిన టీడీపీ నాయకులు కులశేఖర్‌రెడ్డి, దేవానంద్‌రెడ్డి, బయ్యపరెడ్డి, భువనారెడ్డి తదితరులు అక్కడున్న విద్యుత్ దీపాలు ఆర్పి వేశారు. తాము జాగరణ చేస్తున్నామని, లైట్లు తీయడం సరికాదని హితవు పలికిన హరికృష్ణపై దాడికి దిగారు. ''మా ప్రభుత్వం ఉంది...మాకే ఎదురు చెబుతావా'' అంటూ పదునైన రాడ్‌తో హరికృష్ణ తలపై కొట్టారు. కాళ్లపై చితక బాదారు. అతని సోదరుడు జయకృష్ణ అడ్డురాగా, ఆయనపైనా దాడి చేశారు. తప్పించుకుని సమీపంలోని తమ బంధువుల ఇంట్లోకి వెళ్లి దాక్కున్నా.. టీడీపీ నాయకులు వదల్లేదు. ఇంట్లోకి దూరి మరోసారి చితక బాదారు. అడ్డువచ్చిన మహిళలపైనా దాడి చేశారు. ఈ ఘటనలో హరికృష్ణకు తీవ్ర గాయాలు కాగా, కనీసం ఆస్పత్రికి తీసుకువెళ్లేందుకు కూడా కుటుంబీకులు సాహసించలేకపోయారు. చివరకు గురువారం తెల్లవారుజామున హరికృష్ణ కుటుంబ సభ్యులు పుట్టపర్తి చేరుకుని పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అనంతరం అపస్మారక స్థితిలో ఉన్న హరికృష్ణను పోలీసుల సహకారంతో అంబులెన్స్‌లో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు రూరల్ ఏఎస్ఐ ప్రసాద్ చెప్పారు.

బతికుండగానే... మృతుల జాబితాలోకి..!

- ఎన్‌సీడీ సర్వే తప్పుల తడక
- బతికున్న వారిని మృతుల జాబితాలోకి చేర్చిన వైద్య సిబ్బంది


ఎన్‌సీడీ సర్వేలో చనిపోయినట్లు చూపించిన వారి జాబితా

చిత్తూరు రూరల్ (కాణిపాకం): నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) సర్వే తప్పుల తడకగా జరుగుతోంది. ఈ సర్వే లక్ష్యాన్ని వైద్య సిబ్బంది నీరుగారుస్తున్నారు. ఇంటింటికి వెళ్లకుండా ఇంట్లోనే కూర్చొని చేసేస్తున్నారు. దీంతో సర్వేలో తప్పులు దొర్లుతున్నాయి. బతికున్న వారిని కూడా మృతుల జాబితాలోకి చేర్చారు. చిత్తూరు జిల్లాలో ఈ సర్వే నత్తనడకన జరుగుతోంది. క్షేత్రస్థాయిలో ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్లు కలిసి ఈసర్వే చేయాల్సి ఉంది. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీడీ) అయిన బీపీ, మధుమేహం, క్యాన్సర్ వంటి కేసులను గుర్తించాలి. అయితే వీరంతా ఇంటింటి సర్వేకు వెళ్లకుండా వారి ఇష్టానుసారంగా చేస్తున్నారు. కొంతమందికి ఫోన్ చేసి ఓటీపీలతో పని కానిచ్చేస్తున్నారు. ఇక చేసే ఓపికలేని వారు చనిపోయారని, పర్మినెంట్‌గా మైగ్రేట్, తాత్కాలిక మైగ్రేట్, సీబ్యాక్ సర్వే జాబితాలోకి చేరుస్తున్నారు. తాజాగా చిత్తూరులోని సత్యనారాయణపురంలో నివాసముంటున్న కటికపల్లి నారాయణ స్వామి, కటిక పల్లి జ్యోతి బతికుండగానే చనిపోయిన వారి జాబితాలోకి చేరారు. ఇలా ఈ దంపతులే కాదు.. చాలా మందిని చనిపోయిన జాబితాలోకి చేర్చడంతో సర్వేపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీనిపై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు రావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. కాగా గత ప్రభుత్వ హయాంలో వైద్య సేవలతో పాటు సర్వేలన్నీ పకడ్బందీగా జరిగేవనీ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా వైద్యసేవలతోపాటు సర్వేలు కుంటుపడ్డాయని పలువురు విమర్శిస్తున్నారు.

(...6వ పేజీ తరువాయి)

121	628	4.04	పట్టా	1.80	మరుబోయిన కమలమ్మ (యానాది)	912	627	637	626	
122			పట్టా	0.51	ఎండేటిహైమావతి (రాములు)	912	627	637	626	
123			పట్టా	0.61	ఇతరులు	912	627	637	626	
124			పట్టా	1.12	షేక్రసూల్ (అబ్దుల్ సత్తార్)	912	627	637	626	
125	629	3.82	పట్టా	1.00	నిమ్మకాయల కొండయ్య (సోమయ్య)	912	637	630	628	
126			పట్టా	1.00	నిమ్మకాయల రమణయ్య (సోమయ్య)	912	637	630	628	
127			పట్టా	0.34	ఎండేటి హైమావతి (రాములు)	912	637	630	628	
128			పట్టా	1.47	ఇతరులు	912	637	630	628	
129	630	2.87	పట్టా	0.96	నిమ్మకాయల కొండయ్య (సోమయ్య)	912	637	630	629	
130			పట్టా	0.96	నిమ్మకాయల రమణయ్య (సోమయ్య)	912	637	630	629	
131			పట్టా	0.95	ఇతరులు	912	637	630	629	
132	633-1	3.93	పట్టా	1.97	దేవనబోయిన శ్రీనివాసులు (బంగారు)	914	637	631	630	
133			పట్టా	1.97	దేవనబోయిన హరికృష్ణ (బంగారు)	914	637	631	630	
134	633-2	1.02	పట్టా	0.51	దేవనబోయిన శ్రీనివాసులు (బంగారు)	914	637	631	630	
135			పట్టా	0.51	దేవనబోయినహరికృష్ణ (బంగారు)	914	637	631	630	
136	635	2.90	పట్టా	1.45	దేవనబోయిన శ్రీనివాసులు (బంగారు)	637	636	615	634	
137			పట్టా	1.45	దేవనబోయిన హరికృష్ణ (బంగారు)	637	636	615	634	
138	636	3.60	పట్టా	3.06	చెట్టుపల్లిపుల్లయ్య (నరసయ్య)	635	920	615	634	
139	638	2.64	పట్టా	1.11	మానమశివలేలమ్మ (పోతయ్య)	919	642	639	647	
140			పట్టా	0.83	ఐమ్మ వినయ కుమారి (శ్రీనివాసులు)	919	642	639	647	
141			పట్టా	0.70	మారుబోయిన కమలమ్మ (యానాది)	919	642	639	647	
142	639-1	1.20	పట్టా	0.40	లింగబత్తినకొండమ్మ (మాలకొండయ్య)	638	922	920	641	
143			పట్టా	0.40	ఇతరులు	638	922	920	641	
144			పట్టా	0.40	పన్నెబోయినకమలమ్మ (మాలకొండయ్య)	638	922	920	641	
145	639-2	1.56	పట్టా	0.12	కట్టావెంకయ్య (యానాది)	638	922	920	641	
146			పట్టా	0.59	చేగుడిబ్రహ్మయ్య (రామాంజులు)	638	922	920	641	
147			పట్టా	0.13	గడ్డగుంటమాలకొండయ్య (చిన మాలకొండయ్య)	638	922	920	641	
148			పట్టా	0.65	దన్యాసిరాములమ్మ (సుబ్బారావు)	638	922	920	641	
149			పట్టా	0.07	లింగబత్తినకొండమ్మ (మాలకొండయ్య)	638	922	920	641	
150	640	0.70	పట్టా	0.24	మద్దెనసుబ్బారావు (వెంకటస్వామి)	639	730	732	641	
151			పట్టా	0.46	మాలపాటి నాగ మల్లేశ్వరి (రమణారావు)	639	730	732	641	
152	641	1.46	పట్టా	0.49	చిట్టబత్తినవీరబాబు (కొండయ్య)	642	730	640	728	
153	641		పట్టా	0.12	మాదేవరల లక్ష్మమ్మ (సుబ్బారావు)	642	730	640	728	
154	641		పట్టా	0.85	ఇతరులు	642	730	640	728	
155	642	1.18	ఇనామ్	0.82	గడ్డగుంటమాల కొండయ్య (చిన మాలకొండయ్య)	639	643	641	647	
156			ఇనామ్	0.08	ఇతరులు	639	643	641	647	
157			ఇనామ్	0.03	కట్టావెంకయ్య (యానాది)	639	643	641	647	
158			ఇనామ్	0.17	కట్టావెంకయ్య (యానాది	639	643	641	647	
159			ఇనామ్	0.08	కట్టావెంకయ్య (యానాది)	639	643	641	647	
160	643-1	0.08	పట్టా	0.08	వెజ్జలసత్యవతి (సాంబమూర్తిరాజు)	642	644	641	647	
161	643-2	0.65	ఇనామ్	0.65	వెజ్జలసత్యవతి (సాంబమూర్తిరాజు)	642	644	641	647	
162	644	0.96	పట్టా	0.96	దేవనబోయిన శంకరయ్య (పున్నయ్య)	643	645	646	647	
163	645	1.32	పట్టా	0.06	కటకం తిరుపతిరావు (వెంకటేసు)	644	647	646	647	
164			పట్టా	0.05	కటకం వెంకట్రావు (వెంకటేసు)	644	647	646	647	
165			పట్టా	0.30	పత్రే అంకైయా (రోసయ్య)	644	647	646	647	
166			పట్టా	0.11	కటకంలీలాకుమారి (లక్ష్మయ్య)	644	647	646	647	
167			పట్టా	0.80	ఇతరులు	644	647	646	647	
168	646	0.93	పట్టా	0.93	దేవనబోయిన సుబ్బారావు (వెంకయ్య)	728	647	726	645	
169	648-1	17.85	పట్టా	1.09	పొనుగోటిగోవిందు (చెంచయ్య)	634	649	709	627	
170			పట్టా	0.78	పొనుగోటిసిద్దయ్య (చెంచయ్య)	634	649	709	627	
171			పట్టా	0.78	పొనుగోటిబ్రహ్మయ్య (చెంచయ్య)	634	649	709	627	
172			పట్టా	1.02	పొనుగోటి శివరామయ్య (చెంచయ్య)	634	649	709	627	
173			పట్టా	1.49	పొనుగోటిచిన బ్రహ్మయ్య (చెంచయ్య)	634	649	709	627	
174			పట్టా	0.68	నల్లపుల శ్రీనివాసులు (వెంకటేశ్వర్లు)	634	649	709	627	
175			పట్టా	0.20	వనపాల శ్రీనివాసరాజు (రామకృష్ణం రాజు)	634	649	709	627	
176			పట్టా	7.20	ఎండీలక్ష్మంరాజు వెంకటరామ మూర్తి	634	649	709	627	
177			పట్టా	3.94	ఇతరులు	634	649	709	627	
178			పట్టా	0.67	ఎండీలక్ష్మంరాజు వెంకటరామ మూర్తి	634	649	709	627	
179	648-2	2.57	పట్టా	1.23	నల్లపులకోటేశ్వరరావు (వెంకయ్య)	634	649	709	627	
180			పట్టా	1.23	నల్లపుల సూర్యనారాయణ (వెంకయ్య)	634	649	709	627	
181			పట్టా	0.11	నల్లపులవెంకయ్య (సింగయ్య)	634	649	709	627	
182	649	9.95	పట్టా	0.33	పొనుగోటిచెంచయ్య (యలకొండయ్య)	648	650	708	932	
183			పట్టా	1.77	దేవనబోయినసుబ్బారావు (వెంకయ్య)	648	650	708	932	
184			పట్టా	1.60	నిమ్మకాయలకొండయ్య (సోమయ్య)	648	650	708	932	
185			పట్టా	0.56	నల్లపులకోటిలింగం (వెంకట సుబ్బయ్య)	648	650	708	932	
186			పట్టా	0.50	నల్లపులరమేష్ (మునుస్వామి)	648	650	708	932	
187			పట్టా	0.50	నల్లపులశ్రీనివాసులు (మునిస్వామి)	648	650	708	932	
188			పట్టా	0.60	నిమ్మకాయలహజరైతమ్మ (శ్రీను)	648	650	708	932	
189			పట్టా	1.00	వి.వై.హరిబాబు (యలమందయ్య)	648	650	708	932	
190			పట్టా	1.11	చెముకులశివ కోటయ్య (కోటేశ్వరరావు)	648	650	708	932	
191			పట్టా	0.34	పత్రేఅరుణ (అంజయ్య)	648	650	708	932	
192			పట్టా	0.64	ఇతరులు	648	650	708	932	
193			పట్టా	1.00	నిమ్మకాయలకొండయ్య (సోమయ్య)	648	650	708	932	
194	653	4.38	పట్టా	0.40	గడ్డగుంటరమణయ్య (రాగయ్య)	650	654	705	652	
195			పట్టా	0.34	గడ్డగుంటవెంకయ్య (పెదమలకొండయ్య)	650	654	705	652	
196			పట్టా	0.33	గడ్డగుంటవెంకటేశ్వర్లు (పెదమలకొండయ్య)	650	654	705	652	
197			పట్టా	0.53	కొట్టుబోయినరామతులసమ్మ (వెంకట సుబ్బయ్య)	650	654	705	652	
198			పట్టా	0.50	కుట్టుబోయేనఅంకయ్య (రాగయ్య)	650	654	705	652	
199			పట్టా	0.20	పోకంశేషమ్మ (రమణయ్య)	650	654	705	652	
200			పట్టా	0.98	ఇతరులు	650	654	705	652	
201			పట్టా	0.50	కుట్టుబోయినఆదిలక్ష్మమ్మ భర్త వెంకట రమణయ్య	650	654	705	652	
202			పట్టా	1.10	పోకంసరోజనమ్మ (చినసుబ్బయ్య)	650	654	705	652	
203	654	2.92	పట్టా	0.24	నల్లపులవెంకయ్య (వెంకటసుబ్బయ్య)	653	659	655	652	
204			పట్టా	0.38	గడ్డగుంటహరికృష్ణ (వెంకయ్య)	653	659	655	652	
205			పట్టా	0.72	ఇతరులు	653	659	655	652	
206			పట్టా	0.72	మునునూరి తిరుపతిరావు (రామస్వామి)	653	659	655	652	
207			పట్టా	0.86	ఇతరులు	653	659	655	652	
208	655	0.93	పట్టా	0.47	గడ్డగుంటహరికృష్ణ (వెంకయ్య)	653	659	656	654	
209			పట్టా	0.46	ఇతరులు	653	659	656	654	
210	656-1	0.07	పట్టా	0.07	కుట్టుబోయిన వెంకయ్య (రాఘవులు)	653	658	657	655	
211	656-2	0.06	పట్టా	0.03	గడ్డగుంటహరికృష్ణ (వెంకయ్య)	653	658	657	655	
212			పట్టా	0.03	గడ్డగుంట మాలకొండయ్య (రాగయ్య)	653	658	657	655	
213	656-3	0.10	పట్టా	0.05	గడ్డగుంటహరికృష్ణ (వెంకయ్య)	653	658	657	655	
214			పట్టా	0.05	ఇతరులు	653	658	657	655	
215	656-4	0.16	పట్టా	0.08	గడ్డగుంటహరికృష్ణ (వెంకయ్య)	653	658	657	655	
216			పట్టా	0.08	గడ్డగుంట మాలకొండయ్య (రాగయ్య)	653	658	657	655	
217	656-5	0.50	పట్టా	0.50	మానంవెంకటేశ్వర్లు (పోతయ్య)	653	658	657	655	
218	658	0.50	పట్టా	0.25	మానంవెంకటేశ్వర్లు (పోతయ్య)	656	661	657	659	
219			పట్టా	0.25	మానంవెంకటేశ్వర్లు (పోతయ్య)	656	661	657	659	
220	663-1	0.34	పట్టా	0.03	కాకువెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
221			పట్టా	0.04	కాకుశ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
222			పట్టా	0.27	ఇతరులు	664	662	669	657	
223	663-2	0.12	పట్టా	0.02	నల్లపులలక్ష్మమ్మ (పెదరామయ్య)	664	662	669	657	
224			పట్టా	0.01	నల్లపులయర్రయ్య (వెంకటసుబ్బయ్య)	664	662	669	657	
225			పట్టా	0.09	ఇతరులు	664	662	669	657	
226	663-3	0.21	పట్టా	0.10	కాకువెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
227			పట్టా	0.11	కాకుశ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
228	663-4	0.21	పట్టా	0.11	కాకువెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
229			పట్టా	0.10	కాకుశ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
230	663-5	0.06	పట్టా	0.06	ఇతరులు	664	662	669	657	
231	663-6	0.07	చుక్కల భూమి	0.03	కాకువెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
232			చుక్కల భూమి	0.04	కాకుశ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
233	663-7	0.06	పట్టా	0.03	కాకువెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
234			పట్టా	0.03	కాకుశ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
235	663-8	0.08	పట్టా	0.04	కాకువెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
236			పట్టా	0.04	కాకుశ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
237	663-9	0.11	పట్టా	0.06	కాకువెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
238			పట్టా	0.05	కాకుశ్రీనివాసులు (కామయ్య)	664	662	669	657	
239	663-10	0.23	పట్టా	0.11	కాకువెంకయ్య (కొండయ్య)	664	662	669	657	
240			పట్టా	0.12	కాకుశ్రీనివాసులు (కామయ్య)	668	664	668	666	
241	665	0.41	పట్టా	0.15	కాకువెంకయ్య (కొండయ్య)	668	664	668	666	
242			పట్టా	0.16	కాకుశ్రీనివాసులు (కామయ్య)	668	664	668	666	
243			పట్టా	0.10	ఇతరులు	668	664	668	666	
244	668-1	0.18	పట్టా	0.18	కుట్టుబోయెన అంకయ్య (రాగయ్య)	705	669	704	666	
245	668-2	0.17	పట్టా	0.05	కుట్టుబోయెన అంకయ్య (రాగయ్య)	705	669	704	666	
246			పట్టా	0.12	మత్రిబోయిన కోటేశ్వరరావు (కోటయ్య)	705	669	704	666	
247	668-3	0.21	పట్టా	0.04	మత్రిబోయిన కోటేశ్వరరావు (కోటయ్య)	705	669	704	666	
248			పట్టా	0.17	మత్రిబోయినసినగయ్య తండ్రి వీర స్వామి	705	669	704	666	
249	668-4	0.10	పట్టా	0.10	ఇతరులు	705	669	704	666	
250	668-5	0.38	పట్టా	0.38	ఇతరులు	705	669	704	666	
251	668-6	0.08	పట్టా	0.08	ఇతరులు	705	669	704	666	
252	668-7	0.10	పట్టా	0.10	కుట్టుబోయిన రామతులసమ్మ (వెంకట సుబ్బయ్య)	705	669	704	666	
253	668-8	0.21	పట్టా	0.10	కుట్టుబోయిన రామతులసమ్మ (వెంకట సుబ్బయ్య)	705	669	704	666	
254				0.11	ఇతరులు	705	669	704	666	

(మిగతా 8వ పేజీలో...)

అక్రమాలకు తెగబడిన అధికార పార్టీ

ఎమ్మెల్సీ అభ్యర్థి కె.ఎస్. లక్ష్మణరావు ధ్వజం


లక్షణరావు కారు డ్రైవర్‌తో వాగ్వివాదం చేస్తున్న టీడీపీ కార్యకర్తలు


మీడియాతో మాట్లాడుతున్న లక్ష్మణరావు

మంగళగిరి టౌన్: కృష్ణా గుంటూరు జిల్లాల శాసన మండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు తెగబడుతోందని పీడీఎఫ్ అభ్యర్థి కె.ఎస్. లక్ష్మణరావు తీవ్రంగా విమర్శించారు. మంగళగిరి పట్టణ పరిధిలోని సీకే హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోని దుర్గి, బెల్లకొండతో పాటు మరికొన్ని మండలాల్లోని బూత్‌లలో తమ ఏజెంట్లను బయటకు పంపించి వేశారని తెలిపారు. ఇదేమి న్యాయం ? అని ప్రశ్నించారు. చేతనైతే తలపడాలి గానీ ఏజెంట్లను బయటకు పంపడం ఏమిటని మండిపడ్డారు. తెనాలిలోని మున్సిపల్ హైస్కూలులోని ఏడు బూత్‌లలో ఓ వ్యక్తి పెద్ద ఎత్తున దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నం చేశాడని ఆయన పేర్కొన్నారు. మంగళగిరిలో కూడా అదేవిధంగా జరుగుతోందని విమర్శించారు. అధికార పార్టీ నేతలు పోలింగ్ కేంద్రాల గేట్లు వరకు వచ్చి ప్రచారం చేసుకుంటున్నారని, తాము ప్రచారం చేసుకోకూడదా ? అంటూ ప్రశ్నించారు. అధికార పార్టీ అరాచకాలపై. ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతులపై ఎన్నికల సంఘ అధికారి వివేక్ యాదవ్‌కు, జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

లక్ష్మణరావు కుమారుడి డ్రైవర్‌పై దాడికి యత్నం

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు మంగళగిరి సీకే హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆ సమయంలో లక్ష్మణరావు కుమారుడు, కారు డ్రైవర్‌పై పలువురు దాడికి యత్నించారు. కారు డ్రైవర్ టీడీపీ ఏజెంట్లను ఫోన్‌లో వీడియోలు తీస్తున్నాడంటూ కార్యకర్తలు అతడిపై ఎగబడ్డారు. ఇంతలో లక్ష్మణరావు కుమారుడు కార్ డ్రైవర్‌ను ఆపే ప్రయత్నంలో భాగంగా ఇద్దరి మధ్యా తోపులాట జరిగింది. అది ఘర్షణకు దారి తీసింది. లక్ష్మణరావు కుమారుడు, కారు డ్రైవర్‌పై అక్కడ ఉన్న టీడీపీ కార్యకర్తలు చేయి చేసుకున్నారు. అక్కడున్న పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నా కూడా కార్యకర్తలు దాడికి యత్నించారు. పోలీసులు అడ్డుకుని ఇరువర్గాల వారిని అక్కడి నుంచి పంపించివేశారు.

ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన సబ్ కలెక్టర్

మంగళగిరిలో జరుగుతున్న కృష్ణా గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా గురువారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల అవతల మాత్రమే ఏజెంట్లు ఉండాలని, ఆలోపు ఉన్నవారిని అక్కడి నుంచి పంపాలని అధికారులను ఆదేశించారు. అయినా కూటమి నేతలు అక్కడి నుంచి కదలకపోవడంతో పోలీసుల సహాయంతో 100 మీటర్ల అవతల కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. స్వయంగా సిబ్బందితో కలసి ఆమె టేబుల్స్‌ను 100 మీటర్ల అవతలకు తరలించారు.


అధికారులకు సూచనలు చేస్తున్న తెనాలి సబ్ కలెక్టర్ సంజన

ముళ్ల పొదల్లో నవజాత శిశువు

- ఆసుపత్రికి తరలిస్తుండగా మృత్యువాత
- వినుకొండ రూరల్ మండలం నడిగడ్డలో ఘటన


నవజాత శిశువు

వినుకొండ: వినుకొండ రూరల్ మండలం నడిగడ్డ గ్రామంలో నవజాత శిశువును ముళ్లకంపలో పడేసిన దారుణ సంఘటన గురువారం ఉదయం జరిగింది. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగానే శిశువు ప్రాణాలు కోల్పోయింది. సేకరించిన వివరాల ప్రకారం... గ్రామంలోని రోడ్డు పక్కన ముళ్ల కంపలో శిశువు ఏడుపు వినిపిస్తుండటంతో స్థానికులు గమనించి 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారొచ్చి మగ శిశువుగా గుర్తించారు. శిశువును బతికుండగానే ముళ్ల పొదల్లో వదిలిపెట్టడం చూపరులను సైతం కలచివేసింది. కదలలేని స్థితిలో ఉన్న శిశువును ఓ వైపు చీమలు కుడుతుండగా.. ముళ్లు గుచ్చుకుంటూ రక్తం కారింది. తొలుత ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత స్పందించారు. ప్రథమ చికిత్స అనంతరం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలిస్తుండగా పేరేచర్ల వద్దకు వెళ్లగానే శిశువు మృతి చెందింది.

పాత జాతీయ రహదారిపై బైకు ప్రమాదం

తాడేపల్లి రూరల్: మంగళగిరి నుంచి ప్రకాశం బ్యారేజ్‌కు వెళ్లే పాత జాతీయ రహదారిపై పాత పెట్రోల్ బంక్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. సేకరించిన వివరాల ప్రకారం.. మంగళగిరిలోని ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలో చదువుతున్న విజయవాడకు చెందిన విద్యార్థి స్నేహితుడితో కలసి బ్యారేజ్ నుంచి ఉండవల్లి సెంటర్ మీదుగా ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. పాత జాతీయ రహదారిపై పోలకంపాడు లారీ స్టాండ్ వద్ద ఎదురుగా వస్తున్న అగ్నిమాపక వాహనాన్ని రాంగ్‌రూట్‌లో వచ్చి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం ముందు టైర్ ఊడిపోయి నుజ్జునుజ్జయింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థుల్లో ఒకరికి స్వల్ప గాయాలు కాగా, మరొకరు సురక్షితంగా బయటపడ్డాడు. స్వల్పంగా గాయపడిన విద్యార్థిని ప్రైవేటు వాహనంలో విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

త్రికోటేశ్వరుని తిరునాళ్ల ఆదాయం రూ. 1.77 కోట్లు



నరసరావుపేట రూరల్: మహాశివ రాత్రి సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దేవస్థానానికి రూ.1,77,68,172 ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ డి.చంద్రశేఖరరావు తెలిపారు. ఆలయ హుండీ కానుకల లెక్కింపు గురువారం నిర్వహించారు. కానుకల ద్వారా రూ.73,47,918, పూజా టికెట్లు విక్రయం ద్వారా రూ.65,01,070, ప్రసాదాల ద్వారా రూ.38,17,395, అన్నదానం, ఇతర సేవలు, స్కీములకు రూ.1,01,789 లభించినట్లు వివరించారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది రూ.14.19లక్షల అదనంగా వచ్చినట్లు పేర్కొన్నారు. దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్ చంద్రకుమార్, ఉప కమిషనర్ కేబీ శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

యార్డులో 1,03,526 బస్తాల మిర్చి విక్రయం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 99,747 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,03,526 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల సగటు ధర రూ.9,000 నుంచి రూ.14,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల సగటు ధర రూ.10,000 నుంచి రూ.14,200 వరకు ధర లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.7,700 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 59,699 బస్తాలు నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎ.చంద్రిక తెలిపారు.

(...7వ పేజీ తరువాయి)

255	668-9	0.24	పట్టా	0.24	నల్లవుల వెంకయ్య (చిన రాగయ్య)	705	669	704	666	
256	668-10	0.14	పట్టా	0.14	ఇతరులు	705	669	704	666	
257	669	0.26	పట్టా	0.26	ఇతరులు	668	670	704	664	
258	673	0.22	పట్టా	0.22	వనపాలవెంకమ్ రాజు (పిచ్చిరాజు)	685	674	685	670	
259	674-1	1.72	పట్టా	1.72	వనపాలవెంకమ్ రాజు (పిచ్చిరాజు)	685	675	677	672	
260	674-2	1.68	పట్టా	1.68	వనపాలశ్రీనివాసులు (వెంకంరాజు)	685	675	677	672	
261	675	3.23	పట్టా	3.23	ఇతరులు	674	676	677	672	
262	679-1	1.40	పట్టా	0.45	నల్లవులయద్రయ్య	681/బి	677	681/ఎ	678	
263			పట్టా	0.30	నల్లవులశ్రీనివాసులు	681	676	681/బి	678	
264			పట్టా	0.18	షేక్ రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్)	681	676	681/బి	678	
265			పట్టా	0.41	నల్లవులతిరుపతి	681	676	681/బి	678	
266			పట్టా	0.06	ఇతరులు	681	676	681/బి	678	
267	679-2	0.57	పట్టా	0.41	నల్లవులరాముడు (తిరుపతి)	681	676	681/బి	678	
268			పట్టా	0.16	ఇతరులు	681	676	681/బి	678	
269	680	0.78	పట్టా	0.05	నల్లవులయద్రయ్య (వెంకట సుబ్బయ్య)	681/ఎ	772/సి	733	681/ఎ	
270			పట్టా	0.40	ఇతరులు	681/ఎ	772/సి	733	681/ఎ	
271	681/B	0.42	పట్టా	0.21	కొల్లిలింగమ్మ (నాగులు)	681/ఎ	679	681/ఎ	682	
272			పట్టా	0.21	కొల్లి ఆదినారాయణ (జంగయ్య)	681/ఎ	679	681/ఎ	682	
273	685-1	0.52	పట్టా	0.52	ఇతరులు	686	674	684	704	
274	685-2	1.88	పట్టా	0.33	వనపాల వెంకమ్‌రాజు (పిచ్చిరాజు)	686	674	684	704	
275			పట్టా	0.21	గడ్డగుంటమాల కొండయ్య (చిన మాలకొండయ్య)	686	674	684	704	
276			పట్టా	1.34	ఇతరులు	686	674	684	704	
277	686-1	0.62	పట్టా	0.62	మేకలశ్రీదేవి	686	674	684	704	
278	686-2	1.78	పట్టా	0.70	నిమకాయల హజరతమ్మ	686	674	684	704	
279			పట్టా	1.08	ఇతరులు	686	674	684	704	
280	689	0.29	పట్టా	0.16	స్వర్ణచెంచమ్మ (కొండయ్య)	690	694	688	693	
281			పట్టా	0.13	బొల్లాపల్లి మల్లికార్జున (కొండయ్య)	690	694	688	693	
282	690-1	0.67	పట్టా	0.67	స్వర్ణచెంచమ్మ (కొండయ్య)	719	689	720	691	
283	690-2	0.24	పట్టా	0.24	బొల్లాపల్లి మల్లికార్జున (కొండయ్య)	719	689	720	691	
284	690-3	0.20	పట్టా	0.20	బొల్లాపల్లి మల్లికార్జున (కొండయ్య)	719	689	720	691	
285	690-4	0.13	పట్టా	0.13	బొల్లాపల్లిమల్లికార్జున (కొండయ్య)	719	689	720	691	
286	692-1	0.66	పట్టా	0.66	షేక్రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్)	691	693	693	697	
287	692-2	0.26	పట్టా	0.26	నిమ్మకాయలసుశీలమ్మ (రమణయ్య)	691	693	693	697	
288	698	0.58	పట్టా	0.40	నిమ్మకాయల శిరీష (రవికుమార్)	691	699	693	717	
289			పట్టా	0.15	నల్లవులవెంకటేశ్వర్లు (సోమయ్య)	691	699	693	717	
290			పట్టా	0.03	ఇతరులు	691	699	693	717	
291	716	4.10	పట్టా	2.05	చవలశివకుమారి (శివప్రసాద్)	713	715	718	714	
292			పట్టా	1.025	బొల్లాపల్లిమనోజ్ కుమార్ (మాలకొండయ్య)	713	715	718	714	
293			పట్టా	1.025	బొల్లాపల్లి శ్రీలక్ష్మి (రమణయ్య)	713	715	718	714	
294	721	3.64	పట్టా	0.33	నల్లవులవెంకటేశ్వర్లు (వెంకట సుబ్బయ్య)	722	684	682	720	
295			పట్టా	0.20	నల్లవులయానాదులు (వెంకట రామయ్య)	722	684	682	720	
296			పట్టా	0.07	ఇతరులు	722	684	682	720	
297			పట్టా	0.99	ఇతరులు	722	684	682	720	
298	724-1	0.75	పట్టా	0.66	ఇతరులు	723	647	722	725	
299	724-2	2.48	పట్టా	0.08	పత్రీ మురాజ్ (కొండయ్య)	723	647	722	725	
300			పట్టా	0.41	ఇతరులు	723	647	722	725	
301			పట్టా	0.30	దేవబోయిన పుష్పమ్మ (సుబ్బయ్య)	723	647	722	725	
302			పట్టా	0.26	మరుబోయినకమలమ్మ (యానాది)	723	647	722	725	
303			పట్టా	0.37	ఇతరులు	723	647	722	725	
304	724-3	0.36	పట్టా	0.36	గడ్డగుంట వెంకయ్య (పెద్ద మాల కొండయ్య	723	647	722	725	
305	725	2.74	పట్టా	0.50	పత్రీ యానదమ్మ (రమణయ్య)	726	724	723	725	
306			పట్టా	0.52	సమ్మానిజయమ్మ (శ్రీరామాచారి)	726	724	723	725	
307			పట్టా	0.29	ఇతరులు	726	724	723	725	
308	726-1	0.61	పట్టా	0.25	దేవబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య)	727	647	725	728	
309			పట్టా	0.15	కుట్టుబోయినలక్ష్మీకాంతమ్మ (వెంకటేశ్వర్లు)	727	647	725	728	
310			పట్టా	0.21	పొంకం శేషమ్మ (రమణయ్య)	727	647	725	728	
311	726-2	0.85	పట్టా	0.32	ఇతరులు	727	647	725	728	
312			పట్టా	0.07	కుట్టుబోయిన లక్ష్మీకాంతమ్మ (వెంకటేశ్వర్లు)	727	647	725	728	
313	726-3	1.60	పట్టా	0.27	దేవబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య)	727	647	725	728	
314			పట్టా	0.10	దేవబోయిన సుబ్బారావు (వెంకయ్య)	727	647	725	728	
315			పట్టా	0.28	ఇతరులు	727	647	725	728	
316			పట్టా	0.37	కుట్టుబోయిన లక్ష్మీకాంతమ్మ (వెంకటేశ్వర్లు)	727	647	725	728	
317			పట్టా	0.10	ఇతరులు	727	647	725	728	
318	727	0.11	ఇనామ్	0.08	ఇతరులు	727	647	725	728	
319	729	0.23	ఇనామ్	0.23	వేజళ్ల సత్యవతి (సాంబమూర్తి రాజు)	730	728	728	641	
320	730-1	1.02	పట్టా	0.25	కామంచి నిర్మల (సుబ్బారావు)	731	728	723	641	
321			పట్టా	0.26	దేవబోయిన శంకరయ్య (పున్నయ్య)	731	728	723	641	
322			పట్టా	0.51	ఇతరులు	731	728	723	641	
323	730-2	0.32	పట్టా	0.04	దేవబోయిన శంకరయ్య (పున్నయ్య)	731	728	723	641	
324			పట్టా	0.24	ఇతరులు	731	728	723	641	
325	730-3	0.27	పట్టా	0.27	ఇతరులు	731	728	723	641	
326	731-1	0.42	పట్టా	0.42	మాలపాటి నాగమల్లేశ్వరి (రమణారావు)	732	730	733/బి	640	
327	731-2	0.31	పట్టా	0.21	కామంచి నిర్మల (సుబ్బారావు)	732	730	733/బి	640	
328			పట్టా	0.10	ఇతరులు	732	730	733/బి	640	
329	731-3	0.97	పట్టా	0.24	మద్దెన సుబ్బారావు (వెంకట స్వామి)	732	730	733/బి	640	
330			పట్టా	0.18	ఇతరులు	732	730	733/బి	640	
331	732-1	1.14	పట్టా	0.04	ఇతరులు	922	731	733/బి	640	
332			పట్టా	1.10	గడ్డగుంట సుశీల (గడ్డగుంట)	922	731	733/బి	640	
333	732-2	0.72	పట్టా	0.46	వడ్డినేని మహేష్ కుమార్ (వడ్డినేని)	922	731	733/బి	640	
334	732-3	0.81	పట్టా	0.10	వడ్డినేని మహేష్ కుమార్ (వడ్డినేని)	922	731	733/బి	640	
335	734	0.17	పట్టా	0.17	లింగాబత్తిన కొండమ్మ (మాలకొండయ్య)	923	737/ఎ	735	733/బి	
336	735	0.26	పట్టా	0.26	స్వర్ణ కోటేశ్వరరావు (జిట్టయ్య)	923	737/ఎ	737/బి	733/బి	
337	737 A-1	0.28	పట్టా	0.14	స్వర్ణ జిత్తయ్య (కోటయ్య)	735	738	737/బి	733/బి	
338			పట్టా	0.11	చిట్టా బత్తిన వీరబాబు (కొండయ్య)	735	738	737/బి	733/బి	
339			పట్టా	0.03	ఇతరులు	735	738	737/బి	733/బి	
340	737 A-2	0.38	పట్టా	0.12	స్వర్ణ జిత్తయ్య (కోటయ్య)	735	738	737/బి	733/బి	
341			పట్టా	0.19	చిట్టా బత్తిన వీరబాబు (కొండయ్య)	735	738	737/బి	733/బి	
342			పట్టా	0.04	ఇతరులు	735	738	737/బి	733/బి	
343	737-3	0.12	పట్టా	0.12	స్వర్ణ జిత్తయ్య (కోటయ్య)	735	738	737/బి	733/బి	
344	737-4	0.19	పట్టా	0.19	స్వర్ణ జిత్తయ్య (కోటయ్య)	735	738	737/బి	733/బి	
345	737-5	0.22	పట్టా	0.22	స్వర్ణ జిత్తయ్య (కోటయ్య)	735	738	737/బి	733/బి	
346	739	0.09	ఇనామ్	0.09	వేజళ్లసత్యవతి (సాంబమూర్తి రాజు)	738	741	737/బి	738	
347	747-1	1.53	పట్టా	0.71	ధన్యాసి మాలకొండయ్య (చెంచు రామయ్య)	736	733/ఎ	748	681/ఎ	
348			పట్టా	0.71	ఇతరులు	736	733/ఎ	748	681/ఎ	
349			పట్టా	0.11	ఇతరులు	736	733/ఎ	748	681/ఎ	
350	747-2	0.15	పట్టా	0.15	ఇతరులు	736	733/ఎ	748	681/ఎ	
351	749	0.48	పట్టా	0.14	ఇతరులు	748	750	750	762	
352			పట్టా	0.04	వానపాల వెంకమ్రాజు (పిచ్చి రాజు)	748	750	750	762	
353			పట్టా	0.13	వానపాల వెంకటేశ్వర్లు (కృష్ణంరాజు)	748	750	750	762	
354			పట్టా	0.17	ఇతరులు	748	750	750	762	
355	751	1.36	పట్టా	0.20	వానపాల వెంకమ్రాజు (పిచ్చి రాజు)	752	750	752	748	
356			పట్టా	0.36	వేజళ్లసత్యవతి (సాంబమూర్తి రాజు)	752	750	752	748	
357			పట్టా	0.20	వేజళ్లశ్రీనివాసరాజు (వెంకటేశ్వరరాజు)	752	750	752	748	
358			పట్టా	0.20	వానపాలసంజీవ రాజు (వెంకట కృష్ణం రాజు)	752	750	752	748	
359			పట్టా	0.20	వానపాల వెంకటేశ్వర్లు (కృష్ణంరాజు)	752	750	752	748	
360			పట్టా	0.20	ఇతరులు	752	750	752	748	
361	761	3.16	పట్టా	0.33	వానపాల వెంకమ్రాజు (పిచ్చి రాజు)	752	750	753	748	
362			పట్టా	0.28	వేజళ్లసత్యవతి (సాంబమూర్తి రాజు)	752	182	753	750	
363			పట్టా	0.50	వానపాలసంజీవ రాజు (వెంకట కృష్ణం రాజు)	752	182	753	750	
364			పట్టా	0.37	నల్లావుల ప్రేమిలమ్మ (వెంకటస్వామి)	752	182	753	750	
365			పట్టా	0.27	వేజళ్లశ్రీనివాసరాజు (వెంకటేశ్వరరాజు)	752	182	753	750	
366			పట్టా	0.75	ఇతరులు	752	182	753	750	
367			పట్టా	0.66	వానపాల వెంకటేశ్వర్లు (కృష్ణంరాజు)	752	182	753	750	
368	764	2.34	పట్టా	0.10	దేవబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య)	752	766	765	768	
369			పట్టా	0.10	దేవబోయిన సుబ్బారావు (వెంకయ్య)	763	766	765	768	
370			పట్టా	0.29	వానపాలసంజీవ రాజు (వెంకట కృష్ణం రాజు)	763	766	765	768	
371			పట్టా	1.85	ఇతరులు	763	766	765	768	
372	765	1.47	పట్టా	0.98	నల్లవుల కామాక్షి (వెంకట సుబ్బయ్య)	762	766	766	764	
373			పట్టా	0.49	నల్లావుల వెంకట సుబ్బయ్య (వెంకట స్వామి)	762	766	766	764	
374	767	1.82	పట్టా	1.82	ఇతరులు	768	766	764	770	
375	768	2.13	పట్టా	0.14	పొంకం రామయ్య (జంగయ్య)	762	767	764	769	
376			పట్టా	0.21	దేవబోయిన కృష్ణమూర్తి (వెంకయ్య)	762	767	764	769	
377			పట్టా	1.78	ఇతరులు	762	767	764	769	
378	769	0.48	చుక్కల భూమి	0.48	ఇతరులు					
379	771-A	0.56	పట్టా	0.56	షేక్ రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్)	772/ఎ	773/ఎ	772/బి	772/ఎ	
380	771-B	2.70	పట్టా	0.20	వానపాలసంజీవ రాజు (వెంకట కృష్ణం రాజు)	772/సి	773/బి	770	772/బి	
381			పట్టా	0.22	ఇతరులు	772/సి	773/బి	770	772/బి	
382			పట్టా	0.35	మాలెపాటిరమణారావు (వెంకట నరసయ్య)	772/సి	773/బి	770	772/బి	
383			పట్టా	0.11	వేజళ్లసత్యవతి (సాంబమూర్తి రాజు)	772/సి	773/బి	770	772/బి	
384			పట్టా	0.25	మాలెపాటిరమణారావు (వెంకట నరసయ్య)	772/సి	773/బి	770	772/బి	
385			పట్టా	0.33	ఇతరులు	772/సి	773/బి	770	772/బి	
386	773-A	4.04	పట్టా	0.75	నల్లవులవెంకటేశ్వర్లు	772/ఎ	952	772/బి	775	

(మిగతా 9వ పేజీలో...)

(...8వ పేజీ తరువాయి)

387			పట్టా	0.50	వానపాల వెంకట్రామాజు (పిచ్చి రాజు)	772/ఏ	952	772/బి	775
388			పట్టా	1.01	షేక్ రసూల్ సాహెబ్ (ఖాజా సాహెబ్)	772/ఏ	952	772/బి	775
389			పట్టా	0.50	జంగాల రమణమ్మ (పుల్లయ్య)	772/ఏ	952	772/బి	775
390			పట్టా	0.77	ఇతరులు	772/ఏ	952	772/బి	775
391			పట్టా	0.51	చిరికోటి అర్జునరావు (చిన్న మునలమ్మ)	772/ఏ	952	772/బి	775
392	806	3.88	చుక్కల భూమి	2.93	ఇతరులు	804	894	807	805
393			చుక్కల భూమి	0.95	పొనకంసరోజనమ్మ	804	894	807	805
394	807	4.18	పట్టా	1.00	తుమ్మల పెదమల కొండయ్య (రామయ్య)	809	892	817	893
395			పట్టా	1.39	పొంకం పెద సుబ్బయ్య (పోలయ్య)	809	892	817	893
396			పట్టా	0.40	బొందుహరిబాబు (నారాయణ)	809	892	817	893
397			పట్టా	0.04	ఇతరులు	809	892	817	893
398			పట్టా	1.35	పొంకం సరోజనమ్మ (చిన సుబ్బయ్య)	809	892	817	893
399	808	0.94	చుక్కల భూమి	0.50	నల్లావుల సుబ్బాయమ్మ (కోటయ్య)	809	817	809	807
400			చుక్కల భూమి	0.44	ఇతరులు	809	817	809	807
401	811	0.94	పట్టా	0.50	నల్లావుల తిరుపతిరావు (వెంకయ్య)	791	812	789	810
402			పట్టా	0.44	పర్రె తిరుమలశెట్టి కోటేశ్వరి (చంద్రయ్య)	791	812	789	810
403	813	0.81	పట్టా	0.33	గొల్లపోలు వెంకటేశ్వర్లు (అంకయ్య)	812	814	786	817
404			పట్టా	0.48	నల్లావుల లక్ష్మీ లావణ్య (వేణు)	812	814	786	817
405	815	1.45	పట్టా	1.00	నల్లావుల వెంకట సుబ్బయ్య (వెంకట స్వామి)	814	821	947	816
406			పట్టా	0.45	బి యలమందయ్య (జాలయ్య)	814	821	947	816
407	816	1.35	పట్టా	0.45	తుమ్మల పెదమల కొండయ్య (రామయ్య)	814	821	815	817
408			పట్టా	0.90	ఇతరులు	814	821	815	817
409	817	5.40	చుక్కల భూమి	0.59	ఇతరులు	812	819	816	808
410			చుక్కల భూమి	0.59	యేపూరి కొండమ్మ (తిరుపాలు)	812	819	816	808
411			చుక్కల భూమి	3.66	ఇతరులు	812	819	816	808
412			చుక్కల భూమి	0.36	ఇతరులు	812	819	816	808
413			చుక్కల భూమి	0.20	కట్టా వెంకయ్య (యానాది)	812	819	816	808
414	818	5.52	పట్టా	1.00	కట్టా వెంకయ్య (యానాది)	817	825	819	892
415			పట్టా	0.56	నవలం కోటమ్మ (చెన్నయ్య)	817	825	819	892
416			పట్టా	0.165	నవలం శివరామయ్య (కేశవులు)	817	825	819	892
417			పట్టా	0.165	నవలం సిద్ధయ్య (కేశవులు)	817	825	819	892
418			పట్టా	1.17	కట్టావీరయ్య (నారాయణ)	817	825	819	892
419			పట్టా	1.17	కట్టా శేషయ్య (నారాయణ)	817	825	819	892
420			పట్టా	1.18	కట్టా జాలయ్య (నారయ్య)	817	825	819	892
421			పట్టా	0.11	ఇతరులు	817	825	819	892
422	819	2.15	పట్టా	0.72	కట్టా వెంకయ్య (యానాది)	817	824	820	818
423			పట్టా	0.62	కుట్టుబోయిన వెంకటేశ్వర్లు (రత్తయ్య)	817	824	820	818
424			పట్టా	0.10	దేవరాల సుభాషిణి (శ్రీనివాసులు)	817	824	820	818
425			పట్టా	0.71	కట్టా శేషయ్య (నారాయణ)	817	824	820	818
426	820	2.46	పట్టా	0.15	నల్లావుల వెంకటేశ్వర్లు (కోటేశ్వరరావు)	821	822	822	819
427			పట్టా	0.19	నల్లావుల హరికృష్ణ (కోటేశ్వరరావు)	821	822	822	819
428			పట్టా	0.82	కాకు వెంకయ్య (కలగయ్య)	821	822	822	819
429			పట్టా	0.93	షేక్ రసూల్ (అబ్దుల్ సత్తార్)	821	822	822	819
430			పట్టా	0.37	కుట్టుబోయిన అన్నపూర్ణ (పొట్టెళ్ల ప్రసాద్)	821	822	822	819
431	822	4.40	పట్టా	0.96	క్కుట్టుబోయిన అలివేలమ్మ (వెంకట రమణ)	821	824	823	820
432			పట్టా	0.85	నల్లావుల వెంకటేశ్వర్లు (కోటేశ్వరరావు)	821	824	823	820
433			పట్టా	0.98	నల్లావుల హరికృష్ణ (కోటేశ్వరరావు)	821	824	823	820
434			పట్టా	0.46	కాకు వెంకయ్య (కలగయ్య)	821	824	823	820
435			పట్టా	0.38	షేక్ అబ్దుల్ సత్తార్ (గౌస్ మొహిద్దీన్)	821	824	823	820
436			పట్టా	0.40	దేవరాల సుభాషిణి (శ్రీనివాసులు)	821	824	823	820
437			పట్టా	0.13	కుట్టుబోయిన అన్నపూర్ణ (పొట్టెళ్ల ప్రసాద్)	821	824	823	820
438			పట్టా	0.06	ఇతరులు	821	824	823	820
439			పట్టా	0.18	షేక్ అబ్దుల్ సత్తార్ (గౌస్ మొహిద్దీన్)	888	839	837	842
440	840	10.08	పట్టా	1.93	నల్లవుల సూర్యనారాయణ (వెంకయ్య)	888	839	837	842
441			పట్టా	0.10	బత్తులవిజయకుమార్ (నరసయ్య)	888	839	837	842
442			పట్టా	0.72	బచ్చురమేష్ (సుబ్బరాయుడు)	888	839	837	842
443			పట్టా	0.72	బచ్చురమేష్ (సుబ్బరాయుడు)	888	839	837	842
444			పట్టా	1.13	మానంవెంకటేశ్వర్లు (పోతయ్య)	888	839	837	842
445			పట్టా	1.00	మనంమల్లికార్జున (పోతాయ)	888	839	837	842
446			పట్టా	0.10	నల్లవులసూర్యనారాయణ (వెంకయ్య)	888	839	837	842
447			పట్టా	0.10	బత్తులవిజయకుమార్ (నరసయ్య)	888	839	837	842
448			పట్టా	1.19	నిక్కిదలసాయిప్రియ (వీర స్వామి)	888	839	837	842
449			పట్టా	2.19	ఇతరులు	888	839	837	842
450	848	4.80	చుక్కల భూమి	4.80	ఇతరులు	581	849	579	586
451	849	5.38	చుక్కల భూమి	5.38	ఇతరులు	848	851	579	586
452	851	5.44	పట్టా	0.19	ఇతరులు	849	854	852	850
453	853	11.70	పట్టా	0.39	ఇతరులు	852	858	859	854
454	869	10.06	పట్టా	0.54	ఇతరులు	555	568	541	567
455	892	3.27	పట్టా	3.27	ఇతరులు	555	568	541	567
456	904	1.76	చుక్కల భూమి	1.76	ఇతరులు	619	615	620	619
457	905	1.03	పట్టా	1.03	వనపాలవిజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు)	908	622	624	906
458	906	4.20	చుక్కల భూమి	2.76	వనపాలవిజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు)	907	621	905	616
459			చుక్కల భూమి	1.12	కర్లపూడియానాది రాజు	907	621	905	616
460			చుక్కల భూమి	0.32	మెట్టికోటేశ్వర రావు	907	621	905	616
461	907	4.05	చుక్కల భూమి	3.86	కాకర్లపూడి యానాదిరాజు (శేషంరాజు)	909	906	908	616
462			చుక్కల భూమి	0.04	వనపాల విజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు)	909	906	908	616
463			చుక్కల భూమి	0.15	వేజళ్లశివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	909	906	908	616
464	908	8.90	పట్టా	6.57	కాకర్లపూడియానాదిరాజు (శేషంరాజు)	909	905	911	907
465			పట్టా	0.53	వనపాలవిజయలక్ష్మి (వెంకటేశ్వరరాజు)	909	905	911	907
466			పట్టా	1.15	వేజళ్లశివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	909	905	911	907
467			పట్టా	0.65	పర్రిపార్వతమ్మ	909	905	911	907
468	909	6.58	పట్టా	6.58	వేజళ్లశివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	615	908	910	616
469	910	5.26	పట్టా	5.26	వేజళ్లశివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	913	911	912	909
470	911	7.18	పట్టా	3.35	కాకర్లపూడియానాదిరాజు (శేషంరాజు)	912	624	626	908
471			పట్టా	2.60	వేజళ్లశివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	912	624	626	908
472			పట్టా	1.23	ఇతరులు	912	624	626	908
473	912	3.86	పట్టా	3.86	వేజళ్లశివనాగవర ప్రసాద్ (సాంబమూర్తి రాజు)	913	911	629	910
474	916	4.58	పట్టా	1.53	చిమ్మిరికోటేశ్వరరావు (చిమ్మిరి)	913	911	-	910
475			పట్టా	1.52	చిమ్మిరిహరిబాబు (చిమ్మిరి)	913	633	917	915
476			పట్టా	1.53	చప్పిడిబ్రహ్మయ్య (చప్పిడి)	913	633	917	915
477	917	5.24	పట్టా	1.75	చిమిరికోటేశ్వర రావు	913	633	917	915
478			పట్టా	1.75	చిమిరిహరి బాబు	918	916	913	913
479			పట్టా	1.74	చపిడిబ్రహ్మయ్య	918	916	913	913
480	918	8.76	పట్టా	3.05	చిమ్మిరికోటేశ్వరరావు (చిమ్మిరి)	913	917	617	618
481			పట్టా	3.05	చిమ్మిరిహరిబాబు (చిమ్మిరి)	913	917	617	618
482			పట్టా	2.56	చప్పిడిబ్రహ్మయ్య (చప్పిడి)	913	917	617	618
483	920	15.72	పట్టా	0.09	పర్రేచీకటమ్మ (వెంకయ్య)	615	639	922	634
484			పట్టా	0.17	పర్రేచీకటమ్మ (వెంకయ్య)	615	639	922	634
485			పట్టా	0.20	పర్రేచీకటమ్మ (వెంకయ్య)	615	639	922	634
486			పట్టా	0.52	పర్రేచీకటమ్మ (వెంకయ్య)	615	639	922	634
487			పట్టా	11.79	ఇతరులు	615	639	922	634
488			పట్టా	0.30	బొంథువెంకయ్య (పున్నయ్య)	615	639	922	634
489			పట్టా	0.19	కటకంసుబ్బమ్మ (వెంకటరావు)	615	639	922	634
490			పట్టా	0.20	చేగుడి కొండమ్మ (బ్రహ్మయ్య)	615	639	922	634
491			పట్టా	0.25	దేవనబోయినఅన్నపూర్ణమ్మ (బంగారయ్య)	615	639	922	634
492			పట్టా	1.14	పర్రేసుశీల (వెంకటరమణయ్య)	615	639	922	634
493			పట్టా	0.28	పర్రేకొండమ్మ (మస్తాన్)	615	639	922	634
494			పట్టా	0.54	సెట్టిపల్లిలక్ష్మి (వేమారావు)	615	639	922	634
495			పట్టా	0.05	పర్రేకొండమ్మ (మస్తాన్)	615	639	922	634
496	921	4.42	చుక్కల భూమి	4.42	ఇతరులు	మోపెర్ల	922	925	615
497	922	5.12	చుక్కల భూమి	5.12	ఇతరులు	921	733/బి	924	920
498	923	0.64	పట్టా	0.64	ఇతరులు	921	923	924	920
499	929	4.65	పట్టా	0.89	మాదేనజయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య)	616	931	933	616
500			పట్టా	2.51	మాలేపాటి రమణారావు (వెంకట నరసయ్య)	616	931	933	616
501			పట్టా	0.25	మాదేనసుబ్బారావు (వెంకటస్వామి)	616	931	933	616
502			పట్టా	1.00	మాదేనజయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య)	616	931	933	616
503	932	6.07	పట్టా	1.51	స్వర్ణతిరుపతమ్మ (తాతయ్య)	934	931	649	933
504			పట్టా	0.51	స్వర్ణవెంకటేశ్వర్లు (మాలకొండయ్య)	934	931	649	933
505			పట్టా	1.01	పర్రే నారాయణమ్మ (చంద్రయ్య)	934	931	649	933
506			పట్టా	1.01	పర్రే రంగయ్య (రోసయ్య)	934	931	649	933
507			పట్టా	1.01	స్వర్ణ రమణమ్మ (సూర్యప్రకాశరావు)	934	931	649	933
508			పట్టా	1.01	పర్రే అంకయ్య (రోషయ్య)	934	931	649	933
509	933	7.75	పట్టా	3.98	మాదేనజయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య)	934	931	932	929
510			పట్టా	1.77	మాదేనసుబ్బారావు (వెంకటస్వామి)	934	931	932	929
511			పట్టా	2.00	పొంకం మాలకొండయ్య (పెద్ద సుబ్బయ్య)	934	931	932	929
512	934 -1	3.05	పట్టా	1.05	మాదేనజయరావు (వెంకటస్వామి ఉరఫ్ ముసల్లయ్య)	621	932	648	933
513			పట్టా	0.35	పర్రేనారాయణమ్మ (చంద్రయ్య)	621	932	648	933
514			పట్టా	0.35	పర్రేరంగయ్య (రోసయ్య)	621	932	648	933
515			పట్టా	0.35	పర్రేఅంజయ్య (చంద్రయ్య)	621	932	648	933
516			పట్టా	0.63	యద్దలనరసమ్మ (కొండయ్య)	621	932	648	933
517			పట్టా	0.32	దేగ శ్రీనివాసులు	621	932	648	933
518	934 -2	2.40	పట్టా	0.50	దేగ శ్రీనివాసులు	621	932	648	933
519			పట్టా	0.44	మర్రిబోయినబాలకోటయ్య (కోటేశ్వరరావు)	621	932	648	933
520			పట్టా	0.10	మర్రిబోయినబాలకోటయ్య (కోటేశ్వరరావు)	621	932	648	933
521			పట్టా	0.47	కాకువెంకటస్వామి (కొండయ్య)	621	932	648	933
522			పట్టా	0.47	కాకుజాలమ్మ(అయన్న)	621	932	648	933
523			పట్టా	0.21	కాకువెంకటస్వామి (కొండయ్య)	621	932	648	933
524			పట్టా	0.21	కాకుజాలమ్మ(అయన్న)	621	932	648	933
525	935	2.05	చుక్కల భూమి	1.01	పర్రేవేణుగోపాలరావు (పున్నయ్య)	621	934	621	616
526			పట్టా	1.04	ఇతరులు	621	934	621	616
527	936	11.08	పట్టా	0.72	ధామిశెట్టిసుభాషిణి (శ్రీనివాసరావు)	838	937	834	847
528			పట్టా		వాకాపద్మావతి (భాస్కర్ రెడ్డి)	838	937	834	847
529			పట్టా		వాకాభాస్కర్ రెడ్డి (కృష్ణా రెడ్డి)	838	937	834	847

(మిగతా 10వ పేజీలో...)

బ్యాలెట్ బాక్స్‌లు తరలిస్తున్న బస్సుపై కూలిన చెట్టు



ఇబ్రహీంపట్నం: ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్స్‌లు తరలిస్తున్న బస్సుపై చెట్టు కూలిన ఘటన గురువారం రాత్రి ఎన్టీఆర్ జిల్లాలో జరిగింది. ఇబ్రహీంపట్నంలోని జాకీర్ హుస్సేన్ కళాశాలలోని కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బ్యాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేందుకు ఎన్నికల సిబ్బంది వాటిని రెండు బస్సుల్లోకి చేర్చారు. పోలీసుల పటిష్ట భద్రత మధ్య కళాశాల నుంచి బయలుదేరిన బస్సుపై కాలేజీ ఆవరణలో ఉన్న చెట్టు కూలింది. ఈ ఘటనతో కంగుతిన్న అధికారులు పోలీస్, రెవెన్యూ సిబ్బందితో బస్సుపై కూలిన చెట్టును ఆగమేఘాలపై తొలగించారు. రెండు బస్సులను అక్కడి నుంచి పంపించి ఊపిరి పీల్చుకున్నారు. చెట్టు కూలడానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని ఎన్నికల ఉపఅధికారి, వెంకటేశ్వర్లు, సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

దుర్గమ్మ ఆర్జిత సేవలకు మరింత ప్రచారం

ఈవో రామచంద్రమోహన్

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్య ఆర్జిత సేవలకు మరింతగా ప్రచారం కల్పించాలని ఈవో రామచంద్రమోహన్ ఆదేశించారు. దుర్గా మల్లేశ్వర స్వామికి జరిగే సేవలు, ఆలయ సమాచారాన్ని ఇకపై భక్తులకు తెలిసేలా మీడియా, సోషల్ మీడియా ద్వారా చేరవేయాలన్నారు. ఇంద్రకీలాద్రిపై ప్రతి నిత్యం తెల్లవారుజామున 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దేవి ఖడ్గమాలార్చన, 6.30 గంటలకు గణపతి హోమం, 7 గంటలకు రుద్రహోమం, 7.30 గంటలకు నవగ్రహ శాంతి హోమం, లక్ష కుంకుమార్చన, 8 గంటలకు మృత్యుంజయ హోమం, శ్రీచక్రనవార్చన, 8.30కు చండీహోమం, 9 గంటలకు శాంతి కల్యాణం జరుగుతాయని పేర్కొన్నారు. ఇక ఆది దంపతుల దర్శన వేళలు తెల్లవారుజాము 4 గంటల నుంచి 8.45 గంటల వరకు, ఉదయం 9 గంటల నుంచి 11.45 గంటల వరకు, మధ్యాహ్నం 12.15 నుంచి సాయంత్రం 5.45 గంటల వరకు, సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటాయన్నారు.

కనుల పండువగా తెప్పోత్సవం



కృత్తివెన్ను: మహా శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని కృష్ణాజిల్లా కృత్తివెన్నులోని శ్రీ దుర్గాపార్వతీ సమేత నాగేశ్వరస్వామివారి ఆలయం వద్ద స్వామివార్ల తెప్పోత్సవం గురువారం రాత్రి వైభవంగా జరిగింది. ఆలయం పక్కనే ఉన్న కోనేరులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హంసవాహనంపై ఉత్సవమూర్తులు కొలువుదీరారు. భక్తుల జయజయ ధ్వానాల నడుమ తెప్పోత్సవం కనుల పండువగా సాగింది. ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

పరిశ్రమల స్థాపనకు అవగాహన సదస్సులు ఉపయోగం

ఆటోనగర్(విజయవాడతూర్పు): పరిశ్రమల స్థాపనకు అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని ఏపీ ఎంఎస్ఎంఈ అధ్యక్షుడు డి.దుర్గాప్రసాద్ అన్నారు. ఆటోనగర్‌లోని ఏపీ ఎంఎస్ఎంఈ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. పరిశ్రమల స్థాపనకు ఇలాంటి సదస్సులు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఈ గౌరవ అధ్యక్షుడు బాయన వెంకట్రావు, జనరల్ కార్యదర్శి ఎంఎస్ రామచంద్రరావు, ఉత్తమ ఇంజినీరింగ్ టెక్నాలజీస్ ఎం.శేషసాయిలు పాల్గొన్నారు.

రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



చిలకలపూడి(మచిలీపట్నం): ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కృష్ణాజిల్లా మచిలీపట్నంలోని నోబుల్ కళాశాలలోని రిసెప్షన్ కేంద్రానికి బ్యాలెట్ బాక్సులను తరలిస్తున్న ప్రక్రియను కలెక్టర్ డీకె బాలాజీ గురువారం రాత్రి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని ఏర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లకు పటిష్ట బందోబస్తుతో పోలింగ్ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులను తరలిస్తున్నామన్నారు. బ్యాలెట్ బాక్సులకు వేసిన సీళ్లను నిశితంగా పరిశీలించి తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచటం జరిగిందన్నారు. ప్రత్యేక ఎస్కార్ట్‌తో గుంటూరులో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రమైన ఆంధ్ర క్రిస్టియన్ కళాశాలకు తరలించటం జరుగుతుందన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్‌తో బందరు ఆర్డీవో కె.స్వాతి పాల్గొన్నారు.

గ్రామ సచివాలయానికి తాళాలు?

తాము వేయలేదంటున్న ఎంపీడీవో



చల్లపల్లి: సచివాలయంలో ఉన్న ఒకరిద్దురు సిబ్బంది భోజన విరామ సమయంలో ఓటు వేసేందుకు వెళ్లటంతో ఆగ్రహించిన చల్లపల్లి ఎంపీడీవో వెంకటరమణ మరొక తాళం తెప్పించి ఆ సచివాలయానికి తాళం వేయించినట్లు సమాచారం. ఓటు వేసి వచ్చి సచివాలయం తెరుద్దామని చూసే సరికి రెండో తాళం కనిపించటంతో సిబ్బంది అవాక్కయ్యారు. సేకరించిన వివరాల ప్రకారం... కృష్ణాజిల్లా చల్లపల్లి ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న రెండతస్తుల భవనంలో కింద సచివాలయం-4, పైన సచివాలయం-2 కార్యాలయాలు ఉన్నాయి. సచివాలయం-4లో తొమ్మిది మంది సిబ్బంది ఉన్నారు. వారిలో ఒకరు సెలవులో ఉండగా మిగిలిన ఎనిమిది మందిలో ఆరుగురు బూత్ లెవల్ ఆఫీసర్లుగా ఉన్నారు. ఈ ఆరుగురు విధులు నిర్వర్తించేందుకు పోలింగ్ కేంద్రం వద్దకు వెళ్లారు. మిగిలిన వారు భోజన విరామ సమయంలో ఓటు వేసేందుకు వెళ్లారు. తిరిగి వచ్చి చూసే సరికి తలుపులకు రెండవ తాళం వేసి ఉండటంతో అయోమయంలో పడ్డారు. ఎవరు వేశారో... ఏమిటో అర్థం కాక తలలు పట్టుకోవటంతో ఎంపీడీవో ఆఫీస్ నుంచి వచ్చి తాళాలు వేసినట్లు తెలుసుకున్నారు. తాళం వేసిన విషయం అందరికీ తెలియటంతో బీఎల్ఓలుగా వెళ్ళిన వారు అనుమతి తీసుకుని తిరిగి వచ్చి ఎంపీడీవో ఆఫీసు నుంచి తాళాలు తీసుకుని సచివాలయాన్ని తెరిచినట్లు సమాచారం. ఈ విషయమై ఎంపీడీఓ వెంకటరమణను వివరణ కోరగా తాను ఎవరినీ తాళాలు వేయమని చెప్పలేదని. తాళాలు వేసిన సంగతి తనకు తెలియదని సమాధానమిచ్చారు.

రైతన్నలవి నగదు లావాదేవీలే



సాంకేతిక పరిజ్ఞానం, స్మార్ట్ ఫోన్ల వాడకం, డిజిటల్ లావాదేవీలు పెరిగినా.. ఇప్పటికీ రైతులు తమ పంట ఉత్పత్తులకు సంబంధించి లావాదేవీలు, అమ్మకాలు నగదు రూపంలోనే చేస్తున్నారు. పంటల ధరల కోసం వెబ్‌సైట్లు, యాప్‌లు చూడటం లేదు.. తోటి రైతులు, దళారులు చెప్పిన మాటలమీదే ఆధారపడుతున్నారు. రిజర్వ్ బ్యాంకు రబీ మార్కెటింగ్ సీజన్లో దేశ వ్యాప్తంగా చేసిన సర్వే ఆధారంగా తయారుచేసిన రిపోర్టు 'డైనమిక్స్ ఆఫ్ అగ్రికల్చర్ సప్లై చైన్'లో ఈ విషయాలు వెల్లడించింది.

సంవత్సరం	రైతులు డబ్బు చెల్లించడానికి వాడిన పద్ధతులు (శాతంలో)		
	నగదు	ఎలక్ట్రానిక్	ఇతరాలు
2019	88	8	4
2022	79	14	7
2024	72	18	10



అన్నదాతల అర్ధనగ్న ప్రదర్శన

చిత్తూరు జిల్లా, కుప్పం మండలం, ఆవులనత్తం గ్రామ సమీపంలో నిర్మించిన జెల్లి ఫ్యాక్టరీ వల్ల తాము సర్వం కోల్పోతున్నామని, ఫ్యాక్టరీని నిలిపి వేయాలంటూ చుట్టు పక్కల రైతులు 53 రోజులుగా నిరసన చేపడుతున్న విషయం విదితమే. దీన్లోభాగంగా గురువారం అర్ధనగ్న ప్రదర్శనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫ్యాక్టరీ వల్ల ఆరోగ్యం, పంటలు, ఇళ్లు కోల్పోయామని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమకు న్యాయం జరిగే వరకు నిరసన ఆపేది లేదని స్పష్టం చేశారు.

- కుప్పం రూరల్



నాణ్యత లోపించిన మల్లన్న లడ్డూ

శ్రీశైలంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా తయారు చేసిన లడ్డూ ప్రసాదం నాణ్యత లోపించిందని పలువురు భక్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేందుకు తరలివచ్చే లక్షలాది మంది భక్తులు, శివస్వాములు లడ్డూ ప్రసాదాన్ని అత్యంత ఇష్టంగా కొనుగోలు చేస్తారు. ఈసారి మాత్రం లడ్డూలో సన్న బూందీతోపాటు చక్కెర అత్యధికంగా వేయడంతో బాదం, ఎండుద్రాక్ష, ఇతర సుగంధ ద్రవ్యాలు వెతికినా కనిపించలేదని భక్తులు చెబుతున్నారు. తూకం, బరువు ప్రమాణాలు పాటించకుండా బంకబంకగా ఉన్న లడ్డూను చూసి భక్తులు ఆవేదన వ్యక్తంచేశారు. -ఆత్మకూరు



కన్నులపండువగా ఆదిదంపతుల రథోత్సవం

శ్రీశైల క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆదిదంపతులైన స్వామి, అమ్మవార్లకు నిర్వహించిన రథోత్సవం కన్నుల పండువగా సాగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మంగళవాయిద్యాల నడుమ పల్లకిలో ఊరేగింపుగా గంగాధర మండపం వద్దకు తీసుకొచ్చారు. రథోత్సవానికి ముందు ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను రథోత్సవంపై ఆశీనులను చేసి ప్రత్యేక హారతులిచ్చారు. అనంతరం సాత్విక బలి సమర్పించారు. అశేష భక్తజనం శివనామం స్మరిస్తుండగా ఆలయ పురవీధుల్లో రథోత్సవం కన్నుల పండువగా సాగింది. అనంతరం స్వామి, అమ్మవార్లకు ఆలయ పుష్కరిణిలో వైభవోపేతంగా తెప్పోత్సవం నిర్వహించారు. -శ్రీశైలం టెంపుల్

గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వద్ద చెరకు రైతుల ఆందోళన

బెగాస్ కొరతతో నిలిచిపోయిన క్రషింగ్ • ఆందోళనకు దిగిన చెరకు రైతులు

- ఫ్యాక్టరీ ఎదుట చెరకు బండ్లతో 3 గంటలు రాస్తారోకో
- ఎండీపై తిరగబడ్డ రైతులు
- పోలీసులు సర్దిచెప్పడంతో ఆందోళన విరమణ
- మధ్యాహ్నం నుంచి క్రషింగ్ ప్రారంభం



ఫ్యాక్టరీ బయట చెరకు బండ్లతో రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న రైతులు

చోడవరం: గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో బెగాస్ కొరత కారణంగా క్రషింగ్ నిలిచిపోవడంతో చెరకు రైతులు గురువారం ఫ్యాక్టరీ ఎదుట ఆందోళనకు దిగారు. ఒక దశలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో రెవెన్యూ, పోలీసు అధికారులు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రైతులు చెరకు బండ్లతో ఫ్యాక్టరీ గేటు ఎదుట రాస్తారోకో చేయడంతో చోడవరం–అనకాపల్లి రోడ్డుపై 3 గంటలకు పైగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో గత సీజన్‌కు సంబంధించి బెగాస్ కొంత ఉండటంతో యాజమాన్యం క్రషింగ్, కో జనరేషన్ ఒకేసారి ప్రారంభించింది. అయితే, పూర్తిస్థాయి క్రషింగ్‌కు అవసరమైనంత బెగాస్ సమకూర్చుకోకపోవడంతో క్రషింగ్‌కు తరుచూ అంతరాయం కలిగింది. బాయిలర్‌కు కావలసినంత బెగాస్ లేకపోవడంతో బుధవారం రాత్రి నుంచి క్రషింగ్ పూర్తిగా నిలిచిపోయింది. మరోపక్క గేటు, కాటాల నుంచి పెద్ద ఎత్తున చెరకు సరఫరా అయింది. దూర ప్రాంతాల నుంచి 300కు పైగా ఎడ్లబళ్లు, ట్రాక్టర్లు, టిల్లర్లతో రైతులు చెరకు తెచ్చారు. ఈ బళ్లన్నీ రెండు రోజులుగా ఫ్యాక్టరీ రెండు యార్డుల్లో, రోడ్డుకు ఇరువైపులా నిలిచిపోయాయి. తెచ్చిన చెరకు ఎక్కడిదక్కడ ఉండిపోవడంతో సహనం కోల్పోయిన రైతులు ఆందోళనకు దిగారు. చెరకు బళ్లను చోడవరం – అనకాపల్లి రోడ్డుపై అడ్డంగా పెట్టి రాస్తారోకో చేశారు. అనకాపల్లి, విశాఖపట్నం, చోడవరం, పాడేరు, మాడుగుల ప్రాంతాలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో వందలాది వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి ఫ్యాక్టరీ ఎండీ సన్యాసి నాయుడుని రైతుల వద్దకు తీసుకొచ్చారు. బెగాస్ కొరతవల్లే క్రషింగ్‌కు ఇబ్బంది కలిగిందని, వెంటనే క్రషింగ్ ప్రారంభిస్తామని ఎండీ చెప్పారు. ఇందుకు రైతులు అంగీకరించలేదు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే సమస్యలు తలెత్తాయంటూ ఆయనపై తిరగబడ్డారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు ఎండీని అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. పోలీసు అధికారులు వచ్చి రైతులను సముదాయించడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతులకు సీపీఐ, సీపీఎం, చెరకు రైతు సంఘాలు మద్దతిచ్చాయి. ఫ్యాక్టరీలో చోటుచేసుకున్న పరిణామాలు, రైతుల ఆందోళనపై అనకాపల్లి ఆర్డీవో ఆయూషా విచారణ జరిపారు. క్రషింగ్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎండీని ఆదేశించారు. అనంతరం వరి ఊక, చెరకు బెగాస్‌ను సమకూర్చి బాయిలర్‌ను ప్రారంభించారు. దీంతో మధ్యాహ్నం నుంచి క్రషింగ్ ప్రారంభించారు.

టీటీడీ ప్రాణదాన పథకానికి 142 మంది పేద రోగుల ఎంపిక



వైద్యులతో డైరెక్టర్ ఆర్వీ కుమార్

తిరుపతి తుడా: తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో టీటీడీ ప్రాణదానం పథకం కింద పేద రోగులకు ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు 142మంది రోగులను ఎంపిక చేసినట్లు డైరెక్టర్, వీసీ డాక్టర్ ఆర్వీ కుమార్ గురువారం తెలిపారు. స్విమ్స్‌లో అన్ని విభాగాల వైద్యనిపుణులతో కలసి రోగులను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇందులో మెడిసిన్- 24, ఈఎన్‌టీ-01, గైనకాలజీ-01, జనరల్ సర్జరీ-05, కార్డియాలజీ-03, న్యూరో సర్జరీ-15, కార్డియో థొరాసిక్-12, మెడికల్ అంకాలజీ-03, నెఫ్రాలజీ-44, న్యూరాలజీ-18, గ్యాస్ట్రో ఎంట్రాలజీ-14 సర్జికల్ అంకాలజీ-02 ఇలా మొత్తం 142 మంది పేషెంట్లను శస్త్ర చికిత్సకు ఎంపిక చేశామని తెలిపారు.

క్లుప్తంగా...

ఎస్టీ బాలికపై లైంగికదాడి ఆలస్యంగా వెలుగులోకి...



నగరం: బాపట్ల జిల్లా మండల కేంద్రమైన నగరంలో ఎస్టీ కులానికి చెందిన మైనర్ బాలికపై లైంగికదాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. ఎస్ఐ బండ్ల భార్గవ్ సమాచారం మేరకు.. నగరం శ్రీకృష్ణ మందిరం పక్కనే ఎస్టీ కులానికి చెందిన కుటుంబసభ్యులు కొంతకాలం నుంచి అద్దెకు నివసిస్తున్నారు. ప్రతిరోజూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. వీరికి ముగ్గురు ఆడపిల్లలున్నారు. పెద్ద కుమార్తె (13)పై నగరం యాదవపాలెంకు చెందిన 17 ఏళ్ల బాలుడు ఈనెల 25వ తేదీ రాత్రి శ్రీకృష్ణమందిరం పక్కనే ఆగి ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్ బస్‌లోకి తీసుకెళ్లి లైంగికదాడి చేశాడు. బాలిక ఆరోగ్యం రెండు రోజులుగా బాగోలేక పోవడంతో తల్లిదండ్రులకు అనుమానం వచ్చింది. దీంతో బాలికను ప్రశ్నించగా అసలు విషయం తల్లిదండ్రులకు చెప్పింది. కుటుంబసభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. రేపల్లె డీఎస్పీ ఆవల శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్లి విచారణ నిర్వహించారు. ఇరువురూ మైనర్లు కావడంతో ఎస్సీ, ఎస్టీ, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'కియా'కు జాతీయ గుర్తింపు

పెనుకొండ రూరల్: 'కియా' కార్ల పరిశ్రమకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించినట్లు కియా యాజమాన్యం తెలిపింది. పరిశ్రమ స్థాపనకు అనువైన ప్రదేశం, ఉద్యోగుల సౌలభ్యత, ఉద్యోగ కల్పన వంటి అంశాలపై 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' సంస్థ జాతీయ స్థాయిలో సర్వే నిర్వహించింది. ఇందులో పెనుకొండ సమీపంలోని 'కియా' పరిశ్రమకు జాతీయ స్థాయిలో మొదటి స్థానం దక్కిందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ క్రమంలోనే 2025–26 సంవత్సరానికి సంబంధించిన సర్టిఫికెట్‌ను 'గ్రేట్ ప్లేస్ టు వర్క్' సంస్థ డైరెక్టర్ అనూఫ్ సెక్వేరియా కియా సీఈఓ, ఎండీ గ్వాంగ్గు లీకి అందించారు. ఉద్యోగుల మేలు కోరే సంస్థగా 'కియా'కు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కడంపై యాజమాన్యం, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

కోటప్పకొండలో రెచ్చిపోయిన టీడీపీ శ్రేణులు

- తిరునాళ్లలో గోనెపూడి ప్రభపై దాడి
- డీజే, లారీ అద్దాలు ధ్వంసం



దాడిలో పగిలిన లారీ అద్దాలు

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ తిరునాళ్లలో టీడీపీ శ్రేణులు రెచ్చిపోయాయి. వైఎస్సార్‌సీపీ పాటలు వినిపించకూడదంటూ దౌర్జన్యానికి దిగాయి. గోనెపూడి గ్రామం నుంచి కోటప్పకొండకు వైఎస్సార్‌సీపీ అభిమానులు తీసుకొచ్చిన ప్రభపై టీడీపీ నేతలు బుధవారం రాత్రి దాడికి పాల్పడ్డారు. చిలకలూరిపేట, నరసరావుపేట నియోజకవర్గాల నుంచి 20 భారీ విద్యుత్ ప్రభలు కోటప్పకొండకు వచ్చాయి. వీటిలోఅధికార కూటమికి చెందినవే అధికంగా ఉన్నాయి. గోనెపూడి గ్రామం నుంచి తడికె ప్రభను వైఎస్సార్‌సీపీ శ్రేణులు కొండకు తీసుకొచ్చి ప్రభల నిధిలో నిలబెట్టారు. తిరునాళ్ల జాగరణ సందర్భంగా బుధవారం రాత్రి ఈ ప్రభ వద్ద డీజే ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు ఈ ప్రభ వద్ద వైఎస్సార్‌సీపీ పాటలకు నృత్యాలతో సందడి చేశారు. ఈ ప్రభకు సమీపంలోనే చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన టీడీపీ ప్రభ కూడా ఉంది. గోనెపూడి ప్రభ వద్దకు వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు పెద్దఎత్తున చేరుకుని సందడి చేయడాన్ని జీర్ణించుకోలేని కావూరు ప్రభ టీడీపీ నేతలు, కార్యకర్తలు పలుమార్లు వాగ్వివాదానికి దిగారు. కావూరు టీడీపీ శ్రేణులతోపాటు యల్లమంద, కమ్మవారిపాలెం, అమీన్‌సాహెబ్‌పాలెం ప్రభల వద్ద నుంచి మరికొందరు కర్రలతో అక్కడకు చేరుకుని దాడికి దిగారు. డీజే బాక్స్‌లు కర్రలతో ధ్వంసం చేశారు. లారీ అద్దాలను పగులకొట్టారు. దీనిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన గోనెపూడి ప్రభ నిర్వాహకులపై దాడికి పాల్పడ్డారు. టీడీపీ శ్రేణుల దాడితో ప్రశాంత తిరునాళ్లలో అలజడి రేగింది.

పోలీసుల ప్రేక్షకపాత్ర

తిరునాళ్లలో టీడీపీ శ్రేణులు స్వైరవిహారం చేస్తున్నా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. దాడులకు పాల్పడుతున్న వారిని అడ్డుకోవాల్సింది ఉండగా.. వారికి మద్దతుగా నిలిచారు. టీడీపీ నా+యకుల ఆదేశాలతో గోనెపూడి వైఎస్సార్‌సీపీ ప్రభ విద్యుత్ దీపాలను నిలిపివేయించారు. ప్రభ వద్ద ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించవద్దని హెచ్చరించారు. గురువారం ఉదయం ప్రభ స్వగ్రామానికి తిరుగు ప్రయాణంలో కూడా డీజే పెట్టడానికి పోలీసులు అనుమతించలేదు.

ప్రభపై దాడి దుర్మార్గం: మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

టీడీపీ శ్రేణుల దాడిలో దెబ్బతిన్న గోనెపూడి ప్రభను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. కోటప్పకొండ తిరునాళ్లలో రాజకీయ పార్టీలపై అభిమానంతో ప్రభలు ఏర్పాటు చేస్తుంటారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా టీడీపీ నాయకులు గోనెపూడి ప్రభపై దాడికి పాల్పడటం దుర్మార్గమని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో తిరునాళ్లలో ఇలాంటి ఘటనలకు అవకాశం ఇవ్వలేదన్నారు. దాడికి పాల్పడ్డ వారిపై కఠినచర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు.

మీ ఊరికి ఈ జన్మలో రాను

కొమరవోలు గ్రామస్తులతో టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



కొమరవోలు గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాలకృష్ణ

నిమ్మకూరు (పామర్రు): ఒకసారి మీ అమ్మమ్మగారి ఊరొచ్చి అక్కడ సమస్యలు పరిష్కరించండయ్యా..అని అభ్యర్థించిన గ్రామస్తులకు ఆ ఊరికి తాను ఈ జన్మలో రానంటూ షాకిచ్చారు సినీ నటుడు, హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ. గురువారం తన స్వస్థలమైన కృష్ణా జిల్లా నిమ్మకూరు గ్రామానికి బాలకృష్ణ వచ్చారు. అక్కడి స్థానికులు, కుటుంబ సభ్యులు, చుట్టాలతో కొద్దిసేపు మాట్లాడారు. ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. త్వరలో అమరావతిలో కూడా దాతల సహకారంతో కేన్సర్ ఆస్పత్రిని నిర్మించనున్నట్లు చెప్పారు.

కొమరవోలు గ్రామస్తులపై ఆగ్రహం..

బాలకృష్ణ నిమ్మకూరు వచ్చారని తెలియడంతో సమీపంలోని కొమరవోలు గ్రామస్తులు అక్కడికి వచ్చి ఆయనను కలుసుకున్నారు. మీ అమ్మగారి పుట్టిల్లు, మీ అమ్మమ్మగారి ఊరు కొమరవోలు రావాలని, తమ సమస్యలను పరిష్కరించాలని వారు బాలకృష్ణను కోరారు. దీనికి బాలకృష్ణ బదులిస్తూ 'కొమరవోలా.. అదెక్కడుంది? ఆ ఊరికి ఈ జన్మలో రాను' అని వ్యాఖ్యానించారు. 'వారు లింగాయతులు..ఆ ఊరుని పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అన్నారు.

ఒక రోగి.. మూడు క్యాన్సర్‌లు.. అరుదైన చికిత్స

లబ్బీపేట (విజయవాడతూర్పు): లించ్ సిండ్రోమ్‌తో బాధపడుతున్న రోగిలో మూడు మెటాక్రోనస్ క్యాన్సర్‌లను గుర్తించి, విజయవంతంగా చికిత్స అందించినట్లు విజయవాడలోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కళ్యాణ్ పోలవరపు తెలిపారు. తమ వద్దకు వచ్చిన ఒక మహిళ తొలుత రొమ్ము క్యాన్సర్ బారిన పడినట్లు గుర్తించామన్నారు. ఆమెకు శస్త్ర చికిత్స చేశామని, అనంతరం సహాయక చర్యల్లో భాగంగా కీమో, రేడియేషన్ థెరపీలు చేసినట్లు చెప్పారు. కొద్దిరోజులకు సాధారణ పరీక్షల్లో భాగంగా ఆస్పత్రికి రాగా నాలుక క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. దానికున్న కణితిని తొలగించి చికిత్స చేసినట్లు తెలిపారు. అనంతరం పెద్దపేగులో కణితి ఉన్నట్లు నిర్ధారణవ్వగా, దానికి కూడా విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించామన్నారు. ఆమెకు మళ్లీ క్యాన్సర్ రాకుండా నిపుణులు డాక్టర్ ఎస్. సుబ్బారావు, డాక్టర్ కళ్యాణ్ పోలవరపు, డాక్టర్ మణికుమార్ ఎస్, డాక్టర్ ఇషాంత్ ఐ నాయకత్వంలో చికిత్స అందించినట్లు తెలిపారు. రోగికి సరైన సంరక్షణ అందించి, పూర్తిగా కోలుకునేలా చేసినట్లు వివరించారు. అనంతరం జన్యునిర్ధారణ పరీక్షల ద్వారా రోగికి లించ్ సిండ్రోమ్ ఉన్నట్లు నిర్ధారించామన్నారు. రోగి పూర్తిగా కోలుకున్నట్లు పేర్కొన్నారు.

మల్లన్న సన్నిధిలో ఆర్జేసీ ప్రభుత్వ ప్రచారం

ప్రభుత్వ పథకాలను వివరించిన చంద్రశేఖర ఆజాద్ తీరుపై భక్తుల ఆగ్రహం

శ్రీశైలం టెంపుల్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రసంగకర్త ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తుండగా శ్రీశైల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి, దేవదాయశాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ (ఆర్జేసీ) ఎస్.ఎస్.చంద్రశేఖర ఆజాద్ మైక్ తీసుకుని కూటమి ప్రభుత్వ పథకాలను వివరించారు. రాష్ట్రంలోని 6,500 దేవాలయాలకు, ప్రతి దేవాలయానికి అర్చకస్వామికి నెలకు రూ.10వేలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని, ఇది గర్వించదగ్గ విషయమన్నారు. అలాగే ప్రతి దేవాలయంలోని ట్రస్ట్ బోర్డులో ఒక బ్రాహ్మణున్ని సభ్యుడిగా నియమించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గర్వించదగ్గదన్నారు. అర్చకస్వాములు చాలా చోట్ల రూ.వెయ్యి, రూ.2000లకు పనిచేస్తున్న సందర్భాలున్నాయనీ, కానీ రాష్ట్రంలో ఎవరికీ రూ.15వేల కంటే తక్కువ జీతం ఉండటానికి వీల్లేదని మా సీఎం నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కరతాళధ్వనులతో ఆహ్వానించాలని సూచించారు. ఆయన ప్రసంగంతో భక్తులు ముక్కున వేలేసుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దేవాలయాల్లో ప్రభుత్వ పథకాలు వివరించడం, దేవదాయశాఖలో కీలకమైన రీజనల్ జాయింట్ కమిషనర్ హోదాలో ఉండి 'మా ప్రభుత్వం' అనడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. సీఎం మెప్పు కోసమే ఇలాంటి చర్యకు పాల్పడ్డారనే చర్చ జరుగుతోంది.

(...9వ పేజీ తరువాయి)

530	943	2.32	చుక్కల భూమి	2.32	ఇతరులు	838	937	834	847	
531	947	8.02	చుక్కల భూమి	0.24	సెట్టిపల్లికమలమ్మ (రోశయ్య)	948	946	949	821	
532			చుక్కల భూమి	0.28	చేగుడికోటిలింగమ్మ (గోవిందు)	948	946	949	821	
533			చుక్కల భూమి	0.20	సెట్టిపల్లికమలమ్మ (రోశయ్య)	948	946	949	821	
534			చుక్కల భూమి	0.26	మద్రిబోయినకోటేశ్వరరావు (వీరస్వామి)	948	946	949	821	
535			చుక్కల భూమి	0.26	మద్రిబోయినసుబ్బమ్మ	948	946	949	821	
536			చుక్కల భూమి	0.26	మద్రిబోయినవెంకమ్మ (వీరాస్వామి)	948	946	949	821	
537			చుక్కల భూమి	5.79	ఇతరులు	948	946	949	821	
538			చుక్కల భూమి	0.40	సెట్టిపల్లిలక్ష్మి (వేమారావు)	948	946	949	821	
539			చుక్కల భూమి	0.24	సెట్టిపల్లికమలమ్మ (రోశయ్య)	948	946	949	821	
540			చుక్కల భూమి	0.09	సెట్టిపల్లికమలమ్మ (రోశయ్య)	948	946	949	821	
541	955	8.85	చుక్కల భూమి	5.30	ఇతరులు	954	951	879	953	
542			చుక్కల భూమి	1.00	పత్రివెరలక్ష్మమ్మ (మునలయ్య)	954	951	879	953	
543			చుక్కల భూమి	2.55	ముక్కునరసమ్మ (సుబ్బారావు)	954	951	879	953	
మొత్తం				407.61						

సం/- ఓ. ఆనంద్
కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు.

బల్క్ మిల్క్ కేంద్రానికి 'టీడీపీ' తాళాలు



లింగాల: వైఎస్సార్ జిల్లా లింగాలలో బల్క్ మిల్క్ కేంద్రానికి టీడీపీ కార్యకర్తలు గురువారం తాళాలు వేశారు. గ్రామాల్లో పాల సేకరణ కేంద్రాలను టీడీపీ కార్యకర్తలకు కేటాయించాలంటూ కొన్ని నెలలుగా డిమాండ్ చేస్తున్నారు. అమూల్ సంస్థ ప్రతినిధులు స్పందించకపోవడంతో బల్క్‌మిల్క్ కేంద్రానికి తాళాలు వేశారు. దీనిపై సూపర్‌వైజర్ తిరుమలరెడ్డి స్పందిస్తూ.. బల్క్ మిల్క్ కేంద్రంలో 5 వేల లీటర్ల పాలు చెడిపోతాయని, త్వరగా తెరిపించాలని ఇన్‌చార్జి ఉదయ్‌కు ఫోన్ ద్వారా వివరించారు. దీంతో ఉదయ్ మండల టీడీపీ నాయకునితో చర్చించి ఉదయం 11 గంటలకు వేసిన తాళాలను మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో తెరిపించారు. దీనిపై వైఎస్సార్‌సీపీ రైతు విభాగ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి స్పందిస్తూ టీడీపీ నాయకులు పాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. తాళాలు వేసిన బల్క్‌మిల్క్ కేంద్రాన్ని డీఆర్డీఏ అధికారులు, పోలీసులు సందర్శించారు. ఇలా చేయడం మంచి పద్ధతి కాదని సూచించారు.

క్రీడల్లోనూ రాణించాలి

ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీటీ ఉష



క్రీడలను ప్రారంభిస్తున్న పీటీ ఉష

సాక్షి, అమరావతి/మంగళగిరి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్, రాజ్యసభ సభ్యురాలు పీటీ ఉష అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నీరుకొండలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం నిర్వహించిన ఉద్గమ్ జాతీయ క్రీడోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్ అరోరా అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీటీ ఉష మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థుల్లో సంఘటిత శక్తి పెరుగుతుందన్నారు. తద్వారా విజయావకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఆంధ్రా క్రీడాకారులు జెస్సీరాజ్(స్కేటింగ్), బాలప్రసాదరెడ్డి(రన్నింగ్), ఆకుల హైమలను వేదికపై ఉష అభినందించారు.

సీఎంతో భేటీ

ఉండవల్లిలోని సీఎం నివాసంలో సీఎం చంద్రబాబుతో పీటీ ఉష భేటీ అయ్యారు. నూతన క్రీడా విధానంపై చర్చించినట్టు సీఎం తెలిపారు. 2029లో జాతీయ క్రీడలకు అతిథ్యం ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆమెతో సీఎం చెప్పారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని ఆమెను కోరారు. అమరావతిలో స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి, నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుపై చర్చించారు.

చర్లపల్లి-కాకినాడ టౌన్, నర్సాపూర్ మధ్య ప్రత్యేక రైళ్లు



రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా విజయవాడ మీదుగా చర్లపల్లి-కాకినాడ టౌన్, చర్లపల్లి-నర్సాపూర్ మధ్య ప్రత్యేక వారాంతపు రైళ్లు నడపనున్నట్లు విజయవాడ డివిజన్ పీఆర్వో నుస్రత్ మండ్రుప్కర్ గురువారం తెలిపారు. చర్లపల్లి-కాకినాడ టౌన్ ప్రత్యేక రైలు (07031) ఈ నెల 28, మార్చి 7, 13, 21, 28 తేదీల్లో రాత్రి 7.20 గంటలకు చర్లపల్లిలో బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07032) మార్చి 2, 9, 16, 23, 31 తేదీల్లో సాయంత్రం 6.55 గంటలకు కాకినాడ టౌన్‌లో బయలుదేరుతుంది. రెండు మార్గాల్లో ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్‌ల్లో ఆగుతుంది. అలాగే, చర్లపల్లి-నర్సాపూర్ ప్రత్యేక రైలు (07233) ఈ నెల 28, మార్చి 7, 13, 21, 28 తేదీల్లో రాత్రి 8.15 గంటలకు చర్లపల్లిలో బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07234) మార్చి 2, 9, 16, 23, 31 తేదీల్లో రాత్రి 8గంటలకు నర్సాపూర్‌లో బయలుదేరుతుంది. రెండు మార్గాల్లో ఈ రైలు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, వీరవాసరం, పాలకొల్లు స్టేషన్‌ల్లో ఆగుతుంది.

విజయవాడ మీదుగా పలు రైళ్లు రద్దు

కడియం–ద్వారపూడి–అనపర్తి సెక్షన్‌ల్లో జరుగుతోన్న నాన్ ఇంటర్‌లాక్ పనుల కారణంగా ఆయా మార్గాల్లో నడిచే పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసింది. మార్చి 1, 2 తేదీల్లో గుంటూరు-విశాఖ (17239/17240), మార్చి 2న విశాఖ-గుంటూరు (22701/22702), విశాఖ-లింగంపల్లి (12805), 3న లింగంపల్లి-విశాఖ (12806) రైళ్లను రద్దు చేసింది.

బూతులు తిడుతూ నీతులు..

వైఎస్ జగన్ సహా అందరిపైనా పచ్చ పరివారం బండ బూతులు

ఎన్నికల సభల్లో స్థాయి మరిచి చెప్పలేని విధంగా చంద్రబాబు దుర్భాషలు

- సంక్షేమ పథకాలు 'మీ తల్లి మొగుడిచ్చాడా.. మీ నానమ్మ మొగుడిచ్చాడా..' అంటూ పచ్చి బూతులు
- అంగళ్ల సభలో.. 'నాకొడకల్లారా' అంటూ కార్యకర్తల్ని రెచ్చగొట్టిన బాబు.. విచక్షణ మరిచి అసభ్యంగా దూషించడంలో లోకేశ్‌కు సరిలేరెవ్వరూ..!
- పవన్ కళ్యాణ్ అసభ్య వ్యాఖ్యలకైతే లెక్కే లేదు
- కొడకల్లారా.. బట్టలూడదీసి వీధుల్లో తిప్పుతా.. అంటూ పవన్ దూషణల పర్వం
- నాడు సీఎంగా ఉన్న జగన్‌ను సైకో నాకొడుకు.. అంటూ దుర్భాషలాడిన అయ్యన్న నేడు స్పీకర్
- బూతులపై పేటెంట్ రైట్ ఉన్న ఏకైక నేత దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని
- అసభ్యకరమైన భాషకు పెట్టింది పేరు ఇప్పటి హోం మినిస్టర్ అనిత
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శృతిమించి టీడీపీ నేతల తిట్ల దండకం..
- పోసాని బూతులు తిట్టారంటూ ఇప్పుడు అక్రమ కేసులతో అరెస్టు
- తాము దూషిస్తూ.. ఎదుటి వారు తిడుతున్నట్లు బురద జల్లడం చంద్రబాబు, టీడీపీ నేతల నైజం



సాక్షి, అమరావతి: పాల బూతులు.. పోలింగ్ బూతుల గురించి మాత్రమే తెలిసిన రాష్ట్ర ప్రజలకు రాజకీయాల్లో పచ్చి బూతులను పరిచయం చేసిన పార్టీ టీడీపీనే! ప్రత్యర్థి నేతలను నోటికొచ్చినట్లు నానా దుర్భాషలాడటం నేర్పింది పచ్చ ముఠాలే! నీతి చంద్రికలు వల్లిస్తూ ఆచరణలో మాత్రం బూతు చంద్రికను అనుసరించింది బాబు పరివారమే!! తాను తప్పుడు పనులు చేస్తూ.. వాటిని ప్రత్యర్థులు చేస్తున్నట్లు ప్రజల్ని మాయ చేయడం చంద్రబాబు నైజం! 40 ఏళ్లుగా ఆయన చేస్తున్న రాజకీయం అదే! అధినేత బాటలోనే టీడీపీ నేతలు, కార్యకర్తలు, సోషల్ సైనికులు ఆరితేరిపోయారు. చంద్రబాబు నుంచి ఆయన కుమారుడు లోకేశ్, పార్ట్‌నర్ పవన్ కళ్యాణ్, టీడీపీ నేతల దాకా.. వైఎస్ జగన్‌ను, ఆయన సతీమణిని, వైఎస్సార్ సీపీని, పార్టీ నేతలను నోటికి వచ్చినట్లు బూతులు తిడుతూనే ఉంటారు. పచ్చి బూతులు, అసభ్యకరమైన తిట్లు, అభ్యంతరకరమైన వ్యాఖ్యలన్నింటినీ వారే చేసి.. వైఎస్సార్‌సీపీ నేతలు బూతులు మాట్లాడతారని, ఆ పార్టీ బూతుల పార్టీ అని దుష్ప్రచారం చేస్తారు. అదే నిజమనుకునేలా ప్రజలను నమ్మించేందుకు యత్నిస్తారు. ఇప్పుడు అధికారంలో ఉన్నారు కాబట్టి తమ వాదనే నిజమన్నట్లు.. బూతులు తిట్టారంటూ ఇష్టానుసారంగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. తాజాగా ప్రముఖ నటుడు, రచయిత పోసాని కృష్ణమురళి సీఎం చంద్రబాబును, మంత్రి లోకేశ్‌ను, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను తిట్టారంటూ అక్రమ కేసులు మోపి అరెస్టు చేశారు. నిజానికి ప్రత్యర్థులను దుర్భాషలాడటం, బూతులు తిట్టడంలో టీడీపీకి మరే రాజకీయ పార్టీ సాటి రాదు. సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబే గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. నాడు సీఎంగా ఉన్న వైఎస్ జగన్‌నుద్దేశించి 'సైకోగాడు..! వాడు, వీడు..! నా కొడుకులు..!' అంటూ కొన్ని వందల సార్లు అనరాని మాటలనడం రాష్ట్రమంతా చూసింది. ఇక ఎన్నికల సభల్లో ఆయన చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలు, మాట్లాడిన బూతులు, తిట్లకు అంతే లేదు. ఆయన పార్ట్‌నర్, ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. చంద్రబాబును మించిపోయి బూతు ప్రసంగాలతో తన పార్టీ కార్యకర్తల్ని రెచ్చగొట్టేవారు. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌ను ఏకవచనంతో సంబోధిస్తూ.. 'వైఎస్సార్‌సీపీ నా కొడుకుల చర్మం ఒలుస్తా..! తోలు తీస్తా..! నార తీస్తా..! తొక్కిపెడతా....!' అంటూ ఉద్రేకంతో ఊగిపోతూ మాట్లాడిన అసభ్య మాటలు రాష్ట్ర ప్రజల మదిలో ఇంకా మెదులుతూనే ఉన్నాయి. ఇప్పుడు కాషాయ వస్త్రాలు ధరించి సర్వసంగ పరిత్యాగిలా మారిపోయినట్లు నటిస్తున్న పవన్ కళ్యాణ్ గతంలో చేసిన బూతు ప్రసంగాలు ఆయన సభ్యతను, సంస్కారాన్ని గుర్తు చేస్తూనే ఉన్నాయి. చంద్రబాబు కుమారుడు లోకేశ్.. సీఎంగా ఉన్న జగన్‌ను సైకో అంటూ తరచూ దూషించేవారు.

కూటమి నేతల బూతుల పంచాంగం కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

లోకేశ్ పాదయాత్రలో బ్లేడ్‌బ్యాచ్ స్థాయిలో వైఎస్సార్‌సీపీ నేతల్ని బూతులు తిట్టేవారు. ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్న చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇప్పుడు మారిన మనిషిలా నీతి వచనాలు పలుకుతున్నా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మహిళా అధికారిని కూడా బట్టలూడదీస్తానని బెదిరించిన విషయాన్ని ఎవరూ మరచిపోలేరు. అప్పటి ముఖ్యమంత్రి జగన్‌ను, మహానాడు వేదికపై నుంచే చంద్రబాబు పక్కనుండగానే 'సైకో నా కొడుకు', 'చెత్త నా కొడుకు' అంటూ నోటికొచ్చినట్లు తిట్టిన వ్యక్తి అయ్యన్న. ఆయన నోరు తెరిస్తే బూతుల వరదే. దెందులూరు టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బండ బూతులకు పేటెంట్ హక్కు తీసుకున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎక్కడైనా.. ఏ వేదికైనా.. ఏ కార్యక్రమమైనా ఆయన నోటి వెంట ముందుగా వచ్చేది బూతే. ఇటీవలే తన కారుకు వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి కారు అడ్డుగా ఉందని డ్రైవర్‌ను 'ముం.. కొడక..!' అంటూ రాయలేని విధంగా తిట్టిన వీడియో వైరల్ అయింది. నాడు సీఎంగా ఉన్న జగన్‌ను 'బోషడికే' అని దూషించిన కొమ్మారెడ్డి పట్టాభికి చంద్రబాబు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. జగన్‌ను ఎంత తిడితే అంత ప్రోత్సాహం ఉంటుందని ఎన్నికలకు ముందు ప్రకటించిన చంద్రబాబు మాట నిలబెట్టుకుంటూ అధికారంలోకి వచ్చాక అలాంటి నేతలందరికీ పదవులు వడ్డించారు! స్పీకర్‌గా చింతకాయల అయ్యన్నపాత్రుడికి అవకాశం ఇవ్వటాన్ని బట్టి చంద్రబాబు నైజం ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

పవన్ కళ్యాణ్ ఎన్నికలకు ముందు పలు సభల్లో..



1. డైమండ్ రాణి రోజా కూడా నన్ను తిడుతుంది. నువ్వు కూడానా..! ఇక ఏమనుకోవాలి.

2. **కాకినాడ సభలో**
జనసేన వచ్చిన రోజున బట్టలూడదీసి కాకినాడలో గల్లీ గల్లీ.. సందు సందు తిప్పిస్తా. ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయి. లెక్కపెట్టుకో. నువ్వు బలిసి కొట్టుకుంటున్నావ్. వీధి వీధినా తన్ని తీసుకెళతా. చెమడాలు ఒలుస్తా..!

3. **జనసేన ఆఫీసులో**
తమాషాగా ఉందా కొడకల్లారా.. ప్యాకేజీ గీకేజీ అంటే (చెప్పు చూపిస్తూ..) పళ్లు రాలగొడతా.. అరేయ్ వెధవల్లారా.. సన్నాసుల్లారా. చవటల్లారా.. దద్దమ్మల్లారా.. ఒంటి చేత్తో వచ్చి మెడ పిసికి తొక్కి చంపేస్తా..

4. నేను సై.. రా.. ఈరోజు నుంచి.. కొడకల్లారా.. గుర్తుపెట్టుకోండి.. చెప్పండ్రా.. రాడ్లా.. హాకీ స్టిక్కులా.. రాళ్లా.. ఒట్టి చేతులా.. దేనికైనా రెడీ.. ఛాలెంజ్ విసురుతున్నా రండ్రా కొడకల్లారా..!

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

టీడీపీ ఆఫీసులో పట్టాభి బరితెగింపు



తాడేపల్లి ప్యాలెస్ దద్దమ్మకు చెబుతున్నా... అరె బోసిడికే నీకు దమ్ముంటే తెలంగాణ పోలీసులకు ఇవ్వు నోటీసులు... తమిళనాడు, యూపీ పోలీసులకు ఇవ్వరా నోటీసు..

పట్టాభి వ్యాఖ్యల వీడియో కోసం..

అయ్యన్నపాత్రుడి విద్వేష వ్యాఖ్యలు..



1. జగన్ ఓడిపోయాడు కానీ చావలేదు... చచ్చేదాకా కొట్టాలి
2. **మహానాడులో :**
ముఖ్యమంత్రి సైకో నాకొడుకు.. చెత్తపై పన్ను వేసే వాడిని చెత్త నాకొడుకు అని కాకుండా ఏమనాలి

అయ్యన్న వ్యాఖ్యల వీడియో కోసం..

యువగళం సభలో అచ్చెన్నాయుడు..



తాట తీసి.. తోలు వలుస్తాం.. కొంతమంది పోలీసు అధికారులున్నారు. ఎస్పీని అడిగితే 500 మందిని బందోబస్తు కోసం ఇచ్చామన్నారు. ఎందుకు వచ్చారు. దెం.. తినడానికి వచ్చారా?

అచ్చెన్న వ్యాఖ్యల వీడియో కోసం..

ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు బాబు బూతులు..



1. **ఎన్నికల సభలో..**
సంక్షేమ పథకాలు ప్రజలకు ఇవ్వలేదంటూ.. 'నీ తల్లి మొగుడిచ్చాడా..! మీ అమ్మమ్మ మొగుడిచ్చాడా..! మీ నాన్నమ్మ మొగుడిచ్చాడా..! మీ జేజి తాత మొగుడిచ్చాడా..! ఎవడిచ్చాడు..?' అంటూ అసభ్య వ్యాఖ్యలు.

2. **మంగళగిరి మీడియా సమావేశంలో**
ఒక సైకో ముఖ్యమంత్రి, పిచ్చోడు ముఖ్యమంత్రి, ఇష్టానుసారం చేస్తున్నాడు

3. **విశాఖలో**
ఈ రెండేళ్లలో ఏం చేశారు మీరు. గడ్డి పీకారా.. పిచ్చి కుక్కల్లా తిరుగుతూనే ఉన్నారు

4. **రాజానగరంలో..**
ఇక్కడ ఉండే సైకోకి చెబుతున్నా.. ఖబడ్దార్.. అణగదొక్కుతా.. తిరిగి లేవలేరు.. చిత్తు చిత్తుగా చితక్కొడతా..

చంద్రబాబు వ్యాఖ్యల వీడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

5. **గుంటూరులో**
ప్రజలకు రోషం లేదు.. మీకు బుద్ధుందా.. సిగ్గుందా.. రాజధాని గురించి మాట్లాడడంలేదు. కుర్రాళ్లంతా స్వార్థపరులైపోయారు. చేవ చచ్చిపోయారు.

6. **కాళహస్తి సభలో**
ముఖ్యమంత్రి గాల్లో వస్తాడు.. గాల్లో పోతాడు.. గిరా గిరా తిరుగుతాడు. ఎప్పుడో కిందపడి పోతాడు. శాశ్వతంగా ఫినిష్ అయిపోతాడు. గుర్తు పెట్టుకో జగన్‌రెడ్డి..!

7. **ప్రచార సభలో**
పీక్కోమన్నా ఆరోజే.. ఏం పీక్కున్నారో నాకే తెలియదు

8. **అంగళ్లు సభలో**
వాణ్ణి పట్టుకోరా.. తన్ను వాణ్ణి.. తరమండి నా కొడుకుల్ని.. చేతగాని దద్దమ్మల్లారా, పనికిమాలిన వ్యక్తుల్లారా.. దరిద్రుల్లారా..!

9. **టీడీపీ కార్యాలయంలో..**
ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు ఏకగ్రీవం అవుతాయా.. వీడేం పెద్ద పోటుగాడా ముఖ్యమంత్రి.. ఫేక్ ముఖ్యమంత్రి.. గాలి ముఖ్యమంత్రి

లోకేశ్ దుర్భాషలు..

1. **చంద్రబాబు అరెస్టు సమయంలో**
సిగ్గుందా నీకు.. సైకో జగన్ చెప్పాడా.. లండన్ నుంచి ఫోన్ చేశాడా.. ముండలను మింగడానికెళ్లాడా అక్కడికి.. (పోలీసులనుద్దేశించి)

2. **కాళహస్తిలో**
వాళ్ల పార్టీ ఆఫీసులను వంద పగలదెం.. వాళ్లను కట్‌డ్రాయర్లతో ఊరేగింపు చేస్తాం



3. **వైఎస్సార్ జిల్లా..**
పోలీసులతో గొడవ పెట్టుకుని ఫ్లెక్సీలను చించిపాడి దెం...!

4. **పాదయాత్రలో**
సన్న బియ్యం సన్నాసిని కట్ డ్రాయర్‌తో గుడివాడలో ఊరేగిస్తా.. ఉచ్చబోయిస్తా..

5. **సభలో**
మైకు లాగేసుకున్నాడు. చేతగాని నాకొడుకు జగన్‌మోహన్‌రెడ్డి..!

6. **సభలో**
ఏం పీకలేదు... జగన్ తాతే పీకలేదు.. అతని తండ్రే పీకలేకపోయాడు... మా వెంట్రుక కూడా పీకలేదు

లోకేశ్ వ్యాఖ్యల వీడియో కోసం..

2018లో ధర్మపోరాట దీక్షలో బాలకృష్ణ బూతులు



రాజ్యాంగంతో పాటు నీ (మోదీ) భార్యను గౌరవించడం నేర్చుకో.. బీజేపీ, వైఎస్సార్ సీపీలు కొజ్జాల్లాగా సీట్లు గెలవాలనుకుంటున్నాయి.

బాలకృష్ణ వ్యాఖ్యల వీడియో కోసం..

క్లుప్తంగా...

5,6 తేదీల్లో విశాఖలో కెరీర్ ఫెయిర్



సాక్షి, అమరావతి: నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో మార్చి 5,6 తేదీల్లో కెరీర్ ఫెయిర్ నిర్వహించనున్నాయి. ఈ కెరీర్ ఫెయిర్‌లో ఐటీ, ఐటీఈఎస్ రంగానికి చెందిన 49 కంపెనీల్లో యువతీ, యువకులకు సుమారు 10వేల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం ఆవిష్కరించారు. 2024, 2025 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. నాస్కామ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్మీత్ సింగ్, నేషనల్ లీడ్ ఉదయ్ శంకర్, ఏపీ లీడ్ ప్రవీణ్ కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో ప్రచారం కూడా..

- లబ్ధిదారునికి 20 సెకన్ల ఆడియో వినిపించనున్న సిబ్బంది
- పైలట్ ప్రాజెక్టు కింద ముందుగా ఈనెలలో చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో సందేశం

సాక్షి, అమరావతి: స్వామి కార్యం.. స్వకార్యం తీర్చుకునేలా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. నెలనెలా పంపిణీ చేస్తున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఇకపై ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారాన్ని కూడా చేపట్టాలని నిర్ణయించింది. పంపిణీ సందర్భంగా సిబ్బంది మొబైల్ యాప్ ద్వారా 20 సెకన్ల ఆడియో సందేశాన్ని లబ్ధిదారులకు వినిపించనుంది. పైలట్ ప్రాజెక్టు కింద ముందుగా చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో ఈ ఆడియో సందేశాన్ని ఈనెలలో వినిపించనున్నట్లు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సీఈఓ వాకాటి కరుణ గురువారం జారీచేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు. అలాగే, ఒకటో తేదీన ఉదయం ఏడు గంటలకు రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించాలని ఆమె అన్ని జిల్లాల కలెక్టర్లతో పాటు డీఆర్‌డీఏ పీడీలకు సూచించారు.

ఇది రెడ్ బుక్ కుట్రే..

పక్కా పన్నాగంతోనే పోసాని కృష్ణ మురళి అక్రమ అరెస్ట్

- 2015లో నంది అవార్డును తిరస్కరించిన పోసాని
- అవార్డుల కమిటీ కూర్పు నచ్చ లేదని వ్యాఖ్య.. సినీ పరిశ్రమలో కులాలు లేవని స్పష్టీకరణ
- 2015లో చేసిన వ్యాఖ్యలపై 2025లో ఫిర్యాదు.. వెంటనే అక్రమ అరెస్టు
- ఇదీ బాబు సర్కారు కక్ష సాధింపు
- ఎంతోమంది ప్రముఖులు పద్మ అవార్డులను తిరస్కరించినా
- వారిపై ఏనాడూ కేసు నమోదు చేయని కేంద్ర ప్రభుత్వం
- అసభ్యకరంగా దుర్భాషలాడిన చరిత్ర చంద్రబాబు, పవన్, లోకేశ్, అయ్యన్న తదితరులదే

ఈ వ్యాఖ్యలకే అరెస్టా?

కులాల వారీగా నంది అవార్డులను పంచుకున్నారు.
చంద్రబాబు హయాంలో కులాలను బట్టే పంపకాలు జరిగేవి.
అవార్డుల కమిటీలో 12 మంది సభ్యులు ఉంటే..
అందులో 11 మంది కమ్మ కులస్తులే.
నాకు వచ్చిన అవార్డు కమ్మ నందిలా కనిపించింది.
అందుకే అవార్డును తిరస్కరించాను.
నంది అవార్డులపై పోసాని సంచలన వ్యాఖ్యలు.
Translate post



నంది అవార్డులను ఉద్దేశించి పోసాని 2015లో చేసిన వ్యాఖ్యలు ఇవే...

సాక్షి, అమరావతి: ''కులాల వారీగా నంది అవార్డులను పంచుకున్నారు..! చంద్రబాబు హయాంలో కులాలను బట్టే పంపకాలు జరిగేవి.. అవార్డుల కమిటీలో 12 మంది సభ్యులుంటే వారిలో 11 మంది కమ్మ కులస్తులే. నాకు వచ్చిన అవార్డు కమ్మ నందిలా కనిపించింది. అందుకే అవార్డును తిరస్కరించా..!' ఇదీ ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణ మురళి చేసిన వ్యాఖ్య!! ఆయన ఎప్పుడో 2015లో చేసిన వ్యాఖ్యలవి! అప్పుడు రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఆ వ్యాఖ్యల్లో అభ్యంతరకరమైన పదాలు ఏమీ లేవు. అసలు ఆయన ఎవరినీ దూషించలేదు. నంది అవార్డులను నిర్ణయించిన కమిటీ కూర్పుపైనే తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. కమ్మ కులాన్ని కూడా తూలనాడలేదు.

అంతేకాదు.. పోసాని ఇంకా ఏమన్నారంటే...!

'కమిటీలో 11 మంది కమ్మ కులస్తులు ఉండటం తప్పేమీ కాదు. 12 మంది కూడా కమ్మ కులస్తులే ఉండొచ్చు. ఇది తెలుగు సినీ పరిశ్రమ. కులాలు, మతాలకు సంబంధం లేని పరిశ్రమ. చాలామంది సినీ పరిశ్రమలో కమ్మ డామినేషన్... కాపు డామినేషన్ అని అంటారు. అదేమీ లేదు. వీడు మా కులం వాడు కాబట్టి వాడిని డెవలప్ చేద్దాం అనే మ్యాటరే లేదు...' అని కూడా పోసాని విస్పష్టంగా చెప్పారు. అంటే ఆయన ఎవరినీ దూషించలేదన్నది సుస్పష్టం. వాస్తవం ఏమిటంటే... పోసాని కృష్ణ మురళి కూడా కమ్మ సామాజిక వర్గానికి చెందినవారే. అయినా సరే ఆయన తనకు ప్రకటించిన అవార్డును తిరస్కరించారు. అది ఆయన వ్యక్తిగత నిర్ణయం. ఆయన హక్కు కూడా..! ఎప్పుడో 2015లో పోసాని కృష్ణ మురళి చేసిన ఆ వ్యాఖ్యలపై తాపీగా పదేళ్ల తరువాత టీడీపీ కూటమి ప్రభుత్వం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం విభ్రాంతికరం. ఇది చంద్రబాబు ప్రభుత్వ రెడ్‌బుక్ కుట్రకు తార్కాణం.. రాష్ట్రంలో యథేచ్ఛగా సాగుతున్న రాజ్యాంగ ఉల్లంఘన, ప్రాథమిక హక్కుల హననానికి నిదర్శనం...!

అవార్డుల తిరస్కరణ నేరమేమీ కాదు..

తమకు ప్రకటించిన అవార్డులను వివిధ కారణాలతో తిరస్కరించడం నేరమేమి కాదు. దేశంలో వివిధ రంగాలకు చెందిన ఎంతోమంది ప్రముఖులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డులను తిరస్కరించారు. వారిలో స్వాతంత్ర్య సమర యోధులు, కవులు, కళాకారులు, క్రీడాకారులు, పాత్రికేయులు... ఇలా పలువురు ఉన్నారు. ఇక గతంలో తాము తీసుకున్న పద్మ అవార్డులను సైతం తరువాత ప్రభుత్వాల విధానాలకు నిరసనగా ఎంతోమంది ప్రముఖులు త్యజించి వెనక్కి ఇచ్చేశారు. వారిలో ప్రముఖ చరిత్ర పరిశోధకురాలు రోమిల్లా థాపర్, కవి కె.శివరామ కర్నాథ్, పారిశ్రామికవేత్త కేశుభ్ మహీంద్ర, ఆధ్యాత్మిక గురువులు పండిట్ రవిశంకర్, మహమ్మద్ బహారుద్దీన్, మాతా అమృతానందమయి తదితరులు ఉన్నారు. ఏ కారణంతో తాము అవార్డులను తిరస్కరిస్తోందీ, త్యజిస్తోందీ కూడా వారు వెల్లడించారు. అంతమాత్రాన వారిపై కేంద్ర ప్రభుత్వం కేసులు నమోదు చేయలేదు. వారిని వేధించలేదు.

పక్కా కుట్రతో ఫిర్యాదు... ఆ వెంటనే అరెస్ట్

రెడ్‌బుక్ రాజ్యాంగ వేధింపులతో రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం మరోసారి బరితెగించింది. చంద్రబాబు సర్కారు అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలపై వేధింపులకు తెగబడింది. అదే రీతిలో పోసాని కృష్ణమురళిపై కూడా రాష్ట్రవ్యాప్తంగా 16 అక్రమ కేసులు నమోదు చేసింది. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని... తనకు ఏ పార్టీతోనూ సంబంధం లేదని ప్రకటించిన ఆయన హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. అయినా సరే పోసాని కృష్ణ మురళిపై టీడీపీ అంకుశం వేలాడుతూనే ఉంది. డైవర్షన్ పాలిటిక్స్ కోసం అవసరమైనప్పుడు పోసానిని అరెస్ట్ చేయాలని ముందే పన్నాగం వేసింది. సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయకపోవడంతో కూటమి ప్రభుత్వంపై సర్వత్రా వెల్లువెత్తుతున్న ప్రజా వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టి మళ్లించడంతో పాటు... చంద్రబాబు అవమానించడంతో ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా ఉదంతం నుంచి టీడీపీ శ్రేణుల దృష్టి మళ్లించేందుకే పోసాని అక్రమ అరెస్టు కుట్రను హఠాత్తుగా తెరపైకి తెచ్చింది. ఈ క్రమంలో.. 2015లో పోసాని కృష్ణ మురళి చేసిన వ్యాఖ్యలను తాను ఇటీవల సోషల్ మీడియాలో చూశానని అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెకు చెందిన జోగినేని మణి ఈ నెల 24న పోలీసులకు ఫిర్యాదు చేయడం... ఆ వెంటనే పోలీసులు పోసానిపై కేసు నమోదు చేయడం.. హైదరాబాద్‌లో బుధవారం అరెస్ట్ చేసి అర్ధరాత్రి తరలించడం... అంతా పక్కా పన్నాగంతో చక చకా పూర్తి చేసి రెడ్‌బుక్ రాజ్యాంగ వేధింపుల కుట్రకు బరి తెగించారు. సోషల్ మీడియా పోస్టులపై బీఎన్ఎస్ 111 సెక్షన్లతో వ్యవస్థీకృత నేరాల కింద కేసు పెట్టకూడదన్న హైకోర్టు ఆదేశాలను నిర్భీతిగా ఉల్లంఘించి మరీ అక్రమ కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ 111 సెక్షన్‌తోపాటు 196, 353(2)తదితర సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ప్రభుత్వ కుతంత్రానికి తార్కాణం.

నేడు బడ్జెట్



సాక్షి, అమరావతి: హామీలపై చంద్రబాబు మరో మారు ఎలా మోసగించబోతున్నారు అనేది మరికొద్ది గంటల్లో తేలిపోనుంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం ఉదయం 10గంటలకు అసెంబ్లీలో రాష్ట్ర 2025–26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అదే సమయానికి శాసన మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. అనంతరం వ్యవసాయ బడ్జెట్‌ను అసెంబ్లీలో మంత్రి అచ్చెన్నాయుడు, మండలిలో మంత్రి నారాయణ ప్రవేశపెడతారు. అంతకు ముందు ఉదయం 9గంటలకు అసెంబ్లీలోని సీఎం చంద్రబాబు చాంబర్‌లో మంత్రివర్గం సమావేశమై 2025–26 బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలపనుంది. కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రెండో బడ్జెట్ ఇది. ఏడాదిగా హామీల ఊసెత్తని బాబు ఈ బడ్జెట్‌లో పథకాలకు కేటాయింపుల గారడీ చేయనున్నట్లు సమాచారం. ఎందుకంటే కేటాయింపులు చేసేద్దాం.. ఎటూ నిధులు ఇచ్చేది లేదుగా అని చంద్రబాబు తలపోస్తున్నట్లు సమాచారం. 2014–19లో కూడా ఆయన చాలా హామీలన్నీ బుట్టదాఖలా చేశారు. రుణమాఫీకి కొన్ని నిధులు కేటాయించినా పూర్తిగా చేసేసినట్లు భ్రమ కల్పించారు. రకరకాల షరతులు, మాయోపాయాలతో రుణమాఫీ లబ్ధిదారులను కుదించేసిన చంద్రబాబు నిరుద్యోగ భృతిని పూర్తిగా మాయం చేశారు. హామీలను ఎగ్గొట్టడం, అసలు మేనిఫెస్టోనే మాయం చేయడంలో చంద్రబాబు సిద్ధహస్తులు. కొన్ని హామీలకు సంబంధించి బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు జరిపినా ఆనకమమ అనిపించడం ఆయనకు మామూలే. వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తానని, గౌరవవేతనాన్ని రూ.10వేలు చేస్తానని ఈ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన బాబు చివరకు ఆ వ్యవస్థనే లేకుండా వారి పొట్టకొట్టడం తెలిసిందే. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, లేదంటే నెలకు రూ.3వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఈ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేలు చొప్పున ఇస్తామని చెప్పారు. మూడో హామీ కింద ఏటా ప్రతి రైతుకు రూ.20వేలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రతి మహిళకు (19 నుంచి 59 ఏళ్ల మధ్య) నెలకు రూ.1,500 చొప్పున ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇలాంటి పథకాలలో కొన్నింటికి ఈ బడ్జెట్‌లో కంటితుడుపుగా కేటాయింపులు జరిపి మమ అనిపించేద్దామని చంద్రబాబు చూస్తున్నట్లు సమాచారం.

ఉగాది నుంచి పీ-4 విధానం అమలు

సమీక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు వెల్లడి

సాక్షి, అమరావతి/తాడేపల్లిరూరల్: పేదల సాధికారతకు ఉగాది నుంచి పబ్లిక్ ప్రైవేట్ పిలాంత్రపిక్ పీపుల్ పార్టిసిపేషన్ (పీ-4) విధానం అమలు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు చెప్పారు. గురువారం ఉండవల్లిలోని తన నివాసంలో 'పీ-4, ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్ – బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్'పై అధికారులతో చంద్రబాబు సమీక్షించారు. సంపదలో పై వరుసలో ఉన్న కుటుంబాలు సమాజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలవడమే పీ-4 విధానమని సీఎం చెప్పారు. తొలుత నాలుగు గ్రామాల్లో 5,869 కుటుంబాలు లబ్ధి పొందేలా అధికారులు పైలట్ ప్రాజెక్టును రూపొందించారు. ఈ విధానంలో లబ్ధి పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను జీఎస్‌డబ్ల్యూఎస్ డేటాబేస్, హౌస్ హోల్డ్ సర్వే, గ్రామ సభ ధృవీకరణ ద్వారా గుర్తిస్తున్నామని వివరించారు. 40 లక్షల కుటుంబాలు పీ-4కు అర్హులుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలిపారు. లబ్ధిదారుల ధృవీకరణ అనంతరం 'సమృద్ధి బంధనం' ప్లాట్‌ఫామ్‌లో ఆ కుటుంబాల వివరాలు పొందుపరుస్తామన్నారు. లబ్ధి పొందాల్సిన, సాయం చేసే కుటుంబాలను అనుసంధానించడమే ప్రభుత్వ పాత్ర అని, ప్రభుత్వం నేరుగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించదని వివరించారు. ఉగాది రోజున ఈ కార్యక్రమం అమలు ప్రారంభిస్తామని, ఈ ఏడాది ఆగస్టు నాటికి 5 లక్షల అభిలాషి కుటుంబాలను 'సమృద్ధి బంధనం' కిందకు తేవాలని అధికారులకు సీఎం సూచించారు.

ఓటే ఆయుధం: సీఎం

ప్రజాస్వామ్య దేశంలో ఓటే ఆయుధమని సీఎం చంద్రబాబు అన్నారు. కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉండవల్లిలోని గాదె రామయ్య సీతారావమ్మ ఎంపీయూపీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గురువారం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఓటు వేయడం అందరి బాధ్యత అని, దానిని హక్కుగా భావించాలని అన్నారు. రాష్ట్రం, దేశం అభివృద్ధి, సంక్షేమం చెందాలంటే ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని చెప్పారు.

● యంగ్ టాలెంట్

విజయ విహారి



● కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన విహాన్



● ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించిన విహాన్

తెలంగాణలోని సిద్ది పేట జిల్లా హనుమ తండాకి చెందిన జాటోత్ తిరుపతి నాయక్, వాణి దంపతుల కుమారుడు విహాన్ రామ్ 4వ తరగతి చదువుతున్నాడు. పెద్ద పెద్ద పర్వతాలను అధిరోహించిన ఎంతోమంది సాహసికుల కథలను పెద్దల నోటినుంచి వినేవాడు. ఆ సాహసాల నుంచి స్ఫూర్తి పొందిన విహాన్ 'నేను కూడా' అని రెడీ అయ్యాడు.

'ఈ వయసులో ఎందుకులే' అని తల్లిదండ్రులు అనలేదు. ఓకే అన్నారు. లెంకల మహిపాల్ రెడ్డి దగ్గర మూడు నెలల పాటు ట్రెక్కింగ్‌లో విహాన్ శిక్షణ తీసుకున్నాడు. హిమాచల్‌ప్రదేశ్ మనాలీలో 15రోజుల పాటు బేసిక్ మౌంట్ ట్రైనింగ్ తీసుకున్నాడు. హిమాచల్ ప్రదేశ్‌లోగల మౌంట్ పాతాల్సు పర్వతం 4,250 మీటర్ల ఎత్తులో ఉంటుంది. గత సంవత్సరం ఈ పర్వతాన్ని అధిరోహించి రికార్డ్ సృష్టించాడు.

టాంజానియా దేశంలోని కిలిమంజారో పర్వతం 5,895 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఈ సంవత్సరం జనవరి 10న మొదలుపెట్టి 5 రోజుల్లో మైనస్ 20 డిగ్రీల వాతావరణంలో పర్వతాన్ని అధిరోహించాడు.

చిన్న వయస్సులోనే పర్వతాలను అధిరోహిస్తున్న విహాన్‌ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సన్మానించి, చేతి గడియారం బహుమతిగా అందజేశారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించాడు విహాన్. 'ప్రపంచంలో ఎత్తైన పర్వతాలను అధిరోహించాలనేది నా లక్ష్యం' అంటున్నాడు విహాన్ రామ్. విజయోస్తు...విహాన్!

– గజవెల్లి షణ్ముఖ రాజు, సాక్షి, సిద్దిపేట



● శుభ్‌మన్ గిల్

అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఒక్కో మెట్టు అధిరోహిస్తున్న 25 ఏళ్ల శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో వరల్డ్ నంబర్‌వన్ ర్యాంకర్‌గా నిలిచాడు. అంతేకాకుండా ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఎంపిక య్యాడు. అంతా కలిసొస్తే భవిష్యత్‌లో భారత భావి కెప్టెన్‌గా గిల్‌ను చూడవచ్చు....

క్రికెట్ 'ప్రిన్స్'...గిల్

బ్యాట్ పట్టగానే ఆ కుర్రాడు తన పరుగుల వేట ఎలా ఉంటుందో ప్రపంచానికి చూపెట్టాడు. అంతర్ జిల్లా అండర్–16 క్రికెట్ టోర్నీ మ్యాచ్‌లో 351 పరుగులు చేసి ప్రకంపనలు రేపాడు. అదే ఊపులో విజయ్ మర్చంట్ ట్రోఫీ అరంగేట్రంలోనే అజేయ డబుల్ సెంచరీతో చెలరేగాడు. అండర్–19 జాతీయ జట్టుకు సులువుగానే ఎంపికయ్యాడు. అప్పటికే ఓపెనర్‌గా రాటుదేలిన ఆ కుర్రాడు 2018లో జరిగిన అండర్–19 ప్రపంచకప్ టోర్నీలో విశ్వరూపం ప్రదర్శించాడు. న్యూజిలాండ్ వేదికగా జరిగిన ఆ టోర్నీలో 372 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలవడంతో పాటు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డు దక్కించుకొని యువ భారత జట్టు ట్రోఫీ చేజిక్కించుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. తదనంతరం అండర్–19 ప్రదర్శనతో అనతి కాలంలోనే జాతీయ సీనియర్ జట్టుకు ఎంపికయ్యాడు. మనం చెప్పుకున్న ఈ విశేషాలన్నీ పంజాబ్ యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్ గురించే. విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, షమీ వంటి సీనియర్ ప్లేయర్లు ఉన్న జట్టుకు గిల్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడంటే అతడి ప్రతిభ ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. మూడు ఫార్మాట్లలోనూ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగిన గిల్ ముఖ్యంగా వన్డేల్లో తన అసాధారణ ఆటతీరుతో ఆకట్టుకుంటున్నాడు.

2019లో న్యూజిలాండ్‌పై అంతర్జాతీయ వన్డే అరంగేట్రం చేసిన గిల్ ఇప్పటి వరకు 52 మ్యాచ్‌లు ఆడి 62.13 సగటుతో 2734 పరుగులు సాధించాడు. క్రీజులో నిలదొక్కుకుంటే చాలు భారీ ఇన్నింగ్స్‌లు ఆడతాడనే గుర్తింపు తెచ్చుకున్న గిల్ ఇప్పటికే ఒక డబుల్ సెంచరీ, 8 సెంచరీలు ఖాతాలో వేసుకున్నాడు. మూడు ఫార్మాట్లలో సెంచరీలు చేసిన అతికొద్దిమంది ఆటగాళ్లలో ఒకడైన గిల్ ఇటీవల ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో వీర విహారం చేశాడు. మూడు మ్యాచ్‌లలో ఒక సెంచరీ రెండు హాఫ్ సెంచరీలు నమోదు చేసుకొని ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానం దక్కించుకున్నాడు.

అండర్–19 స్థాయిలోనే గిల్ కంటే మెరుగైన నైపుణ్యం ఉన్న ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు ప్రపంచకప్ అందించిన పృథ్వీ షా ఇప్పుడు టీమిండియా సెలక్షన్ దరిదాపుల్లో కూడా లేకుండా పోగా ప్రతిభకు క్రమశిక్షణ జోడించిన శుభ్‌మన్ గిల్ 'ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలి' అనే ప్రాథమిక సూత్రాన్ని పాటిస్తున్నాడు. 2023 ఐపీఎల్ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున 890 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ అందుకున్న గిల్ ప్రస్తుతం ఆ ఫ్రాంచైజీ సారథిగా కొనసాగుతున్నాడు.

– ఇంతియాజ్ మొహమ్మద్

గిల్ కెరీర్ గణాంకాలు

టెస్టులు		వన్డేలు		టి20లు	
మ్యాచ్‌లు	32	మ్యాచ్‌లు	52	మ్యాచ్‌లు	21
పరుగులు	1893	పరుగులు	2734	పరుగులు	578
సగటు	35.05	సగటు	62.13	సగటు	30.42
సెంచరీలు	5	సెంచరీలు	8	సెంచరీలు	1
అర్ధసెంచరీలు	7	అర్ధసెంచరీలు	15	అర్ధసెంచరీలు	3

యువర్స్

● టెక్.. టాక్

ఒప్పో ఫైండ్ ఎన్5



డిస్‌ప్లే: 8.12 అంగుళాలు రిఫ్రెష్‌రేట్: 120 హెచ్‌జెడ్ రిజల్యూషన్: 2248×2480 పిక్సెల్స్ బ్యాటరీ: 5600 ఎంఏహెచ్ వోఎస్: ఆండ్రాయిడ్ 15 ఫ్రంట్ కెమెరా: 8ఎంపీ మెమోరీ: 256జీబి 12జీబి ర్యామ్/ 512జీబి 16జీబి ర్యామ్

కామెట్ బ్రౌజర్



ఏఐ-పవర్డ్ సెర్చ్ ఇంజిన్ పర్‌ప్లెక్సిటీ తమ వెబ్ బ్రౌజర్ 'కామెట్' గురించి ప్రకటించింది.

పర్‌ప్లెక్సిటీ త్వరలో కామెట్ అనే కొత్త ఏజెంట్ బ్రౌజర్‌ను లాంచ్ చేయనుంది. 'ఇంటర్నెట్ బ్రౌజింగ్ భవిష్యత్తును రూపొందించడంలో సహాయం చేయడానికి మాతో చేరండి. ఏఐకి సంబంధించి లోతైన పరిశోధనలు జరుగుతున్నాయి' అని తెలియజేశాడు పర్‌ప్లెక్సిటీ కో-ఫౌండర్, సీయివో అరవింద్ శ్రీనివాస్.

బ్రౌజర్ మార్కెట్ ఇప్పటికే రకరకాల ఆప్షన్‌లతో నిండిపోయింది. గూగుల్ క్రోమ్, ఫైర్‌ఫాక్స్, మైక్రోసాఫ్ట్ ఎడ్జ్‌లాంటి బ్రౌజర్లు ముందు వరుసలో ఉండగా, ఎన్నో చిన్న బ్రౌజర్లు కూడా ఉన్నాయి. గట్టి పోటీ ఉన్న మార్కెట్‌లో 'కామెట్' నిలదొక్కుకోవాలంటే తనదైన ప్రత్యేకతను చాటుకోవాల్సి ఉంటుంది.

గూగుల్ డ్రీమ్ కెరీర్



ఉద్యోగాలు పోవడంలోనే కాదు రావడంలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుందేమో! దీన్ని దృష్టిలో పెట్టుకొని టెక్ దిగ్గజం గూగుల్ 'కెరీర్ డ్రీమర్' అనే కొత్త ఫీచర్‌ను తీసుకువచ్చింది.

ఏఐని ఉపయోగించి ప్రత్యేక అనుభవం, ఎడ్యుకేషనల్ బ్యాక్‌గ్రౌండ్, నైపుణ్యం, ఆసక్తులు... మొదలైన వాటి మధ్య డాట్స్ కనెక్ట్ చేస్తుంది. స్థూలంగా చెప్పాలంటే ఉద్యోగం దొరకడానికి అవసరమైన పాయింట్లను హైలైట్ చేస్తుంది. వీటిని ఇంటర్వ్యూ సమయంలో చెప్పడానికి లేదా రెజ్యూమ్‌కు జోడించడానికి ఉపయోగించవచ్చు.

● ఇంగ్లీష్ ఇడియమ్స్

ఇన్ ది ఆఫింగ్



'త్వరలో జరగబోతుంది' అని చెప్పడానికి సంబంధించి వాడే మాట... ఇన్ ది ఆఫింగ్.

ఉదా: ఛేంజెస్ ఇన్ కంపెనీ పాలసీ వర్ ఇన్ ది ఆఫింగ్ ఫాలోయింగ్ ది సీయీవోస్ ఎనౌన్స్‌మెంట్

నెక్ ఆర్ నథింగ్

'ఎలాంటి రిస్క్ ఉన్నా సరే... ఈ పని చేయాల్సిందే' అని మొండిగా ముందుకు వెళ్లే వారి విషయంలో వాడే మాట... నెక్ ఆర్ నథింగ్.

ఉదా: షీ బెట్ ఆల్ హర్ సేవింగ్స్ ఆన్ ది స్టార్టప్, అడాప్టింగ్ ఏ నెక్ ఆర్ నథింగ్ అప్రోచ్ టు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్.

అవును.... ఇది నిజమే!



● అంగారకుడిపై సూర్యాస్తమయం నీలం రంగులో ఉంటుంది. అంగారకుడిపై వాతావరణం ఎక్కువ కార్బన్ డయాక్సైడ్, చాలా తక్కువ శాతంలో నత్రజని ఉంటుంది. ధూళి కణాలు కూడా పుష్కలంగా ఉంటాయి. అంగారకుడి ఉపరితలంపై సూర్యాస్తమయం నీలం రంగులో కనిపించడానికి ఈ కణాలే కారణం.

● 'బ్లూటూత్ టెక్నాలజీ'కి పదవ శతాబ్దపు రాజు కింగ్ హరాల్డ్ బ్లూటూత్ గోర్మ్సన్ పేరు పెట్టారు. కంప్యూటర్లు, సెల్ ఫోన్‌లను సాంకేతిక పరిజ్ఞానం ఏకం చేసినట్లే డానిష్ భూభాగాలను బ్లూటూత్ గోర్మ్సన్ ఏకం చేశాడు.

● యునైటెడ్ స్టేట్స్ వెస్ట్ వర్జీనియాలోని ఒక ఉప నదికి 'బిగ్ అగ్లీ క్రీక్' అని పేరు. ప్రపంచవ్యాప్తంగా అసాధారణ పేర్ల జాబితాలో ఈ ఉపనది పేరు చోటు చేసుకుంది.

పోర్టబుల్ టెలిప్రాంప్టర్ కిట్



బ్రాండ్: డెస్‌వ్యూ **కంపాటబుల్:** ట్యాబ్లెట్, స్మార్ట్ ఫోన్, ఐవోఎస్ డివైజెస్ **మ్యాక్సిమమ్ ఫోకల్ లెంత్:** 35 ఎంఎం **లెన్స్ టైప్:** స్టాండర్డ్, వైడ్ యాంగిల్ ● టెలిప్రాంప్టర్ విత్ రిఫ్లెక్టివ్ మిర్రర్ ● లెన్స్ అడాప్టర్‌రింగ్

సరికొత్త ఫీచర్‌లతో ఎస్ పెన్...



గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా ఎస్ పెన్‌లో కొన్ని ఫీచర్‌లకు సంబంధించిన లోటు కనిపించింది. దీన్ని దృష్టిలో పెట్టుకొని గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7 కోసం ఎస్ పెన్‌ను అప్‌డేట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రీడిజైన్‌తో ఎస్ పెన్ సరికొత్త ఫీచర్‌లతో రానుంది.

సాక్షి సినిమా

జూన్‌లో కుబేర


● నాగార్జున, ధనుష్

అక్కినేని నాగార్జున, ధనుష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మల్టీస్టారర్ మూవీ 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో రష్మికా మందన్న హీరోయిన్‌గా నటిస్తుండగా, జిమ్ సర్బ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్‌తో కలిసి ఎస్‌వీసీ ఎల్ఎల్‌పీపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. ఈ సినిమాని జూన్ 20న విడుదల చేయనున్నట్లు గురువారం ప్రకటించి, కొత్త పోస్టర్ విడుదల చేశారు. ''నాగార్జున, ధనుష్, శేఖర్ కమ్ముల కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ పాన్ ఇండియన్ మూవీ 'కుబేర'. శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని అద్భుతంగా రూపొందిస్తున్నారు. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో ఒకటిగా 'కుబేర' నిలిచింది. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మా చిత్రం రిలీజ్ కానుంది'' అని చిత్రయూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి కెమేరా: నికేత్ బొమ్మి, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్.

కన్నప్పలో భాగమవడం గౌరవం

– అక్షయ్ కుమార్


● విష్ణు మంచు, అక్షయ్ కుమార్

''కన్నప్ప' మూవీ అవకాశాన్ని రెండు సార్లు తిరస్కరించాను. కానీ, భారతీయ సినిమా ప్రపంచంలో శివుడిగా నేను బాగుంటాను అని విష్ణు పెట్టుకున్న నమ్మకమే నన్ను ఈ సినిమా ఒప్పుకునేలా చేసింది. చాలా శక్తిమంతమైన కథ ఇది. లోతైన భావోద్వేగాలు ఉంటాయి. ఈ ప్రయాణంలో భాగమైనందుకు గౌరవంగా ఉంది'' అని అక్షయ్ కుమార్ తెలిపారు. విష్ణు మంచు హీరోగా ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన చిత్రం 'కన్నప్ప'. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ బాబు, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్, శరత్ కుమార్ ప్రధాన పాత్రలు పోషించారు. మంచు మోహన్ బాబు నిర్మించిన ఈ సినిమా ఏప్రిల్ 25న విడుదల కానుంది. గురువారం ముంబైలో 'కన్నప్ప' టీజర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విష్ణు మంచు మాట్లాడుతూ–''కన్నప్ప' కేవలం ఓ సినిమా కాదు.. నా జీవిత ప్రయాణం. కన్నప్ప కథతో నాకు ఆధ్యాత్మిక బంధం ఏర్పడింది'' అని చెప్పారు. ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ–''విష్ణు, అక్షయ్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి దిగ్గజాలను డైరెక్ట్ చేయడం అద్భుతమైన అనుభవం. వారి పాత్రలు తెరపై అద్భుతం చేయబోతున్నాయి'' అన్నారు. ఈ ఈవెంట్‌లో చిత్ర ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వినయ్ మహేశ్వరి పాల్గొన్నారు.

అతీంద్రియ శక్తులతో...


● శ్రుతీహాసన్

శ్రుతీహాసన్ నటించిన తొలి హాలీవుడ్ ఫిల్మ్ 'ది ఐ'. డాఫ్నే ష్మోన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మార్క్ రాలీ హీరోగా నటించారు. ఈ సినిమా విడుదలకు ముస్తాబవుతోంది. ఈ మూవీ ట్రైలర్‌ని విడుదల చేశారు. ఇదిలా ఉంటే... ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీని 2023లో లండన్ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో, గ్రీక్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. తాజాగా ముంబైలో గురువారం ప్రారంభమైన 5వ వెంచ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో (హారర్, సైన్స్ ఫిక్షన్, ఫ్యాంటసీ విభాగాల్లో) ఇండియా తరపున 'ది ఐ' చిత్రం ప్రీమియర్ అయింది. మార్చి 2 వరకు ఈ ఫెస్టివల్ జరగనుంది. ఈ సందర్భంగా శ్రుతీహాసన్ మాట్లాడుతూ– ''సైకలాజికల్ థ్రిల్లర్ సినిమాలు ఎప్పుడూ నన్ను ఆకర్షిస్తూనే ఉంటాయి. మానవ భావోద్వేగాలు, దుఃఖం, అతీంద్రియ శక్తులు వంటి కాన్సెప్ట్‌లతో తీసే సినిమాలంటే నాకు చాలా ఇష్టం. మొత్తం మహిళల నేతృత్వంలోని ప్రొడక్షన్ హౌస్‌లో 'ది ఐ'ని రూపొందించడం విశేషం. ఇండస్ట్రీలో మహిళలకు మద్దతు ఇవ్వాలనే నా అభిరుచికి అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ ఉంటుంది'' అన్నారు. కాగా శ్రుతీహాసన్ గతంలో 'ట్రెడ్ స్టోన్' అనే హాలీవుడ్ టీవీ సిరీస్‌లో నటించగా, 'ది ఐ' ఫస్ట్ హాలీవుడ్ ఫీచర్ ఫిల్మ్ కావడం విశేషం.

క్రైమ్... థ్రిల్


● హరీష్ వినయ్

హరీష్ వినయ్, వి. ధీరజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం 'అబ్సెషన్'. రాకేశ్ శ్రీపాద దర్శకత్వం వహిస్తున్నారు. న్యూ విజన్ సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై రవి నాలమ్ నిర్మిస్తున్నారు. ఈ మూవీ టైటిల్, పోస్టర్‌ని ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేశ్ మాస్టర్ ఆవిష్కరించి, మాట్లాడుతూ–''అబ్సెషన్' టైటిల్ కొత్తగా హాలీవుడ్ పేరును తలపించేలా ఉంది. ఈ సినిమా విజయం సాధించాలి'' అన్నారు. ''క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న చిత్రం 'అబ్సెషన్'. ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తాం'' అని మేకర్స్ పేర్కొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: అనీష్ రాజ్ దేశ్‌ముఖ్, కెమేరా: వనిధర్ రెడ్డి.

సంపాదించిన డబ్బంతా సినిమాకే పెట్టేశా!

– విరాజ్ రెడ్డి చీలం



''హారర్, యాక్షన్, కామెడీ, రివెంజ్.. ఇలా అన్ని వాణిజ్య అంశాలతో 'గార్డ్' మూవీని తీశాం. నాది పూర్తిగా హీరోయిజమ్ చూపించే పాత్ర కాదు. కథకు తగ్గట్టు అన్ని రకాల భావోద్వేగాలను చూపించాల్సి వచ్చింది. నాలాంటి కొత్త హీరోకి 'గార్డ్' కంటే మంచి డెబ్యూ మూవీ దొరకదు... తప్పకుండా ఈ సినిమా నాకు మంచి డెబ్యూ అవుతుంది'' అని హీరో విరాజ్ రెడ్డి చీలం చెప్పారు. జగ పెద్ది దర్శకత్వం వహించిన చిత్రం 'గార్డ్'. 'రివెంజ్ ఫర్ లవ్' అనేది ఉపశీర్షిక. మిమీ లియోనార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలు. అనసూయ రెడ్డి నిర్మించిన ఈ మూవీ నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా విరాజ్ రెడ్డి చీలం విలేకరులతో మాట్లాడుతూ– ''మాది నిజామాబాద్. ఉన్నత చదువుల కోసం ఆస్ట్రేలియాకు వెళ్లి సెటిల్ అయ్యాను. సినిమాలపై ఉన్న ఇష్టంతో అక్కడే యాక్టింగ్ నేర్చుకున్నాను. ఆస్ట్రేలియాలోని ఓ సెక్యూరిటీ గార్డ్ జీవితం ఎలా ఉంటుందో ఈ సినిమాలో చూపించాం. షూటింగ్ మొత్తం ఆస్ట్రేలియాలోనే తీశాం. జగ పెద్దిగారు ఈ మూవీని బాగా తీశారు. సిద్ధార్థ్ సదాశివుని నేపథ్య సంగీతం, ప్రణయ్ కాలేరు సంగీతం, మార్క్ కెన్ఫీల్డ్ విజువల్స్ సినిమాకి ప్లస్ అవుతాయి. ఆస్ట్రేలియాలో నేను కష్టపడి సంపాదించిన డబ్బంతా ఈ సినిమాకే ఖర్చు పెట్టాను. ఈ మూవీ తర్వాత జీరోతో ప్రారంభించాలి. ఇకపై నేను ఇండియాలోనే ఉంటూ సినిమాలు చేస్తాను. నేను నటించిన మరో చిత్రం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది'' అని తెలిపారు.

గుండెలోన గట్టి సప్పుడైనదే...


● మౌనిక, వికాస్ వశిష్ఠ

ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనికా రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదిని కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'నారి'. సూర్య వంటిపల్లి దర్శకత్వంలో శశి వంటిపల్లి నిర్మించిన ఈ మూవీ మార్చి 7న విడుదల కానుంది. వినోద్ కుమార్ విన్ను సంగీతం అందించిన ఈ మూవీ నుంచి 'గుండెలోన ఏదో గట్టి సప్పుడైనదే...' అంటూ సాగే పాటని విడుదల చేశారు మేకర్స్. ప్రసాద్ సానా ఈ పాటకి సాహిత్యం అందించారు. రమణ గోగుల పాడారు. వికాస్ వశిష్ఠ, మౌనికా రెడ్డిలపై ఈ పాటను చిత్రీకరించారు. ''మహిళా సాధికారత కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'నారి'. 13 ఏళ్ల నుంచి 20 ఏళ్ల పిల్లలకు తల్లిదండ్రులు చూపించాల్సిన సినిమా ఇది'' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమేరా: వి. రవికుమార్, భీమ్ సాంబ.




మార్చి 2న లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఆస్కార్ అవార్డు వేడుకల్లో పోటీలో నిలిచిన ఉత్తమ చిత్రాల పై కథనం, సందీప్ కిషన్ 'మజాకా', పరిణీతీ చోప్రా తొలి వెబ్ సిరీస్ విశేషాలకు సాక్షి ఫ్లస్ ఈ పేపర్ చదవండి.

ఓటీటీ ఇది చూడొచ్చు

ప్రమాదం... జాగ్రత్త

ఓటీటీలో ఇది చూడొచ్చు అనే ప్రాజెక్ట్స్ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్ అవుతున్న వాటిలో హాలీవుడ్ చిత్రం ఆంబర్ అలర్ట్ ఒకటి. ఈ చిత్రం గురించి తెలుసుకుందాం.



అమెరికా దేశానికి సంబంధించి పిల్లల కిడ్నాప్ సమయంలో తరచుగా వాడే పదం ఆంబర్ అలర్ట్. ఎవరైనా తల్లిదండ్రులు తమ పిల్లలు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు ఇస్తే, వాళ్లు చెప్పే ఆనవాళ్లను బట్టి ఆ సమయంలో, ఆ ప్రాంతంలో ఉన్న ప్రతి వాహన దారుడికి ఈ ఆంబర్ అలర్ట్ మెసేజ్ వాళ్ల ఫోనులకు పంపించడం జరుగుతుంది. ఇది అమెరికా ప్రభుత్వం 1996 నుండి చేపడుతున్న అధికారిక చర్య. దీని వల్ల పిల్లల కిడ్నాప్‌కు ఉపయోగించే వెహికల్‌ను త్వరగా కనుక్కోగలుగుతారు. 'ఆంబర్ అలర్ట్ (2024) సినిమా నేపథ్యం కూడా అదే. 2012లో కూడా ఇదే పేరు, నేపథ్యంతో ఓ సినిమా విడుదలైంది. గత ఏడాది విడుదలైన 'ఆంబర్ అలర్ట్' వాస్తవ సంఘటనల ఇతివృత్తంగా రూపొందిన సినిమా. ఈ సినిమా కథ విషయానికొస్తే... పార్కులో ఆడుకుంటున్న షార్లెట్ అనే చిన్న పాపను ఓ ఆగంతకుడు కార్లో వచ్చి కిడ్నాప్ చేసుకుని తీసుకువెళతాడు. పాప పార్కులో ఆడుకునేటపుడు వాళ్ల అమ్మ తీసిన వీడియో వల్ల కిడ్నాపర్ కారు కొంచెం వీడియోలో పడుతుంది. మరో పక్క షేన్ అనే క్యాబ్ డ్రైవర్ తన డ్యూటీ ముగించుకొని ఇంట్లో తన కోసం వేచి ఉన్న తన కొడుకు బర్త్ డే పార్టీకి త్వరగా వెళ్లబోతుంటాడు. అదే సమయంలో జాక్ అనే లేడీ తాను బుక్ చేసుకున్న క్యాబ్ వెళ్లిపోవడంతో షేన్‌ని తనను దారిలో వదలమని బ్రతిమాలుకుంటుంది. ఇద్దరూ తమ ప్రయాణం ప్రారంభించాక సడెన్‌గా ఇద్దరి ఫోన్‌లకు షార్లెట్ ఆంబర్ అలర్ట్ మెసేజ్ వస్తుంది. ఇంతలో కిడ్నాపర్ డ్రైవ్ చేస్తున్న కారు వీళ్ల కంటబడుతుంది. ఆ తరువాత ఏం జరిగిందనేది ఓటీటీ వేదికగా ప్రైమ్ వీడియోలో స్ట్రీమ్ అవుతున్న 'ఆంబర్ అలర్ట్' మూవీలోనే చూడాలి. కెర్రీ బెల్లెస్సా దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా గ్రిప్పింగ్ అండ్ థ్రిల్లింగ్‌గా ఉంటుంది. ఓ మంచి థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ కోసం 'ఆంబర్ అలర్ట్' చూడొచ్చు.

– ఇంటూరు హరికృష్ణ

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	10	74,612
నిఫ్టీ ▼	2	22,545

విదేశీ సూచీలు (గురువారం రాత్రి 11.30 గంటలకు)			
నాస్‌డాక్	18,918	▼	157
డోజోన్స్	43,629	▲	196
ఎఫ్‌టీఎస్‌ఈ 100	8,756	▲	25
డాక్స్	22,551	▼	243
షాంఘై	3,388	▲	8
నికాయ్	38,256	▲	113

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో

ముంబై	
బంగారం (24 క్యారట్)	85,634
బంగారం (22 క్యారట్)	85,291
వెండి (కిలో)	95,048

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఒకటి	85.37	89.05
£	బ్రిటన్ పౌండ్	ఒకటి	108.09	113.02
€	యూరో	ఒకటి	89.14	93.62
¥	జపాన్ ఎన్ (100)	ఒకటి	47.00	69.00
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఒకటి	52.52	57.37
S$	సింగపూర్ డాలర్	ఒకటి	63.00	67.41
SAR	సౌదీ రియాల్	ఒకటి	22.35	23.91
UAE D	యూఏఈ దిర్హామ్	ఒకటి	22.85	24.63
¥	చైనా యువాన్	ఒకటి	11.12	12.95

బంగారు కొండ దిగొస్తోంది!

ఒక్కరోజే రూ.1,150 డౌన్

- 10 గ్రాముల ధర రూ.88,200
- రూ.1,000 తగ్గిన వెండి ధర




న్యూఢిల్లీ: అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న బేరిష్ ధోరణి, అమెరికాలో నిరుద్యోగ గణాంకాలు రావడానికి ముందు ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో బంగారానికి అమ్మకాల సెగ తగిలింది. ఢిల్లీ మార్కెట్లో గురువారం ఒక్కరోజే 10 గ్రాములకు రూ.1,150 నష్టపోయింది. 99.9 శాతం స్వచ్ఛత బంగారం రూ.88,200కు దిగొచ్చింది. 99.5 శాతం స్వచ్ఛత బంగారం సైతం ఇంతే మేర నష్టపోయి రూ.87,800 స్థాయికి వచ్చేసింది. వెండి సైతం కిలోకి రూ.1,000 నష్టపోయి రూ.98,500 స్థాయి వద్ద ఉంది. ఎంసీఎక్స్‌లో బంగారం ఏప్రిల్ డెలివరీ కాంట్రాక్ట్ 10 గ్రాములకు రూ.554 నష్టపోయి రూ.85,320 వద్ద ఉంది. రూ.84,800 స్థాయిని కోల్పోతే బంగారంలో మరింత బలహీనత ఉండొచ్చని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ అనలిస్ట్ జతీన్ త్రివేది తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ఏప్రిల్ డెలివరీ కాంట్రాక్ట్ ఔన్స్‌కు 40 డాలర్లు నష్టపోయి 2,890 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ''బంగారం మరో రికార్డు స్థాయికి చేరిన అనంతరం దిద్దుబాటుకు లోనైంది. డాలర్ గరిష్ట స్థాయి దిశగా చలించడంతోపాటు, టారిఫ్‌ల భయాలు ఇందుకు దారితీశాయి. ఐరోపా యూనియన్ నుంచి వచ్చే దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తామని, మార్చి 4 నుంచి మెక్సికో, కెనడాలపై టారిఫ్‌లు అమల్లోకి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన ప్రకటనతో సురక్షిత సాధనంగా బంగారానికి బలమైన డిమాండ్ కొనసాగొచ్చు''అని అబాన్స్ హోల్డింగ్స్ సీఈవో చింతన్ మెహతా విశ్లేషించారు.

సెన్సెక్స్‌కు లాభం... నిఫ్టీకి నష్టం

ముంబై: ట్రేడింగ్ ఆద్యంతం తీవ్ర ఒడిదుడుకులకు లోనైన స్టాక్ సూచీలు గురువారం మిశ్రమంగా ముగిశాయి. సెన్సెక్స్ పది పాయింట్లు లాభపడి 74,612 వద్ద స్థిరపడింది. నిఫ్టీ రెండు పాయింట్లు నష్టపోయి 22,545 వద్ద నిలిచింది. ఎఫ్అండ్ఓ కాంట్రాక్టుల నెలవారీ గడువు ముగింపు నేపథ్యంతో పాటు విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలు ప్రతికూల ప్రభావం చూపాయి. ఇంట్రాడేలో 313 పాయింట్లు పరిధిలో కదలాడిన సెన్సెక్స్ 74,521 వద్ద కనిష్టాన్ని, 74,834 వద్ద గరిష్టాన్ని తాకింది. నిఫ్టీ 22,508 – 22,613 శ్రేణిలో ట్రేడైంది. ఫైనాన్స్, టెలికం, మెటల్ షేర్లు రాణించాయి. ఇండస్ట్రియల్, రియల్టీ, విద్యుత్, క్యాపిటల్ గూడ్స్, ఆటో, వినిమయ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. చిన్న, మధ్య తరహా షేర్లలో విక్రయాల పరంపర కొనసాగింది. బీఎస్ఈ స్మాల్ క్యాప్ సూచీ 1.10%, మిడ్ క్యాప్ ఇండెక్సు ఒకశాతం నష్టపోయాయి.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో..
ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలతో ముందడుగు | ఏఐకి కంపెనీల జై



వైర్లు, కేబుల్స్ వ్యాపారంలోకి అల్ట్రాటెక్

వైర్లు, కేబుల్స్ వ్యాపారంలోకి ప్రవేశించే ప్రణాళికల్లో భాగంగా రూ.1,800 కోట్ల పెట్టుబడులు సిద్ధం చేసినట్లు అల్ట్రాటెక్ సిమెంట్ ప్రకటనతో కంపెనీ షేరు అమ్మకాల ఒత్తిడికి లోనైంది. బీఎస్ఈలో 5% నష్టపోయి రూ.10,421 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 6.50% క్షీణించి రూ.10,267 వద్ద కనిష్టాన్ని తాకింది. కంపెనీ రూ.15,812 కోట్ల మార్కెట్ క్యాప్‌ను కోల్పోయి రూ. 3 లక్షల కోట్లకు దిగివచ్చింది. దీంతోపాటు వైర్లు, కేబుల్స్ రంగంలోని ఇతర కంపెనీల షేర్లు కూడా డీలా పడ్డాయి. కేఈఐ ఇండస్ట్రీస్ 21%, ఆర్ఆర్ కేబుల్ 20%, పాలీక్యాబ్ 19% క్షీణించాయి. యూనివర్సల్ కేబుల్స్ 7%, ఫినోలెక్స్ కేబుల్స్ 6.50%, హావెల్స్, పారామౌంట్ కమ్యూనికేషన్స్ ఆరుశాతం చొప్పున పతనమయ్యాయి. షేర్ల భారీ పతనంతో ఈ కంపెనీలు ఒక్కరోజులో రూ.2.49 లక్షల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి.

ఎయిర్‌టెల్ టీవీ, టాటా ప్లే విలీనం!

- డీటీహెచ్ బిజినెస్‌లను కలిపేందుకు చర్చలు
- షేర్ల మార్పిడి ద్వారా డీల్!
- ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌తో పోటీకి సై

ముంబై: ప్రయివేట్ రంగ కార్పొరేట్ దిగ్గజాలు టాటా గ్రూప్, భారతీ ఎయిర్‌టెల్ చేతులు కలపనున్నాయి. తద్వారా నష్టాలలో ఉన్న డైరెక్ట్ టు హోమ్(డీటీహెచ్) బిజినెస్‌లను ఒకటి చేస్తున్నాయి. ఈ అంశంపై భారతీ ఎయిర్‌టెల్ తాజాగా స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమాచారమిచ్చింది. శాటిలైట్, కేబుల్ టీవీ సర్వీసుల భారతీ టెలీమీడియా, టాటా ప్లే(గతంలో టాటా స్కై) విలీనానికి వీలుగా చర్చలు జరుగుతున్నట్లు వెల్లడించింది. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం ఇందుకు వీలుగా షేర్ల మార్పిడి ఒప్పందాన్ని కుదుర్చుకోనున్నాయి. ఇటీవల కొంతకాలంగా దేశీ వినియోగదారుల అభిరుచి కేబుళ్ల నుంచి డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌వైపు మళ్లుతోంది. ఓటీటీల కారణంగా డీటీహెచ్ వినియోగదారుల సంఖ్య తగ్గుతోంది. ఈ నేపథ్యంలో తాజా ఒప్పందానికి ప్రాధాన్యత ఏర్పడింది. కొద్ది రోజులుగా లైసెన్స్ ఫీజు తగ్గింపునకు డీటీహెచ్ సంస్థలు అభ్యర్థిస్తున్నాయి. టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ ప్రస్తుత 8 శాతం ఫీజును ఏజీఆర్‌లో 3 శాతానికి తగ్గించేందుకు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. 2027 చివరికల్లా ఫీజును ఎత్తివేయాలని సూచించినట్లు సంబంధిత వర్గాలు తెలియజేశాయి.

డీటీహెచ్ యూజర్లు @ 6 కోట్లు

తాజా డీల్ నేపథ్యంలో టాటా ప్లేకున్న 1.9 కోట్ల గృహాలతో ఎయిర్‌టెల్ కనెక్ట్ అయ్యేందుకు వీలు చిక్కనుంది. ఎయిర్‌టెల్ డిజిటల్ టీవీ సైతం 1.58 కోట్లమంది వినియోగదారులను కలిగి ఉంది. దీంతో టెలికం, బ్రాడ్‌బ్యాండ్, డీటీహెచ్ సర్వీసులను కలిపి ట్రిపుల్ ప్లే వ్యూహాన్ని అమలు చేసేందుకు అవకాశముంటుంది. ఓవైపు రిలయన్స్ జియో టెలికం, బ్రాడ్‌బ్యాండ్, కంటెంట్‌లతో ప్యాకేజీలను ఆఫర్ చేస్తూ సమీకృత సేవలవైపు దూసుకెళుతున్న సంగతి తెలిసిందే. దేశీయంగా ప్రస్తుతం డీటీహెచ్ వినియోగదారుల సంఖ్య దాదాపు 6 కోట్లు. ట్రాయ్ వివరాల ప్రకారం 2024 జూన్‌లో ఈ సంఖ్య 6.22 కోట్లుగా నమోదైంది. మొబైలేతర విభాగ ఆదాయాన్ని పెంచుకునే బాటలో టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ కన్వర్జెన్స్‌పై దృష్టి పెట్టింది. దేశీయంగా డీటీహెచ్ సేవలలో అతిపెద్ద కంపెనీగా నిలుస్తున్న టాటా ప్లే గతంలో గ్లోబల్ మీడియా దిగ్గజం రూపర్ట్ మర్డోక్ న్యూస్ కార్ప్‌తో భాగస్వామ్య సంస్థ(టాటా స్కై)ను ఏర్పాటు చేసింది. అయితే 2019లో మర్డోక్ సంస్థ ట్వంటీఫస్ట్ సెంచరీ ఫాక్స్‌ను వాల్ట్ డిస్నీ కొనుగోలు చేయడంతో భాగస్వామ్య వాటా చేతులు మారింది.

ఇతర డీల్స్...

ఎయిర్‌టెల్, టాటా ప్లే మధ్య డీల్ కుదిరితే డీటీహెచ్ రంగంలో రెండో అతిపెద్ద ఒప్పందంగా నిలవవచ్చు. ఇంతక్రితం 2016లో డిష్ టీవీ, వీడియోకాన్ డీ2హెచ్ విలీనమైన విషయం విదితమే. అయితే ఇటీవల రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీ చేతులు కలిపిన సంగతి తెలిసిందే. దీంతో స్టార్ ఇండియా, వయాకామ్18 విలీనమయ్యాయి. ఫలితంగా జియోస్టార్ బ్రాండుతో దేశీయంగా అతిపెద్ద మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీ ఆవిర్భవించింది. వీటి సంయుక్త ఆదాయం 2024లో రూ. 26,000 కోట్లుగా నమోదుకావడం గమనార్హం! 2023–24లో భారతీ టెలీమీడియా రూ. 3,045 కోట్ల టర్నోవర్, రూ. 76 కోట్ల నికర నష్టం ప్రకటించింది. ఇదే సమయంలో టాటా ప్లే నిర్వహణ ఆదాయం రూ. 4,305 కోట్లను తాకగా.. కన్సాలిడేటెడ్ నష్టం రూ. 354 కోట్లకు చేరింది. కాగా.. ఇంతక్రితం ఐపీవో చేపట్టేందుకు సెబీ నుంచి అనుమతి పొందింది. అయితే సమాచార శాఖ కంపెనీ ఈక్విటీ నిర్మాణంలో సవరణలకు ఆదేశించడంతో లిస్టింగ్ కార్యాచరణను ఆలస్యం చేసింది. కంపెనీ ఆర్‌వోసీకి దాఖలు చేసిన తాజా సమాచారం ప్రకారం టాటా సన్స్ తదుపరి నెట్‌వర్క్ డిజిటల్ డిస్ట్రిబ్యూషన్ సర్వీసెస్ ఎఫ్‌జెడ్ ఎల్ఎల్‌సీ, టీఎస్ ఇన్వెస్ట్‌మెంట్స్.. విడిగా 20 శాతం వాటాలతో రెండో పెద్ద వాటాదారులుగా నిలుస్తున్నాయి. టాటా ప్లేలో బేట్రీ ఇన్వెస్ట్‌మెంట్స్ (మారిషస్) పీటీఈ సైతం 10 శాతం వాటా కలిగి ఉంది.



వేసవిలో బాడీ ఆర్మర్ లైట్ స్పోర్ట్స్ డ్రింక్

- 2 బిలియన్ డాలర్ల బ్రాండ్లుగా థమ్సప్, స్ప్రైట్
- కోకా కోలా ఇండియా వీపీ సందీప్ బజోరియా



న్యూఢిల్లీ: ఈసారి వేసవి ప్రభావం కాస్త ముందే కనిపిస్తున్న నేపథ్యంలో అంతర్జాతీయ స్పోర్ట్స్ డ్రింక్ బాడీఆర్మర్‌లైట్‌తో పాటు హానెస్ట్ టీ తదితర బ్రాండ్లను ఈ వేసవిలో భారత మార్కెట్లో ప్రవేశపెట్టనున్నట్లు కోకా కోలా ఇండియా, నైరుతి ఆసియా వైస్ ప్రెసిడెంట్ సందీప్ బజోరియా తెలిపారు. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టు కింద విమానాశ్రయాల్లాంటి ప్రదేశాల్లో విక్రయిస్తున్న విటమిన్‌వాటర్‌ను మరింత అందుబాటులోకి తేనున్నట్లు వివరించారు. అలాగే కోక్ జీరో షుగర్, స్ప్రైట్ జీరో షుగర్ శ్రేణిని మరింతగా విస్తరిస్తామన్నారు. ఎలక్ట్రోలైట్స్, కొబ్బరి నీటితో తయారైన బాడీఆర్మర్‌లైట్.. హైడ్రేషన్ విభాగానికి చెందిన బ్రాండ్ కాగా హానెస్ట్ టీ అనేది అస్సాం తేయాకుతో తయారైన సేంద్రియ టీ బ్రాండు. మరోవైపు, థమ్సప్, స్ప్రైట్ త్వరలో 2 బిలియన్ డాలర్ల బ్రాండ్లుగా మారే అవకాశం ఉందని సందీప్ వివరించారు. వీటితో పాటు మాజా, మినిట్ మెయిడ్ విక్రయాలను కూడా పెంచుకునేందుకు మరింతగా అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

కొత్త నగరాలకు ఐకియా

- 10 నగరాల్లో ఆన్‌లైన్ విక్రయాలు
- గురుగ్రామ్, నోయిడాలోనూ ఔట్‌లెట్స్
- ఐకియా ఇండియా సీఈవో సుసాన్



న్యూఢిల్లీ: ఫర్నిచర్ రంగ దిగ్గజం ఐకియా భారీగా విస్తరిస్తోంది. ఢిల్లీ–ఎన్‌సీఆర్‌తోపాటు మరో తొమ్మిది మార్కెట్లలో ఆన్‌లైన్ విక్రయాలను ఈ వారం ప్రారంభిస్తోంది. స్వీడన్‌కు చెందిన ఈ సంస్థ భారత్‌లో తదుపరి దశ పెట్టుబడుల కోసం చూస్తోందని, విస్తరణ తర్వాత లాభదాయకతకు చేరుకుంటుందని ఐకియా ఇండియా సీఈవో సుసాన్ పల్వరర్ తెలిపారు. ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లో 2026లో గురుగ్రామ్ వద్ద, అలాగే 2028లో నోయిడాలో పూర్తి స్థాయిలో స్టోర్లను నెలకొల్పాలని యోచిస్తున్నట్టు వెల్లడించారు. చెన్నై, పుణేలోనూ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. భారీ స్టోర్ ఏర్పాటుకు ముందే చిన్న కేంద్రాలను ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో ప్రారంభించాలని సంస్థ భావిస్తోంది. పుణేలో కంపెనీ ఇప్పటికే ఆన్‌లైన్‌లో అమ్మకాలను సాగిస్తోంది. ప్రస్తుతం సంస్థకు హైదరాబాద్, నవీ ముంబై, బెంగళూరులో భారీ స్టోర్లున్నాయి.

రూ.10,500 కోట్లతో...: పదేళ్లలో అనుబంధ మౌలిక సదుపాయాలతో ఐకియా ద్వారా 10 స్టోర్లను ఏర్పాటు చేయడానికి రూ.10,500 కోట్ల ఎఫ్‌డీఐ ప్రతిపాదనకు 2013లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఇంగ్కా గ్రూప్‌లో భాగమైన ఇంగ్కా సెంటర్స్ ఐకియా రిటైల్‌ను నిర్వహిస్తోంది. గురుగ్రామ్, నోయిడాలో లైక్లీ బ్రాండ్ కింద కేంద్రాలను ఏర్పాటు చేయడానికి రూ.9,136 కోట్ల పెట్టుబడి పెడుతోంది. పెట్టుబడుల విషయమై ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్టు ఆమె చెప్పారు. మెట్రోల్లో విస్తరించిన తర్వాత తదుపరి దశలో చిన్న స్టోర్లను ఏర్పాటు చేయనున్నట్టు సుసాన్ తెలిపారు. కాగా, 2023–24లో కంపెనీ టర్నోవర్ భారత్‌లో రూ.1,810 కోట్లు. నష్టాలు రూ.1,299 కోట్లకు చేరాయి. రాబోయే సంవత్సరాల్లో భారత్‌లో కూడా లాభాలను ఆర్జిస్తామని సుసాన్ వివరించారు.



సెమీఫైనల్లో యూకీ బాంబ్రీ జోడీ

దుబాయ్ ఓపెన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ ఏటీపీ–500 టోర్నీలో భారత డబుల్స్ స్టార్ యూకీ బాంబ్రీ సెమీఫైనల్లోకి దూసుకెళ్లాడు. దుబాయ్‌లో గురువారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో యూకీ బాంబ్రీ (భారత్)–అలెక్సీ పాపిరిన్ (ఆస్ట్రేలియా) ద్వయం 5-7, 7-6 (7/5), 10-5తో 'సూపర్ టైబ్రేక్'లో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 17వ, 18వ స్థానాల్లో ఉన్న లాయిడ్ గ్లాస్‌పూల్–జూలియన్ క్యాష్ (బ్రిటన్) జోడీపై గెలిచింది. తొలి రౌండ్‌లో ప్రపంచ నంబర్‌వన్, టాప్ సీడ్ మార్సెలో అరెవాలో (ఎల్ సాల్వడోర్)–మాట్ పావిక్ (క్రొయేషియా) జంటను ఓడించిన యూకీ జోడీ క్వార్టర్ ఫైనల్లోనూ కీలకదశల్లో పైచేయి సాధించి విజయాన్ని అందుకుంది. 1 గంట 48 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండో–ఆసీస్ జోడీ నాలుగు ఏస్‌లు సంధించి, రెండు డబుల్ ఫాల్ట్‌లు చేసింది.



'వాన'తో ముగిసిన పాక్ ఆట

బంగ్లాదేశ్‌తో చివరి మ్యాచ్ రద్దు • చివరి స్థానం సాధించిన ఆతిథ్య జట్టు

రావల్పిండి: దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్ నిర్వహణ అవకాశం... పెద్ద ఎత్తున హంగామా... డిఫెండింగ్ చాంపియన్‌గా అంచనాలు... కానీ పాకిస్తాన్ అభిమానులకు స్వదేశంలో కనీసం తమ జట్టు ఆడిన మూడు మ్యాచ్‌లు కూడా చూసే అవకాశం దక్కలేదు! కరాచీలో న్యూజిలాండ్‌తో తొలి మ్యాచ్‌లో చిత్తుగా ఓడి, ఆపై దుబాయ్‌లో భారత్ చేతిలో పరాజయంతో సెమీఫైనల్‌కు దూరమైన పాక్ టీమ్‌కు నామమాత్రపు మ్యాచ్ కూడా కలిసి రాలేదు. గురువారం గ్రూప్ 'ఎ'లో భాగంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ పూర్తిగా రద్దయింది. ఎడతెరిపి లేకుండా సాగిన వాన కారణంగా టాస్ కూడా వేయకుండానే మ్యాచ్ కథ ముగిసింది. ఫలితంగా పరువు కోసమైనా తమ ఫ్యాన్స్ కోసం ఈ మ్యాచ్‌లో బాగా ఆడాలనుకున్న పాక్ జట్టుకు తీవ్ర నిరాశ ఎదురైంది. రావల్పిండిలో రద్దయిన రెండో మ్యాచ్ ఇది. మంగళవారం ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో కూడా ఒక్క బంతి వేసే అవకాశమే రాలేదు. మ్యాచ్ రద్దు తర్వాత గ్రూప్ 'ఎ'లో ఇరు జట్ల ఖాతాలో ఒక్కో పాయింట్ చేరింది. అయితే పాకిస్తాన్ (-1.087) కంటే మెరుగైన రన్‌రేట్ ఉన్న బంగ్లాదేశ్ (-0.443) మూడో స్థానంతో ముగించగా, ఆతిథ్య జట్టు అట్టడుగున నిలిచింది! ఈ టోర్నీ తర్వాత 5 వన్డేలు, 3 టి20ల కోసం పాక్ జట్టు న్యూజిలాండ్‌కు వెళ్లనుండగా... బంగ్లాదేశ్ 3 వన్డేలు, 3 టి20ల కోసం జింబాబ్వేకు ఆతిథ్యం ఇస్తుంది.

చాంపియన్స్ ట్రోఫీలో నేడు
ఆస్ట్రేలియా X అఫ్గానిస్తాన్
వేదిక: లాహోర్, మధ్యాహ్నం గం. 2:30 నుంచి
స్టార్ స్పోర్ట్స్, జియోహాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

క్వార్టర్స్‌లో తరుణ్



ముల్హీమ్: జర్మన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ ప్లేయర్ తరుణ్ మన్నేపల్లి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. క్వాలిఫయర్ హోదాలో మెయిన్ 'డ్రా'కు అర్హత పొందిన తరుణ్... గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో 21-14, 15-21, 21-17తో ఎనిమిదో సీడ్ బ్రియాన్ యాంగ్ (కెనడా)పై గెలుపొందాడు. భారత్‌కే చెందిన ప్రియాన్షు రజావత్, కిరణ్ జార్జి ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిపోయారు. మహిళల సింగిల్స్‌లో ఉన్నతి హుడా, రక్షితశ్రీ క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు.

మళ్లీ ఓడిన బెంగళూరు

- వరుసగా మూడో మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ పరాజయం
- గుజరాత్ జెయింట్స్‌కు కీలక విజయం
- 6 వికెట్లతో ఆర్‌సీబీపై గెలుపు
- రాణించిన కెప్టెన్ ఆష్లీ గార్డ్‌నర్


ఆష్లీ గార్డ్‌నర్


స్మృతి

బెంగళూరు: ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టి20 క్రికెట్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) పరాజయాల పరంపర కొనసాగుతోంది. వడోదర వేదికగా తొలి రెండు మ్యాచ్‌లు ఆడి విజయాలు అందుకున్న ఆర్‌సీబీ... ఆపై సొంత మైదానానికి వచ్చిన తర్వాత ఒక్క గెలుపూ సాధించలేదు. తాజాగా గురువారం జట్టు ఖాతాలో వరుసగా మూడో పరాజయం చేరింది. మరోవైపు ఈ పోరుకు ముందు ఆడిన నాలుగు మ్యాచ్‌లలో ఒకటే గెలిచి పట్టికలో చివరి స్థానంలో ఉన్న గుజరాత్ జెయింట్స్ ఖాతాలో రెండో విజయం చేరింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో జెయింట్స్ 6 వికెట్ల తేడాతో ఆర్‌సీబీపై ఘన విజయం సాధించింది.

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసింది. కనిక అహుజా (28 బంతుల్లో 33; 1 ఫోర్, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్‌గా నిలవగా...రాఘ్వీ బిస్త్ (19 బంతుల్లో 22; 1 ఫోర్, 1 సిక్స్), జార్జియా వేర్‌హామ్ (21 బంతుల్లో 20 నాటౌట్; 1 ఫోర్) ఫర్వాలేదనిపించారు. గుజరాత్ బౌలర్లలో తనూజ కన్వర్, డాటిన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం గుజరాత్ 16.3 ఓవర్లలో 4 వికెట్లకు 126 పరుగులు సాధించింది. కెప్టెన్ ఆష్లీ గార్డ్‌నర్ (31 బంతుల్లో 58; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో కదం తొక్కగా... ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (21 బంతుల్లో 30 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) కీలక ఇన్నింగ్స్ ఆడింది.

ఆర్‌సీబీ ఇన్నింగ్స్‌లో ఏ స్థాయిలోనూ దాటి కనిపించలేదు. టాప్–3 బ్యాటర్లలో స్మృతి మంధాన (10), డానీ వ్యాట్ (4) విఫలం కాగా... ఎలైస్ పెరీ (4 బంతుల్లో 0) డబ్ల్యూపీఎల్‌లో తొలిసారి డకౌటైంది. నాలుగో వికెట్‌కు కనిక, రాఘ్వీ 37 బంతుల్లో 48 పరుగులు జోడించారు. ఆ తర్వాత స్వల్ప లక్ష్య ఛేదనలో గుజరాత్ కూడా కాస్త తడబడింది. హేమలత (15 బంతుల్లో 11; 2 ఫోర్లు), బెత్ మూనీ (20 బంతుల్లో 17; 2 ఫోర్లు), హర్లీన్ డియోల్ (10 బంతుల్లో 5) తక్కువ వ్యవధిలో వెనుదిరిగారు. అయితే ఆస్ట్రేలియా క్రికెటర్లయిన గార్డ్‌నర్, లిచ్‌ఫీల్డ్ భాగస్వామ్యంలో జట్టు గెలుపు దిశగా సాగింది. వీరిద్దరు నాలుగో వికెట్‌కు 36 బంతుల్లో 51 పరుగులు జత చేశారు. ప్రేమ రావత్ ఓవర్లో గార్డ్‌నర్ వరుస బంతుల్లో 4, 4, 4, 6 బాదడం ఇన్నింగ్స్‌లో హైలైట్‌గా నిలిచింది.

స్కోరు వివరాలు

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: స్మృతి (సి) హర్లీన్ (బి) తనూజ 10; డానీ వ్యాట్ (ఎల్బీ) (బి) డాటిన్ 4; పెరీ (సి) తనూజ (బి) గార్డ్‌నర్ 0; రాఘ్వీ (రనౌట్) 22; కనిక (సి అండ్ బి) తనూజ 33; రిచా (బి) కాశ్వీ 9; వేర్‌హామ్ (నాటౌట్) 20; గార్త్ (సి) మూనీ (బి) డాటిన్ 14; స్నేహ్ రాణా (నాటౌట్) 1; **మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 125. వికెట్ల పతనం:** 1-6, 2-16, 3-25, 4-73, 5-78, 6-99, 7-122. **బౌలింగ్:** డాటిన్ 4-0-31-2, ఆష్లీ గార్డ్‌నర్ 4-0-22-1, కాశ్వీ గౌతమ్ 4-0-17-1, తనూజ 4-0-16-2, హేమలత 1-0-4-0, ప్రియా మిశ్రా 1-0-18-0, మేఘన 2-0-12-0.

గుజరాత్ జెయింట్స్ ఇన్నింగ్స్: మూనీ (సి) వేర్‌హామ్ (బి) రేణుక 17; హేమలత (స్టంప్డ్) రిచా (బి) రేణుక 11; హర్లీన్ (సి) పెరీ (బి) వేర్‌హామ్ 5; గార్డ్‌నర్ (సి అండ్ బి) వేర్‌హామ్ 58; లిచ్‌ఫీల్డ్ (నాటౌట్) 30; డాటిన్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (16.3 ఓవర్లలో 4 వికెట్లకు) 126. వికెట్ల పతనం:** 1-25, 2-32, 3-66, 4-117. **బౌలింగ్:** రేణుకా సింగ్ 4-0-24-2, కిమ్ గార్త్ 2-3.-0-19-0, స్నేహ్ రాణా 4-0-23-0, ప్రేమ రావత్ 1-0-19-0, వేర్‌హామ్ 3-0-26-2, ఎలైస్ పెరీ 1-0-7-0, కనిక 1-0-7-0.

డబ్ల్యూపీఎల్‌లో నేడు
ఢిల్లీ క్యాపిటల్స్ X ముంబై ఇండియన్స్
రాత్రి గం. 7:30 స్టార్ స్పోర్ట్స్, జియోహాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

రన్నరప్ హంపి




మోంటెకార్లో (మొనాకో): మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ మూడో టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్, ఆంధ్రప్రదేశ్ స్టార్ కోనేరు హంపి రన్నరప్‌గా నిలిచింది. గురువారం మొనాకోలో ముగిసిన ఈ టోర్నీలో నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత హంపి, అలెగ్జాండ్రా గొర్యాక్‌చినా (రష్యా), బత్‌ఖుయాగ్ మున్‌గున్‌తుల్ (మంగోలియా) 5.5 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచారు. మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్‌ను నిర్ధారించగా... గొర్యాక్‌చినాకు టైటిల్ ఖరారైంది. హంపి రన్నరప్‌గా నిలిచింది. మున్‌గున్‌తుల్‌కు మూడో స్థానం లభించింది. చివరిదైన తొమ్మిదో రౌండ్‌లో హంపి 55 ఎత్తుల్లో బీబీసారా అసౌబయేవా (కజకిస్తాన్)పై గెలిచింది. ఇదే టోర్నీలో ఆడిన హైదరాబాద్ గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక నాలుగు పాయింట్లతో ఎనిమిదో స్థానంలో నిలిచింది.

ఢిల్లీ క్యాపిటల్స్ మెంటార్‌గా పీటర్సన్



న్యూఢిల్లీ: ఐపీఎల్ టీమ్ ఢిల్లీ క్యాపిటల్స్ సహాయక సిబ్బందిలో మరో కొత్త వ్యక్తి చేరాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్‌ను క్యాపిటల్స్ మెంటార్‌గా నియమిస్తున్నట్లు ఫ్రాంచైజీ యాజమాన్యం ప్రకటించింది. 2009–2016 మధ్య పీటర్సన్ ఐపీఎల్ 36 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో మూడు సీజన్ల పాటు ఢిల్లీ (క్యాపిటల్స్) తరఫునే ఆడిన అతను బెంగళూరు, పుణే జట్లకూ ప్రాతినిధ్యం వహించాడు. 17 మ్యాచ్‌లలో ఢిల్లీకి కెప్టెన్‌గా వ్యవహరించిన పీటర్సన్ 11 ఏళ్ల తర్వాత అదే జట్టుకు ఇప్పుడు మెంటార్ బాధ్యతలు చేపడుతున్నాడు. ఓవరాల్‌గా టి20 కెరీర్‌లో పీటర్సన్ 200 మ్యాచ్‌లు ఆడి 5,695 పరుగులు సాధించాడు. ఆటగాడిగా ఐపీఎల్ కెరీర్ ముగించిన తర్వాత కూడా ఢిల్లీ టీమ్ యాజమాన్యంతో పీటర్సన్ మంచి సంబంధాలు కొనసాగించాడు. ఇంగ్లండ్‌లోని ప్రతిష్టాత్మక కౌంటీ టీమ్‌ను జీఎంఆర్ యాజమాన్యం కొనుగోలు చేయడంలో మధ్యవర్తిగా పీటర్సన్ కీలకపాత్ర పోషించాడు. ఈ క్రమంలో ఇప్పుడు ఐపీఎల్‌లో మళ్లీ మరో హోదాలో అడుగు పెడుతున్నాడు.

మరిన్ని క్రీడా వార్తలు | సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో



ఐపీఓలు.. సంఖ్యల్లో మనమే నెం.1

ప్రపంచంలోని అగ్ర దేశాల్లో 2024లో భారీ ఎత్తున కంపెనీలు ఐపీఓ బాట పట్టాయి. మనదేశంలోనూ అనేక ప్రముఖ కంపెనీలు ఐపీఓలకు వెళ్లడం.. లాభాలు సంపాదించడం చాలామందికి తెలిసిందే. ఇలా గతేడాది ప్రపంచంలో అత్యధిక ఐపీఓలు నమోదైన దేశం ఏదో తెలుసా.. మనదే. సంఖ్య పరంగానే మనం నంబర్ వన్.. కానీ విలువ పరంగా మాత్రం అమెరికాదే అగ్రస్థానం. గతేడాది మనదేశంలో 327 కంపెనీలు ఐపీఓకి వెళ్లాయి. వీటి ద్వారా సేకరించిన నిధులు.. అమెరికాతో పోలిస్తే దాదాపు సగం మాత్రమే.

దేశం	ఐపీఓల సంఖ్య	విలువ (బిలియన్ డాలర్లలో)
భారత్	327	19.9
అమెరికా	183	32.8
ఐరోపా (యూకే మినహాయించి)	115	18.2
చైనా	98	8.9
జపాన్	84	6.2
దక్షిణ కొరియా	75	2.9
హాంకాంగ్	64	10.7
సౌదీ అరేబియా	42	4.3



ఆధారం: ఎర్నెస్ట్ అండ్ యంగ్ ఐపీఓ ట్రెండ్స్ రిపోర్ట్ 2024

దౌర్జన్యాలు.. దొంగ ఓట్లు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమి పార్టీల నేతల అక్రమాలు

గెలిచే ధైర్యం లేక టీడీపీ దాష్టీకాలు, దాడులు: ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

మార్చి 3న తేలనున్న 70 మంది అభ్యర్థుల భవితవ్యం

కేవలం ఎనిమిది నెలల్లోనే ప్రజా వ్యతిరేకత.. సూపర్ సిక్స్ హామీలు అమలుకు నోచుకోకపోవడానికి తోడు డీఎస్సీ ప్రకటించక పోవడం, గ్రూప్‌-2 అభ్యర్థులతో ఆటలాడుకోవడం.. తదితర కారణాలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమి అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించాయి. దీంతో ఎలాగైనా సరే గెలవాలని సర్కారు పెద్దలు బరితెగించారు. వీరి కనుసైగతో పోలింగ్ బూత్‌లలోనే డబ్బులు పంచడం ఒక ఎత్తు అయితే.. బెదిరింపులు, దౌర్జన్యాలు, దొంగ ఓట్లు, ఏజెంట్లను తరిమేయడం మరో ఎత్తు. ఫలితంగా ఏకపక్ష పోలింగ్, రిగ్గింగ్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇదివరకెన్నడూ లేని నయా సంస్కృతి ఇది.

సాక్షి, అమరావతి/పిఠాపురం/సాక్షి ప్రతినిధి, ఏలూరు/సాక్షి, విశాఖపట్నం/గుంటూరు ఎడ్యుకేషన్ : రాష్ట్రంలో అధికారం అండ చూసుకుని కూటమి పార్టీలు రెచ్చిపోయాయి. ఉత్తరాంధ్ర టీచర్ల నియోజకవర్గం, ఉభయగోదావరి, కృష్ణా–గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా గెలుపొందాలని బరితెగించాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇదివరకెన్నడూ లేని రీతిలో యథేచ్ఛగా ఓటర్లను ప్రలోభపెట్టడానికి యత్నించాయి. ప్రత్యర్థి అభ్యర్థుల ఏజెంట్లను పలు చోట్ల తీవ్రంగా బెదిరించి తరిమేశారు. ఏకపక్షంగా పోలింగ్ జరిపించుకున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో 'ఓటుకు నోటు' అంటూ వెదజల్లారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సందర్భంగా కాకినాడ జిల్లా పిఠాపురం ఆర్‌ఆర్‌బీహెచ్‌ఆర్ ప్రభుత్వ కళాశాలలోని 96, 97, 98 పోలింగ్ బూత్‌ల పక్కనే టీడీపీ నేతలు తిష్ట వేసి కూర్చున్నారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు డబ్బులు పంచారు. 'డబ్బులు తీసుకోండి.. కూటమి అభ్యర్థికి ఓటు వేయండి' అని కోరడం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పక్కనే ఉన్న మున్సిపల్ కల్యాణ మండపంలో మండల టీడీపీ అధ్యక్షుడు సకుమళ్ల గంగాధర్.. వచ్చిన ప్రతి ఓటరు వద్ద ఓటరు స్లిప్ తీసుకుని, సరి చూసి మరీ ఓటుకు రూ.3 వేల చొప్పున పంపిణీ చేశారు. ఈ దృశ్యాలు టీవీ చానళ్లలో కూడా ప్రసారం కావడంతో రెవెన్యూ అధికారులు వారికి సమాచారం ఇచ్చి.. అక్కడికి వెళ్లారు. ఆలోపే టీడీపీ నేతలు అక్కడి నుంచి పక్కకు వెళ్లిపోయారు. అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పాలన అంటూ చెప్పుకొస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇలాకాలోనే ప్రజాస్వామ్యం ఇలా ఖూనీ కావడం చర్చనీయాంశమైంది. పోలింగ్ బూత్‌కు అతి సమీపంలో బహిరంగంగా డబ్బులు పంచినా ఎన్నికల అధికారులు, పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరించడం దారుణం అని విమర్శలు వెల్లువెత్తాయి.



బాపట్ల మున్సిపల్ స్కూల్ పోలింగ్ బూత్ వద్ద రిగ్గింగ్ అడ్డుకునేందుకు యత్నించిన పీడీఎఫ్ నాయకుడిపై టీడీపీ నేతల దాడి



టీడీపీ దౌర్జన్యాలను వివరిస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు

లింగపాలెంలో దొంగ ఓట్లు

ఉభయగోదావరి జిల్లాల్లో పట్టభద్రుల ఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీ నేతలు పోలింగ్ కేంద్రాల వద్దకు పసుపు చొక్కాలు వేసుకువచ్చి డబ్బులు పంపిణీ చేశారు. పీడీఎఫ్ ఏజెంట్లపై దాడి చేశారు. చివరి రెండు గంటల్లో దొంగ ఓట్లు వేయించారు. పెదవేగి బూత్ నంబర్ 327లో పీడీఎఫ్ ఏజెంట్ గేదెల శివకుమార్‌పై కూటమి అభ్యర్థులు దాడి చేశారు. లింగపాలెం మండలంలోని శింగగూడెం హైస్కూల్లో ఏర్పాటు చేసిన 277, 278 బూత్‌లలో టీడీపీ కార్యకర్తలు దొంగ ఓట్లు వేశారు. అక్కడ పీడీఎఫ్ ఏజెంట్ సూర్యకిరణ్‌ను బెదిరించి మొబైల్ లాక్కుని బయటకు గెంటేశారు. హైదరాబాద్, బెంగళూరు, ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల వివరాలను తీసుకుని చివరి నిమిషంలో ఓట్లు వేశారు. దీంతో మొత్తంగా మధ్యాహ్నం 2 గంటల సమయానికి 45.29 శాతం పోలింగ్ నమోదు కాగా, సాయంత్రం 4 గంటలకు 69.50 శాతం నమోదైంది. కేవలం 2 గంటల వ్యవధిలో 24.21 శాతం ఓటింగ్ పెరిగిందంటే దొంగ ఓట్ల వల్లేనని ప్రత్యర్థి పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రశ్నించారని దౌర్జన్యం.. దాడులు

ఓటమి భయంతో బెంబేలెత్తిన అధికార పార్టీ నాయకులు బాపట్ల జిల్లాలో పలుచోట్ల దౌర్జన్యానికి దిగారు. రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. చాలాచోట్ల పీడీఎఫ్ పోలింగ్ ఏజెంట్లను బయటకు లాగే ప్రయత్నం చేశారు. యథేచ్ఛగా దొంగ ఓట్లు వేశారు. అడ్డుకున్న పీడీఎఫ్ నేతలు, కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారు. బాపట్లలోని మున్సిపల్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఉదయం నుంచి అధికార పార్టీ నేతలు యథేచ్ఛగా దొంగ ఓట్లు వేశారు. స్థానిక ఎమ్మెల్యే అనుచరులతో కలిసి పలుమార్లు పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఇష్టానుసారం దొంగ ఓట్లు వేశారు. టీడీపీ మహిళా నేత పోలింగ్ కేంద్రంలో మకాంవేసి దొంగ ఓట్ల వ్యవహారాన్ని పర్యవేక్షించారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో పోలీసుల సహకారంతో పోలింగ్ కేంద్రంలోకి చొరబడి స్థానిక టీడీపీ నేతలు రిగ్గింగ్‌కు పాల్పడి మిగిలిన ఓట్లు వేసుకునేందుకు ప్రయత్నించారు. అక్కడే ఉన్న ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్‌కుమార్ వారిని అడ్డుకున్నారు. పోలింగ్ సమయం ముగిశాక టీడీపీ వారిని లోపలికి ఎలా అనుమతిస్తారంటూ పోలీసు అధికారులను నిలదీశారు. దీంతో రెచ్చిపోయిన టీడీపీ నేతలు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావులతోపాటు మరికొందరు కలిసి పీడీఎఫ్ నాయకుడు అనిల్‌కుమార్‌పై దాడి చేశారు. ఇంత జరుగుతున్నా పోలీసులు అడ్డుకోలేదు. భట్టిప్రోలులో పీడీఎఫ్ ఏజెంట్ లింగం శ్రీనుపై టీడీపీ నాయకులు దాడి చేసి కొట్టారు. కూటమి అభ్యర్థి ఆలపాటికి దొంగ ఓట్లు వేసేందుకు వచ్చిన టీడీపీ కార్యకర్తలను లింగం శ్రీను నిలదీశారు. దీంతో టీడీపీ వారు ఆయనపై దాడి చేశారు. ఆ తర్వాత దౌర్జన్యంగా ఓట్లు వేసుకున్నారు. చుండూరులో కూటమి నేతలు దౌర్జన్యానికి దిగారు. పీడీఎఫ్ ఏజెంట్లను బయటకు లాగి రిగ్గింగు చేసేందుకు పలుమార్లు యత్నించారు. దీనిని పీడీఎఫ్ నేతలు అడ్డుకున్నారు. బాపట్ల, పిట్లలవానిపాలెం, అడవులదీవి, రేపల్లె, వేమూరుతోపాటు పలు ప్రాంతాల్లో టీడీపీ నేతలు పీడీఎఫ్ ఏజెంట్లను బయటకు పంపి యథేచ్ఛగా దొంగ ఓట్లు వేసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు టీడీపీకి కొమ్ము కాశారని పీడీఎఫ్ నేతలు ఆరోపించారు.

మా ఏజెంట్లను బూత్‌ల నుంచి వెళ్లగొట్టారు: లక్ష్మణరావు

కృష్ణా–గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ ఓటమి భయంతో అక్రమాలకు తెగబడిందని పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు ఆరోపించారు. గురువారం పోలింగ్ ముగిసిన అనంతరం గుంటూరు బ్రాడీపేటలోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పల్నాడు జిల్లాలో అనేక చోట్ల తమ ఏజెంట్లను బయటకు పంపేశారని, వెల్దుర్తిలో పీడీఎఫ్ తరఫున నియమించిన ఏజెంట్‌ను అనుమతించలేదని అన్నారు. దుర్గిలో ఏజెంట్‌ను బయటకు పంపడంతోపాటు బెల్లంకొండ ఏజెంట్‌ను అరెస్టు చేశారని చెప్పారు. ఇలా అనేక చోట్ల అధికార బలంతో తమ ఏజెంట్లను భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు బూత్‌లలోకి ప్రవేశించి, హడావుడి సృష్టించారని, చీఫ్ ఏజెంట్లు, అభ్యర్థులు మినహా ఎమ్మెల్యేలకు బూత్‌లలోకి వెళ్లేందుకు ఎటువంటి అధికారం లేదన్నారు. దొంగ ఓట్లు వేసేందుకు ముందుగానే పథకాన్ని సిద్ధం చేసుకున్న అధికార పార్టీ దానిని అమలు పర్చిందని ఆరోపించారు. తెనాలిలోని కోగంటి శివయ్య మున్సిపల్ పాఠశాలతో పాటు అమరావతి, పెదకూరపాడు, పల్నాడు జిల్లాలోని అనేక ప్రాంతాల్లో దొంగ ఓట్లకు తెగబడిందన్నారు. సాధారణంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం పోలింగ్ నమోదు కావడం సహజమేనని, పూర్తి వివరాలు వచ్చిన తరువాతే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. పల్నాడులోని పలు బూత్‌లలో 90 శాతం పోలింగ్ జరిగినట్లు నమోదైతే, అది కచ్చితంగా దొంగ ఓట్లు వేయించినట్లేనని స్పష్టం చేశారు. పోలైన ఓట్లు, తదితర పూర్తి వివరాలు వచ్చిన తరువాత, రీ పోలింగ్ కోసం ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయిస్తామని చెప్పారు.

ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఉత్తరాంధ్ర టీచర్ల నియోజకవర్గం, ఉభయగోదావరి, కృష్ణా–గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగింది. ఉత్తరాంధ్ర టీచర్ల నియోజకవర్గంలో సాయంత్రం నాలుగు గంటలకు 92.40 శాతంకుపైగా పోలింగ్ నమోదు కాగా, ఉభయగోదావరి పట్టభద్రుల నియోజకవర్గంలో 63.28 శాతం, కృష్ణా–గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గంలో 65.58 శాతం పోలింగ్ నమోదైంది. నాలుగు గంటలు దాటిన తర్వాత కూడా లైన్లో ఉన్న వారిని ఓటు హక్కు వినియోగించడానికి అనుమతించడంతో తుది పోలింగ్ శాతాన్ని ఎన్నికల సంఘం శుక్రవారం అధికారికంగా ప్రకటించనుంది. పట్టభద్రుల నియోజకవర్గాల్లో పోటీలో అత్యధిక మంది ఉండటంతో ఓటర్లు ముఖ్యంగా కొత్తగా నమోదు చేసుకున్న యువ ఓటర్లు ఓటు వేసే సమయంలో ఇబ్బంది ఎదుర్కొన్నారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి అత్యధికంగా 35 మంది, ఉమ్మడి కృష్ణా–గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి 25 మంది పోటీలో ఉండటంతో అభ్యర్థులకు ప్రాధాన్యతా నంబర్లు కేటాయించి బ్యాలెట్ పేపర్ మడత పెట్టి బ్యాలెట్ బ్యాక్స్‌లో వేయడానికి అయిదు నుంచి పది నిమిషాల సమయం తీసుకుంది. దీంతో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు క్యూలో చాలా సేపు నిరీక్షించాల్సి వచ్చింది. కొంత మంది ఓటర్లు తమకు నచ్చిన వ్యక్తి ఎదుట ప్రాధాన్య ఓటు సంఖ్య కాకుండా టిక్కులు పెట్టడంతో చెల్లని ఓట్లు అత్యధికంగా నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉండవల్లిలోని పోలింగ్ కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నిరంతర పర్యవేక్షణ

పోలింగ్ సజావుగా నిర్వహించడానికి 6,287 మంది పోలీస్, 8,515 మంది పోలింగ్ సిబ్బందితో ఎన్నికల సంఘం పటిష్ట ఏర్పాట్లు చేసింది. అన్ని కేంద్రాల్లో పోలింగ్‌ను లైవ్ వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ చేయడమే కాకుండా సచివాలయంలోని ప్రధాన ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ పర్యవేక్షించారు. విజయవాడలోని పటమట హైస్కూల్, గుంటూరు జిల్లా ఉండవల్లిలోని పోలింగ్ కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత పటిష్ట భద్రత మధ్య బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించారు. ఉభయ గోదావరి గ్రాడ్యుయేట్ స్థానం బ్యాలెట్ బాక్సులను ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాల, కృష్ణా–గుంటూరు గ్రాడ్యుయేట్స్ బ్యాలెట్ బాక్సులను గుంటూరు ఏసీ కాలేజీ, శ్రీకాకుళం –విజయనగరం – విశాఖ టీచర్ల బ్యాలెట్ బాక్సులను ఏయూ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలకు తరలించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలతో పోలీస్ సిబ్బందితో నిరంతర నిఘాను ఏర్పాటు చేశారు. మార్చి 3న ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపులో 70 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అక్రమాలకు లెక్కలేదు..

- మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్



రాజమహేంద్రవరం సిటీ: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మితిమీరిన దురాగతాలకు పాల్పడిందని అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం జరిగిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ పోలింగ్ బూత్‌లను ఆక్రమించుకుని అక్రమాలకు తెరలేపిందని ఆరోపించారు. పిఠాపురంలో ఓటర్ స్లిప్పు తీసుకుని కల్యాణ మండపంలో డబ్బులు పంపిణీ చేశారని మండిపడ్డారు. పోలీసుల సహకారంతో బూత్‌లను ఆక్రమించుకుని నంబర్ వన్‌కు ఓటేయాలంటూ ప్రచారం చేశారంటే.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలని మండిపడ్డారు. గురువారం హర్షకుమార్ మీడియాకు ఓ వీడియో విడుదల చేశారు.

ఇద్దరు వైద్యులకు ఎన్‌హెచ్‌ఏ సత్కారం

సాక్షి, అమరావతి: ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడీఎం) కార్యక్రమాన్ని తమ ఆస్పత్రుల్లో అమలు చేస్తున్న రాష్ట్రానికి చెందిన ఇద్దరు వైద్యులను నేషనల్ హెల్త్ అథారిటీ ఎండీ కిరణ్ గోపాల్ అభినందించారు. గుంటూరుకు చెందిన శ్రీకృష్ణ, అనంతపురం జిల్లా గుంతకల్‌లోని సుమంత్ ఆర్థోపెడిక్ సెంటర్ ఆస్పత్రులు ఏబీడీఎం కార్యక్రమాన్ని అమలు చేస్తూ దేశంలోనే టాప్‌-50లో నిలిచాయి. రెండు ఆస్పత్రులకు చెందిన డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్‌ను వర్చువల్‌గా కిరణ్‌గోపాల్ గురువారం సత్కరించినట్లు ఏబీడీఎం రాష్ట్ర నోడల్ అధికారి బీవీ రావు తెలిపారు.

నేడు మెయిన్స్‌పై అభ్యంతరాల స్వీకరణ

సాక్షి, అమరావతి: ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్‌–2 మెయిన్స్‌పై అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియను మరో రోజు పొడిగించినట్లు సర్వీస్ కమిషన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రశ్నలు, జవాబులపై అభ్యంతరాలను వెబ్‌సైట్ http://psc. ap.gov.inలో శుక్రవారం వరకు తెలపవచ్చని ప్రకటించింది. తొలుత అభ్యంతరాల స్వీకరణకు 27 వరకు గడువు నిచ్చిన విషయం తెలిసిందే.

తెలంగాణ

తెలంగాణ విద్యాసంస్థల్లో ఇక ఏపీ విద్యార్థులకు నో చాన్స్!

పదేళ్లుగా అమలవుతున్న 15 శాతం అన్‌-రిజర్వ్‌డ్ కోటాకు సవరణ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ విద్యా సంస్థల్లో కన్వీనర్ కోటా సీట్లన్నీ ఈ విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ విద్యార్థులకే దక్కనున్నాయి. గత పదేళ్లుగా అమలవుతున్న 15 శాతం అన్‌–రిజర్వ్‌డ్ కోటాకు రాష్ట్ర ప్రభుత్వం సవరణలు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా గురువారం జీవో విడుదల చేశారు. రాష్ట్ర విభజన సమయంలో విద్యా సంస్థల్లో పదేళ్ల పాటు 15 శాతం నాన్‌–లోకల్ కోటాను అమలు చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ 15 శాతం కోటాలో ఏపీతో పాటు తెలంగాణ స్థానికులూ పోటీ పడుతున్నారు. రాష్ట్ర విభజన జరిగి 2024తో పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో.. ఈ 15శాతం కోటా గడువు ముగిసిపోయింది. ఈ లెక్కన గత విద్యా సంవత్సరంలోనే 15 శాతం కోటా రద్దు అమల్లోకి రావాల్సి ఉంది. కానీ అప్పటికే వివిధ ప్రవేశపరీక్షల ప్రకటనలు విడుదలవడంతో నాన్‌–లోకల్ కోటాను అమలు చేశారు.

ఇక ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు అవకాశం లేదు..

రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు తాజాగా నాన్‌–లోకల్ కోటాకు సవరణలు చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు సంబంధించి 1974లో తీసుకొచ్చిన నిబంధనలు అమల్లో ఉంటాయని జీవోలో పేర్కొంది. దాని ప్రకారం.. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిని తెలంగాణ లోకల్ జోన్‌గా పేర్కొంటారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న అన్ని యూనివర్సిటీలు కూడా ఇదే స్థానికత కిందకు వస్తాయి. 85శాతం సీట్లు స్థానికులకు, 15శాతం సీట్లు ఇతర రాష్ట్రాలు, తెలంగాణ విద్యార్థులకు కలిపి దక్కుతాయి. ఇప్పుడు ఈ 15శాతం సీట్లకు కూడా తెలంగాణ స్థానికత వర్తించేలా కొన్ని నిబంధనలు పెట్టారు. అయితే రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణకు సంబంధించి ఇంతవరకు రాష్ట్రపతి కార్యాలయం నుంచి ఎలాంటి అధికారిక ఆమోదం లభించలేదు. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాల మేరకే తాజాగా జీవో ఇచ్చినట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కానీ రాష్ట్రపతి ఆమోదం లేకుండా జీవో ఇవ్వడం సరికాదని.. దీనివల్ల న్యాయపరమైన సమస్యలు ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధానంగా సాంకేతిక, ఫార్మా కోర్సుల్లో ఏపీ విద్యార్థులు పోటీపడుతున్నారు. నాన్‌–లోకల్ కోటా కింద ఈ విద్యార్థులు ఏటా దాదాపు 60 వేలకు పైగా కన్వీనర్ సీట్లు పొందుతున్నారు. వారంతా ఈ విద్యా సంవత్సరం నుంచి ఇలా సీట్లు పొందే అవకాశం ఉండదు.

తాగునీటికే తొలి ప్రాధాన్యం

కృష్ణా జలాల్లో మిగిలిన నీరు సాగులో ఉన్న పంటలకు

- ఉమ్మడి ప్రాజెక్టుల్లో నీటి వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్ష
- 15 రోజులకోసారి ఈఎన్‌సీలు, నెలకోసారి ఉన్నతాధికారుల భేటీ
- కృష్ణా బోర్డు చైర్మన్ అతుల్ జైన్ దిశానిర్దేశం
- సాగర్ కుడి కాలువ నుంచి 8 వేల క్యూసెక్కులు వాడకానికి ఈఎన్‌సీల నిర్ణయం
- ఎడమ కాలువ నుంచి 7 వేల క్యూసెక్కులు వాడుకోవాలని నిర్ణయం



సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్ మిగిలిన జలాల్లో జూలై వరకు తాగునీటికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, మిగిలిన నీటిలో సాగు చేసిన పంటల పరిరక్షణకు జాగ్రత్తగా వాడుకోవాలని రెండు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు తెలిపింది. ఉమ్మడి ప్రాజెక్టుల్లో నీటి వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించింది. నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలిపింది. పంటల పరిరక్షణకు నీటి అవసరాలు, వినియోగంపై ప్రతి 15 రోజులకు ఒకసారి ఈఎన్‌సీలు, నెలకోసారి బోర్డు చైర్మన్ అధ్యక్షతన రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ఈఎన్‌సీలతో సమావేశాన్ని నిర్వహించి, నీటి వినియోగంపై సమీక్షించాలని తెలిపింది. గురువారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన కృష్ణా బోర్డు అత్యవసర సమావేశంలో బోర్డు చైర్మన్ అతుల్ జైన్ ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. జూలై వరకూ ఇదే రీతిలో సమీక్షిస్తూ తాగు నీటికి ఇబ్బంది లేకుండా చేస్తామని చెప్పారు. నీటి అవసరాలపై సీఈల కమిటీ ఇచ్చిన నివేదికపై సమావేశంలో చర్చించారు. ఏపీకి 55 టీఎంసీలు, తెలంగాణకు 63 టీఎంసీలు అవసరమని సీఈలు నివేదిక ఇచ్చారు. కానీ.. ఉమ్మడి ప్రాజెక్టుల్లో కనీస నీటి మట్టం ఎగువన 60 టీఎంసీలు మాత్రమే ఉన్నట్లు బోర్డు చైర్మన్ తెలిపారు. ఈ సమావేశానికి ఏపీ ప్రభుత్వం తరఫున జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు, తెలంగాణ తరఫున ఆ రాష్ట్ర నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ అనిల్‌కుమార్ హాజరయ్యారు.

ఉన్న నీటిని సమర్థంగా వాడుకోవాలి..

ఆంధ్రప్రదేశ్ వాటాకంటే ఎక్కువ నీటిని వాడుకుందని తెలంగాణ అధికారులు బోర్డుకు ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలను ఏపీ అధికారులు తిరస్కరించారు. శ్రీశైలం, సాగర్‌లో యథేచ్ఛగా విద్యుదుత్పత్తి చేస్తూ దిగువకు నీటిని విడుదల చేసి సముద్రంలో కలిసేలా వృథా చేసింది తెలంగాణే అని వివరించారు. శ్రీశైలం, సాగర్, పులిచింతల గేట్లు ఎత్తేసి ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణా వరద జలాలు సముద్రంలో కలుస్తున్నప్పుడు, మళ్లించిన వరద నీటిని కోటాలో కలపకూడదని స్పష్టం చేశారు. ఈ వాదనలకు బోర్డు చైర్మన్ స్పందిస్తూ.. ఇరు రాష్ట్రాలు ఉమ్మడి ప్రాజెక్టుల్లో మిగిలిన నీటి నిల్వలను సమర్థంగా వాడుకోవాలని సూచించారు. పంతాలకు, పట్టింపులకు పోతే రెండు రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని చెప్పారు.

ఈఎన్‌సీల సమావేశం

బోర్డు సమావేశం అనంతరం చైర్మన్ అతుల్ జైన్ సూచనల మేరకు నీటి వినియోగంపై రెండు రాష్ట్రాల ఈఎన్‌సీలు సమావేశమయ్యారు. పంటల పరిరక్షణకు సాగర్ కుడి కాలువ నుంచి 7 నుంచి 8 వేల క్యూసెక్కులు, ఎడమ కాలువ నుంచి 7 వేల క్యూసెక్కులు వాడుకోవాలని నిర్ణయించారు. శ్రీశైలంలో తాగు నీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడానికి అంగీకరించారు. కేసీ కెనాల్ కింద సాగు చేసిన పంటల పరిరక్షణకు ముచ్చుమర్రి నుంచి నీటిని ఇవ్వనున్నారు. హంద్రీ–నీవా కాలువ లైనింగ్, వెడల్పు చేసే పనుల కోసం నీటి విడుదలను పది రోజుల్లో ఆపేయనున్నారు. శ్రీశైలం నుంచి కల్వకుర్తి ఎత్తిపోతల, సాగర్ నుంచి ఏఎమ్మార్పీ ప్రాజెక్టుల కింద సాగు చేసిన పంటల రక్షణకు నీటిని వాడుకోవడానికి రెండు రాష్ట్రాలు అంగీకరించాయి.

వైఎస్ జగన్ పరువు నష్టం దావా కేసు విచారణ జూలై 16కి వాయిదా

- కేసును విచారించే పరిధి ఢిల్లీ హైకోర్టుకు లేదన్న ఉషోదయ పబ్లికేషన్స్
- దీనిపై కౌంటర్ దాఖలు చేస్తామన్న జగన్ తరఫు న్యాయవాది

సాక్షి, అమరావతి: సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకీ) నుంచి సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందం వ్యవహారంలో తనకు ముడుపులు అందాయంటూ ఈనాడు, ఆంధ్రజ్యోతి ప్రచురించిన తప్పుడు, దురుద్దేశపూర్వక కథనాలపై మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దాఖలు చేసిన పరువు నష్టం కేసులో ఢిల్లీ హైకోర్టు తదుపరి విచారణను జూలై 16కి వాయిదా వేసింది. ఈ కేసు గురువారం విచారణకు రాగా, ఉషోదయ పబ్లికేషన్స్ (ఈనాడు) తరఫు సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. కేసును విచారించే పరిధి ఢిల్లీ హైకోర్టుకు లేదని, కేసును రిటర్న్ చేయాలని కోరారు. అందులో జగన్‌కు నోటీసులివ్వాలని అభ్యర్థించారు. ఆ సమయంలో జగన్ తరఫు న్యాయవాది దయాన్‌కృష్ణన్ తన వాదనలు వినిపిస్తూ.. ఈనాడు దాఖలు చేసిన పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేస్తామని చెప్పగా ఇందుకు న్యాయస్థానం అంగీకరిస్తూ విచారణను వాయిదా వేసింది. ఈ మేరకు సుబ్రమోణియమ్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. రాజకీయ కారణాలతో ఉద్దేశపూర్వకంగా ఈ తప్పుడు కథనాలను ప్రచురించి తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించినందుకు రూ.100 కోట్లు చెల్లించేలా ఈనాడు, ఆంధ్రజ్యోతిలను ఆదేశించాలని కోరుతూ వైఎస్ జగన్ గతేడాది ఢిల్లీ హైకోర్టులో దావా దాఖలు చేసిన విషయం తెలిసిందే.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి

విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా


శుక్రవారం ၊ 28 ၊ ఫిబ్రవరి ၊ 2025

I



వైభవోపేతంగా కల్యాణం

జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లా ముక్త్యాలలోని భవానీ ముక్తేశ్వరస్వామి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 530.60 అడుగుల వద్ద ఉంది. కుడి కాలువకు 4,364 క్యూసెక్కులు విడుదలవుతోంది.



పోలింగ్ కేంద్రం పరిశీలన

విజయవాడ పటమటలోని కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వివేక్ యాదవ్ పరిశీలించారు.

న్యూస్‌రీల్

అప్రమత్తంగా ఉండాలి



జి.కొండూరు: కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా జి.కొండూరు శాగం శివరామిరెడ్డి జెడ్పీ హైస్కూల్లో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ గురువారం సాయంత్రం పరిశీలించారు. ఎన్నిక జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నిక ప్రశాంతంగా జరిపినందుకు అధికారులను ఆయన అభినందించారు. కలెక్టర్ వచ్చిన సమయానికి ఎన్నిక పూర్తి కావడంతో బ్యాలెట్ బాక్సులను దగ్గరుండి క్లోజ్ చేయించారు. బ్యాలెట్ బాక్సులను తరలించే వరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

కనులపండువగా నగరోత్సవ సేవ



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై గంగా పార్వతీ(దుర్గ) సమేత మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, నగరోత్సవ సేవ నిర్వహించారు. గురువారం ఉదయం మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని కల్యాణ వేదిక వద్ద తొలుత మంటప పూజలు, మూల మంత్ర హవనం, హారతి, మంత్ర పుష్పం, సదస్యం జరిగాయి. ఆలయ అర్చకులు, వేద పండితులు పలు వైదిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. సాయంత్రం ఆదిదంపతులు అధిరోహించిన పల్లకీ వద్ద ఆలయ ఈవో కె. రామచంద్రమోహన్, డీఈవో రత్నరాజులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు మహా మండపం, కనకదుర్గనగర్ మీదగా రథం సెంటర్ వరకు చేరింది. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్య శివప్రసాద్ శర్మ, రంగావజ్ఝల శ్రీనివాసశాస్త్రి, వేద పండితులు, అర్చకులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో హీరో సందీప్ కిషన్



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను హీరో సందీప్‌కిషన్ గురువారం దర్శించుకున్నారు. తొలుత అధికారులు ఆలయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం అందించగా, అధికారులు అమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో సందీప్‌కిషన్ మాట్లాడారు. తాను నటించిన 30వ చిత్రం మజాకా విజయవంతమైన శుభతరుణంలో అమ్మవారిని దీవెనలు అందుకునేందుకు దుర్గగుడికి విచ్చేసినట్లు పేర్కొన్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలతో మరిన్ని కుటుంబ కథా చిత్రాల్లోనూ, వెబ్ సిరీస్‌లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పలువురు భక్తులు, యువతి, యువకులు సందీప్ కిషన్‌తో ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు.

ఎన్టీఆర్ జిల్లాలో పోలింగ్ సరళి ఇదీ..



ఉదయం 10 గంటలకు	మధ్యాహ్నం 12 గంటలకు	మధ్యాహ్నం 2గంటలకు	సాయంత్రం 4గంటలకు
10.87 శాతం	28.90 శాతం	47.11 శాతం	61.99 శాతం

కృష్ణా–గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ ఉమ్మడి కృష్ణాలో ప్రశాంతంగా ముగిసింది. పట్టభద్రులు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా.. మధ్యాహ్నం తర్వాత ఊపందుకుంది. సమయం ముగిసేసరికి క్యూలైన్లలో ఉన్నవారంతా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అధికారులు అవకాశం కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఎంకే బేక్ స్కూల్లోని పోలింగ్ బూత్‌లో ఓటు వేస్తున్న యువతి



పోలింగ్ ప్రశాంతం

ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు

- అడుగడుగునా కూటమి నేతల ప్రలోభాలు
- పోలింగ్ సరళిని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్లు
- ఓటు హక్కును వినియోగించుకున్న ప్రజాప్రతినిధులు
- విజయవాడలో ప్రక్రియను పరిశీలించిన సీఈఓ వివేక్ యాదవ్
- స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన బ్యాలెట్ బాక్సులు



లయోలా కళాశాలలోని పోలింగ్ బూత్‌లో బారులు తీరిన పట్టభద్రులు

సాక్షి ప్రతినిధి, విజయవాడ: ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ అంతా సజావుగా సాగింది. గురువారం ఉదయం 10 గంటల వరకూ పోలింగ్ బూత్‌లు ఖాళీగా దర్శనమిచ్చాయి. మధ్యాహ్నం నుంచి పోలింగ్ పుంజుకుంది. ఉదయం విజయవాడలోని కోనేరు బసవయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) వివేక్‌యాదవ్ పరిశీలించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ప్రజా ప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కూటమి నాయకులు మధ్యాహ్నం నుంచి ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారు. ఈ ఎన్నికలకు సంబంధించి గుంటూరులో ఈ నెల 3వ తేదీన కౌంటింగ్ జరగనుంది.

ఎన్టీఆర్ జిల్లాలో..

ఎన్టీఆర్ జిల్లాలోని 112 పోలింగ్ కేంద్రాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, విజయవాడ, నందిగామ, జగ్గయ్యపేట, జి.కొండూరుల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. దీంతో పాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు.

ఎన్టీఆర్ జిల్లాలో..	
మొత్తం ఓటర్లు:	78,063
పోలైన ఓట్లు:	51,279
పోలింగ్ శాతం:	65.69

కృష్ణా జిల్లాలో..

కృష్ణా జిల్లాలోని 77 పోలింగ్ కేంద్రాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. మచిలీపట్నంలోని హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో కలెక్టర్ డీకే బాలాజీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ, పోలింగ్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసు అధికారులు, సిబ్బందితో చర్చిస్తూ, తగు సూచనలు జారీ చేశారు.



విజయవాడలో ఓటు హక్కు వేసినట్లు చూపుతున్న మహిళ

ఇబ్రహీంపట్నంలో దొంగ ఓటు

ఇబ్రహీంపట్నం: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్థానిక జాకీర్ హుస్సేన్ కళాశాలలో గురువారం ప్రశాంతంగా ముగిసింది. 45వ నంబర్ బూత్‌లో గుంటుపల్లికి చెందిన జ్ఞానదీప్తి అనే మహిళ ఓటు వేసేందుకు రాగా, అప్పటికే ఆమె ఓటు వేసినట్లు అధికారులు గుర్తించారు. దొంగ ఓటు నమోదు అయినట్లు గుర్తించిన ఎన్నికల ఉప అధికారి వై.వెంకటేశ్వర్లు సూచనల మేరకు ఆమె టెండర్ ఓటు వేశారు.

గుర్తింపు కార్డు లేకుంటే ఎలా సార్..



జగ్గయ్యపేట: పేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ గుర్తింపు కార్డు తీసుకురాకపోవడంతో ఎన్నికల అధికారి అభ్యంతరం వ్యక్తం చేశారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 22వ బూత్‌లో ఎమ్మెల్సీ ఓటు వేసేందుకు ఆయన వచ్చారు. అయితే ఆయన వద్ద గుర్తింపు కార్డు లేకపోవడంతో ఎన్నికల పోలింగ్ అధికారిగా విధుల్లో ఉన్న ప్రసాద్ అభ్యంతరం తెలిపారు. దీంతో ఆయన బయటకు వచ్చారు. అక్కడే ఉన్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ మనోహర్ ఎమ్మెల్యే వద్దకు వచ్చి ఏదైనా గుర్తింపు కార్డు ఉంటే చూపాలని కోరటంతో ఎమ్మెల్యేగా గుర్తింపు కార్డు చూపించి ఓటు వేశారు.

ఉపాధ్యాయుడి ఓటుకు శఠగోపం

కోడూరు: ఎన్నికల అధికారుల నిర్లక్ష్యంతో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకోకుండా నిరాశతో వెనుదిరిగి వెళ్లిన ఘటన కోడూరు మండలంలో చోటు చేసుకుంది. కోడూరుకు చెందిన ఉపాధ్యాయుడు పెదపూడి శ్రీనివాసరావు ఓటు హక్కును వినియోగించుకొనేందుకు ఉర్దూ పాఠశాలలోని 196 బూత్ వద్దకు వెళ్లి, తన ఓటరు స్లిప్పుతో పాటు ఆధార్ కార్డును పోలింగ్ అధికారి అందించారు. అయితే శ్రీనివాసరావు ఓటు హక్కు అప్పటికే వినియోగించినట్లు అధికారులు తమ ఓటరు లిస్టులో నమోదు చేసుకున్నారు. దీంతో కంగుతిన్న శ్రీనివాసరావు అధికారులను నిలదీశారు. తనకు ఛాలెంజ్ ఓటు కేటాయించి, ఓటు హక్కు వినియోగించుకోనేందుకు అవకాశం కావాలని శ్రీనివాసరావు అధికారులను నిలదీశారు. తప్పిదాన్ని గ్రహించిన అధికారులు విషయం బయటకు పొక్కకుండా శ్రీనివాసరావుకు నచ్చజెప్పి అక్కడ నుంచి పంపేశారు.

చివరి వరకూ ప్రలోభాలే..

గుడివాడలో పోలింగ్ కేంద్రాలకు సమీపంలో తెలుగుదేశం నాయకులు ఓట్లు వేయాలని ప్రచారం చేశారు. సీపీఎం నాయకులు ఆర్డీఓకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. కోడూరు మండలంలో కూటమి నేతలు ప్రలోభాలకు గురిచేస్తున్నారని సీపీఎం నాయకులు అవనిగడ్డ డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. గ్రాడ్యుయేట్ ఓటర్లకు రూ.1000 నుంచి రూ.2000లను బహిరంగంగానే డబ్బులు పంపిణీ చేశారు.



పటమటలో ఓటు వేసేందుకు వీల్ చైర్‌లో వస్తున్న వృద్ధుడు



బందరు హిందూ కాలేజీలోని బూత్‌లో ఓటు వేస్తున్న దివ్యాంగుడు



పటమట జెడ్పీ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా



విజయవాడ పటమట హైస్కూల్‌లోని బూత్‌లో ఓటు వేసి చూపుతున్న వృద్ధులు



బందరు హిందూ కాలేజీలో ఓటు వేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

పరాకాష్టకు కూటమి కక్ష సాధింపు

- పోసాని అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం
- వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్



లబ్బీపేట(విజయవాడతూర్పు): కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సినీనటుడు పోసాని కృష్ణమురళిని అరెస్టు చేసిందని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ అన్నారు. పోసాని అరెస్టును తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. గుణదలలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, వైఎస్సార్ సీపీ నేతలపై అక్రమ కేసులు పెట్టడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పోసానికి పోలీసు నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఆయనకు అనారోగ్యంగా ఉందని చెప్పినా వినకుండా పోలీసులు అరెస్టు చేశారన్నారు. రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం మాత్రమే నడుస్తోందని, రాజకీయ కుట్రతోనే కూటమి ప్రభుత్వం వైఎస్సార్ సీపీ నాయకులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం పోలీసులను ప్రజల రక్షణకు కాకుండా రాజకీయ కక్షలకు వాడుకుంటున్నారన్నారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టినా ధైర్యంగా ఎదుర్కొంటామన్నారు.

పి.టి. ఉషకు అపూర్వ స్వాగతం

విజయవాడస్పోర్ట్స్: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పర్యటన నిమిత్తం పరుగుల రాణి, రాజ్యసభ సభ్యురాలు, భారత అథ్లెటిక్స్ సంఘం(ఐవోఏ) అధ్యక్షురాలు పి.టి.ఉష గురువారం విచ్చేశారు. ఢిల్లీ నుంచి ఆమె సాయంత్రం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ నుంచి సచివాలయానికి చేరుకుని సీఎం చంద్రబాబును కలిశారు. అనంతరం మంగళగిరిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో స్పోర్ట్స్ ఫెస్ట్‌ను ఆమె ప్రారంభించారు. ఆ తరువాత రాత్రి బస చేసేందుకు విజయవాడలోని హోటల్‌కు చేరుకున్నారు. అక్కడ కొద్ది సేపు రాష్ట్ర క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో క్రీడల పరిస్థితిపై ఆరా తీశారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో సమావేశమవుతారు. ఈ సమావేశం అనంతరం గన్నవరం నుంచి విమానంలో ఢిల్లీకి వెళతారు. దక్షిణ భారత అథ్లెటిక్స్ మోనటరింగ్ కమిటీ చైర్మన్ ఆకుల రాఘవేంద్రరావు, ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి హైమ, కబడ్డీ సంఘం రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్‌లు గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో పి.టి.ఉషకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

NARAYANA SCHOOLS

WALK-IN INTERVIEW

For the Following Positions
Contact: NARAYANA ENGLISH MEDIUM SCHOOL KRISHNA

PRINCIPAL
P.G. with B.Ed., min. 5 yrs. of exp. in CBSE or State Board Schools

VICE - PRINCIPAL
P.G./Graduate with B.Ed., min. 3 yrs. of exp. in Teaching cum Administration

ACADEMIC DEAN
Maths, Physics, Chemistry, Biology PG/Graduate, B.Ed. with Min. 2+ years of experience in Teaching cum Administration

HIGH SCHOOL TEACHERS
Maths, Biology, Physics, Chemistry, English, Telugu, Hindi & Social Studies PG/Graduate, B.Ed. with Min. 2+ years of experience

PRIMARY TEACHERS (Female)
P.G. / Graduate, B.Ed. / D.Ed., with min. 2+ years of experience

PRE-PRIMARY TEACHERS (Female)
Graduate with Dip., in ECCE/NTT MTT/PPTT/D.Ed with 1+ yrs. of exp.

CO-ORDINATORS (HSC/PRIMARY/PP) - PG/Graduate, B.Ed.
Willing to travel, having 2+ yrs. of exp. in Teaching cum Administration
High School: Maths, Chemistry, Physics, Biology
Primary: Maths, English, Social, Science.
Pre-Primary: Relevant experience.

SOFT SKILLS TRAINER
P.G. / Graduate in English with relevant experience

ACTIVITY TEACHERS
Computer, Yoga, Karate, Dance, Music, Art & Craft, PET
1+ years of experience in Teaching

Librarian, DTP Operators, Wardens, Receptionist, Board Clerk with minimum 2 years of relevant experiance

SALARY NEGOTIABLE
INTERVIEW PROCESS: WRITTEN TEST, DEMO CLASS, VIVA.

Walk-in on 1st & 2nd March 2025
FROM 9:30 am to 5:30 pm
or mail your resume to: apschools.careers@narayanagroup.com

Walk-In with Certificates

D.No: 2-1-90, Potluri Brahmaiah Street, Amaravathi Colony 1st Lane, Kanuru, Penamaluru, Vijayawada EKND Branch-520007.
Ph: 9959256426, 7337336356

D.No: 4-57, Ayyappa Swamy Temple Rd. Gollapudi Post, Rural Mandal, Vijayawada, Gollapudi-521225.
Ph: 8179880837, 8179887075



రథ విహారం.. జనహారం



ఆధ్యాత్మిక సంబరం అంబరాన్నంటింది. పండితుల వేదనాదం.. భక్తుల జయోత్సాహ నినాదం.. కోలాటాలు, పులివేషాలు, బేతాళ నృత్యాలు, జానపద కళారూపాల నడుమ ఆదిదంపతుల రథ విహారం కనులపండువగా సాగింది. ఏటా మహా శివరాత్రిని పురస్కరించుకొని విజయవాడలో నిర్వహించే రథోత్సవం గురువారం సాయంత్రం వైభవంగా జరిగింది. మల్లేశ్వరుడు తన ఉభయ దేవేరులతో కలిసి రథాన్ని అధిష్టించి విజయవాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. రథం సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ఉత్సవం వినాయకుని గుడి వరకు కొనసాగింది. కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

బ్యాంకర్ల నిర్లక్ష్యం..సైబరాసురులకు వరం

- కొంపముంచుతున్న కరెంట్ అకౌంట్లు
- కనీస విచారణ లేకుండా ఖాతాలు
- ఫలితంగా పెరుగుతున్న మ్యూల్ అకౌంట్లు
- నిందితులుగా మారుతున్న అమాయకులు

విజయవాడస్పోర్ట్స్: సైబర్ నేరగాళ్లకు అత్యంత కీలకమైనవి బ్యాంక్ అకౌంట్‌లే. నయవంచన, మాయ, బెదిరింపులతో ప్రజల నుంచి కాజేసే సొమ్మును ఏదో ఒక బ్యాంక్ అకౌంట్‌కు తరలించాల్సిందే. నేరగాళ్లు ప్రతిరోజూ దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రజలను మోసం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే రూ.కోట్లలో జరిగే ఈ లావాదేవీలకు బ్యాంకు సేవింగ్ ఖాతాలు పనికిరావు..కచ్చితంగా కరెంట్ అకౌంట్‌లే కావాల్సి ఉంటుంది. ఇందుకోసం సైబర్ నేరగాళ్లు మ్యూల్ అకౌంట్లను సృష్టిస్తున్నారు. బ్యాంకర్లు సైతం బ్రోకర్ల మాయలో పడి మంజూరు చేస్తున్న మ్యూల్ అకౌంట్లు పేద ప్రజల పాలిట ఉరి తాడుగా మారుతున్నాయి. కాసులకు ఆశపడో..బ్రోకర్ల మాయమాటలు నమ్మో పేదలు ఈ మ్యూల్ అకౌంట్ల ఉచ్చులో చిక్కుకుంటున్నారు. చట్టానికి చిక్కకుండా ముందస్తు జాగ్రత్తతో అత్యంత తెలివిగా సైబర్ నేరగాళ్లు సృష్టించిన ఈ మ్యూల్ వ్యవస్థకు బ్యాంకర్లు నిర్లక్ష్యం మరింత ఊతమిస్తోందని పోలీసువర్గాలు చెబుతుండటం గమనార్హం.

నిబంధనలకు విరుద్ధంగా...

కరెంట్ ఖాతా మంజూరు చేసేందుకు బ్యాంకర్లు కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అకౌంట్ తీసుకునే వ్యక్తి గురించి పూర్తిగా విచారించాల్సి ఉంటుంది. ఫీల్డ్ ఆఫీసర్లు అకౌంట్ హోల్డర్ నివాస ప్రాంతం, వ్యాపార సముదాయం, వ్యాపార లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంటుంది. తప్పనిసరిగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేసిన మీదటే కరెంట్ అకౌంట్ ఇవ్వాలి. ఖాతాలో జరుగుతున్న లావాదేవీలపై ఎప్పటికపుడు రివ్యూ చేయాలి, కేవైసీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలి. ప్రతి బ్యాంక్‌లో ఉండే ఎఫ్ఐయు(ఫైనాన్సియల్ ఇంటెలిజెన్స్ యూనిట్) సమర్థవంతగా పనిచేయాలి. కరెంట్ ఖాతాల మంజూరులో పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు కొంత వరకు నిబంధనల పాటిస్తున్నప్పటికీ, ప్రైవేటు సెక్టార్ బ్యాంక్‌లు విచ్చలవిడిగా మంజూరు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. కొన్ని బ్యాంకులు ప్రతినెలా ఓ ఐదు కరెంట్ అకౌంట్లు ఓపెన్ చేయించాలంటూ సిబ్బందికి టార్గెట్ పెడుతుండటం, కరెంట్ ఖాతాను ఓపెన్ చేయించడం ద్వారా బ్యాంకు సిబ్బందికి లభించే ఇతర ప్రయోజనాల కారణంగా పలువురు బ్యాంకర్లు ఇలాంటి వ్యవహారాలకు సహకరిస్తున్నారని సమాచారం. మరికొందరు బ్యాంకర్లు ఈ సైబర్ నేరగాళ్ల ప్రలోభాలకు గురై వారికి సహకరిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.



డేటా సేకరణలో పోలీసులు..

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని విజయవాడ నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మ్యూల్ అకౌంట్ల సంఖ్య ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగినట్లు సైబర్ పోలీసులు చెబుతున్నారు. ప్రధానంగా నగరంలోని పేదలు నివసించే ప్రాంతాల్లో ఈ అకౌంట్ల సంఖ్య ఎక్కువగా ఉంది. జిల్లావ్యాప్తంగా 12 పబ్లిక్ సెక్టార్ బ్యాంక్‌లు, 21 ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు, 43 రీజనల్ రూరల్ బ్యాంక్‌లు, మరికొన్ని కోపరేటీవ్ బ్యాంక్‌లు ఉన్నాయి. వీటిల్లో పబ్లిక్ సెక్టార్, ప్రవేటు సెక్టార్ బ్యాంక్‌లకు 448 బ్రాంచ్‌లున్నాయి. వీటిల్లో ఉన్న ఖాతాదారుల డేటాను సేకరించే పనిలో ప్రస్తుతం పోలీసులు నిమగ్నమయ్యారు

సైబర్ నేరాలకు ఊతం..

నగదు లావాదేవీలు అత్యధికంగా జరిగే వ్యాపారస్తులకే మంజూరు చేయాల్సిన కరెంట్ ఖాతాలను, పలువురు బ్యాంకర్లు నిరుపేదలకు సైతం మంజూరు చేస్తూ పరోక్షంగా సైబర్ నేరాలను ప్రోత్సహిస్తున్నారనేది సైబర్ పోలీసుల వాదన. డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్ బాధితుల సంఖ్య జిల్లాలో రోజురోజుకు పెరుగుతోంది. మోసంతో వచ్చిన నగదును సైబర్ నేరగాళ్లు మ్యూల్ అకౌంట్‌లోకి మళ్లించి నిరుపేదలను నిందితులుగా మార్చుతున్నారు. విజయవాడ నగరంలో ప్రస్తుతం లక్షకు పైగా మ్యూల్ అకౌంట్లు ఉన్నట్లు పోలీసులు సూచనప్రాయంగా చెబుతున్నారు.

బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో మెలగాలి...

బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో మెలిగితే సైబర్ నేరాల అదుపు సాధ్యపడుతుంది. జిల్లాలో పెరుగుతున్న డిజిటల్ అరెస్ట్ కేసులను నియంత్రించేందుకు పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు మూడు నెలల క్రితం బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసిన బ్యాంకు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ తీసుకున్న బ్యాంకర్లు 170 డిజిటల్ అరెస్ట్ నేరాలను అడ్డుకుని రూ.15కోట్లు సైబర్ నేరగాళ్ల పాలు కాకుండా అడ్డుకున్నారు. అదేవిధంగా మ్యూల్ అకౌంట్‌లను అడ్డుకుంటే ఎన్నో నేరాలు ఆగిపోతాయి. పలు బ్యాంకుల్లోని మ్యూల్ అకౌంట్లపై దృష్టి సారించాం. ఉద్దేశపూర్వకంగా మ్యూల్ అకౌంట్‌లను మంజూరు చేస్తున్న బ్యాంకుల జాబితాను సేకరిస్తున్నాం. త్వరలో కొన్ని బ్యాంకులపై చర్యలు తీసుకుంటాం.

– బి.గుణరాము,
సీఐ, సైబర్ క్రైం, ఎన్టీఆర్ జిల్లా

పట్టాభి విగ్రహం పరిశీలన



మచిలీపట్నంఅర్బన్: స్థానిక జిల్లాపరిషత్ సెంటర్లో 2001 డిసెంబర్లో ఏర్పాటు చేసిన ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకులు, స్వాతంత్ర్య సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య విగ్రహం శిథిలావస్థకు చేరడంపై 'సాక్షి' దినపత్రిక గురువారం ప్రచురించిన కథనానికి ఆంధ్రాబ్యాంకు రిటైర్డు ఉద్యోగుల సంఘం స్పందించింది. ఆసంఘ నాయకులు పట్టాభి విగ్రహాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు ఆధీనంలో పట్టాభి విగ్రహం ఉందని, ఆ బ్యాంకు సిబ్బందితో సంప్రదించి మరమ్మతులకు కృషి చేస్తామన్నారు. అవసరమైతే సొంత నిధులతో మరమ్మతులు చేపడతామని వివరించారు. పట్టాభి విగ్రహాన్ని పరిశీలించినవారిలో రిటైర్డు ఉద్యోగులు ఆర్. రాజారామ్, టి.విశ్వేశ్వరరావు, టి.గిరీష్‌బాబు, డి.వి.సుబ్రహ్మణ్యం, హరిప్రసాద్, కొల్లు సాయిమోహన్ ఉన్నారు.

సాక్షి ఎఫెక్ట్

క్లుప్తంగా

పోలీసు బందోబస్తును పర్యవేక్షించిన ఎస్పీ



కోనేరుసెంటర్: జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఎన్నికలకు సంబంధించి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా 483 మంది పోలీసు సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీఆర్ గంగాధర రావు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు చేశారు. జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు. పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు, పామర్రులోని పోలింగ్‌కేంద్రాలతోపాటు మచిలీపట్నంలోని జైహింద్ హైస్కూల్, హిందూ కళాశాల, సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. ఎస్పీతో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీ వివి నాయుడు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ జిల్లాలోని గుడివాడ గన్నవరం సబ్ డివిజన్‌లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి బందోబస్తును పర్యవేక్షించారు. జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతవరణంలో ముగియడంతో బందోబస్తును సమర్ధవంతంగా నిర్వర్తించిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

కాపు సంఘం కృష్ణాజిల్లా యూత్ అధ్యక్షునిగా సాయితేజ



శ్రీకాకుళం(ఘంటసాల): జాతీయ కాపుసంఘం కృష్ణాజిల్లా యూత్ అధ్యక్షునిగా ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామానికి చెందిన తాడికొండ సాయితేజ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాకుళంలో గురువారం సాయంత్రం సాయితేజ మాట్లాడుతూ మంగళగిరిలోని జాతీయ కాపు సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ కాపుసంఘం వ్యవస్థాపకులు, అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణనాయుడు ఈ మేరకు నియామకపత్రం అందుకున్నట్లు వివరించారు. తనకు ఇచ్చిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. జాతీయ కాపుసంఘం కృష్ణాజిల్లా యూత్ అధ్యక్షునిగా ఎన్నికైన సాయితేజను శ్రీకాకుళం ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వర రావు (చిన్నా), కూటమి నేతలు, కార్యకర్తలు, తాడికొండ యూత్ సభ్యులు అభినందించారు.

యనమలకుదురు ప్రభోత్సవంలో అపశృతి



నేలకూలిన ప్రభ

- నేలకూలిన రెండు ప్రభలు
- ప్రమాదంగా ఉన్న మరో ప్రభ నిలిపివేత

పెనమలూరు: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా యనమలకుదురులో జరిగిన ప్రభోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. రథాలపై ప్రదర్శిస్తున్న రెండు ప్రభలు నేలకూలగా, మరోప్రభ ఒక పక్కకు ఒరగడంతో తృటిలో ప్రమాదం తప్పింది. ప్రభల విషయమై రెండువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ప్రభల నిర్వహకులను పోలీసులు చెదరగొట్టారు. వివరాల్లోకి వెళితే..మహాశివరాత్రి సందర్భంగా యనమలకుదురులో బుధవారం రాత్రి ప్రభోత్సవం జరిగింది. అయితే సీరియల్‌లోని 18, 36 నంబర్ ప్రభలు అదుపు తప్పి నేలకూలాయి. 36వ నంబర్ ప్రభ ఎన్టీఆర్ విగ్రహం వద్ద విద్యుత్ తీగలపై పడింది. ప్రజలు అప్రమత్తం కావడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అదే విధంగా కొండ వెనుక 18వ నంబర్ ప్రభ కూడా అదుపుతప్పి పడిపోయింది. ఈ ఘటనలో ఎవ్వరికి గాయాలు అవ్వలేదు. అలాగే 26వ నెంబర్ ప్రభ ఒరిగి పోవడంతో ప్రభ నిర్వహకులు ప్రభను ప్రదర్శించకుండా నిలిపివేశారు. ప్రభల నిర్వహకులు పోటీలు పడి గతంలో లేనివిధంగా ప్రభల ఎత్తు పెంచారు. దీంతో ప్రభలు రథాలపై నిలువలేక నేలకూలి ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. కాగా టీడీపీ నేతపై జరిగిన దాడి కారణంగా 30 నంబర్ ప్రభ ప్రదర్శించలేదని పోలీసులు తెలిపారు.



ఎన్టీఆర్ బస్టాప్ వద్ద విద్యుత్ తీగలపై పడిన ప్రభ

పోలీసులు లాఠీచార్జ్

కాగా గురువారం ఉదయం కొండ వెనుక ప్రభల నిర్వాహకుల మధ్య వివాదం ఏర్పడింది. పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ప్రభోత్సవంలో 15వ నంబర్ ప్రభ సీరియల్ కన్నా ముందుగా వచ్చిందని 12వ నంబర్ ప్రభ నిర్వాహకులు గొడవ పడ్డారు. దీంతో 12వ నంబర్ ప్రభకు దారి ఇచ్చారు. ఈక్రమంలో అయితే 12వ నంబర్ ప్రభ నిర్వాహకులు హడావుడి చేయడంతో 15, 12నంబర్ ప్రభల నిర్వాహకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. . పరస్పరం అరుపులు కేకలతో కలబడటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఈక్రమంలో పోలీసులపై కొందరు రాళ్లు రువ్వారు. అనంతరం పోలీసులు పరిస్థితిని అదుపు చేశారు.

వైభవంగా రథోత్సవం

పెదకళ్లేపల్లి(మోపిదేవి): దక్షిణకాశీగా పేరొందిన కృష్ణాజిల్లా మోపిదేవి మండలం పెదకళ్లేపల్లిలోని శ్రీదుర్గా, పార్వతీ సమేత నాగేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. అందులో భాగంగా గురువారం రాత్రి స్వామివార్ల రథోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం ఆలయ డెప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామవరప్రసాద రావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శంకరమంచి భాస్కర విజయకుమార్, బుద్దు నాగవరప్రసాద్ బ్రహ్మత్వంలో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి 8గంటలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రథంపై ఉభయ దేవేరులతో నాగేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవాన్ని భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. స్వామివార్లను ప్రత్యేక పల్లకీపై ఆలయ ప్రదక్షణ చేసిన అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాలతో వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ రథం వరకు తొడుక్కొని వచ్చారు. ఆలయ అనువంశిక ధర్మకర్త యార్లగడ్డ శివరామప్రసాద్ టెంకాయ కొట్టిన అనంతరం రథోత్సవం ప్రారంభమైంది. దారిపొడవునా భక్తులు స్వామివారికి పూజలు చేశారు. బాణాసంచా సందడి, యువతీ యువకుల కేరింతల నడుమ రథంబజారు చుట్టూ గ్రామోత్సవం నిర్వహించారు. చల్లపల్లి సీఐ ఈశ్వరావు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. దేవదాయశాఖతోపాటు ఆయాశాఖల అధికారులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కోడూరులో ఓటర్లకు ప్రలోభాల వల

కూటమి నేతల తీరుపై సీపీఎం ఫిర్యాదు

కోడూరు: కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి నేతలు ప్రలోభాల పర్వానికి తెరతీశారు. కోడూరు మండలంలో పోలింగ్ కేంద్రాలకు అతి సమీపంలో కూటమి నేతలు ప్రత్యేక టెంట్లు ఏర్పాటుచేసి నగదును పంపిణీ చేశారు. బెంగుళూరు నుంచి వచ్చిన ఓటర్లకు రూ.2వేలు, హైదరాబాద్ నుంచి వచ్చిన ఓటర్లకు రూ.1500, విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి వచ్చిన ఓటర్లకు రూ.వెయ్యి, స్థానికంగా ఉన్న ఓటర్లకు రూ.500 చొప్పున లెక్కిగట్టి నగదు పంపిణీ చేసినట్లు సమాచారం. పోలింగ్ కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఈ నగదు పంపిణీ జరిగినా..ఎన్నికల అధికారులు, పోలీసులు ప్రేక్షకపాత్రకే పరిమితమైయ్యారనే ఆరోపణలు వినిపించాయి. కూటమి నేతలు ఓటర్లకు నగదును పంపిణీ చేస్తున్నారంటూ అవనిగడ్డ డీఎస్పీ విద్యశ్రీకి సీపీఎం జిల్లా నాయకులు ఆవుల బసవయ్య ఫిర్యాదు చేయగా, డీఎస్పీ ఆదేశాల మేరకు నేతల శిబిరాన్ని ఎస్ఐ చాణక్య పరిశీలించారు. ఓటర్ల స్లిప్పులపై ఏవిధమైన నంబర్లు వేయడానికి వీలు లేదని వారిని హెచ్చరించారు. అయితే పోలీసులు అక్కడ నుంచి వెళ్లగానే కూటమి నేతలు మళ్లీ నగదును పంపిణీ యథావిధిగా కొనసాగించడం కొసమెరుపు.



శిబిరాన్ని పరిశీలించి, ఓటర్‌స్లిప్‌లపై నంబర్లు వేయవద్దని కూటమి నేతలను హెచ్చరిస్తున్న ఎస్ఐ చాణిక్య

క్రైమ్ కార్నర్

రూ.44.25 లక్షలు స్వాధీనం

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఆర్టీసీ బస్సు ప్రయాణికుడి నుంచి పోలీసులు కృష్ణలంక పోలీసులు గురువారం రూ.44.25 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు.. కృష్ణా జిల్లా మచిలీపట్నంకు చెందిన వడ్డి సారధి రోల్డ్‌గోల్డ్ వ్యాపారం నిర్వహిస్తుంటాడు. అతనికి డబ్బులు అవసరమై తన బందువైన రఘు వద్ద బంగారు బిస్కెట్లు తీసుకుని గురువారం మధ్యాహ్నం నగరానికి వచ్చాడు. గవర్నర్‌పేటలోని ఓ షాపులో రూ.44.25లక్షలకు బంగారు బిస్కెట్లను విక్రయించాడు. ఆ నగదును తీసుకుని బందరు వెళ్లేందుకు బస్సు ఎక్కాడు. ఆ సమయంలో పెడనకు చెందిన వెంకటసత్యవతి అనే మహిళ తన బ్యాగ్ కనిపించడం లేదని, అందులో బంగారు నగలు, నగదు ఉన్నాయని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బస్సులు, బస్టాండ్ పరిసరాల్లో సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో సారధి వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేసి పెద్దమొత్తంలో నగదు ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు రూ.44.25లక్షలను స్వాధీనం చేసుకోవడంతోపాటు అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. సారధి వద్ద ఉన్న బిల్లులను తనిఖీ చేయడంతోపాటు ఈ మేరకు జీఎస్టీ అధికారులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం

జి.కొండూరు: వెలగలేరు మార్కెట్ యార్డు సమీపంలో గురువారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి దుర్మరణం చెందగా, మరో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు..ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండల పరిధిలోని హెచ్ ముత్యాలంపాడు గ్రామానికి చెందిన పునుగుమాటి నాగచైతన్య(15), సరిపల్లి విష్ణు గురువారం పాఠశాలకు సెలవుదినం కావడంతో హెల్త్ చెకప్ కోసం బైక్‌పై ఉదయం పదిన్నర గంటల సమయంలో వెలగలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బయలుదేరారు. ఈక్రమంలో వెలగలేరు మార్కెట్ యార్డు సమీపంలోకి రాగానే వీరి బైక్, ఎదురుగా వస్తున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైకు నడుపుతున్న పునుగుమాటి నాగచైతన్య అక్కడికక్కడే మృతిచెందగా, బైకుపై వెనక కూర్చున్న సరిపల్లి విష్ణుకి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడుని చికిత్స నిమిత్తం విజయవాడ తరలించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు నాగచైతన్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన నాగచైతన్య వెలగలేరు జెడ్పి హైస్కూల్లో పదోతరగతి చదువుతుండగా గాయపడిన విష్ణు కూడా ఇదే పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్నాడు. నాగచైతన్య మృతితో హెచ్ ముత్యాలంపాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.




మృతిచెందిన పి.నాగచైతన్య



తీవ్రంగా గాయపడిన సరిపల్లి విష్ణు

రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతిచెందిన ఘటనపై విజయవాడ ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ) కేసు నమోదు చేశారు. జీఆర్పీ పోలీసుల కథనం మేరకు.. గురువారం ఉదయం గుణదల-ముస్తాబాద్ మెయిన్ లైన్‌లో ఓ మహిళ గాయాలతో మృతి చెంది ఉండటాన్ని గుర్తించిన రైల్వేసిబ్బంది సమాచారం అందించడంతో జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ సిబ్బందితో కలసి ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి వయస్సు సుమారు 35 నుంచి 40ఏళ్ల మధ్య ఉంటుందని, గులాబీ రంగు నైటీ ధరించి ఉందని హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. ఇతర ఎటువంటి ఆధారాలు లభ్యంకాలేదని వివరించారు. మృతురాలికి ఒక చెయ్యి తెగిపోయి, నడుం భాగంలో బలమైన గాయాలు ఉండటంతో ట్రాక్ దాటుతున్న సమయంలో రైలు ఢీకొని మృతిచెంది ఉండవచ్చని జీఆర్పీ పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి ఆచూకి తెలిసినవారు విజయవాడ జీఆర్పీ పోలీస్‌స్టేషన్‌కి సమాచారం అందించాల్సిందిగా పోలీసులు కోరారు.



మహిళ మృతదేహం

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

మైలవరం: ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ తాపీ కూలి మృతి చెందిన సంఘటన మైలవరంలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు మైలవరం ఎస్టీ కాలనీకి చెందిన ఉయ్యాల శ్రీనివాసరావు(29) బుధవారం రాత్రి బహిర్భూమికి ఇంటి సమీపంలోని చెన్న చెరువు కట్టకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులోకి జారి పడిపోయాడు. దీంతో ఊపిరి ఆడక మృతి చెందినట్లు సమాచారం అందిందని గురువారం పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ వివరించారు.



మృతుడు ఉయ్యాల శ్రీనివాసరావు

ఓట్ల కోసం కాదు.. ఉచిత చికెన్ కోసం



చికెన్, గుడ్లు కోసం రోడ్డుపై వరకూ బారులు తీరిన జనం

జనం ఏమిటీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు ఇంతలా రోడ్డుపై వరకూ బారులు తీరారు అని ఆలోచిస్తున్నారా.. అయితే మీరు తప్పులో కాలేసినట్లే. వీరు నిలబడింది ఓట్లు వేసేందుకు కాదు.. ఉచిత చికెన్ పకోడీని చేజిక్కించుకునేందుకు. వివరాల్లోకి వెళితే.. బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో చికెన్ అమ్మకాలు తగ్గడంతో సింగ్‌నగర్ ఫ్లైవులరోడ్డు సమీపంలోని ఓ చికెన్ షాప్ యజమాని చికెన్, ఎగ్‌మేళా పేరుతో ప్రజలకు గురువారం ఉచితంగా గుడ్లు, చికెన్ పకోడీని పంపిణీ చేశారు. దీంతో స్థానిక ప్రజలతోపాటు అటుగా రాకపోకలు సాగించేవారు ఈ చికెన్‌షాపు వద్దకు చేరడంతో క్యూలైన్ రోడ్డుపైకి చేరింది. ప్రజల్లో బర్డ్‌ఫ్లూ ఆందోళనను తొలగించాలనే ఉద్దేశంతో ఇలా చికెన్, ఎగ్ మేళాను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

– అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడసెంట్రల్)



కృష్ణానదిలో దూకి ఉద్యోగిని ఆత్మహత్య

భవానీపురం(విజయవాడపశ్చిమ): కృష్ణానదిలో దూకి ఓప్రభుత్వ ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం భవానీ ద్వీపంలో చోటుచేసుకుంది. కృష్ణాజిల్లా తాడిగడప డొంకరోడ్డులోని గ్రీన్‌సిటీ పక్కనున్న శివమ్ ఎన్‌క్లేవ్‌లో నివాసం ఉంటున్న కారుమూడి విజయలక్ష్మి(60) పడమటలోని భారతీనగర్‌లో ఉన్న నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) విభాగంలో కార్యాలయ సూపరింటెండెంట్‌గా పనిచేస్తోంది. ఈనేపథ్యంలో ఆమె గురువారం మధ్యాహ్నం ఒంటరిగా బెరంపార్క్‌కు వచ్చి బోటులో భవానీద్వీపానికి వెళ్లింది. సింపుల్ బోటింగ్ వద్ద తన హ్యాండ్ బ్యాగ్‌ను ఒడ్డున పెట్టి నదిలోకి దూకినట్లు స్థానిక ఎస్‌డీఆర్ఎఫ్ పోలీసులు, భవానీపురం పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు నదిల్లోంచి ఆమె మృతదేహాన్ని వెలికి తీసి పోస్టమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బెంగళూరులో ఉంటున్న ఆమె కుమార్తెకు ఈ మేరకు సమాచారం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.



మృతురాలు కె.విజయలక్ష్మి

దాడి కేసులో ఆరుగురికి జైలు

ఉంగుటూరు: పొలం దారి విషయంలో ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన ఆరుగురు వ్యక్తులకు 18నెలలు జైలు శిక్ష విధిస్తూ గన్నవరం కోర్టు జడ్జి గురువారం తీర్పునిచ్చారు. ఎస్ఐ యూ.గోవిందు తెలిపిన వివరాల ప్రకారం.. 2021 సంవత్సరంలో ఇందుపల్లి గ్రామ శివారు జంధ్యాల వారి కండ్రికకు చెందిన కొమ్మ నాగరాజుపై పొలం దారి విషయంలో అదే గ్రామానికి చెందిన గొరిపర్తి నాగవేణు, గొరిపర్తి సాంబశివరావు, గొరిపర్తి గోవిందరాజు, గొరిపర్తి శివప్రసాద్, గొరిపర్తి సిసేంద్రిబాబు, గొరిపర్తి ఉమామహేశ్వరరావు దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి నిందితులను గన్నవరం కోర్టులో హాజరుపరిచారు. ఫిర్యాది తరుపున ఏపీపీ మాధవిలత వాదనలు వినిపించారు. నిందితులపై నేరం రుజువుకావడంతో నిందితులు ఆరుగురికి 18నెలలు జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస టెక్నికల్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

REAL ESTATE

PLOT FOR SALE

■ శివరాత్రి ఆఫర్: 8,50,000/- గలది 4,50,000/-కే. ప్రకాశం జిల్లా, కురిచేడులో 22 సెంట్లు 2 సం.గల 96 ఎర్రచందనం మొక్కలతో స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 920 666 6666

■ 100 చ॥గజాలు 1,50,000/- మాత్రమే 10 ఎర్రచందనం మొక్కలతో అద్దంకి దగ్గరలో పూర్తి డవలప్‌మెంట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్ ఇన్‌స్టాల్‌మెంట్ సౌకర్యం కూడా కలదు ✆ 89851 39888

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

FOOD SERVICES

■ నెంబర్ 1 క్వాలిటీ తాజా నెయ్యి హోల్‌సేల్ గా సప్లయి చేయబడును. కావలసినవారు సంప్రదించండి : ✆ 74166 69669

WANTED

■ విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త, ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థలో పనిచేయుటకు 10 పాస్, 50 సం పై వయస్సు వారు కావలెను : 20k to 40k అవకాశం.సెల్: 98662 85503

■ విజయవాడలో సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు) ఇంట్లో పెద్దవారిని చూసుకొనుటకు (మగ) వర్కర్స్, అనుభవం గల టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ✆ 82978 71276

■ పోరంకి- నిడమానూరు రోడ్డులో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Age : 35-45 సం॥, జీతం: 16,000/- 12 గం॥ డే డ్యూటీ, అర్హత 10th క్లాస్. ✆ 91545 19158

■ ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు (మగ/ఆడ) 10th పాస్ మరియు వార్డ్ బాయ్స్ కావలెను. Age: 25 to 45 సం॥. ✆ 96782 38825

■ తాడిగడప, కానూరు ఏరియాలలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వ: 45 లోపు, Q:10th పాస్/ఫెయిల్, డ్యూటీ: 8, 12 గం. జీతం: 11000, 15000, ESI, PFలు కలవు ✆ 99893 47406

■ Lady Teachers needed for a School in Poranki, Vijayawada. Salary: 24000/- to 28000/- Qualifications: M.Sc, MA, B.Tech, B.Sc. Please do not call send your details via whatsapp ✆ 85230 58441

■ బిప్పట్టిస్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా,నర్సులు, వంటవారు,RMP & డాక్టర్స్ కావలెను. జీ:15 వేలు-40 వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.ఫోన్:9666253675

గమనిక

7995092112 9010201611 9505507329 9010577706 9010210382
రూ.600/- రూ.150/- + 5% GST

క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆటోనగర్(విజయవాడతూర్పు): న్యూ బ్రిడ్జి సెక్షన్‌లోని న్యూబ్రిడ్జి విద్యుత్ ఉపకేంద్రం, 11 కేవీ టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజినీర్ పి.రవీంద్రబాబు గురువారం తెలిపారు. బెంజిసర్కిల్ ప్రాంతం, పకీర్‌గూడెం, ప్రగతినగర్, శ్రీరాంనగర్, చంద్రమౌళిపురం, ఎంజీరోడ్డు, మైత్రేయ వీధితో పాటు బీఎస్ఎన్ఎల్ హెచ్‌టీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

బంగారం చోరీపై కేసు నమోదు

గుణదల(విజయవాడతూర్పు): వృద్ధుడి వద్ద ఉన్న బంగారాన్ని చోరీ చేసి పరారైన నిందితుడిపై మాచవరం పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన ప్రకారం మాచవరం కార్మికనగర్ కొండ ప్రాంతానికి చెందిన సుబ్రహ్మణ్యం(94) వృద్ధాప్యంతో ఇంటి వద్ద ఉంటున్నాడు. బుధవారం అర్ధరాత్రి డాబాపై ఒంటరిగా నిద్రిస్తూ ఉండగా ఆ ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని వ్యక్తి సుబ్రహ్మణ్యం వద్ద ఉన్న బంగారు గొలుసు, రెండు ఉంగరాలను చాకచక్యంగా దొంగిలించాడు. అక్కడ సమీపంలో ఉన్న సీసీ కెమేరాను సైతం తనతో తీసుకుపోయాడు. తెల్లవారి నిద్రలేచే సరికి తన వద్ద ఉన్న బంగారం పోయిందని గుర్తించిన వృద్ధుడు కుటుంబ సభ్యులకు తెలియజేశాడు. ఆయన కుటుంబ సభ్యులు మాచవరం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. వృద్ధుడి కుమారుడు నాగభూషణం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీకి గురైన బంగారం విలువ దాదాపు ఒక లక్షా యాభై వేల రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు.


విద్యుత్ స్తంభాలకు రంగులు



మొగల్రాజపురం(విజయవాడతూర్పు): స్థానిక మొగల్రాజపురం పరిసర ప్రాంతాల్లో ప్రధాన రహదారుల్లో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలకు రంగులు వేసే పనులు జరుగుతున్నాయి. క్రేన్ సహాయంతో ఈ పనులు నిర్వహిస్తున్నారు. ఏఎస్ రామారావు రోడ్డు, మధుచౌక్, విశాలాంధ్ర రోడ్డు, నిమ్మతోట సెంటర్, సిద్ధార్థ జంక్షన్, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని విద్యుత్ స్తంభాలకు పెయింటింగ్ పనులు జరుగుతున్నాయి.

కొండ ప్రాంతంలో నీటి కష్టాలు తీరేనా ?

- వేసవిలో పెరుగనున్న సమస్య తీవ్రత
- ఆందోళనలో ప్రజానీకం
- కారణాలు చెబుతున్న అధికారులు



కొండ ప్రాంతంలో నివాస గృహాలు

గుణదల(విజయవాడతూర్పు): దశాబ్దాలు మారుతున్నా కొండ ప్రాంత వాసుల కష్టాలు తీరటం లేదు. కనీస వసతుల కోసం ఎదురుచూసే దుస్థితి మారటం లేదు. మౌలిక సదుపాయాల కల్పనలో అధికార యంత్రాంగం సాకులు చెబుతూ కాలయాపన చేస్తోంది. ఫలితంగా ప్రాణాలు నిలుపుకునేందుకు గుక్కెడు నీటి కోసం పేదల అలమటిస్తున్నారు. ప్రభుత్వాలు మారినా కొండ ప్రాంతంలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించడం లేదు. ఇప్పటికే ఎండల తీవ్రత పెరిగి వేసవి తాపం మొదలైంది. రానున్న రోజుల్లో తాగునీటి సమస్య మరింత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రూ.42 లక్షల నిధులతో పనులు..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు కొండ ప్రాంతాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేసి అభివృద్ధి పరిచేందుకు 7 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో 2, 3, 5, 6, 7వ డివిజన్లకు సంబంధించి కొండ ప్రాంతాల్లో తాగునీరు, డ్రెయినేజీ, మెట్ల మార్గాలు, కాలిబాటలు తదితర అభివృద్ధి పనులు చేపట్టారు. దీనిలో భాగంగా తాగునీటి కోసం 42 లక్షల రూపాయల నిధులను కేటాయించారు. అప్పట్లో వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ లాంఛన ప్రాయంగా శంకుస్థాపన చేసి క్రీస్తురాజపురం కొండపై పైపు లైన్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనతి కాలంలోనే నిర్మాణ పనులు పూర్తయ్యాయి. కానీ ఆ నూతన పైపులైన్లు ఇప్పటికీ వినియోగంలోకి రాకపోవడం గమనార్హం.

కారణాలు చెబుతున్న సిబ్బంది..

దాదాపు మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన పైపు లైన్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. స్థానికుల



తాగునీటి పైపులైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న దేవినేని అవినాష్(ఫైల్)

అభ్యర్థన మేరకు గత ప్రభుత్వంలో నూతన పైపులైన్లు నిర్మించినా ఫలితం లేకపోయింది. రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ కొత్త లైన్లు పాడుబడతున్నాయి. శిథిలావస్థలో ఉన్న ఆ పాత లైన్లే నేటికి పని చేస్తున్నాయి. అదేమని అడిగితే కారణాలు చెబుతూ అధికారలు కాలయాపన చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల స్థానికులు నిలదీస్తే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పేరు చెప్పి అధికారులు కాలం వెళ్లదీస్తున్నారని కొండ ప్రాంత వాసులు వాపోతున్నారు.

నీరందక నానా అవస్థలు..

కొండ ఎగువ ప్రాంతాల్లో తాగునీటి ఇక్కట్లు అధికంగా ఉన్నాయి. ఎగువ ప్రదేశాలకు నీరు చేరకపోవడంతో ప్రత్యేకంగా వాటర్ బూస్టర్లు ఏర్పాటు చేశారు. అవి కూడా ఎండ తీవ్రతకు కాలిపోతున్నాయి. దీనికి తోడు కాలం చెల్లిన పైపు లైన్లు పగిలి వచ్చే ఆ కాస్త నీరు కూడా లీకై వృథాగా పోతోంది. ఫలితంగా సరిపడేంత నీరందక స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు.

సరిపడా నీరు అందక ఇబ్బందులు

కొండ ప్రాంతంలో తాగునీటి సమస్య అధికంగా ఉంటోంది. సరిపడేంత నీరు అందక మేము ఇబ్బందులు పడుతున్నాం. దిగువకు వచ్చి నీటిని పట్టుకోవాల్సి వస్తోంది. నీరు అందకపోవడంతో వాటర్ బారల్స్‌ను కొనుగోలు చేస్తున్నాం. ఎండలు పెరుగుతున్న తరుణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు దృష్టి సారించాలి.

– పి.రమేష్, గుణదల

దాసాంజనేయస్వామి ఆలయంలో వస్తు సామగ్రి సరఫరాకు టెండర్ల ఆహ్వానం

మధురానగర్(విజయవాడసెంట్రల్): స్వయంభూ మాచవరం దాసాంజనేయస్వామివారి దేవాలయంలో ఏడాది పాటు స్వామి వారి లాకెట్ చేతి కంకణాలు, లామినేషన్ ఫొటోలు, రౌండ్ స్టిక్కర్లు, స్వామి వారి అలంకరణ నిమిత్తం పువ్వుల దండలు సరఫరా చేయు హక్కులకు సీల్డ్ టెండర్‌లు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లోకేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన టెండర్‌దార్లు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, పాన్ నంబర్, ఫోన్ నంబర్, వస్తు సేవల పన్ను ఖాతా నెంబర్(జి.ఎస్.టి) కలిగి ఉండాలన్నారు. టెండర్ షెడ్యూల్ మార్చి ఒకటి నుంచి 10వ తేదీ వరకు ఉంటుందన్నారు. పూర్తి చేసిన టెండర్ షెడ్యూల్‌లను వచ్చే నెల 11వ తేదీ ఉదయం 10 గంటల వరకు స్వీకరిస్తామని చెప్పారు. అదే రోజు ఉదయం 10.30 గంటలకు దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, టెండర్ దారుల సమక్షంలో టెండర్లు తెరుస్తామన్నారు. మరింత సమాచారం, ధరావత్తు తదితర వివరాల కోసం ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

శ్మశానవాటికలో మరమ్మతులు పూర్తి చేయండి



భవానీపురం(విజయవాడపశ్చిమ): శ్మశాన వాటికలో అవసరమైన సౌకర్యాలను కల్పించాలని, మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అధికారులతో కలిసి కండ్రిక జంక్షన్ ఇన్నర్ రింగ్ రోడ్డు వద్ద హిందూ, క్రైస్తవ, ముస్లిం శ్మశానవాటికలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయా శ్మశానవాటికల్లో ప్రజలకు అవసరమైన మరుగుదొడ్లు, నీటి సరఫరా, షెడ్ ఏర్పాటు చేయాలని సూచించారు. శ్మశానవాటికలు మొత్తం మెరుగైన పారిశుధ్య నిర్వహణతో పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇన్‌చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, సూపరింటెండెంట్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్) పి.సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి



విజయవాడకల్చరల్: శ్రీ స్రవంతికృష్ణ ఎంటర్‌టైనర్స్, అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, పోలవరపు కోటేశ్వరరావు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో సినీ సంగీ విభావరి కార్యక్రమంలో భాగంగా గురువారం హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. గాయకుడు స్రవంతి కృష్ణ ఆధ్వర్యంలో సుశీల్‌కుమార్, విజయ్, శివలీల, బెల్లంకొండ భారతి, స్వాతీ మీరాకుమార్, బన్నీలు పలు తెలుగు, హిందీ చిత్రగీతాలను మధురంగా ఆలపించారు. గాయకుడు స్రవంతి కృష్ణ మాట్లాడుతూ గాయనీ గాయకులలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి నెల విలువలతో కూడిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నూతన గాయనీ గాయకులకు వేదిక కల్పిస్తున్నట్లు తెలిపారు. విశ్రాంత పోలీస్ అధికారి కె.డేవిడ్‌రాజు సాంస్కృతిక వికాసంతోనే ప్రగతి సాధ్యమని తెలిపారు. గాయనీ గాయకులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం



కృష్ణలంకలో ఓటు వేసేందుకు క్యూలో వేచి ఉన్న ఓటర్లు



ఓటు హక్కు వినియోగించుకున్న డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ దంపతులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): విలువలు కలిగిన నాయకులను ఎన్నుకునేందుకు ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రముఖ మ్యాక్సిల్లో ఫేషియల్‌సర్జన్, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మెహబూబ్ షేక్ అన్నారు. ఆయన గురువారం నున్న జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే సార్వభౌములని, ప్రతి ఒక్కరూ ఓటు ద్వారా నీతి, నిజాయతీ కలిగిన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు.

కృష్ణలంక(విజయవాడతూర్పు): ఉమ్మడి కృష్ణా–గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కృష్ణలంకలో ప్రశాంతంగా ముగిసింది. కృష్ణలంకలోని శ్రీపొట్టి శ్రీరాములు నగర పాలక సంస్థ పాఠశాలలో ఏర్పాటు చేసిన 90వ పోలింగ్ స్టేషన్‌లో గురువారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఓటర్లు క్యూలైన్‌లో నిలబడి ఓట్లు వేశారు. ఈ పోలింగ్ స్టేషన్‌లో మొత్తం 1,006 ఓటర్లు ఉండగా 605 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 60 శాతం పోలింగ్ నమోదైందని రెవెన్యూ అధికారులు తెలిపారు. పోలింగ్ సరళిని విజయవాడ తూర్పు తహసీల్దార్ ఆర్.రోహిణి దేవి పరిశీలించారు. ఓటు హక్కు వినియోగించుకున్న డిప్యూటీ మేయర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నగర డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కృష్ణలంకలోని శ్రీపొట్టి శ్రీరాములు నగర పాలక సంస్థ పాఠశాలలో గురువారం ఉదయం ఆమె తన భర్తతో కలిసి క్యూ లైన్‌లో నిలబడి ఓటు వేశారు.



ఓటు వేసిన డాక్టర్ మెహబూబ్ షేక్

పూర్తిస్థాయిలో మురుగు తొలగించాలి



గుంట తిప్ప డ్రెయిన్‌లో పనులను పరిశీలిస్తున్న వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

భవానీపురం(విజయవాడపశ్చిమ): నగరంలోని అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో నిరంతరం డీసిల్ట్ ప్రక్రియను పూర్తి స్థాయిలో నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన సర్కిల్–3 పరిధిలోని మహానాడు రోడ్ చివర ఉన్న బల్లెంవారి వీధిలో ఉన్న గుంట తిప్ప అవుట్‌ఫాల్ డ్రెయిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం కురిసినప్పుడు రోడ్డుపై వర్షం నీరు నిల్వ ఉండకుండా సైడు డ్రెయిన్లలోకి వెళ్లేలా చూడాలన్నారు. ఆ దిశగా అధికారులు పర్యవేక్షిస్తూ మైనర్, మీడియం, మేజర్ డ్రెయిన్లలో ఎప్పటికప్పుడు డీసిల్టింగ్ చేస్తుండాలని పేర్కొన్నారు. అవసరమైతే వాహనాలతో పాటు సిబ్బందిని పెంచుకుని వర్షాకాలం రాక ముందే నగరంలో డీసిల్టింగ్ పనులు మొత్తం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ఆయన వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్లు పి.సత్యనారాయణ, పి.సత్యకుమారి, ఇన్‌చార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం తదితరులు ఉన్నారు.

కళా సంస్థలు ప్రజాసేవలో భాగస్వాములు కావాలి



మాట్లాడుతున్న హజరత్తయ్య గుప్తా

విజయవాడకల్చరల్: సాంస్కృతిక కళా సంస్థలు ప్రజాసేవలో భాగస్వాములు కావాలని ప్రముఖ న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. సమతాసేవా సమితి 14వ వార్షికోత్సవం సందర్భంగా దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాలలో గురువారం సాంస్కృతిక కార్యక్రమాలు చారిత్రక పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డికి గండపెండేర ధారణం, రంగస్థలానికి చెందిన గాజులపల్లి ఫరీద్‌కు రజిత హస్తకంకణ ధారణ కార్యక్రమం నిర్వహించారు. గుప్తా మాట్లాడుతూ కళాకారులలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం

విశ్రాంత ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ సమతాసేవా సమితి నిర్వహించే కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన గోళ్ల నారాయణరావు, డాక్టర్ పీవీఎన్ కృష్ణ, బోడి ఆంజనేయరాజు తదితరులు పాల్గొన్నారు. సమతాసేవా సమితి నిర్వాహకుడు చింతా వెంకటేశ్వర్లు నిర్వహించారు. చింతా డూండీ కృష్ణ దుర్యోధనుడుగా, శ్రీ కృష్ణునిగా గుమ్మడి విమలకుమారి శ్రీకృష్ణరాయబారంలోని ఓ సన్నివేశాన్ని ప్రదర్శించారు. కొండవీటి వేద హాసిత ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది.



బేతాళ నృత్యం



కోలాటమాడుతున్న భక్తులు

నేత్రపర్వం.. రథోత్సవం



రథోత్సవంలో ఉభయదేవేరులతో మల్లేశ్వరుడు



రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న సీపీ రాజశేఖరబాబు, భక్తులు

- కిక్కిరిసిన కెనాల్‌రోడ్డు
- అలరించిన జానపద కళారూపాలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పాతబస్తీలోని కెనాల్‌రోడ్డులో ఆదిదంపతుల రథోత్సవం నేత్రపర్వంగా జరిగింది. మల్లేశ్వరుడు ఉభయ దేవేరులతో కలిసి రథాన్ని అధిష్టించి నగర వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. శ్రీ కన్యకాపరమేశ్వరి అన్నసత్రం కమిటీ ఆధ్వర్యాన కెనాల్‌రోడ్డులో గురువారం సాయంత్రం జరిగిన రథోత్సవం భక్తులకు మధురానుభూతిని అందించింది. ఏటా మహాశివరాత్రిని పురస్కరించుకొని కెనల్‌రోడ్డులో నిర్వహించే రథోత్సవం ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కోలాటాలు, పులివేషాలు, లంబాడీ, బేతాళ నృత్యాలు, తదితర జానపద కళారూపాలు ముందు భాగాన నడుస్తుండగా వేదపండితుల వేదనాదం, అర్చకుల మంత్రోచ్ఛరణలు, భక్తుల హరహరమహాదేవ....శంభోశంకర నామస్మరణల మధ్య దేవదేవుని రథోత్సవం కనులపండువగా ముందుకు సాగింది. తొలుత శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం నుంచి గంగాపార్వతీ సమేత శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్లను, శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం (పాతశివాలయం) నుంచి గంగా భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వార్లను, శ్రీ వసంత మల్లికార్జునస్వామి దేవస్థానం (బుద్ధవారి గుడి) నుంచి గంగా పార్వతీ సమేత శ్రీ వసంత మల్లికార్జునస్వామి వార్ల ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఆయా ఆలయాల నిర్వాహకులు రథం సెంటర్‌కు తీసుకువచ్చారు. అమావాస్య ఘడియలు ప్రారంభమైన తర్వాత రథోత్సవాన్ని ప్రారంభించారు. తొలుత పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. డెప్యూటీ పోలీస్ కమిషనర్లు, అసిస్టెంట్ పోలీసు కమిషనర్లు ఇతర అధికారులు సైతం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కెనాల్‌రోడ్డు మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన వాసవి అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమాలను అన్నసత్రం కమిటీ అధ్యక్షుడు బచ్చు వెంకటప్రసాద్, ప్రధాన కార్యదర్శి బయన శ్రీరాజేష్ పర్యవేక్షించారు. శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం డెప్యూటీ ఈవో రత్నరాజు, పాతశివాలయం కార్యనిర్వహణాధికారి నటరాజన్‌షణ్ముగం తదితరులు సైతం పాల్గొన్నారు. అన్నసత్రం కమిటీ ప్రముఖులు వల్లంకొండ ప్రసాద్, డొగిపర్తి శంకరరావు, బొలిశెట్టి జగన్మోహన్‌రావు, చల్లా హరినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు



పోలింగ్ కేంద్రం వద్ద కునుకు తీస్తున్న పోలీస్ అధికారి



పటమటలో చంటి పిల్లలతో ఓటు వేసేందుకు వస్తున్న మహిళలు



పటమటలో క్యూలో వేచి ఉన్న ఓటర్లు

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం నగరంలో ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలిరావడంతో మధ్యాహ్నం వరకు స్వల్ప రద్దీ నెలకొంది. పోలింగ్ సరళిని జిల్లా అధికారులు పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



సింగ్‌నగర్‌లో ఓటరుకు సిరా వేస్తున్న అధికారి



సింగ్‌నగర్‌లో ఓటు వివరాలు చూసుకుంటున్న ఓటర్లు

డాక్యుమెంట్ పోయినది

ముప్పవరపు శారదా దేవి, భర్త: హేమంత్ కుమార్, డోరు నెం. 11-140, కె.శంకరరావు వీధి, అశోక్‌నగర్, కానూరు, విజయవాడ. నా పేరు మీద దుగ్గిరాల సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది. 27-06-1985న రిజిష్టర్ కాబడిన రిజిష్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1339/1985 ది. 12-02-2025న N.T.R. సర్కిల్ ఏరియాలో పోయినది. దొరికినవారు అందజేయ ప్రార్థన.

సెల్: 91600 95555

ఘనంగా విజయేశ్వరస్వామి నగరోత్సవం



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పాతబస్తీలోని శ్రీ విజయేశ్వర స్వామి నగరోత్సవం గురువారం రాత్రి నేత్రపర్వంగా జరిగింది. పాతబస్తీలో పురాతన ఆలయమైన శ్రీ విజయేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం స్వామి వారికి నగరోత్సవాన్ని నిర్వహించారు. గంగా పార్వతీ సమేత విజయేశ్వరస్వామి వారిని రావణబ్రహ్మ వాహనంపై అధిష్టింపజేశారు. అనంతరం స్వామి వారికి వేదపఠనం, మంత్రోచ్ఛరణ, మంగళవాయిద్యాల నడుమ నగరోత్సవం నిర్వహించారు. ఆలయం నుంచి ప్రారంభమైన నగరోత్సవం కెనాల్ రోడ్డు, కాశీశ్వరరావు మార్కెట్, కేటీరోడ్డు, బ్రాహ్మణవీధి తదితర ప్రాంతాల మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. కార్యక్రమాలను ఆలయ ఈఓ వెంకటరెడ్డి పర్యవేక్షించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

నేడు నేషనల్ సైన్స్ డే


ల్యాబ్‌లో 76 ఏళ్ల డాక్టర్ భక్తవర్ మహాజన్

'ఆడపిల్లలకు పెద్ద చదువులు ఎందుకు?' అనుకునే కాలం.
'ఆడపిల్లలకు సైన్స్ కష్టం' అనుకునే కాలం.
ఎన్నో అనుమానాలు, అవమానాలు, అడ్డంకులను అధిగమించి ఆ తరం మహిళలు సైన్స్‌లో సత్తా చాటారు.
'ఇండియన్ విమెన్ సైంటిస్ట్స్ అసోషియన్'ను స్థాపించారు. గోల్డెన్ జూబ్లీ పూర్తి చేసుకున్న ఈ సంస్థ ఈ తరం మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

దారి చూపే చుక్కాని

'కొందరు మహిళలు సైన్స్ అండ్ టెక్నాలజీ అంటే ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదు. మేము మాత్రం అలా ఎప్పుడూ భయపడ లేదు. మమ్మల్ని మేము నిరూపించుకోవడానికి ఎంతో కష్టపడ్డాం' అంటుంది 91 సంవత్సరాల డా.సుధా పాధ్యే.'ఇండియన్ విమెన్ సైంటిస్ట్స్ అసోసియేషన్' వ్యవస్థాపకులలో ఆమె ఒకరు.

ప్రొఫెషనల్ ఆర్గనైజేషన్ 'ఇండియన్ విమెన్ సైంటిస్ట్స్ అసోసియేషన్'కు దేశవ్యాప్తంగా పదకొండు శాఖలు ఉన్నాయి. రెండు వేలమంది సభ్యులు ఉన్నారు. ముంబైలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే రకరకాల కార్యక్రమాల్లో పిల్లలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొంటారు.

ఇంటిపనికి, వృత్తిపనికి మధ్య సమన్వయం చేసుకోలేని ఎంతోమంది మహిళలకు, కొత్తగా వృత్తిలోకి వచ్చిన మహిళలకు ఆర్గనైజేషన్‌కు సంబంధించి డే కేర్ అండ్ హెల్త్ కేర్ సెంటర్, చిల్డ్రన్స్ నర్సరీ, 160 పడకల విమెన్స్ హాస్టల్ అండగా ఉంటుంది.

'ఈ సంస్థ మాకు రెండో ఇల్లు' అంటుంది అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలు డా.రీటా ముఖోపాధ్యాయ.

ముప్పై తొమ్మిది ఏళ్ల డా. సెరెజో శివ్‌కర్ నుంచి 81 ఏళ్ల డా.సునీత మహాజన్ వరకు శాస్త్రవేత్తల మధ్య ఎంతో వయసు తేడా ఉండవచ్చు. అయితే సైన్స్ అద్భుతాల పట్ల ఉన్న ఆసక్తి, గౌరవం సభ్యులందరినీ ఒకేతాటిపై తీసుకువచ్చింది.

'కొద్దిమంది మా సంస్థ విలువను గుర్తించడానికి ఇష్టపడక పోవచ్చు. ఆడవాళ్లు కాలక్షేప కబుర్లు చెప్పుకునే కార్యాలయం అని వెక్కిరించవచ్చు. అయితే అలాంటి వారు మా సంస్థ కార్యక్రమాలను దగ్గరి నుంచి చూపినప్పుడు వారిలో తప్పకుండా మార్పు వస్తుంది' అంటుంది


డా.రీటా ముఖోపాధ్యాయ.

'ఇండియన్ విమెన్ సైంటిస్ట్స్ అసోసియేషన్ ఏం సాధించింది?' అనే ఏకైక ప్రశ్నకు ఎన్నో స్ఫూర్తి దాయకమైన జవాబులు ఉన్నాయి.

సైన్స్ అంటే భయపడే అమ్మాయిలలో ఆ భయాన్ని పోగొట్టి సైన్స్‌ను ఇష్టమైన సబ్జెక్ట్ చేయడం నుంచి కుటుంబ బాధ్యతల భారం వల్ల ఉద్యోగం వదులుకోవాలనుకున్న వారికి అండగా నిలబడి పరిష్కార మార్గం చూపడం వరకు ఈ సంస్థ ఎన్నో చేసింది

'ఇండియన్ విమెన్ సైంటిస్ట్స్ అసోసియేషన్' అనేది ఎన్నో తరాల మహిళా శాస్త్రవేత్తల అనుభవ జ్ఞానసముద్రం. ఈ తరానికి దారి చూపే చుక్కాని.

ఎన్నో అనుభవాలు, మరెన్నో జ్ఞాపకాలు

అసోసియేషన్ బిల్డింగ్‌లోకి అడుగు పెడితే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. ఎందరో మహిళా శాస్త్రవేత్తలు, ఎన్నో అనుభవాలు, విలువైన జ్ఞాపకాలకు ఈ భవనం చిరునామా. ఇక్కడికి వస్తే కాలం వెనక్కి వెళ్ల వచ్చు. ముందున్న కాలాన్ని చూడవచ్చు. స్థూలంగా చెప్పాలంటే 'ఇండియన్ విమెన్ సైంటిస్ట్స్ అసోసియేషన్' సైన్స్ పట్ల ఈ తరంలో ఆసక్తిని, అనురక్తిని రేకెత్తించడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది.

– డా. సెరెజో శివ్‌కర్, శాస్త్రవేత్త


ముంబైలోని 'ఇండియన్ విమెన్ సైంటిస్ట్స్ అసోసియేషన్' ప్రధాన కార్యాలయంలో ఆ సంస్థ వ్యవస్థాపక సభ్యురాలు డా.సుధా పాధ్యేతో ఎన్నో తరాల మహిళా శాస్త్రవేత్తలు

స్ఫూర్తి


విజయమ్మ

ఈ టీచరమ్మ నిత్య విద్యార్థి

'నేను ఇప్పటికీ విద్యార్థినే'అంటుంది విజయమ్మ. ఉపాధ్యాయురాలిగా ఉద్యోగ విరమణ చేసిన విజయమ్మ మదిలో 'విశ్రాంతి' అనే ఊహ ఎప్పుడూ రాలేదు. ఆమె ఇల్లు పెద్దబడి. చిలుకలు వాలిన చెట్టులా ఎప్పుడూ సందడిగా ఉంటుంది. 'సామాజిక సేవాకార్యక్రమాల్లోనే సంతోషం' అని చెబుతున్నట్లుగా ఉంటుంది.

'నేను నిత్య విద్యార్థిని' అని చెప్పే విజయమ్మ మాటను అక్షరాలా నిజం చేయడానికన్నట్టు ఇప్పటికే ఐదు డిగ్రీలు, 4 పీజీ కోర్సులు పూర్తి చేసి పదవ కోర్సుకు సిద్ధమవుతోంది.

ఉద్యోగానికి ఉత్సాహం తోడైతే ఆ శక్తే వేరు. ఆ శక్తి విజయమ్మలో కనిపిస్తుంది. ఉద్యోగ విధులకు సామాజిక బాధ్యతను కూడా జోడించడం ఆమె ప్రత్యేకత. తాను ఉద్యోగం చేసిన ప్రతి గ్రామంలో విద్యాబోధనతోపాటు పర్యావరణ సంరక్షణ గురించి పిల్లలకు అవగాహన కలిగించేది. ఆయా గ్రామాలలో వందల మొక్కలను నాటించింది. బాలికల చదువు విషయంలో ప్రత్యేక చొరవ చూపేది. 'ఇప్పటి నుంచే మీకంటూ ఒక కల ఉండాలి' అని చెబుతుండేది.

పేదరికాన్ని జయించి, ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డి గొప్పస్థానంలో నిలిచిన ఆదర్శనీయ మహిళల గురించి చెబుతూ ఉండేది. వింజమూరు, ఇందుకూరుపేట, టీపీ గూడూరు, నెల్లూరు రూరల్ తదితర ప్రాంతాల్లో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన విజయమ్మ ఇందుకూరుపేట మండలం కొత్తూరు హైస్కూల్లో ఉపాధ్యాయినిగా ఉద్యోగ విరమణ చేసింది. రోజూ ఎంతో ఉత్సాహంగా స్కూల్‌కు వెళ్లే విజయమ్మకు ఉద్యోగ విరమణ తరువాత స్కూలు దూరం అయింది. అయితే ఉత్సాహం దూరం కాలేదు. జనవిజ్ఞాన వేదిక ద్వారా సామాజిక కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటోంది.

మైపాడు గేటు సమీప ప్రాంతంలో ఆమె ఉండే ఇల్లు పిట్టలు వాలిన చెట్టులా ఎప్పుడూ కళకళగా ఉంటుంది. విజయమ్మ పదవీ విరమణ చేసినా ఇప్పటికీ స్థానికులతో సహా ఎక్కడెక్కడి నుంచో విద్యార్థులు వస్తూనే ఉంటారు. విద్యార్థుల కోసం పుస్తకాలతోపాటు డ్రాయింగ్ టూల్స్‌ను అందుబాటులోకి తెచ్చింది. విజయమ్మ ఇంట్లో ఒక మూల పుస్తకాలు చదువుకునే, ఒక మూల పెయింటింగ్ వేసే అమ్మాయిలు కనిపిస్తుంటారు. ఆమె మార్గదర్శకత్వంలో రోడ్డుకు ఇరువైపులా, రైల్వే గేట్.. మొదలైన ప్రాంతాల్లో విద్యార్థులు విరివిగా మొక్కలు నాటుతున్నారు.

అవయవ దానంతో పాటు శరీర దానాలు చేసేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి 'సింహపురి దేహ సమర్పణ' సంస్థను విజయమ్మ ప్రారంభించింది. మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి శరీరాన్ని వైద్యశాలలకు దానం చేసేలా చొరవ చూపుతుంది. ఇప్పటివరకు నలుగురి మృతదేహాలను ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలలకు అందజేసింది. ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే నష్టాలపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కలిగేలా ర్యాలీలు నిర్వహిస్తోంది.

– వల్లూరు సాంబశివరావు, సాక్షి, పొగతోట, నెల్లూరు

పనిలోనే ఆనందం

రోజూ బడికి వెళుతున్నప్పుడల్లా ఎంతో ఉత్సాహంగా ఉండేది. విద్యార్థులలో విద్యార్థిగా మారిపోయేదాన్ని. ఇప్పుడు స్కూల్‌కు వెళ్లే అవకాశం లేకపోయినా విద్యార్థులకు దూరం కాలేదు. ఇప్పటికీ ఎంతోమంది విద్యార్థులు నా దగ్గరికి వస్తుంటారు. మేమందరం కలిసి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. 'హాయిగా ఇంట్లో విశ్రాంతి తీసుకోకుండా ఇవన్నీ ఎందుకు?' అనే వాళ్లు కూడా ఉంటారు. అయితే నాకు పనిలోనే ఆనందం దొరుకుతుంది. మనం చేయడానికి ఈ సమాజంలో ఎన్నో మంచి పనులు ఉన్నాయి. మనం అనుకున్నవాటిలో కొన్ని చేయగలిగినా ఎంతో సంతోషం, ఎంతో శక్తి వస్తుంది.

– విజయమ్మ

బ్యూటీ

పువ్వులు పంచే అందం

ఈ సీజన్‌లో రకరకాల పువ్వులు మనకు కనువిందు చేస్తుంటాయి. అవి మన చర్మానికి, ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను కలిగిస్తాయి. కొన్నింటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుంటుంది. మరికొన్ని పువ్వులు బ్యూటీ ట్రీట్‌మెంట్లలో చేరి, తమ గొప్పతనాన్ని చాటుతుంటాయి.





- బంతిపువ్వులు క్రిమినాశకంగా పనిచేస్తాయి. చర్మంపై దద్దుర్లు, చికాకులకు, మొటిమల సమస్యలు ఉన్నవారికి ఔషధంలా పని చేస్తుంది. బంతి పువ్వు రేకలను కొద్దిగా నూరి, మొటిమలపై రుద్ది, పది నిమిషాల తర్వాత శుభ్రపరుచుకోవాలి. రోజూ ఇలా చేస్తూ ఉంటే కొద్ది రోజుల్లోనే మొటిమల సమస్య దూరం అవుతుంది.



- మల్లెలతో చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చుకోవచ్చు. పొడి చర్మం గలవారు జాస్మిన్ ఆయిల్, జాస్మిన్ ఫేస్ ప్యాక్‌లు వాడితే మృదువుగా మారుతుంది. ఒత్తిడి ఉపశమనానికి జాస్మిన్ సువాసనలు ఎంతో మేలు చేస్తాయి.

- లావెండర్ మనసుకు శాంతిని కలిగించడంలోనూ, చర్మానికి యాంటీ బాక్టీరియల్‌గానూ ఉపయోగపడుతుంది. మసాజ్‌ల కోసం లావెండర్ నూనెలు, చర్మం డీ హైడ్రేట్ కాకుండా లావెండర్ వాటర్ స్ప్రే చేస్తే తిరిగి కళగా మారుతుంది.



- మందార పువ్వులు నిస్తేజంగా ఉన్న శిరోజాలకు కండిషనర్‌గా ఉపయోగపడి మెరుపును తీసుకువస్తాయి. మాడుపై ఉండే చర్మం పొడిబారకుండా కాపాడుతుంది. గుప్పెడు మందార పువ్వులను తీసుకొని, వాటిని మెత్తని పేస్ట్‌లా తయారు చేసి,అందులో కొద్దిగా పెరుగు కలిపి తలకు ప్యాక్ వేయాలి. పదిహేను నిమిషాల తర్వాత శుభ్రపరుచుకోవాలి. పొడిబారి ఉన్న శిరోజాలు మృదువుగా అవుతాయి.



- 'గులాబీపువ్వులలో చర్మాన్ని తాజాగా ఉంచేందుకే కాదు ఔషధంగా పనిచేసే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్నాయి. టోనర్‌గా రోజ్ వాటర్, ఫేస్ మాస్కులు, చర్మ సంరక్షణలో రోజ్ ఆయిల్‌ను ఉపయోగించవచ్చు.

- **గులాబీ - లావెండర్ ఫ్లవర్ ప్యాక్**
కప్పు రోజ్ వాటర్, టీస్పూన్ ఎండిన లావెండర్ పువ్వులు, 5-6 చుక్కల లావెండర్ నూనె తీసుకోవాలి. రోజ్ వాటర్‌ను మరిగించి, ఎండిన లావెండర్ పువ్వులను అందులో వేయాలి. కొద్దిసేపు అలాగే ఉంచి, మిశ్రమాన్ని చల్లబరచాలి. తర్వాత వడకట్టి, ఏదైనా నూనె కలిపి రాసుకోవచ్చు.


సాయిప్రియ, సౌందర్య నిపుణులు

ఫ్యాషన్

రెట్రో టు మెట్రో

పాల మీగడను తలపించే లేత పసుపు రంగు వసంతకాలాన్ని మరింత కళగా మార్చేస్తుంది. కాంతిమంతమైన రంగులను వెనక్కి నెట్టేస్తూ ఇండో- వెస్టర్న్ స్టైల్ అయినా, సంప్రదాయ వేషధారణ అయినా ఈ స్ప్రింగ్ సీజన్‌లో బటర్ ఎల్లో స్పెషల్ మార్క్ వేస్తోంది.. పాజిటివ్ ఎనర్జీని చుట్టూ నింపడంలోనూ ప్రకృతిలో కొలువుండే ఆహ్లాదాన్ని కళ్లకు కడుతూ మదిని దోచేస్తోంది. రెట్రో స్టైల్‌కి సరైన ఎంపికగా నిలుస్తోంది. కార్పొరేట్ సంస్కృతికి కొత్త అర్థం చెబుతూ మెట్రో స్టైల్‌తో బెస్ట్ మార్కులు కొట్టేస్తుంది.

ఈ వసంత కాలంలోనే కాదు రాబోయే వేసవిలోనూ హాయిగొలిపే రంగుల జాబితాలో ముందు వరుసలో ఉంటుంది బటర్ ఎల్లో. ఈ లేత పసుపు రంగు షేడ్స్ సంప్రదాయ క్లాసిక్ వేర్‌లోనే కాదు బోల్డ్ కాంట్రాస్ట్ కలర్స్‌తోనూ జత కలుస్తుంది. మృదువైన, ప్రకాశవంతమైన రంగుల ఎంపికలో బటర్ ఎల్లో ముందువరసలో ఉంది.





లాంగ్ గౌన్లు, స్టైలిష్ కార్పొరేట్ వేర్‌గానే కాదు ఫ్యాషన్ వేదికలపైనా లేత పసుపు రంగు తనదైన ముద్ర వేస్తోంది. చందేరీ, షిఫాన్, జార్జెట్ ఫ్యాబ్రిక్‌లలో బటర్ ఎల్లో మరింత ఆకర్షణీయంగా కనిపిస్తుంటే కాటన్, పట్టులలో రిచ్ లుక్‌తో అబ్బురపరుస్తుంది.

కాంట్రాస్ట్ కలర్ ఆలోచనకు ఈ షేడ్‌ను దూరంగా పెట్టవచ్చు. సేమ్‌కలర్ ఎంబ్రాయిడరీ వర్క్, ఫ్లోరల్ ప్రింట్స్‌లో తెలుపు, గాఢమైన పసుపు రంగు మోటిఫ్స్, పోల్కా డాట్స్ బటర్ ఎల్లోను మరింత ఆకర్షణీయంగా మార్చుతాయి.

ఇటీవల బాలీవుడ్ ఫ్యాషన్ ఐకాన్ సోనమ్ కపూర్ ముంబైలోని ఫ్యాషన్ ఈవెంట్ బీవోఎఫ్ గాలాలో డిజైనర్ జార్జ్ స్టావ్‌పోలోస్ రూపొందించిన లేత పసుపు షిఫాన్ గౌను ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ లుక్ 1970ల నాటి వింటేజ్ గ్లామర్‌ను తన డ్రెస్సింగ్ ద్వారా చూపింది.. ప్రాచీన అందాన్ని ఆధునికతతో మేళవించినట్టుగా తన డ్రెస్సింగ్ ద్వారా చూపుతూ ఈ సీజన్‌కు తప్పనిసరిగా ఉండవలసిన బటర్ ఎల్లో ప్రాముఖ్యతను చాటింది.

- కొత్త దారి

టీవీ స్టార్ టు మాస్టర్ చెఫ్

కంఫర్ట్ జోన్ నుంచి బయటికి రావడానికి చాలా మంది ఇష్టపడరు. 'ఎందుకొచ్చిన రిస్కు' అని కొందరు భయపడతారు. 'ఏమైనా సరే' అని కొందరు ధైర్యంతో బయటికి వస్తారు. విజేతలుగా నిలుస్తారు.

టీవీ స్టార్ తేజస్వీ ప్రకాష్ సెలబ్రిటీ మాస్టర్ చెఫ్‌లో భాగం కావడం ద్వారా కొత్త దారిలోకి వచ్చింది.

'సెలబ్రిటీ చెఫ్ ద్వారా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు రావడానికి అవకాశం వచ్చింది. పరిచయం లేని వంటకాలతో ప్రయోగాలు చేయడం సరదాగానే కాదు కష్టంగానూ ఉంటుంది. అయితే సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు తప్పకుండా సక్సెస్ కాగలం' అంటుంది తేజస్వి.

సోనీ టీవీ 'మాస్టర్‌చెఫ్ ఇండియా' పుణ్యమా అని మరచి పోయిన ఎన్నో వంటకాలను, వంటలకు సంబంధించి బాల్య జ్ఞాపకాలను గుర్తు చేసుకునే అవకాశం ఆమెకు వచ్చింది.

టీవీ స్టార్ తేజస్వి 'చెఫ్ స్టార్'గా కూడా బోలెడు పేరు తెచ్చుకోవాలని ఆశిద్దాం.



భవహరుని రథోత్సవం.. భక్తకోటి పరవశం


శ్రీశైలం పురవీధుల్లో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల రథోత్సవం



గుంటూరు జిల్లా అమరావతిలో అమరేశ్వరస్వామి రథోత్సవం


పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఉమాసోమేశ్వర స్వామి రథోత్సవం

శివనామస్మరణతో భక్తకోటి పరవశించింది. మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన శైవక్షేత్రాల్లో గురువారం రథోత్సవాలు కనులపండువగా జరిగాయి. లక్షలాది భక్తుల హరనామస్మరణతో దిక్కులు పిక్కటిల్లాయి.

క్లుప్తంగా...

శివయ్య సేవలో తాబేళ్లు



మహాశివరాత్రిని పురస్కరించుకుని గురువారం తిరుపతి రూరల్ మండలం లోని ఓ శివాలయం లో రెండు తాబేళ్లు పరమేశ్వరుడిని దర్శించుకున్నాయి. ఓ భక్తుడు తాను పెంచుకుంటున్న తాబేళ్లను ఆలయానికి తీసుకురాగా..కాసేపు ఆలయ ప్రాంగణంలో తాబేళ్లు తిరాగాయి. భక్తులు ఈ దృశ్యాన్ని చూసి ఎంతో మురిసిపోయారు. ఈ దశ్యాలను సాక్షి కెమెరా క్లిక్ మనిపించింది. – మోహన్ కృష్ణ కేతారి, సాక్షి ఫోటోగ్రాఫర్, తిరుపతి

శివ..శివా.. ఇదేమి అపచారం?



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం సమీపంలో అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో అపచారం చేశారు. త్రినేత్రుడిగా పేరున్న శివయ్యకు మూడు కళ్లు ఉంటాయని భక్తులందరికీ తెలుసు. కానీ శ్రీకాళహస్తిలో ఆలయ అధికారులు భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ఫ్లెక్సీలో మూడు చేతులు, మూడు కాళ్లతో ఉన్న శివయ్య చిత్రాన్ని ఏర్పాటుచేయడంపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఈ చిత్రం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వెంటనే ఆ ఫ్లెక్సీలను ఆలయ అధికారులు తొలగించారు.

కన్నప్ప కొండపై క్షుద్రపూజల కలకలం



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కన్నప్ప కొండపై బుధవారం రాత్రి క్షుద్ర పూజలు కలకలం రేపాయి. మహాశివరాత్రిని పురస్కరించుకుని కొండమీద ప్రతిష్ఠించిన శివలింగం వద్ద తమిళనాడుకు చెందిన ఓ అఘోరా విచిత్ర పూజలు నిర్వహించాడు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సర్వత్రా చర్చ జరుగుతోంది. అఘోరా లాగా వేషధారణలో ఉన్న ఓ వ్యక్తి తల మీద నిమ్మకాయ, దానిపైన కర్పూరం వెలిగించుకుని మంత్రోచ్చారణలు చేస్తూ పూజలు చేశాడు. శివలింగం ముందు అనేక నిమ్మకాయలను నక్షత్రం లాగా పెట్టి మధ్యలో కర్పూరాలు వెలిగిస్తూ ఏదో మంత్రాలు చదువుతూ పూజలు చేయడం భక్తులను భయభ్రాంతులకు గురి చేసింది. ఆలయ సిబ్బంది, సెక్యూరిటీ ఎవరూ ఆ అఘోరాను ప్రశ్నించలేదు.

భద్రతా ఏర్పాట్ల కోసం రూ.16.96 కోట్లు

సాక్షి, అమరావతి : భద్రతా ఏర్పాట్ల కోసం ఇంటెలిజెన్స్ విభాగానికి ప్రభుత్వం రూ.16.96 కోట్లు విడుదల చేసింది.. ఈ మేరకు హోమ్ శాఖ గురువారం రెండు వేర్వేరు ఉత్తర్వులిచ్చింది.

సింహపురి ఆభరణాలు భళా..



స్వర్ణాభరణాల తయారీలో దక్షిణాది రాష్ట్రాల్లో సింహపురి రెండో స్థానాన్ని ఆక్రమించింది. ఇక్కడ లభించే వినూత్న డిజైన్లకు దేశవ్యాప్తంగా మంచి క్రేజ్ ఉంది. స్థానికంగా స్థిరపడిన మార్వాడీలు, జైన్లు.. ఇక్కడి వారు అందించే ముడి సరుకుతో ఆభరణాలను తయారు చేస్తూ స్వర్ణకారులు, ముస్లింలు ఉపాధి పొందేవారు. అయితే కాలక్రమేణా వీరి స్థానాన్ని బెంగాలీలు ఆక్రమిస్తున్నారు. ఫలితంగా ఎన్నో ఏళ్లుగా ఇదే వృత్తిని నమ్ముకున్న తయారీదారులు ప్రస్తుతం జీవనోపాధి కోల్పోయి నానా అగచాట్లు పడుతున్నారు.

నెల్లూరు జిల్లాలో ప్రత్యేకంగా రూపొందినవి..





- ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఎగుమతి
- 50 ఏళ్లకుపైగా చరిత్ర
- దక్షిణాదిలో రెండో స్థానంలో నెల్లూరు
- తయారీలో బెంగాలీలవైపే ప్రస్తుతం మొగ్గు
- జీవనోపాధి కోల్పోతున్న స్థానిక స్వర్ణకారులు

నెల్లూరు (పొగతోట): స్వర్ణాభరణాల తయారీకి కేరాఫ్‌గా నెల్లూరు నిలుస్తోంది. దక్షిణాదిలో కోయంబత్తూరు తర్వాతి స్థానం నెల్లూరుదే కావడం విశేషం. చెన్నై సైతం మూడో స్థానంలో ఉందంటే ఇక్కడ రూపొందించే ఆభరణాలకు ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి 50 ఏళ్ల నుంచే జిల్లాలో నిష్ణాతులు పాతుకుపోయారు. పెద్ద, చిన్న, అతి సూక్ష్మ ఆభరణాల తయారీలో ఇక్కడి స్వర్ణకారులు ప్రావీణ్యం సాధించారు. అర గ్రాము, గ్రాముతో చిన్న కమ్మలు, నెక్లెస్‌లు, స్టోన్ ఐటెమ్స్‌ను రూపొందించడంలో చేయి తిరగడంతో వీటిని సింగపూర్, మధ్య ప్రాచ్య దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. జిల్లాలో నెలకు రూ.500 కోట్లకుపైగా వ్యాపారం జరుగుతోందని అంచనా.

జిల్లాలో ఇలా..

ఆభరణాలను తయారు చేసే స్వర్ణకారులు జిల్లాలో సుమారు 15 వేల మందికిపైగా ఉన్నారు. చిన్న, పెద్ద బంగారు షాపులు నగరంలో వెయ్యికిపైగా ఉన్నాయి. స్వర్ణాభరణాలను తయారు చేయడంలో ప్రారంభంలో స్థానిక స్వర్ణకారులు, అనంతరం ముస్లింలు, ప్రస్తుతం బెంగాలీలు ముందంజలో ఉన్నారు. చేతితో తయారుచేసే బంగారు ఆభరణాలను ప్రజలు అమితంగా ఇష్టపడుతున్నారు. అదే ముంబై, కోయంబత్తూర్ తదితర ప్రాంతాల్లో మెషీన్ కటింగ్‌తో తయారు చేస్తున్నారు. నగరంలోని ఆచారి వీధి, చిన్నబజార్, కొరటాల వీధి, గిడ్డంగివీధి, కాకర్ల వీధి, కుక్కల గుంట, మండపాల వీధిలో వేలాది మంది స్వర్ణకారులు జీవనోపాధి పొందుతున్నారు. అధిక శాతం షాపులనూ ఆయా ప్రాంతాల్లోనే ఏర్పాటు చేశారు.

కాలానుగుణంగా మార్పులు

స్వర్ణకారులకు ముడి సరుకును మార్వాడీలు, జైన్లు, స్థానికులు అందజేస్తారు. స్వర్ణకారులుండే రోజుల్లో వంద గ్రాముల బంగారానికి 8 గ్రాముల తరుగు, కూలిని అందించేవారు. ఇలా వంద గ్రాముల బంగారాన్ని ఇస్తే 92 గ్రాములతో ఆభరణాలను తయారుచేసేవారు. ఫలితంగా స్వర్ణకారులకు 8 గ్రాముల బంగారం, కూలి లభించేది. అనంతరం తయారీలో ముస్లింలు ప్రవేశించారు. ఆ సమయంలో కూలిని ఎత్తేసి తరుగును మాత్రమే ఇచ్చేవారు.

గోల్డ్ మాఫియా ఆగడాలు

జిల్లాలో గోల్డ్ మాఫియా ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. బడా నేతల సహకారంతో ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లించకుండానే రూ.కోట్ల విలువైన బంగారు ఆభరణాలను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. జిల్లాలో తయారు చేస్తున్న రాళ్లు, ఫ్యాన్సీ ఐటమ్స్ నగలకు దేశ వ్యాప్తంగా ప్రత్యేక డిమాండ్ ఉండటంతో ఇతర రాష్ట్రాలకు చెందిన బడా వ్యాపారులు దొడ్డిదారిన తీసుకొచ్చి తయారీ అనంతరం అదే మార్గంలో అక్రమంగా తరలిస్తున్నారు. అధికారులు, పోలీసులకు ప్రతి నెలా ముడుపులు అందుతుండటంతో నామమాత్రపు తనిఖీలు చేసి చేతులు దులుపుకొంటున్నారు.

పెండింగ్‌లో ఎఫ్‌ఐఆర్‌లు

బంగారు ఆభరణాలను తయారు చేసేందుకు వచ్చిన బెంగాలీల్లో అధిక శాతం మంది పూర్తి వివరాల్లేకుండానే ఉంటున్నారు. బంగారు ఆభరణాల చోరీలకు సంబంధించిన ఎఫ్‌ఐఆర్‌లు సంతపేట పోలీస్‌స్టేషన్లో అధిక శాతం పెండింగ్‌లో ఉన్నాయి. మరోవైపు వీటిని తయారు చేసే దుకాణంలో సీసీ ఫుటేజ్‌లు అందుబాటులో ఉన్నా, అపహరించిన వారిని పట్టుకోవడంలో పోలీసులు విఫలమవుతున్నారు.

సందట్లో సడేమియాగా మధ్యవర్తులు

బంగారు ఆభరణాల తయారీలో మధ్యవర్తులుగా చిన్నబజార్, పెద్దబజార్ తదితర ప్రాంతాలకు చెందిన కీలక వ్యక్తులను ఏర్పాటు చేసుకున్నారు. మధ్యవర్తులు సూచించిన వ్యక్తులకే బంగారాన్ని ఆభరణాల తయారీ నిమిత్తం ఇస్తారు. తయారీదారులకొచ్చే తరుగులో కొంత భాగాన్ని వీరు తీసుకుంటున్నారు. మరోవైపు కొన్ని చోట్ల కీలకంగా ఉండే వ్యక్తులకు బంగారు ముడి సరుకును ఇస్తున్నారు. వీరు బెంగాలీలతో బంగారు ఆభరణాలను తయారు చేయించి తిరిగి అందజేస్తున్నారు.

కార్మికులుగా స్వర్ణకారులు


ఆభరణాల తయారీలో నిమగ్నమైన బెంగాలీలు

జిల్లాలో నైపుణ్యమున్న స్వర్ణకారులు కార్మికులుగానే మిగిలిపోతున్నారు. వీరి జీవితాల్లో వెలుగులు రావడంలేదు. బెంగాల్ నుంచి తయారీదారులను ఆహ్వానించి సూక్ష్మ బంగారు ఆభరణాలను రూపొందించడాన్ని ప్రారంభించారు. సూక్ష్మ, పలచటి ఆభరణాలపై ఎక్కువ మంది ఆసక్తి చూపడంతో అధిక శాతం మంది రావడం ప్రారంభించారు. తయారీలో ప్రస్తుతం వీరే కీలకంగా వ్యవహరిస్తున్నారు. వీరికి ప్రస్తుతం తరుగుగా ఐదు గ్రాములను ఇస్తున్నారు. వీరి రంగప్రవేశంతో స్వర్ణకారులు, ముస్లింలు ఉపాధి కోల్పోయారు. ఫలితంగా ఆటోలు తోలుకుంటూ, కూరగాయలు, పండ్ల వ్యాపారాలు, బడ్డీ కొట్లు నడుపుకొని జీవనం సాగిస్తున్నారు.



మోడల్ స్కూళ్లలో 'వేసవి' చర్యలు

- నీటి ట్యాంకుల శుభ్రతకు ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించాలి
- జాగ్రత్తలపై విద్యాశాఖ మార్గదర్శకాలు జారీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యాశాఖ దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఏపీ మోడల్ స్కూల్ విభాగం ఆయా స్కూళ్లల్లో అనుసరించాల్సిన విధివిధానాలతో మార్గదర్శకాలను విడుదల చేసింది. బాలికల హాస్టళ్లలో శుభ్రమైన, సురక్షితమైన తాగునీరు అందేలా చూడాలని ఆదేశించింది. త్వరలో ఇంటర్, టెన్త్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో వేసవి వేడిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు పరీక్షలకు సిద్ధమయ్యేలా చూడాలని అధికారులకు సూచించింది. అన్ని మోడల్ స్కూళ్లలోను ఓవర్‌హెడ్, భూగర్భ నీటి ట్యాంకుల శుభ్రతకు ప్రతి శుక్రవారం (డ్రై డే)గా పాటించాలని, ఆ రోజు ఆయా ట్యాంకులను శుభ్రంచేయాలని అధికారులు ఆదేశించారు. నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రాంగణాలు, పరిసరాలు శుభ్రంగా ఉంచాలని.. సిబ్బంది చేతి తొడుగులు, బ్రష్‌లు, క్రిమి సంహారకాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే, మంచినీరు శుభ్రపరిచే సామగ్రిని కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ట్యాంకులు శుభ్రంచేసిన తేదీల వివరాలను తప్పనిసరిగా రికార్డు చేసుకోవాలని.. స్కూళ్లు, హాస్టళ్లల్లో బయటి ఆహారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని.. ఉదయం, సాయంత్రం, రాత్రి స్టడీ అవర్స్ తర్వాత విద్యార్థుల హాజరు నమోదు చేయాలన్నారు. ప్రతిరోజూ విద్యార్థులకు మజ్జిగను అందించాలని విద్యాశాఖ ఆదేశించింది.

ఒంటిపూట బడులు ప్రారంభించాలి..

ఇక ఎండల తీవ్రత పెరుగుతున్నందున మార్చి మొదటి వారం నుంచి పాఠశాలల్లో ఒంటిపూట తరగతులు ప్రారంభించాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ పాఠశాల విద్యాశాఖను ఓ ప్రకటనలో కోరారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచేందుకు తల్లిదండ్రులు కూడా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే చదువుకునేలా చూడాలన్నారు.

వన్యప్రాణులు విలవిల!

రాజంపేట: వేసవి ముంచుకొస్తోంది.. ఫిబ్రవరి మాసం నుంచే వన్యప్రాణులు దాహార్తితో అలమటిస్తున్నాయి.అడవిని దాటుతున్నాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వన్యప్రాణుల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకున్నారు. వీటి సంరక్షణకు అవసరమయ్యే నిధులను ఇప్పటి ప్రభుత్వం సరిపెట్టలేకపోతోందన్న అపవాదును మూటకట్టుకుంది. కంపానిధులు, బయోసాట్ పథకాల కింద నిధులు విడుదల కాలేదు. దీంతో నీటి ట్యాంకర్లతో నీటిని నింపేందుకు అటవీశాఖ అవసోపాలు పడుతోంది. వేసవిలో వన్యప్రాణులు సంరక్షణపై నీలినీడలు అలుముకున్నాయి.

రేంజ్‌లిలా..: వైఎస్సార్ జిల్లా రేంజ్ పరిధిలో కడప, ఒంటిమిట్ట, సిద్దవటం, వేంపల్లె, ముద్దనూరు, ప్రొద్దుటూరు, వనిపెంట, పోరుమామిళ్ల ,బద్వేలు ఉన్నాయి. అన్నమయ్య జిల్లా పరిధిలో రాజంపేట, చిట్వేలి, సానిపాయి, బాలపల్లె, రైల్వేకోడూరు, రాయచోటి, మదనపల్లె, పీలేరు రేంజ్‌లున్నాయి.

జనారణ్యంలోకి..: ఉభయ జిల్లాలో ఉన్న అభయారణ్యాల్లో వన్యప్రాణులు నీటి కోసం అలమటిస్తున్నాయి. అవి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. శేషాచలం, లంకమల అభయారణ్యం, పెనుశిల అభయారణ్యాల్లో

ఎండ తీవ్రతతో అల్లాడుతున్న వన్యప్రాణులు

వీటి దాహార్తి తీర్చేందుకు అటవీపల్లెల వైపు చూస్తున్నాయి. మరోవైపు అడవికి నిప్పురాజుకున్న క్రమంలో వన్యప్రాణాలు గందరగోళ పరిస్థితులో పడి ప్రాణాలు కాపాడుకునేందుకు అటవీ శివారుపల్లె వైపు పరుగులు తీస్తున్నాయి. మరికొన్ని ఆహారం, నీటి కోసం కూడా వచ్చి ప్రాణాలు పొగుట్టుకుంటున్నాయి. గురువారం సిద్దవటం రేంజ్‌లో ఇలాంటి సంఘటన చోటుచేసుకున్న సంగతి విధితమే.

- వేసవి ప్రారంభానికి ముందే ఫిబ్రవరి మాసంలోనే భానుడు ప్రచండ నిప్పులు చెరుగుతున్నాడు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నెలకొంది. ఇక అటవీ ప్రాంతంలో గొంతు తడుపుకునేందుకు గుక్కెడు నీరు దొరకడం గగనంగా మారడం గమనార్హం.భానుడిసెగతో వన్యప్రాణులు విలవిల లాడుతున్నాయి.

పగలు కన్నా..రాత్రుల్లోనే నీటికోసం..

అటవీ ప్రాంతంలో ఉన్న వన్య ప్రాణులు పగలుకన్నా..రాత్రుల్లోనే నీటికోసం అటవీ గ్రామాల శివారుల్లోకి వచ్చేస్తున్నాయి. రాత్రి వేళలో తోటల్లోకి వచ్చి నీటి కోసం పరుగులు తీస్తున్నాయని ప్రత్యక్షంగా



చూసిన రైతులు అంటున్నారు. వీటి వల్ల తోటలకు ఎటువంటి హాని ఉండదని, ఏనుగులతో హాని ఉంటుందని చెబుతున్నారు. తెల్లవారుజాము వరకు మైదాన ప్రాంతంలోనే దాహార్తి తీర్చుకొని సేద తీరుతుంటాయి. గుక్కెడు నీటి కోసం నీటి చలమలను వెతుకొంటూ వస్తున్నాయి.

వన్యప్రాణుల దాహార్తి తీర్చేందుకు చర్యలు

వన్యప్రాణాలు దాహార్తి తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం.ఫిబ్రవరి నుంచి వేసవి పరిస్థితులు తీవ్రంగా ఉన్నట్లు కనిపిస్తోంది. సాసర్‌పిట్, నీటి కుంటల్లో నీటిని నింపుతాము. 130 సాసర్‌పిట్స్‌లో రెండురోజులకొకసారి నీటితో నింపుతున్నాం. వన్యప్రాణులతో పాటు అడవులను కాపడుకునే బాధ్యత తీసుకున్నాం.

–జగన్నాథ్‌సింగ్, జిల్లా అటవీ అధికారి, రాజంపేట

ఆధ్యాత్మిక సమాచారం

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 62,323 మంది స్వామిని దర్శించుకున్నారు. హుండీలో రూ.2.92 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలో, దర్శన టికెట్లు లేని వారికి 8 గంటలు పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 3 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఘనంగా సిద్ధ పూజ



తలకోన(భాకరాపేట): తిరుపతి జిల్లా తలకోన బ్రహ్మోత్సవాల్లో భాగంగా సిద్ధపూజను ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం శ్రీసిద్ధేశ్వర స్వామి, అమ్మవార్లకు కలశ జలాభిషేకం చేసి, ప్రత్యేక అలంకరణ చేపట్టారు. అనంతరం ఆలయంలో సిద్ధపూజకు జంగం దేవర్లు కొత్త కుండల్లో సిద్ధ ప్రసాదాన్ని సిద్ధం చేశారు. 11 గంటలకు సిద్ధపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా సిద్ధేశ్వరి సమేత శ్రీ సిద్ధేశ్వర స్వామి వార్లను సిద్ధపూజకు ఆహ్వానించారు. అలాగే జంగమ దేవర్లు వండిన సిద్ధ ప్రసాదాన్ని దేవునికి నైవేద్యం పెట్టి తలకోన సిద్ధులు, నెలకోన సిద్ధులు, బండకొండ సిద్ధులను ఆహ్వానించారు. అలాగే మిరాశీదార్లు స్వామి, అమ్మవార్లను, గ్రామ దేవతులను, ముక్కోటి దేవతలను సిద్ధపూజకు ఆహ్వానించారు. అనంతరం సిద్ధుల చేత ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

అప్పన్నకు వైభవంగా నిత్యకల్యాణం



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలో వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేంజేపచేసి ఉదయం 9.30 నుంచి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో కల్యాణాన్ని జరిపారు. ఉభయదాతలకు స్వామివారి అక్షింతలు, ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు.

సిరులతల్లికి పంచామృతాభిషేకం



డాబాగార్డెన్స్: విశాఖలోని బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో గురువారం త్రికాల పంచామృతాభిషేకం జరిపారు. ఈ సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు. ఈ ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకునే ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు బ్రాంచ్, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081లో చెల్లించవచ్చు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.శోభారాణి, సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సమాచారం

ఎస్వీయూ దూరవిద్యకు అనుమతులు

తిరుపతి సిటీ: ఎస్వీయూ దూరవిద్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించే కోర్సులకు 2024 - 25 సంవత్సరానికి యూజీసీ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో అనుమతులు మంజూరు చేసింది. జనవరిలో యూజీసీ నిపుణుల బృందం వర్సిటీలో మూడు రోజులు పర్యటించింది. అనుమతుల మంజూరుకు అర్హతలపై యూజీసీకి నివేదిక సమర్పించింది. యూజీసీ గురువారం ఎస్వీయూ దూరవిద్య కోర్సులకు 2024-25 విద్యా సంవత్సరం నుంచి అనుమతులు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించింది.

4 నుంచి 'నన్నయ'లో నారీ ఫెస్ట్

రాజానగరం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదికవి నన్నయ యూనివర్సిటీలో వచ్చే నెల 4 నుంచి నారీ ఫెస్ట్ 2025 నిర్వహించనున్నామని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో మహిళలకు వివిధ విభాగాలలో పోటీలు ఉంటాయన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం విలేకరులకు తెలిపారు.

స్క్రీనింగ్ పరీక్షలతో క్యాన్సర్ నియంత్రణ

తిరుపతి రూరల్ : స్క్రీనింగ్ పరీక్షలు చేసుకుని తగిన వైద్య సేవలు పొందితే క్యాన్సర్ నుంచి బయటపడొచ్చని శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయ అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హైమావతి తెలిపారు. తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి, కొప్పరవాండ్లపల్లిలో గురువారం శ్రీ వేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్, టాటా ట్రస్టు సంయుక్తంగా క్యాన్సర్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పలువురు మహిళలకు ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లపై స్క్రీనింగ్ పరీక్షలు చేశారు.



జైనుల శైలి గణపతి విగ్రహం



ఆధ్యాత్మికం.. అందం... పర్యాటకం

- గోదావరి తీరంలో శ్రీరాంసాగర్ బ్యాక్‌వాటర్ వద్ద చూడచక్కని ప్రాంతాలు
- బోటింగ్ ఏర్పాటు చేస్తే కందకుర్తి త్రివేణి సంగమం, బాసర సరస్వతి, ఉమ్మెడలో చారిత్రక ఆనవాళ్లు, విదేశీ పక్షులు, కృష్ణ జింకల కనువిందు
- ప్రభుత్వం దృష్టిసారిస్తే తక్కువ ఖర్చుతో పర్యాటకులను ఆకర్షించే అవకాశం

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఇందూరు ప్రాంతంలో ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రకృతి పర్యాటకాభివృద్ధికి పుష్కలమైన అవకాశాలున్నాయి. శ్రీరాంసాగర్ జలాశయంలో బోటింగ్ ఏర్పాటు చేసి.. ఎగువనున్న బాసర వరకు సేవలందిస్తే.. పర్యాటకులు చూడదగిన చక్కని ప్రాంతాలున్నాయి. కేవలం 50 కిలోమీటర్ల పరిధిలో గోదావరి ఒడ్డున నిజామాబాద్, నిర్మల్ జిల్లాల మధ్యలో అనేక అందాలను ఆస్వాదించవచ్చు. చాలా తక్కువ ఖర్చుతోనే పెద్ద ఎత్తున పర్యాటకాభివృద్ధి చేసే అవకాశాలున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ దిశగా ముందుకు వెళ్లాలని డిమాండ్లు వస్తున్నాయి. బోటింగ్ ఏర్పాటుపై కొన్నేళ్లుగా అధికారులు ప్రతిపాదనలు పంపించారు. పర్యాటక శాఖ ఉన్నతాధికారులు పర్యటించి పర్యాటకాభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నాయంటూ ఆమోదం తెలిపారు. అటవీశాఖ అధికారులు కూడా పర్యాటకాభివృద్ధికి సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం కావల్సిందల్లా ప్రభుత్వ సంకల్పం ఒక్కటే.

దేశంలోనే పేరెన్నికగన్న బాసర..

నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం యంచ గ్రామం నుంచి గోదావరి అవతలి ఒడ్డునున్న బాసర సరస్వతీ మాత ఆలయానికి భక్తుల తాకిడి నిరంతరం ఉంటోంది. ఇక్కడ వివిధ రాష్ట్రాల వారు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించేందుకు తరలి వస్తుంటారు. బాసర క్షేత్రం దేశంలోనే పేరెన్నికగన్నది కావడం గమనార్హం. విదేశాల్లో ఉండేవారు సైతం తమ చిన్నారుల అక్షరాభ్యాసం కోసం ఇక్కడికి వస్తుండడం విశేషం.



శ్రీరాంసాగర్.. ఎకో టూరిజం..


శ్రీరాంసాగర్ డ్యామ్‌తో పాటు జలాశయం ఎగువ భాగంలో జింకలు, నెమళ్లు, నక్కలు, కుందేళ్లు, విదేశీ వలస పక్షులు సందడి చేస్తాయి. వీటిని చూసేందుకు వచ్చే పర్యాటకులకు తగిన సౌకర్యాలు కల్పించాల్సిన ఆవశ్యకత ఉంది. బాల్కొండ, నందిపేట, డొంకేశ్వర్ మండలాల్లోని జలాల్‌పూర్, ఉమ్మెడ, గాదేపల్లి, జీజీ నడ్కుడ గ్రామాల వద్ద బోటింగ్ పాయింట్, రెస్టారెంట్లు, రిసార్టులు, వ్యూ పాయింట్ల ఏర్పాటు కోసం గతంలోనే అటవీ, పర్యాటక అధికారులు స్థలాలను పరిశీలించారు. డ్రోన్ సర్వే చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం 2023 జూలైలో 26 ఎకరాలు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. పర్యాటకుల రాత్రి బస కోసం డొంకేశ్వర్ మండలం గాదేపల్లి వద్ద 18 ఎకరాలు, నందిపేట మండలం ఉమ్మెడ వద్ద గెస్ట్ హౌస్‌ల కోసం 5 ఎకరాలు, బోటింగ్ పాయింట్ల కోసం బాల్కొండ మండలం జలాల్‌పూర్ వద్ద 3 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. ఇందుకోసం గతంలోనే అటవీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు పరిశీలించినా కార్యరూపం దాల్చలేదు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లేదా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో చేస్తే ఎలా ఉంటుందనే విషయమై ప్రభుత్వం ఆలోచన చేసినప్పటికీ పట్టాలెక్కలేదు.



మూడు రాష్ట్రాల నుంచి మూడు నదులు..

రెంజల్ మండలం కందకుర్తి వద్ద పవిత్ర గోదావరి నది మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. ఇదేచోట మంజీర, హరిద్ర నదులు గోదావరిలో కలుస్తున్నాయి. మూడు నదులు కలిసే ఈ త్రివేణి సంగమంలో భక్తులు పవిత్ర స్నానాలు చేసేందుకు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన భక్తులు వస్తున్నారు. ప్రతి శుక్ర, ఆదివారాల్లో భక్తులు ఎక్కువగా వస్తుంటారు. మరోవైపు ఇక్కడ ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ కేశవరామ్ బలిరామ్‌పంత్ హెడ్గేవార్ పూర్వీకుల ఇల్లు ఉంది. ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భవించి ఈ ఏడాది విజయదశమికి వందేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో.. ఇక్కడ రూ.12 కోట్లతో స్ఫూర్తి మందిరం నిర్మిస్తున్నారు.

ఉమ్మెడలో కొత్త రాతియుగం ఆనవాళ్లు.. కల్యాణి చాళుక్యుల శాసనాలు



కల్యాణి చాళుక్యుల ఉమ్మెడ-1 శాసనం

నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం ఉమ్మెడ గ్రామం వద్ద గోదావరి ఒడ్డున 'కొత్త తెలంగాణ చరిత్ర బృందం' ప్రతినిధులు గత ఏడాది 4,500 ఏళ్ల నాటి కొత్తరాతియుగం ఆనవాళ్లను, వాటికి సమీపంలో మరో రెండు చోట్ల కల్యాణి చాళుక్యుల శాసనాలను కనుగొన్నారు. కొత్తరాతియుగం ఆనవాళ్లకు సంబంధించి నూరుడు గుంటలు, రాతి బొద్దులు కనుగొన్నారు. ఉమ్మెడ వద్ద ప్రాచీన ఉమామహేశ్వర ఆలయానికి 100 మీటర్ల దూరంలో కొత్తగా మరో రెండు కల్యాణి చాళుక్య శాసనాలను గుర్తించారు. ఉమ్మెడ-1 శాసనాన్ని 5వ త్రిభువనమల్ల విక్రమాదిత్యుడు వేయించినట్లు గుర్తించారు. 17 పంక్తులున్న ఈ శాసనంలో లిపి తెలుగన్నడం (తెలుగు అర్థాన్నే కన్నడ భాషలో) ఉంది. ఉమ్మెడ కాలభైరవ స్వామి ఆలయం సమీపంలో రాతిగుండుపై 5 అడుగుల వెడల్పు, 4 అడుగుల ఎత్తులో వేశారు. దీన్ని 5వ త్రిభువనమల్ల విక్రమాదిత్యుడు 1,008–1,014 ఏళ్ల మధ్య వేయించాడు. ఒకటో జగదేకమల్లుని కాలంలో ఉమ్మెడ-2 శాసనం వేశారు. దీన్ని గణపతి గుండు శాసనంగా చరిత్ర బృందం తెలిపింది. దీన్ని ఉమ్మెడ శివారులోని కాలభైరవస్వామి ఆలయం సమీపంలో కనుగొన్నారు. చారిత్రక ఆనవాళ్లు ఉన్న తమ ప్రాంతాన్ని పురాతత్వ పర్యాటక ప్రాంతంగా ప్రభుత్వం అభివృద్ధి చేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. ఉమ్మెడ గ్రామస్తులే ఈ ప్రాంతాన్ని సంరక్షించుకుంటున్నారు. ఇక్కడ ఎవ్వరూ మద్యం తాగరాదని సూచిక బోర్డు సైతం ఏర్పాటు చేశారు. చరిత్రకారులను ఇక్కడికి తీసుకొచ్చిన ఉమ్మెడ గ్రామస్తులే కొత్తరాతియుగం ఆనవాళ్లను, కల్యాణి చాళుక్యుల శాసనాలను డీకోడ్ చేయించడం విశేషం.



కల్యాణి చాళుక్యుల కాలంనాటి పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం



కల్యాణి చాళుక్యుల కాలంనాటి హనుమంతుడి విగ్రహం



శ్రీరాంసాగర్ బ్యాక్‌వాటర్ ప్రాంతంలో జింకలు



విదేశీ పక్షులు



ఉమ్మెడ వద్ద శ్రీరాంసాగర్ బ్యాక్‌వాటర్‌లో ప్రతి వేసవిలో బయటపడే ప్రాచీన ఉమామహేశ్వర ఆలయం



కల్యాణి చాళుక్యుల కాలంనాటి కాలభైరవ స్వామి ఆలయం



ఖగోళ భావనలను తెలిపే కొత్తరాతియుగం నాటి ఆనవాళ్లు

'బార్'.. వార్

అసోసియేషన్, కౌన్సిల్ మధ్య ఎన్నికల వివాదం

- ఎలక్షన్లు నిర్వహించే అధికారం లేదంటున్న సంఘాలు
- చట్ట ప్రకారమే నిర్వహిస్తున్నామంటున్న బార్ కౌన్సిల్
- అసోసియేషన్ ఎన్నికలపై హైకోర్టు స్టేటస్ కో
- తదుపరి విచారణ మార్చి 4కి వాయిదా



గురువారం హెచ్ సి ఏ ఏ హాల్ లో అధ్యక్షుడు రవీందర్ రెడ్డి తో కొండల్ రెడ్డి, కృష్ణ తదితరులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కోర్టుల న్యాయవాద సంఘాల ఎన్నికల అంశం బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ల మధ్య వివాదానికి దారితీసింది. అసలు కౌన్సిల్‌కు ఎన్నికలు నిర్వహించే అధికారమే లేదని అసోసియేషన్లు వాదిస్తున్నాయి. చట్టప్రకారమే ఎలక్షన్లు నిర్వహిస్తున్నామని, ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్న విధంగా ఇక్కడ మోడల్ బైలాస్ అమలు చేస్తున్నామన్నది కౌన్సిల్ వాదన. ఆరేళ్లుగా కౌన్సిల్‌కు ఎన్నికలు నిర్వహించకుండా నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతూ మోడల్ బైలాస్ పేర అసోసియేషన్లపై పెత్తనం చెలాయించడం సమంజసం కాదని సంఘాలు పేర్కొంటున్నాయి. 2018కి ముందు సంఘానికి రెండేళ్ల కాలపరిమితి ఉండేదని, కార్యవర్గ తీర్మానం మేరకు ఏడాదికి కుదించారని రంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే, ఇప్పుడు ఆ కాలపరిమితిని రెండేళ్లకు పెంచాలని ఏకగ్రీవంగా కోరితే ఎందుకు ఆమోదించరని ప్రశ్నిస్తున్నారు. రంగారెడ్డి బార్ అసోసియేషన్ ఒక్కటే కాదని, రాష్ట్ర వ్యాప్తంగా పలు సంఘాలు రెండేళ్ల కాలపరిమితి కావాలని విజ్ఞప్తి చేస్తున్నాయని వెల్లడించారు. కాలపరిమితి పెంపుపై బార్ కౌన్సిల్‌కు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడంతో హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. అసోసియేషన్లకు బైలాస్ ప్రత్యేకంగా ఉన్నాయని, బార్ కౌన్సిల్ అమలు చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. బార్ కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించకుండా ఏళ్లుగా కొనసాగుతుండటాన్ని అసోసియేషన్లు తప్పు బడుతున్నాయి. ఆరేళ్లకుపైగా కమిటీ ఎలక్షన్లు నిర్వహించడం లేదని, దీనిపై కూడా హైకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉందని పేర్కొంటున్నాయి. మరోవైపు మోడల్ బైలాస్‌ను అమలుచేసి ఒకరికి ఒకే చోట ఓటు ఉండేలా చర్యలు తీసుకున్నామని బార్ కౌన్సిల్ చెబుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా బార్ అసోసియేషన్లకు ఒకే సారి ఎన్నికలు నిర్వహించే ఏర్పాట్లు చేసి, ఒక ప్రత్యేక విధానాన్ని తీసుకొచ్చామని వెల్లడిస్తోంది. చట్ట ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొంటోంది.

మార్చి 4 వరకు యథాతథస్థితి..

బార్ అసోసియేషన్లు, బార్ కౌన్సిల్ మధ్య నెలకొన్న ఎన్నికల వివాదంపై విచారణ వచ్చే నెల 4కు వాయిదా పడింది. బార్ అసోసియేషన్ల ఎన్నికల్లో జోక్యం చేసుకోకుండా బార్ కౌన్సిల్‌ను నిరోధించాలని, అసోసియేషన్ల కాలపరిమితిని రెండేళ్లు పెంచలేమంటూ కౌన్సిల్ ఇచ్చిన ఆదేశాలను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌తో పాటు 24 వివిధ కోర్టుల అసోసియేషన్లు పిటిషన్ దాఖలు చేశాయి. 'రాష్ట్రంలోని బార్ అసోసియేషన్లపై బార్ కౌన్సిల్ నిబంధనలు విధించడం న్యాయవాదుల చట్టం 1961లోని నిబంధనలకు విరుద్ధం.. చట్టప్రకారం బార్ అసోసియేషన్ల రోజువారీ కార్యకలాపాల్లో, ఎన్నికల్లో జోక్యం చేసుకునే అధికారం కౌన్సిల్‌కు లేదు. వివిధ అసోసియేషన్లకు వాటి సొంత నిబంధనలున్నాయి. సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద అసోసియేషన్లు నమోదయ్యాయి. ఆ మేరకు విధులు నిర్వహిస్తాయి. బార్ కౌన్సిల్‌లు అసోసియేషన్ల కార్యకలాపాల్లో, ఎన్నికల్లో జోక్యం వద్దని 2015లోనే బీసీఐ రాష్ట్ర బార్ కౌన్సిళ్ల కార్యదర్శులకు లేఖ రాసింది. అయినా రాష్ట్ర కౌన్సిళ్లు జోక్యం చేసుకుంటున్నాయి. బార్ అసోసియేషన్లు కమిటీ పదవీకాలాన్ని రెండేళ్లకు పెంచాలని రాష్ట్రంలోని పలు అసోసియేషన్లు తీర్మానించాయి. ఈ మేరకు బార్ కౌన్సిల్‌కు వినతి పత్రం సమర్పించినా తిరస్కరిస్తూ.. మార్చి 31న ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపింది. దీంతో విధిలేని పరిస్థితిలో కోర్టును ఆశ్రయించాం' అని పేర్కొన్నాయి. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి గురువారం మరోసారి విచారణ చేపట్టారు. అసోసియేషన్ల తరఫున సీనియర్ న్యాయవాది అయ్యాడపు రవీందర్‌రెడ్డి, సునీల్, హరీశ్ వాదనలు వినిపించారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. అసోసియేషన్ల ఎన్నికలపై యథాతథస్థితి విధిస్తూ, విచారణ వాయిదా వేశారు. అనంతరం హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.రవీందర్‌రెడ్డితో రంగారెడ్డి అసోసియేషన్ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, గులగారి కృష్ణ సమావేశం అయ్యారు.

కేదార్ మృతిపై కేటీఆర్ మౌనమేల?

టీపీసీసీ మీడియా చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



సాక్షి, హైదరాబాద్: ట్విట్టర్‌లో ప్రతి అంశంపై స్పందించే కేటీఆర్.. డ్రగ్స్ కేసులో ఉన్న సినీ నిర్మాత కేదార్ దుబాయ్‌లో చనిపోతే ఎందుకు మాట్లాడటం లేదని టీపీసీసీ మీడియా చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. ఆయన గురువారం గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లా డారు. కేదార్‌కు.. కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు దగ్గరి సంబంధం ఉన్నట్లు గతంలో ప్రచారం జరిగిందని చెప్పారు. కేదార్ మృతి సంఘటనలో కేటీఆర్, ఆయన మనుషులకు ఎలాంటి ప్రమేయం లేకపోతే విచారణ జరపాలని ప్రభుత్వాన్ని అడగాలి కదా? అని ప్రశ్నించారు. కేదార్ దుబాయ్‌లో చనిపోయినప్పుడు బీఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే, కేటీఆర్ నమ్మినబంటు అక్కడే ఉన్నాడా? లేదా? అనేది చెప్పాలని నిల దీశారు. త్వరలో ఈ మరణానికి గల కారణాలు బయటకు వస్తాయని రామ్మోహన్ స్పష్టం చేశారు.



సిటీ లాయర్స్ ఇంటర్ కోర్టు క్రికెట్ టోర్నమెంట్లో విజయం సాధించిన హైకోర్టు లాయర్స్ జట్టుకు కప్పును అందజేస్తున్న జస్టిస్ పుల్ల కార్తీక్, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో...

జిల్లా	ఓటర్లు	పోలైనఓట్లు	శాతం
సిద్దిపేట	166	156	93.98
జనగామ	1,002	945	94.31
హనుమకొండ	5,215	4,780	91.66
వరంగల్	2,352	2,214	94.13
మహబూబాబాద్	1,663	1,571	94.47
భూపాలపల్లి	329	308	93.62
ములుగు	628	583	92.83
భద్రాద్రికొత్తగూడెం	2,022	1,858	91.89
ఖమ్మం	4,089	3,804	93.03
యాదాద్రి భువనగిరి	984	950	96.54
సూర్యాపేట	2,664	2,530	94.97
నల్లగొండ	4,683	4,433	94.66
మొత్తం	25,797	24,132	93.55

కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్-నిజామాబాద్

	పట్టభద్రుల స్థానం...			ఉపాధ్యాయ స్థానం...		
జిల్లా	ఓటర్లు	పోలైనఓట్లు	శాతం	ఓటర్లు	పోలైనఓట్లు	శాతం
ఆసిఫాబాద్	6,137	4,546	74.08	470	424	90.21
మంచిర్యాల	30,921	20,811	67.30	1,664	1,527	91.77
ఆదిలాబాద్	14,935	10,375	69.47	1,593	1,478	92.78
నిర్మల్	17,141	12,088	70.52	1,966	1,614	82.10
నిజామాబాద్	31,574	24,388	77.24	3,751	3,468	92.46
కామారెడ్డి	16,410	12,820	78.12	2,011	1,883	93.64
జగిత్యాల	35,281	24,862	70.47	1,769	1,635	92.43
పెద్దపల్లి	31,037	21,259	68.50	1,111	1,049	94.42
కరీంనగర్	71,545	46,247	64.64	4,305	3,871	89.92
రాజన్న సిరిసిల్ల	22,397	15,394	68.73	950	899	94.63
సంగారెడ్డి	25,652	18,774	73.19	2,690	2,490	92.57
మెదక్	12,472	9,387	75.26	1,347	1,280	95.03
సిద్దిపేట	32,589	23,736	72.83	3,212	3,046	94.83
హన్మకొండ	4,585	3,445	75.14	166	154	92.77
జయశంకర్ భూపాలపల్లి	2,483	1,974	79.50	83	77	92.77
మొత్తం	3,55,159	2,50,106	70.42	27,088	24,895	91.90

ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవానికి సమయం దగ్గర పడింది. 97వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో మొత్తం 23 విభాగాల్లో అవార్డులను ప్రదానం చేయనున్నారు. మార్చి 2న లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ వేడుక గ్రాండ్‌గా జరగనుంది. దీంతో ప్రస్తుతం హాలీవుడ్‌తో పాటు ప్రపంచ వ్యాప్త సినీ ప్రేమికుల చర్చ ఈ అవార్డుల విజేతలు ఎవరు? అనే టాపిక్‌పై జరుగుతోంది. ముఖ్యంగా ఈ ఆస్కార్ అవార్డ్స్‌లో ప్రధాన విభాగమైన 'ఉత్తమ చిత్రం' పై ప్రత్యేక చర్చ జరుగుతోంది. వీరి వీరి గుమ్మడి పండు... ఆస్కార్ విన్ అయ్యేదెవరు? ఉత్తమ చిత్రం ఏది? అనే తరహాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ విభాగంలో పోటీలో ఉన్న పది చిత్రాల గురించి తెలుసుకుందాం.

వీరివీరి గుమ్మడిపండు... విన్ అయ్యేదెవ్వరు?

- ఉత్తమ చిత్రం విభాగంలో పోటీపడుతున్న
పది చిత్రాలు
- రేసులో ముందున్న 'ది బ్రూటలిస్ట్, ఎమిలియా పెరెజ్, అనోరా, ది సబ్‌స్టాన్స్' చిత్రాలు



• వికెడ్
• అనోరా
• డ్యూన్ 2 పోస్టర్
• నికెల్ బాయ్స్

సెలబ్రిటీ వయసు తగ్గిపోతే...

దర్శకురాలు కోరాలీ ఫార్గెట్ డైరెక్ట్ చేసిన అమెరికన్ మూవీ 'ది సబ్‌స్టాన్స్' కలెక్షన్స్ పరంగా బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ సినిమాలో ఓ షో సెలబ్రిటీ వ్యాఖ్యాత ఎలిజబెత్‌గా డెమీ మూర్ అదిరిపోయే పెర్ఫార్మెన్స్ చేసింది. వయసు పెరిగిపోయి, స్క్రీన్ ప్రెజెన్స్ సరిగా లేదనే కారణంతో ఓ షో నుంచి ఎలిజబెత్‌ను ఆ షో ప్రొడ్యూసర్ తొలగిస్తాడు. ఆ కోపంలో ఎలిజబెత్ వేగంగా కారును డ్రైవ్ చేసుకుంటూ వెళ్తుంటుంది. దారిలో ఓ ప్రమాదం జరిగి, ఓ హాస్పిటల్‌లో జాయిన్ కావాల్సి వస్తుంది. అక్కడ ఆమెకు ఓ నర్సు ఓ ఇంజెక్షన్ ఇస్తుంది. దీంతో తిరిగి ఎలిజబెత్ యవ్వనంలోకి వస్తుంది. కానీ ఆ నర్సు చేసిన ఇంజక్షన్ పవర్ వారం రోజులు మాత్రమే ఉంటుంది. దీంతో ఎలిజబెత్ మరోసారి ఆ సీరమ్‌ను ఎలా ఇంజెక్ట్ చేసుకోగలిగింది? ఆ సీరమ్ లేకపోవడం వల్ల ఎలిజబెత్ ఆహార్యం ఏ విధంగా మారిపోయింది? అనే థ్రిల్లింగ్ అంశాలను ఈ సినిమాలో చూడొచ్చని హాలీవుడ్ మీడియా చెబుతోంది. ఈ ఏడాది మేలో జరిగిన 77వ కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ స్క్రీన్‌ప్లే విభాగంలో 'ది సబ్‌స్టాన్స్' చిత్రానికి అవార్డులు వచ్చాయి. మరి... ఆస్కార్ ఉత్తమ చిత్రం అవార్డు కూడా 'ది సబ్‌స్టాన్స్' కి దక్కుతుందా? చూడాలి.

* * *

డ్రగ్ లీడర్ ట్రాన్స్‌జెండర్‌గా మారితే...

ఈ ఏడాది అత్యధికంగా 13 నామినేషన్లతో అవార్డ్స్ రేసులో దూసుకెళ్తున్న స్పానిష్ మ్యూజికల్ మూవీ 'ఎమిలియా పెరెజ్'. ఆస్కార్ చరిత్రలో ఇన్ని నామినేషన్స్ దక్కించుకున్న నాన్-ఇంగ్లిష్ ఫిల్మ్‌గానూ ఈ చిత్రం రికార్డును సృష్టించింది. ఈ మూవీలో ఎమిలియాగా నటించిన ట్రాన్స్‌జెండర్ కార్లా సోఫియా గాస్కాన్‌కు బెస్ట్ యాక్ట్రెస్ లీడ్ రోల్ నామినేషన్ దక్కింది. ఓ ట్రాన్స్ జెండర్ ఆస్కార్ నామినేషన్‌ను దక్కించుకోవడం కూడా తొలిసారి. ఇంకా 82వ గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్‌లోనూ ఈ చిత్రానికి పది నామినేషన్స్ లభించగా, మూడు అవార్డులు వచ్చాయి. వీటిలో ప్రధానమైన 'బెస్ట్ మోషన్ పిక్చర్' (మ్యూజికల్ లేదా కామెడీ) అవార్డు కూడా ఉంది. ఇలా అకాడమీ అవార్డ్స్, గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్, బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్‌లో పదికిపైగా నామినేషన్స్ దక్కించుకున్న సినిమా 'ఎమిలియా పెరెజ్' కావడం విశేషం. అంతేకాదు... గత ఏడాది మేలో జరిగిన 77వ కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'జ్యూరీ ప్రైజ్, బెస్ట్ యాక్ట్రెస్ అవార్డ్స్' వరించాయి. మరి... ఈ ఆస్కార్ అవార్డ్స్‌లో మొత్తం 13 నామినేషన్స్‌లో ఈ మూవీకి ఎన్ని అవార్డులు వస్తాయో చూడాలి. ఇక కథ విషయానికి వస్తే... ఓ మెక్సికన్ డ్రగ్ లార్డ్ తన ఐడెంటిటీని మార్చాలని ఓ లాయర్‌పై ఒత్తిడి తీసుకువస్తాడు. ఆ లాయర్ సాయంతో ట్రాన్స్‌జెండర్‌లా మారిపోతాడు. అలాగే తన భార్యాపిల్లల బాగోగుల బాధ్యతలను కూడా ఆ లాయర్‌కే అప్పగిస్తాడు. నాలుగేళ్ల తర్వాత తిరిగి తన కుటుంబాన్ని కలుసుకోవాలనుకుంటాడు. ఈ క్రమంలోనే తన భార్య మరొకరితో లైఫ్‌ను లీడ్ చేస్తుందని తెలుసుకుంటాడు. ఆ తర్వాత అతను ఏం చేస్తాడు? అన్నదే కథాంశం. జాక్వెస్ ఆడియార్డ్ ఈ సినిమాను అద్భుతంగా డైరెక్ట్ చేశాడు. ఎమిలియా పెరెజ్‌గా కార్లా సోఫియా గాస్కాన్ యాక్టింగ్ సూపర్బ్‌గా ఉంటుంది. లాయర్‌గా జోయ్ సల్డానా రోల్ కూడా ఏ మాత్రం తీసిపోనిది. గాస్కాన్‌కు ఉత్తమ నటి విభాగంలో, సల్డానాకు ఉత్తమ సహాయ నటి విభాగంలో, జాక్వెస్ ఆడియార్డ్‌కు ఉత్తమ దర్శకుడి విభాగంలో ఆస్కార్ అవార్డుల నామినేషన్స్ దక్కాయి. మరి... ఉత్తమ చిత్రంగా 'ఎమిలియా పెరెజ్' ఆస్కార్ అవార్డును ఎగరేసుకుపోతుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ.

* * *

పోప్ ఎన్నిక

రచయిత రాబర్ట్ హారిస్ నవల 'కాన్‌క్లేవ్' (2016) ఆధారంగా అదే టైటిల్‌తో పీటర్ స్ట్రగన్ రాసిన స్టోరీ ఆధారంగా ఎడ్వర్డ్ బెర్గర్ డైరెక్షన్ చేసిన పొలిటికల్ థ్రిల్లర్ మూవీ 'కాన్‌క్లేవ్'. యూఎస్ఏ, యూకే బాక్సాఫీస్‌ల వద్ద ఈ మూవీ సూపర్ వసూళ్లను రాబట్టుకోగలిగింది. రాల్ఫ్ ఫియన్నెస్, స్టాన్లీ టుస్సీ, జాన్ లిత్గో, ఇసాబెల్లా రోసెల్లిని ఈ మూవీలోని ఇతర లీడ్ రోల్స్‌లో నటించారు. కేవలం రెండు గంటల నిడివి మాత్రమే ఉండే ఈ మూవీ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగుతుంది. కథలోని థ్రిల్స్, ట్విస్ట్‌లు ఆడియన్స్‌ను ఆశ్చర్యపరుస్తాయి. థామస్ లారెన్స్ పాత్రలో రాల్ఫ్ ఫియన్నెస్ యాక్టింగ్‌ను ఆడియన్స్‌ను గుర్తుపెట్టుకుంటారు. ఇక స్టోరీ విషయానికి వస్తే... ప్రస్తుత పదవిలో ఉన్న పోప్ జాన్ పాల్ 2 హార్ట్‌ఎటాక్‌తో చనిపోతారు. దీంతో నెక్ట్స్ అధికారంలోకి రావాల్సిన పోప్ గురించి ఎన్నిక జరుగుతుంది. ఓ భవనంలో ఈ ఎన్నిక జరుగుతుంది. ఈ ఎన్నికలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయన్న ఆసక్తికర అంశాలతో ఈ మూవీ సాగుతుంది. రాజకీయం, నమ్మకం, విశ్వాసం... అనే మూడు ప్రధాన అంశాలతో ఈ మూవీ కథనం నడుస్తుంది. ఈ సినిమాకు గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్‌లో బెస్ట్ స్క్రీన్‌ప్లే అవార్డు వచ్చింది. బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్‌లో 'బెస్ట్ ఫిల్మ్, అవుట్ స్టాండింగ్ బ్రిటిష్ ఫిల్మ్' వంటి అవార్డులు వచ్చాయి. మరి... ఆస్కార్ ఉత్తమ చిత్రం అవార్డు 'కాన్‌క్లేవ్'ను వరిస్తుందా?... చూడాలి.

* * *

డైలాన్ గోస్ ఎలక్ట్రికల్

అమెరికన్ ప్రముఖ సింగర్, సాంగ్ రైటర్ బాబ్ డైలాన్ బయోగ్రాఫికల్ మ్యూజికల్ డ్రామా 'ఎ కంప్లీట్ అన్‌నోన్'. ఎలిజా వాల్డ్ రాసిన 'డైలాన్ గోస్ ఎలక్ట్రిక్!' బుక్ ఆధారంగా ఈ మూవీని డైరెక్ట్ చేశారు జేమ్స్ మాంగోల్డ్. బాబ్ డైలాన్ ఎవరిని స్ఫూర్తిగా తీసుకుని మ్యూజిక్ రంగంలోకి వచ్చారు? ఆయన వృత్తి-వ్యక్తిగత జీవితాల్లో ఎత్తుపల్లాలు... వంటి అంశాల నేపథ్యంలో ఈ మూవీ సాగుతుంది. ఈ మూవీలో బాబ్ డైలాన్‌గా తిమోతి అద్భుతంగా నటించారు. ఎడ్వర్డ్ నార్టన్, ఎల్లే ఫ్యానింగ్, మోనికా బార్బారో, బోయ్డ్ హోల్‌బ్రూక్, స్కూట్ మెక్‌నైరీ ఇతర లీడ్ రోల్స్‌లో నటించారు. ఈ మూవీ ఉత్తమ చిత్రంతో పాటు మొత్తంగా 8 విభాగాల్లో ఆస్కార్ నామినేషన్స్‌ను దక్కించుకుంది. మరి...ఫైనల్‌గా ఎన్ని అవార్డులు వస్తాయో చూడాలి.

* * *

అసాధారణ పోరాటం

అదృశ్యమైన తన భర్త ఆచూకీ, ఫ్యామిలీ సంరక్షణ కోసం ఓ మహిళ చేసే అసాధారణ పోరాటం నేపథ్యంలో సాగే పొలిటికల్ బయోగ్రాఫికల్ డ్రామా 'ఐ యామ్ స్టిల్ హియర్'. ఈ సినిమాలోని మెయిన్ లీడ్ యూనిస్ పైవా పాత్రలో బ్రెజిలియన్ నటి ఫెర్నాండా టోరెస్ తన నటనతో ఆడియన్స్‌ను కట్టిపడేశారు. ఈ సినిమాలోని ఆమె నటనకు యాక్టింగ్‌లో విభాగంలో ఈ ఏడాది ఆస్కార్ నామినేషన్ కూడా దక్కింది. అలాగే బెస్ట్ పిక్చర్, బెస్ట్ ఇంటర్‌నేషనల్ ఫీచర్ ఫిల్మ్ విభాగాల్లోనూ ఈ చిత్రానికి నామినేషన్స్ దక్కాయి. ఈ సినిమాను వాల్టర్ సల్లెస్ డైరెక్ట్ చేశారు. బ్రెజిలియన్ రచయిత మార్సెలో రూబెన్స్ పైవా రాసిన 'ఐయామ్ స్టిల్ హియర్' బుక్ ఆధారంగా ఈ సినిమా తీశారు. ఈ చిత్రానికి నిర్మాత కూడా ఆయనే. ఆస్కార్ చరిత్రలో ఓ బ్రెజిలియన్ నిర్మించిన మూవీ ఉత్తమ చిత్రం విభాగంలో నామినేషన్ దక్కించుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఒకవేళ ఈ సినిమాకు అవార్డు వస్తే అది ఆస్కార్ హిస్టరీలో ఓ రికార్డుగా నిలిచిపోతుంది.

* * *

ఓ ఆర్కిటెక్ట్ వలస జీవితం


ఆస్కార్ అవార్డ్స్‌లోని ప్రధాన విభాగాలైన 'ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకుడు' నామినేషన్స్‌తో సహా మొత్తం పది నామినేషన్లతో అందరి దృష్టినీ ఆకర్షించింది 'ది బ్రూటలిస్ట్' చిత్రం. బ్రాడీ కార్బెట్ డైరెక్షన్‌లోని ఈ పీరియాడికల్ ఫిల్మ్‌లో అడ్రియన్ బ్రోడీ, ఫెలిసిటీ జోన్స్, గై పియర్స్, జో ఆల్విన్‌లు ప్రధాన పాత్రల్లో నటించారు. కొన్ని కారణాల వల్ల కుటుంబానికి దూరమై, యూరప్ నుంచి అమెరికా వలస వెళ్లిన ఓ ప్రతిభావంతుడైన ఆర్కిటెక్ట్ అక్కడ ఎలాంటి కష్టాలు అనుభవించాడు? ఎలాంటి అవమానాలను ఎదుర్కొని, తిరిగి తన వ్యక్తిగత జీవితాన్ని, వృత్తి జీవితాన్ని ఎలా పునరుద్ధరించుకోగలిగాడు? తన భార్యను మళ్లీ తిరిగి ఏ విధమైన పరిస్థితుల్లో కలుసుకోగలిగాడు? అనే అంశాల నేపథ్యంలో ఈ సినిమా కథనం సాగుతుంది. ఆర్కిటెక్ట్‌గా అడ్రియన్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చాడు. 78వ బ్రిటిష్ ఫిల్మ్ అకాడమీ అవార్డ్స్‌లో ఈ చిత్రం నాలుగు అవార్డులను దక్కించుకుంది. అలాగే ఈ ఏడాది జరిగిన 82వ గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్‌లో ప్రధాన విభాగమైన 'బెస్ట్ మోషన్ పిక్చర్' అవార్డుతో కలిపి మూడు అవార్డులను గెలుచుకుంది. ఇంకా 2024లో విడుదలైన అమెరికన్ ఫిల్మ్స్ టాప్ టెన్‌లో 'ది బ్రూటలిస్ట్' చిత్రం కూడా ఒకటి. మరి... ఈ 'ది బ్రూటలిస్ట్' ఆస్కార్ ఉత్తమ చిత్రంగా నిలుస్తుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ.

* * *

అనోరా ప్రేమకథ

న్యూయార్క్‌లోని క్లబ్‌లో అనోరా ఓ వేశ్యగా పని చేస్తుంటుంది. సంపన్న కుటుంబానికి చెందిన ఓ అబ్బాయి అనోరాను ఇష్టపడతాడు. అనోరా కూడా ఆ అబ్బాయితో ప్రేమలో పడుతుంది. ఇద్దరూ ప్రేమించుకుంటారు. ఇంతలో ఈ విషయం మెక్సికోలో ఉన్న అబ్బాయి తండ్రికి తెలుస్తుంది. ఆ తర్వాత ఏం జరిగింది? అనోరా జీవితం ఏ విధంగా ప్రభావితమైంది? అన్నది క్లుప్తంగా 'అనోరా' సినిమా కథాంశం. అనోరాగా టైటిల్ రోల్‌లో మైకీ మాడిసన్ పెర్ఫార్మెన్స్‌ను ఇరగదీశారు. ఈ నటన ఆమెకు ఆస్కార్ నామినేషన్‌ను కూడా తెచ్చిపెట్టింది. మాడిసన్ నుంచి మంచి నటనను రాబట్టుకున్న ఈ చిత్రదర్శకుడు సీన్ బేకర్‌కు కూడా ఆస్కార్ దర్శకుడి విభాగంలో నామినేషన్ దక్కింది. గత ఏడాది జరిగిన కాన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రతిష్ఠాత్మకమైన పామ్ డిఓర్ అవార్డు ఈ అమెరికన్ 'అనోరా' సినిమాకు దక్కింది. మరి... ఆస్కార్ ఉత్తమ చిత్రంగా అనోరా అవార్డును గెలిచి, ఔరా... అనిపిస్తుందా? ఏమో చూడాలి.





* * *

ఇద్దరు మిత్రులు

ఉత్తమ చిత్రం విభాగంతో పాటు పది నామినేషన్స్‌ను సొంతం చేసుకుంది అమెరికన్ మ్యూజికల్ ఫాంటసీ మూవీ 'వికెడ్'. స్టీఫెన్ స్క్వార్జ్ - విన్నీ హోల్జ్‌మ్యాన్‌ల స్టేజ్ షో 'వికెడ్ ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ది విచెస్ ఆఫ్ ఓజ్' అనే స్టేజీ డ్రామా ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. జాన్.ఎమ్.చు ఈ సినిమాకు దర్శకుడు. సింథియా ఎరివో, అరియానా గ్రాండే, జోనాథన్ బెయిలీ ఈ సినిమాలో లీడ్ రోల్స్ చేశారు. ఇద్దరు స్నేహితుల మధ్య ఏర్పడిన అపార్థాలు, వారి జీవితాలను ఎలా ప్రభావితం చేశాయి? అనే పాయింట్ ఆఫ్ వ్యూలో ఈ సినిమా కథనం ఉంటుంది. ఎల్ఫాబాగా సింథియా, గ్లిండాగా అరియానాలు ఇద్దరు మంచి నటనను కనబరిచారు. సింథియాకు ఉత్తమ నటి విభాగంలో నామినేషన్ దక్కగా, అరియానాకు ఉత్తమ సహాయ నటిగా నామినేషన్ దక్కింది. వీరి స్నేహానికి ఆస్కార్ ఉత్తమ చిత్రం అవార్డు వరిస్తుందా? ఆస్కార్ ఓటర్స్‌ను మెప్పించిందా? చూడాలి.

* * *

స్నేహం కోసం...

అమెరికన్ నవలా రచయిత కోల్సన్ వైట్‌హెడ్ రాసిన 'ది నికెల్ బాయ్స్' పుస్తకం ఆధారంగా రూపొందిన అమెరికన్ హిస్టారికల్ మూవీ 'నికెల్ బాయ్స్'. రామెల్ రాస్ డైరెక్ట్ చేశారు. ఏతాన్ హెరిస్సే, బ్రాండన్ విల్సన్ నటించారు. ఉన్నత చదువులు చదవాలనుకున్న ఎల్వుడ్ (ఏతాన్) ఓ శిక్ష కారణంగా కఠినమైన నిబంధనలు ఉన్న ఓ కళాశాలకు వెళ్తాడు. అక్కడ టర్నర్ (బ్రాండన్)తో స్నేహం ఏర్పడుతుంది. ఆ తర్వాత వీరిద్దరి స్నేహం,చదువు, వీరి జీవితాలు ఏమయ్యాయి? అన్నదే ఈ చిత్రకథ. ఈ నికెల్ బాయ్స్ ఆస్కార్ బెస్ట్ పిక్చర్స్‌తో పాటు, బెస్ట్ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే విభాగంలోనూ నామినేషన్స్ దక్కించుకుంది.

* * *

పగ... ప్రేమ

2021లో వచ్చిన అమెరికన్ ఫిల్మ్ 'డ్యూన్'కు సీక్వెల్‌గా గత ఏడాది 'డ్యూన్ పార్టు 2' వచ్చింది. తిమోతీ, జెండయా, ఫెర్గుసన్ ప్రధాన పాత్రలు పోషించారు. తొలి భాగం తీసిన డెనీ విల్నేవ్‌యే రెండో భాగాన్ని కూడా డైరెక్ట్ చేశారు. శత్రువుల చేతిలో తండ్రి మరణించిన తర్వాత తల్లి జెస్సికా (రెబెక్కా ఫెర్గూసన్)తో మరో గ్రహానికి వస్తాడు పాల్ అట్రీడియస్ (తిమోతీ). తమ రక్షకుడి కోసం ఆ గ్రహం వాసులు ఎప్పట్నుంచో ఎదురు చూస్తుంటారు. ఇదే అదనుగా తన కొడుకు అట్రిడియస్‌యే ఆ రక్షకుడు అని, ఆ గ్రహం వాసులను నమ్మించేందుకు ప్రయత్నిస్తుంది జెస్సికా. కానీ ఇది అట్రీడియస్‌కు ఇష్టం ఉండదు. పైగా చాని(జెండయా)తో ప్రేమలో పడతాడు. ఈ లోపు తన తండ్రిని చంపినవారే, అట్రిడియస్‌కి మళ్లీ తారసపడతారు. మరి... అట్రిడియస్ పగ తీర్చుకున్నాడా? అన్నది 'డ్యూన్ 2' స్టోరీ. ఈ సినిమాకు ఐదు ఆస్కార్ నామినేషన్స్ దక్కాయి. వీటిలో ఉత్తమ చిత్రం విభాగం కూడా ఉంది. ఇక ఫ్రాంక్ హెర్బర్ట్ రాసిన 'డ్యూన్' పుస్తకం ఆధారంగా 'డ్యూన్' ఫ్రాంచైజీ సైన్స్‌ఫిక్షన్ మూవీస్ రూపొందుతున్న సంగతి తెలిసిందే.

ఈ పది చిత్రాల్లో ఆస్కార్ ఉత్తమ చిత్రంగా ఏ మూవీ నిలుస్తుందనే ప్రశ్నకు వచ్చే నెల 2న తెరపడుతుంది.

- ముసిమి శివాంజనేయులు

ఓటీటీకి ఓకే



బాలీవుడ్ హీరోయిన్ పరిణీతీ చోప్రా డిజిటల్ ఎంట్రీ ఖరారైపోయింది. హిందీలో ఓ సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌కు ఓకే చెప్పారామె. తాహిర్ రాజ్ బాసిన్, అనూప్ సోనీ, జెన్నిఫర్ వింగెట్, చైతన్య చౌదరి ఇతర లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. 'రంగ్ దే బసంతి, స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్' వంటి సినిమాలకు రైటర్‌గా, 'కుర్బాన్, అంగ్లీ' సినిమాలకు దర్శకుడిగా పని చేసిన రెన్సిల్ డి. సిల్వా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. సిద్ధార్థ్ పి. మల్హోత్రా, సప్నా మల్హోత్రా ఈ సిరీస్‌ను నిర్మిస్తున్నారు. ఆల్రెడీ చిత్రీకరణ మొదలైంది. సిమ్లా నేపథ్యంలో సాగే సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ ఇది. ''నా తొలి వెబ్ సిరీస్ చిత్రీకరణలో పాల్గొంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది'' అని పేర్కొన్నారు పరిణీతి.

మజాకాని ఎంజాయ్ చేస్తారు

- సందీప్ కిషన్



• రాజేశ్, అనిల్ సుంకర, త్రినాథరావు, రీతూ, సందీప్, అన్షు, ప్రసన్న

''పిల్లలు, పెద్దలు థియేటర్స్‌కు వెళ్లి, నవ్వుకోవాలనే ఉద్దేశంతో 'మజాకా' సినిమా చేశాం. ఆడియన్స్ థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేస్తున్నారు. చివర్లో ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతున్నారు. సినిమా జనాల్లోకి వెళ్లింది. థియేటర్స్‌కు వెళ్లి ఈ సినిమా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. పైసా వసూల్ సినిమా ఇది'' అని హీరో సందీప్ కిషన్ అన్నారు. సందీప్ కిషన్ హీరోగా నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో రూపొందిన సినిమా 'మజాకా'. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్ పతాకాలపై రాజేశ్ దండా నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 26న విడుదలైంది. ఈ మూవీ థ్యాంక్స్ మీట్‌లో నక్కిన త్రినాథరావు మాట్లాడుతూ– ''ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే సినిమా 'మజాకా'. ఆడియన్స్‌ను నవ్వించాలన్న మా ప్రయత్నంలో సక్సెస్ అయ్యాం'' అని తెలిపారు. ''మజాకా' నవ్వుల కోసమే... లాజిక్స్ కోసం కాదు. మేము ఆశించిన రెస్పాన్స్ వస్తున్నందుకు హ్యాపీ '' అని తెలిపారు నిర్మాత అనిల్ సుంకర. ''మజాకా' మా లైఫ్‌లో హ్యాపీయస్ట్ మెమొరీ'' అన్నారు రైటర్ ప్రసన్నకుమార్. ''గత ఏడాది ఫిబ్రవరిలో 'ఊరు పేరు భైరవకోన'తో హిట్ సాధించాం. ఈ ఇయర్ ఫిబ్రవరిలో 'మజాకా'తో హిట్ కొట్టాం'' అన్నారు రాజేశ్ దండా. రీతూ వర్మ, అన్షు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు రామ్ అబ్బరాజు, దర్శకుడు వీఐ ఆనంద్ అతిథులుగా పాల్గొని, 'మజాకా' విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

బిజినెస్ రీల్

10 నిముషాల్లో యాపిల్ ఉత్పత్తుల డెలివరీ



న్యూఢిల్లీ: క్విక్ కామర్స్ రంగంలో ఉన్న బ్లింకిట్ 10 నిముషాల్లో యాపిల్ ఉత్పత్తుల డెలివరీ సేవలను ప్రారంభించింది. మ్యాక్‌బుక్ ఎయిర్, ఐప్యాడ్, ఎయిర్‌పాడ్, యాపిల్ వాచ్, యాక్సెసరీస్‌ను కస్టమర్లు బ్లింకిట్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. హైదరాబాద్‌తోపాటు ఢిల్లీ–ఎన్‌సీఆర్, ముంబై, పుణే, లక్నో, అహ్మదాబాద్, చండీగఢ్, చెన్నై, జైపూర్, బెంగళూరు, కోల్‌కతలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని కంపెనీ తెలిపింది.

ఎపిక్ వరల్డ్ నుంచి కొత్త ఇండెక్స్

ఎంటర్‌ప్రెన్యూరల్ హౌస్‌హోల్డ్స్ ఇండియా ఇండెక్స్ ఆవిష్కరణ



ముంబై: ఎపిక్ వరల్డ్ తాజాగా ఎంటర్‌ప్రెన్యూరల్ హౌస్‌హోల్డ్స్ ఇండియా(ఈహెచ్‌ఐ) ఇండెక్స్‌ను ఆవిష్కరించింది. మార్నింగ్‌స్టార్ ఇండెక్సెస్‌తో కలసి రూపొందించిన ఈ సూచీలో ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, బంధన్ బ్యాంక్, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తదితరాలకు చోటు కల్పించింది. తద్వారా 34 లిస్టెడ్ సంస్థల పనితీరును ట్రాక్ చేసేందుకు వీలుంటుందని ఎపిక్ వరల్డ్ పేర్కొంది. ఇండెక్సుకు ప్రాతినిధ్యం వహించే కంపెనీల ఉమ్మడి మార్కెట్ క్యాపిటలైజేషన్(విలువ) 115 బిలియన్ డాలర్లుగా వెల్లడించింది. వార్షిక ప్రాతిపదికన ఐదేళ్లలో ఆదాయం 22 శాతం చొప్పున పుంజుకున్నట్లు తెలియజేసింది.

విప్రో వెంచర్స్‌కు విప్రో దన్ను

రూ. 1,740 కోట్ల పెట్టుబడులు



న్యూఢిల్లీ: ఐటీ సేవల దిగ్గజం విప్రో తాజాగా విప్రో వెంచర్స్‌లో 20 కోట్ల డాలర్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు పేర్కొంది. తద్వారా టెక్నాలజీ ఆవిష్కరణల విభాగంలో స్టార్టప్‌లకు నిధులు సమకూర్చేందుకు మద్దతివ్వనుంది. దీంతో దశాబ్దంక్రితం కార్యకలాపాలు ప్రారంభించిన విప్రో వెంచర్స్‌లో విప్రో నాలుగోసారి నిధులను సమకూర్చనుంది. వెరసి తొలి దశ నుంచి మధ్యస్థాయి వరకూ స్టార్టప్‌లలో పెట్టుబడులను వేగవంతం చేసే లక్ష్యంతో ఉన్నట్లు విప్రో తెలియజేసింది. స్టార్టప్‌లు తొందరగా ఎదిగేందుకు తమ కట్టుబాటును తాజా పెట్టుబడులు స్పష్టం చేస్తున్నట్లు వివరించింది. నూతన ఆవిష్కరణలలో ఐటీ పరిశ్రమ సహకారానికి మద్దతివ్వనున్నట్లు తెలియజేసింది.

ఏఐకి కంపెనీల జై

- నిపుణుల కొరతతోనే సమస్య
- మానవ వనరుల ప్రొఫెషనల్స్ వెల్లడి
- లింక్డ్‌ఇన్ నివేదిక

న్యూఢిల్లీ: దేశీయంగా చాలా కార్పొరేట్ కంపెనీలు కృత్రిమ మేధ (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నాయి. అయితే, ఈ టెక్నాలజీ సామర్థ్యాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేగలిగే నిపుణుల కొరత పెద్ద సమస్యగా ఉంటోంది. ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫాం లింక్డ్‌ఇన్ నిర్వహించిన సర్వే నివేదికలో ఈ అంశాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం తమకు వచ్చే దరఖాస్తుల్లో, ఉద్యోగానికి కావాల్సిన అర్హతలన్నీ ఉండే దరఖాస్తులు సగానికన్నా తక్కువగా ఉంటున్నాయని దేశీయంగా 54 శాతం మంది హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్‌ఆర్) ప్రొఫెషనల్స్ వెల్లడించారు. సరైన సాంకేతిక నైపుణ్యాలున్న వారిని (61 శాతం మంది), సాఫ్ట్ స్కిల్స్ ఉన్న వారిని (57 శాతం మంది) దొరకపుచ్చుకోవడం నియమాకాలపరంగా అతి పెద్ద సవాలుగా ఉంటోందని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఇంజినీరింగ్ వంటి టెక్నికల్/ఐటీ నైపుణ్యాలు (44 శాతం), ఏఐ నైపుణ్యాలు (34 శాతం), కమ్యూనికేషన్ .. సమస్యల పరిష్కార నైపుణ్యాలు (33) గల అభ్యర్థులు అతి కష్టం మీద దొరుకుతున్నారు. అర్హులైన అభ్యర్థులు దొరక్కపోవడంతో హైరింగ్ ప్రక్రియ విషయంలో కంపెనీలు మరింత ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఉద్యోగానికి కావాల్సిన అర్హతల్లో కనీసం 80 శాతం ఉన్న అభ్యర్థులనే పరిగణనలోకి తీసుకుంటామని 55 శాతం మంది, వారినే హైరింగ్ చేసుకుంటామని 54 శాతం మంది హెచ్‌ఆర్ నిపుణులు తెలిపారు. సర్వే డేటా, లింక్డ్‌ఇన్ ప్లాట్‌ఫాంలో వివరాల విశ్లేషణ ఆధారంగా రిపోర్ట్ తయారైంది. 1,991 మంది సీ-సూట్ ఎగ్జిక్యూటివ్‌లతో పాటు వెయ్యి మందికి పైగా ఉద్యోగులుండే సంస్థలకు సంబంధించి 300 మంది పైచిలుకు చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్స్ ఈ సర్వేలో పాల్గొన్నారు.

నివేదికలోని మరిన్ని ముఖ్యాంశాలు ..

- నియామకాల తీరుతెన్నులను, ప్రతిభావంతులకు శిక్షణనివ్వడం మొదలైన అంశాలను ఏఐ సమూలంగా మార్చేస్తోంది. అయితే ఏఐని కేవలం ఆషామాషీగా వినియోగించుకోవడం వల్ల ఉపయోగం లేదు. వ్యాపార వృద్ధికి దాన్ని ఉపయోగించుకోవడం కీలకం. చాలా మటుకు కంపెనీలు ఏఐ సాధనాలను తయారు చేసుకోవడంపైనే భారీగా పెట్టుబడులు కుమ్మరిస్తున్నాయని, కానీ వాటిని పూర్తి స్థాయిలో వినియోగించగలిగే సరైన నిపుణులు అంతగా ఉండటం లేదని నివేదిక వివరించింది. దీనితో గేమ్ చేంజింగ్ అవకాశం చేజారిపోతోందని పేర్కొంది.
- దీన్ని అధిగమించాలంటే వ్యాపార సంస్థలు నియామకాల విషయంలో నైపుణ్యాలకు ప్రాధాన్యతనిచ్చే ధోరణితో వ్యవహరించాల్సి ఉంటుంది. ఎందుకంటే కొత్త ఆవిష్కరణలకు ఏఐ ఒక సాధనంగా ఉపయోగపడినప్పటికీ, సృజనాత్మకత, కమ్యూనికేషన్, భాగస్వామ్యం వంటి మానవ నైపుణ్యాలవల్లే పోటీ సంస్థల కన్నా మెరుగ్గా కంపెనీలు పురోగమించగలవు.
- నైపుణ్యాల్లో అంతరాలను భర్తీ చేసేందుకు భారతీయ కంపెనీలు శిక్షణపై మరింతగా దృష్టి పెట్టాలి. ఏఐ గురించి నేర్చుకోవడం, అభివృద్ధి చేయడంపై ఇన్వెస్ట్ చేస్తే .. వినియోగం పెరగడానికి ఉపయోగపడుతుంది.



హెల్త్‌కేర్ ఏఐతో జీడీపీకి ఊతం

- 2025లో 30 బిలియన్ డాలర్ల వరకు జత
- ఇన్‌ఫ్రా పరిమితులు అధిగమించాలి, సిబ్బందికి శిక్షణనివ్వాలి
- డెలాయిట్ నివేదిక

న్యూఢిల్లీ: ఆరోగ్య సంరక్షణలో కృత్రిమ మేధని (ఏఐ) విస్తృతంగా ఉపయోగించడం వల్ల స్థూల దేశీయోత్పత్తికి (జీడీపీ) 2025లో మరో 25–30 బిలియన్ డాలర్ల విలువ జత కాగలదని కన్సల్టెన్సీ సంస్థ డెలాయిట్ ఒక నివేదికలో తెలిపింది. ప్రభుత్వం తోడ్పాటు అందిస్తున్న ఇండియాఏఐ మిషన్, డిజిటల్ వ్యక్తిగత డేటా భద్రత చట్టం 2023 మొదలైనవి డిజిటల్ హెల్త్‌కేర్ వ్యవస్థకు ఊతమిస్తున్నాయని వివరించింది. నివేదిక ప్రకారం ఆరోగ్య సంరక్షణ విభాగంలో ఏఐ వినియోగం 40 శాతం పైగా ఉంటోంది. ఇది ఎఫ్ఎంసీజీ (30 శాతం), తయారీ (25 శాతం) కన్నా అధికం కావడం గమనార్హం. ఏఐ ఆధారిత వైద్యపరీక్షలు, మెడ్‌టెక్ ఆవిష్కరణలు, డిజిటల్ హెల్త్ రికార్డులు తదితర అంశాల కారణంగా భారతీయ డిజిటల్ హెల్త్‌కేర్ వ్యవస్థ చాలా వేగంగా వృద్ధి చెందుతోందని డెలాయిట్ ఇండియా లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ ఇండస్ట్రీ లీడర్ జయ్‌దీప్ ఘోష్ తెలిపారు. అయితే, ఏఐ సామర్థ్యాలను పూర్తిగా ఉపయోగించుకోవాలంటే నియంత్రణ విధానాలు, సిబ్బందికి శిక్షణ, మౌలిక సదుపాయాలపరమైన పరిమితులు మొదలైన సవాళ్లను అధిగమించాల్సిన అవసరం ఉంటుందని పేర్కొన్నారు. మరిన్ని పెట్టుబడులు, పురోగామి పాలసీలపై దృష్టి పెట్టడం ద్వారా ఏఐ ఆధారిత హెల్త్‌కేర్ విభాగంలో భారత్ అంతర్జాతీయంగా అగ్రగామిగా ఎదగవచ్చని ఘోష్ చెప్పారు.

బ్యాంకింగ్‌తో పోలిస్తే పురోగతి నెమ్మదే..

ఏఐ కొత్త పుంతలు తొక్కుతున్నప్పటికీ బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగాలతో పోలిస్తే హెల్త్‌కేర్‌లో కృత్రిమ మేధ వినియోగం చాలా నెమ్మదిగా ఉంటోందని నివేదిక తెలిపింది. డేటా భద్రతపై అనుమానాలు, బహుళ నియంత్రణ సంస్థలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు పరిమితంగా ఉండటం, ఏఐలో శిక్షణ పొందిన నిపుణుల కొరత తదితర అంశాలు ఇందుకు కారణమని వివరించింది. సర్జికల్ కన్జూమబుల్స్ విభాగంలో భారత్ నికరంగా ఎగుమతిదారుగానే ఉంటున్నప్పటికీ హైటెక్ వైద్య పరికరాల కోసం ఇంకా దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోందని నివేదిక వివరించింది. దేశీయంగా తయారీని పెంచుకోవాల్సిన ఆవశ్యకతను ఇది సూచిస్తోందని పేర్కొంది. శిక్షణ, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు, పాలసీపరమైన సంస్కరణలతో ఏఐ వినియోగం మరింత వేగవంతం కాగలదని వివరించింది. ఇది సాంకేతికంగా అధునాతనమైన, స్వయం సమృద్ధి గల ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు బాటలు వేస్తుందని తెలిపింది.



రూ.10 లక్షల పెట్టుబడితో 'సిఫ్'

- కార్యాచరణ ప్రకటించిన సెబీ
- ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి



న్యూఢిల్లీ: ప్రత్యేక పెట్టుబడి పథకాలకు సంబంధించి (సిఫ్) సెబీ నిబంధనల కార్యచరణను ప్రకటించింది. ఏప్రిల్ 1 నుంచి సిఫ్ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. మ్యూచువల్ ఫండ్స్‌లో కనీసం రూ.250 నుంచి ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్)లో అయితే పెట్టుబడికి కనీసం రూ.50 లక్షల ఉండాలి. ఈ రెండింటికి మధ్య ఉన్న అంతరాన్ని భర్తీ చేస్తూ.. అధిక పెట్టుబడి పెట్టే సామర్థం, రిస్క్ తీసుకునే ఇన్వెస్టర్ల కోసం సెబీ స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (సిఫ్)ను ప్రవేశపెట్టడం గమనార్హం. అన్ని రకాల సిఫ్ కేటగిరీల్లో ఇన్వెస్టర్లు కనీసం రూ.10 లక్షలు ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్), సిస్టమ్యాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్ (ఎస్‌డబ్ల్యూపీ), సిస్టమ్యాటిక్ ట్రాన్స్‌ఫర్ ప్లాన్ (ఎస్‌టీపీ) సాధనాలను వినియోగించుకోవచ్చు. మొత్తం మీద పెట్టుబడి విలువ రూ.10 లక్షలకుపైనే ఉండాలి. మార్కెట్ పతనం కారణంగా రూ.10లక్షల్లోపునకు వచ్చేస్తే, మిగిలిన మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు. సిఫ్‌లో 25 శాతం మేర డెట్‌లో పెట్టుబడి పెట్టొచ్చు. బ్యాండ్ 1 నుంచి 5 వరకు మొత్తం ఐదు స్థాయిల్లో రిస్క్‌ను సెబీ వర్గీకరించింది. ప్రస్తుత మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు సెబీ నుంచి అనుమతి తీసుకుని సిఫ్‌లను ప్రారంభించొచ్చు. ఇందుకు నిర్దేశిత అర్హత ప్రమాణాలను పాటించాల్సి ఉంటుంది. కనీసం మూడేళ్లకు పైగా కార్యకలాపాలతో, రూ.10,000 కోట్ల నిర్వహణ ఆస్తులు కలిగినవి దరఖాస్తు చేసుకోవచ్చు. మరో మార్గంలో కనీసం 10 ఏళ్ల ఫండ్ నిర్వహణలో అనుభవం ఉండి, కనీసం రూ.5,000 కోట్లకు పైగా ఆస్తులను నిర్వహించిన చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్‌ను సిఫ్‌కు నియమించడం ద్వారా వీటి నిర్వహణకు అనుమతి కోరొచ్చని సెబీ ప్రకటించింది.

డీటీహెచ్ లైసెన్సింగ్ ఫీజును తక్షణం తగ్గించాలి

డిష్ టీవీ సీఈవో మనోజ్ దోభాల్



న్యూఢిల్లీ: ప్రస్తుతం ఏజీఆర్‌లో (సవరించిన స్థూల ఆదాయం) 8 శాతంగా ఉన్న డీటీహెచ్ లైసెన్సింగ్ ఫీజుని 3 శాతానికి తగ్గించాలన్న టెలికం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ సిఫార్సులను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిష్ టీవీ సీఈవో మనోజ్ దోభాల్ కోరారు. సవాళ్లతో సతమతమవుతున్న డీటీహెచ్ పరిశ్రమ దీర్ఘకాలికంగా నిలదొక్కుకునేందుకు, వృద్ధి చెందేందుకు ఇవి దోహదపడతాయని, వీటిపై సత్వరం చర్యలు తీసుకోవాలని కేంద్ర సమాచార, ప్రసార శాఖకు విజ్ఞప్తి చేశారు. ట్రాయ్ సిఫార్సులను అమలు చేయడం వల్ల మరిన్ని పెట్టుబడులు వస్తాయని, కొత్త ఆవిష్కరణలకు ఊతం లభిస్తుందని, వినియోగదారులకు నాణ్యమైన సరీ్వసులు లభిస్తాయని మనోజ్ చెప్పారు. సర్వీస్ ప్రొవైడర్లు, పే టీవీ వ్యవస్థ మనుగడకు .. ఇప్పుడున్న లైసెన్సింగ్ విధానాలు ప్రతిబంధకాలుగా ఉన్నాయని పేర్కొన్నారు.

పీవీల వృద్ధి 4-7 శాతం

2025-26పై ఇక్రా అంచనాలు



న్యూఢిల్లీ: ప్యాసింజర్ వెహికిల్స్ (పీవీ) విక్రయాల్లో దేశవ్యాప్తంగా 2025–26 ఆర్థిక సంవత్సరంలో 4–7 శాతం వృద్ధి అంచనా వేస్తున్నట్టు రేటింగ్స్ ఏజెన్సీ ఇక్రా తెలిపింది. డిమాండ్‌ను నడిపించే విభాగాలు తటస్థంగా లేదా అనుకూలంగా ఉంటాయని వివరించింది. 'ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 2023–24లో 42 లక్షల యూనిట్ల ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆటోమొబైల్ తయారీదారుల స్థిర ఉత్పత్తి కారణంగా హోల్‌సేల్స్ స్థిరంగా ఉన్నాయి. అయితే తగ్గుతున్న రీప్లేస్‌మెంట్ డిమాండ్, అధిక ఇన్వెంటరీ స్థాయిల నేపథ్యంలో పరిశ్రమ పరిమాణ వృద్ధి దాదాపు 2 శాతం వద్ద నిరాడంబరంగా ఉంది. ద్విచక్ర వాహనాల విభాగంలో 2024–25లో 11–14 శాతం వృద్ధి నమోదు కావొచ్చు. ఇది వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6–9 శాతం ఉండొచ్చు. మెరుగైన వర్షపాతం కారణంగా కొన్ని నెలలుగా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమకు మంచి మద్దతు లభిస్తోంది. రబీ సాగు ఇప్పటివరకు ఆరోగ్యంగా ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ బాగా పెరుగుతుందని అంచనా. దేశీయ వాణిజ్య వాహన పరిశ్రమ 2025–26లో స్వల్ప వృద్ధి నమోదు చేస్తుంది. ప్రభుత్వ పాత వాహనాలను తప్పనిసరిగా తుక్కుగా చేయడం, రీప్లేస్‌మెంట్ డిమాండ్ బస్‌ల విక్రయాల్లో వృద్ధిని పెంచుతాయి. ఎలక్ట్రిక్ త్రీవీలర్ల జోరు, ఈ–కామర్స్‌లో మందగమనంతో తేలిక పాటి వాణిజ్య వాహనాల వృద్ధి తక్కువగా ఉంటుంది. మధ్య, భారీ వాణిజ్య వాహనాలు; తేలికపాటి వాణిజ్య వాహనాలు, బస్‌లు 2025–26లో వరుసగా 0–3 శాతం, 3–5, 8–10 శాతం దూసుకెళ్తాయని అంచనా' అని ఇక్రా తెలిపింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

28-2-2025	
విశాఖ	482-00
చిత్తూరు	493-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	480-00
విజయవాడ	485-00
రిటైల్ ధర (డజను)	60.00
హైదరాబాద్	445-00
వరంగల్	447-00
రిటైల్ ధర	5.05

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
SHRIRAMFIN	604	5.18
BAJAJFINSV	1,920.10	2.4
BAJFINANCE	8,660.75	2.03
HINDALCO	630.5	1.78
SUNPHARMA	1,642.00	1.76

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
ULTRACEMCO	10,450.00	-4.69
TRENT	4,780.00	-3.63
BAJAJ-AUTO	8,195.00	-2.65
TATAMOTORS	647.75	-2.09
M&M	2,720.00	-2.08

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	4,179
ఎన్ఎస్ఈ	94,080
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	3,67,936
ఎఫ్ఐఐ	- 557
డీఐఐ	+ 1,170

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	70.19 (రాత్రి 11.30కు)	$ 68.62 (క్రితం ముగింపు)
బ్రెంట్	73.43 (రాత్రి 11.30కు)	$ 72.07 (క్రితం ముగింపు)

యువత ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం

- డాలర్ పెట్టుబడిపై ఎన్నో రెట్ల ప్రతిఫలం
- కేంద్ర ఆరోగ్య శాఖ నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు యుక్తవయస్కుల ఆరోగ్య సంరక్షణ కోసం మరిన్ని నిధులు వెచ్చించాలని, ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదిక సూచించింది. తద్వారా ప్రతీ డాలర్ వ్యయంపై 4.6 నుంచి 71.4 డాలర్ల స్థాయిలో ప్రతిఫలం లభిస్తుందని అంచనా వేసింది. ఇందుకోసం ప్రభుత్వం, ప్రవేటు రంగం నుంచి సహకారం అవసరమని సూచించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, మేటర్నల్, న్యూబోర్న్ అండ్ చైల్డ్ హెల్త్ (పీఎంఎన్‌సీహెచ్) సహకారంతో ఈ నివేదిక రూపొందించింది. యుక్త వయస్కుల (కౌమారదశ/10–19 ఏళ్లు) ఆరోగ్యంపై చేసే పెట్టుబడులతో జీడీపీ ఏటా 10 శాతం మేర పుంజుకుంటుందని అంచనా వేసింది. హెచ్‌పీవీ టీకా, టీబీ చికిత్స, మయోపియా గుర్తింపు–చికిత్సకు 2024–2035 మధ్య ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొంది. 2024–2050 మధ్య కాలంలో విద్య, ఉపాధి, బాల్య వివాహాల తగ్గింపు, రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టాలని సూచించింది. ఇలా యుక్త వయస్కుల ఆరోగ్యంపై చేసే పెట్టుబడులతో పెద్ద ఎత్తున ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయని అభిప్రాయపడింది.

దేశ భవిష్యత్తులో కీలక పాత్ర..

''ఈ తరహా భవిష్యత్ పెట్టుబడులు దేశ జీడీపీని సగటున ఏటా 10 శాతం మేర పెరిగేలా చేస్తాయి. ప్రభుత్వం, ప్రైవేటు రంగం, పౌర సమాజం, కమ్యూనిటీలు, కుటుంబాలు కలసి ఏటా ఇందుకోసం చేసే 33 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఏటా 476 బిలియన్ డాలర్ల ప్రయోజనాలు ఒనగూడతాయి''అని ఈ నివేదిక తెలిపింది. ఆరోగ్యం, విద్య, బాల్య వివాహాలను అరికట్టడంపై చేసే ప్రతీ డాలర్ పెట్టుబడికి 4.6 డాలర్ల నుంచి 71.4 డాలర్ల వరకు ప్రతిఫలం వస్తుందని పేర్కొంది.

కీలక ఖనిజాలపై భారత్ దృష్టి

కాంగో, జాంబియా, టాంజానియా, ఆస్ట్రేలియాలో మైనింగ్‌కు ఆసక్తి



న్యూఢిల్లీ: కీలక ఖనిజాల(మినరల్స్)తోకూడిన ఆస్తుల మైనింగ్‌కు ఆసక్తిగా ఉన్నట్లు గనుల శాఖ కార్యదర్శి వీఎల్ కాంతా రావు పేర్కొన్నారు. కాంగో, జాంబియా, టాంజానియా, ఆస్ట్రేలియా తదితర దేశాలలో అవకాశాలను అన్వేషిస్తున్నట్లు ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. కాబిల్‌తో ఆస్ట్రేలియా ప్రభుత్వం కలసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ బాటలో దేశీ కంపెనీల కోసం కాంగో, టాంజానియా తదితర కొన్ని దేశాలలో కీలక ఖనిజ ఆస్తులను వెలికి తీసేందుకు పనిచేస్తున్నట్లు తెలియజేశారు. కాపర్, లిథియం, నికెల్, కోబాల్ట్ తదితరాలను అత్యంత ప్రాధాన్యతగల ముడిసరుకులుగా పేర్కొన్నారు. వేగవంత వృద్ధిలో ఉన్న శుద్ధ ఇంధన టెక్నాలజీలకు ఇవి బూస్టనివ్వగలని పేర్కొన్నారు. గాలి మరలు(విండ్ టర్బయిన్లు), ఎలక్ట్రిక్ వాహనాలు, వాటి బ్యాటరీల తయారీ ఎలక్ట్రిసిటీ నెట్‌వర్క్స్ తదితరాలలో వీటి వినియోగం విస్తరిస్తున్నట్లు వివరించారు. ఈ బాటలో కోల్ ఇండియా, ఎన్ఎండీసీ, ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్ తదితర పీఎస్‌యూ దిగ్గజాలు కాబిల్‌తో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. తద్వారా ఆస్ట్రేలియాలో కీలక మినరల్ బ్లాకులను అన్వేషిస్తున్నట్లు తెలియజేశారు.

జాంబియా గ్రీన్ సిగ్నల్

కోబాల్ట్, కాపర్ అన్వేషణకు జాంబియా ప్రభుత్వం 9,000 చదరపు కిలోమీటర్ల క్షేత్రాల(గ్రీన్‌ఫీల్డ్)ను భారత్‌కు ఇచ్చేందుకు ఇటీవల అంగీకరించినట్లు రావు తెలియజేశారు. రెండు, మూడేళ్లలో ఖనిజాన్వేషణ చేపట్టనున్నట్లు, తద్వారా మైనింగ్ హక్కులను సైతం పొందనున్నట్లు పేర్కొన్నారు. దేశీ జియలాజికల్ సర్వే(జీఎస్ఐ).. భారీ డిమాండుగల లిథియం బ్లాకులను జమ్ము, కాశ్మీర్(జేఅండ్‌కే), చత్తీస్‌గఢ్‌లలో గుర్తించినట్లు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. వెరసి జేఅండ్‌కేలో లిథియం బ్లాకుల అన్వేషణకు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసేందుకు జీఎస్ఐ నిర్ణయించినట్లు తెలియజేశారు. ఏప్రిల్, మే నెలకల్లా వీటిపై స్పష్టత రానున్నట్లు వెల్లడించారు.

ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలతో ముందడుగు

- మారుతున్న ప్రపంచక్రమంలో ఇదే మంత్రం
- తద్వారా వాణిజ్యం, పెట్టుబడులు ఇతోధికం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ: భారత్ వాణిజ్యం, పెట్టుబడుల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత విస్తృతం చేసుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గందరగోళ పరిస్థితుల నేపథ్యంలో ద్వైపాక్షికవాదం కొత్త ఉత్ప్రేరకంగా కనిపిస్తుందన్నారు. బీఎస్ మంథన్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడారు. సవాళ్లతో కూడిన కాలంలో భారత్‌ను ప్రపంచ ఆర్థిక శక్తిగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్టు చెప్పారు. ''ద్వైపాక్షికవాదం ఇప్పుడు ప్రముఖ అజెండాగా మారుతోంది. చాలా దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను ఇతోధికం చేసుకోవాల్సి ఉంది. కేవలం వాణిజ్యం లేదా పెట్టుబడుల కోసమే కాదు, వ్యూహాత్మక సంబంధాల దృష్ట్యా కూడా అవసరమే. కొత్త ప్రపంచ క్రమంలో భారత్ తనకున్న టెక్నాలజీ, నిపుణుల బలంతో అంతర్జాతీయ ఆర్థిక వృద్ధికి చోదకంగా మారగలదు''అని వివరించారు. మల్టీలేటరల్ ఇనిస్టిట్యూషన్స్ క్రమంగా కనుమరుగవుతున్నాయంటూ.. వాటి పునరుద్ధరణకు చేసే ప్రతి ప్రయత్నం ఆశించిన ఫలితాన్నివ్వడం లేదన్నారు.

ప్రపంచ వాణిజ్య విధానాల్లో మార్పులు..

ప్రపంచ వాణిజ్యం పూర్తిగా మార్పునకు గురవుతోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ''మల్టీలేటరల్ ఇనిస్టిట్యూషన్లు, వాటి సేవలు ఉనికిని కోల్పోతున్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో) సమర్థంగా పని చేయడం లేదు. ప్రాధాన్య దేశం హోదా (ఎంఎఫ్ఎన్) అన్నదానికి అర్థం లేకుండా పోయింది. ప్రతి దేశం తమను ప్రత్యేకంగా చూడాలని కోరుకుంటోంది. ఒకవేళ డబ్ల్యూటీవో బలహీనపడితే లేదా మల్టీ లేటరల్ ఇనిస్టిట్యూషన్లు సమర్థవంతంగా పనిచేయకపోతే.. అప్పుడు వాణిజ్యం విషయంలో ద్వైపాక్షిక ఒప్పందాలే కీలకంగా మారతాయి''అని మంత్రి చెప్పారు.

ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలపై దృష్టి

బ్రిటన్ (యూకే) సహా పలు దేశాలతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల దిశగా భారత్ చర్చలు ప్రారంభించినట్టు మంత్రి సీతారామన్ తెలిపారు. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోనున్నట్టు తెలిపారు. 27 దేశాల సమూహం అయిన ఐరోపా యూనియన్ (ఈయూ)తోనూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం సంప్రదింపులు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. రుణ నిర్వహణ, ద్రవ్య క్రమశిక్షణ పరంగా ప్రభుత్వం మరింత కృషి చేయాల్సి ఉందన్నారు. ''సంస్కరణలన్నవి కేవలం కేంద్ర ప్రభుత్వ అజెండాగానే ఉండిపోకూడదు. ప్రతి రాష్ట్రం దీన్ని సీరియస్‌గా తీసుకోవాలి. ఈ విషయంలో రాష్ట్రాలు పోటీ పడాలని కోరుకుంటున్నాను''అని మంత్రి సీతారామన్ చెప్పారు.

పోటీతత్వాన్ని పెంచుకోవాలి

- స్వీయ శక్తి సామర్థ్యాలపై దృష్టి పెట్టాలి
- పరిశ్రమలకు వాణిజ్య మంత్రి గోయల్ పిలుపు



ముంబై: పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ సహకారంపై ఆధారపడకుండా.. తమ శక్తి సామర్థ్యాలపై దృష్టి పెట్టి, మరింత పోటీతత్వంతో ముందుకు రావాలని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. ఐఎంసీ చాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా గోయల్ మాట్లాడారు. ''ప్రభుత్వ సహకారం కోసం ఎంత కాలం పాటు చూస్తారు? లేదా సబ్సిడీలు, సహకారం, ప్రోత్సాహకాలు, అధిక దిగుమతి సుంకాలు ఎంతకాలం పాటు కోరుకుంటారు? ప్రపంచంతో రక్షణాత్మక వైఖరి ఎంత కాలం? ఈ తరహా రక్షణాత్మక మనస్తత్వం, బలహీన ఆలోచనా ధోరణి నుంచి బయటకు రావడంపై నిర్ణయం తీసుకోవాలి''అంటూ దేశీ పరిశ్రమ స్వీయ సామర్థ్యాలతో ఎదగాలన్న సంకేతం ఇచ్చారు. ఆవిష్కరణలు, తయారీ విధానాల నవీకరణ, నైపుణ్యాలు, సామర్థ్యాల నుంచే పోటీతత్వం వస్తుందన్నారు. పోటీతత్వంతో ఎదగనంత వరకు 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు నెరవేరవని, ప్రపంచంతో వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసుకోకపోతే అభివృద్ధి చెందిన దేశంగా అవతరించలేమన్న అభిప్రాయాన్ని మంత్రి వ్యక్తం చేశారు. చమురు, రక్షణ, ఆహారం వంటి కొన్ని రంగాల్లోనే కొన్ని మినహాయింపులు ఉన్నట్టు చెప్పారు. సమావేశానికి ఆలస్యంగా వచ్చిన మంత్రి పీయూష్ గోయల్.. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అల్లకల్లోల పరిస్థితుల్లో ఎన్నో ముఖ్యమైన కార్యకలాపాల నడుమ తీరిక లేకుండా ఉన్నట్టు చెప్పారు. ట్రంప్ విధానాలతో దేశాల మధ్య పెద్ద ఎత్తున చర్చలు మొదలైనట్టు తెలిపారు. భారత్–యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలను ప్రారంభించినట్టు చెప్పారు. నాణ్యత భారత్‌కు దీర్ఘకాలిక సవాలుగా ఉన్నట్టు గోయల్ గుర్తు చేశారు. ఫార్మాలో తగిన అనుమతులు ఉన్న బడా సంస్థలు చిన్న కంపెనీలకు మద్దతుగా నిలవాలని సూచించారు.

ఆదిత్య పోరాటం

కేరళ తొలి ఇన్నింగ్స్ 131/3	విదర్భ తొలి ఇన్నింగ్స్ 379 ఆలౌట్	రాణించిన నచికేత్	రంజీ ట్రోఫీ ఫైనల్



ఆదిత్య


నచికేత్

నాగ్‌పూర్: విదర్భ, కేరళ జట్ల మధ్య రంజీ ట్రోఫీ ఫైనల్ ఆసక్తికరంగా సాగుతోంది. ప్రత్యర్థిని 400లోపే కట్టడి చేసిన కేరళ జట్టు... గురువారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 39 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 131 పరుగులు చేసింది. ఆదిత్య సర్వతే (120 బంతుల్లో 66 బ్యాటింగ్; 10 ఫోర్లు) అజేయ అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. ఓపెనర్లు అక్షయ్ చంద్రన్ (14), రోహన్ కున్నుమ్మల్ (0) విఫలం కాగా... అహ్మద్ ఇమ్రాన్ (83 బంతుల్లో 37; 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. విదర్భ బౌలర్లలో దర్శన్ నల్కండే 2 వికెట్లు పడగొట్టగా... యశ్ ఠాకూర్ ఒక వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. చేతిలో 7 వికెట్లు ఉన్న కేరళ జట్టు... ప్రత్యర్థి తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 248 పరుగులు వెనుకబడి ఉంది. స్థానిక ఆటగాడైన ఆదిత్య సర్వతేతో పాటు కెప్టెన్ సచిన్ బేబీ (7 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. గతంలో విదర్భ జట్టు రెండు సార్లు రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలవడంలో కీలకపాత్ర పోషించిన ఆదిత్య సర్వతే... ఈ సీజన్‌లో కేరళ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. నాగ్‌పూర్ స్టేడియంపై చక్కటి అవగాహన ఉన్న 35 ఏళ్ల ఆదిత్యతో పాటు జలజ్ సక్సేనా, మొహమ్మద్ అజహరుద్దీన్, సల్మాన్ నిజార్ బ్యాటింగ్‌కు రావాల్సి ఉండటంతో కేరళ జట్టు కూడా భారీ స్కోరు చేసే అవకాశాలున్నాయి.

బాసిల్‌కు కీలక వికెట్లు..

అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 254/4తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన విదర్భ జట్టు... చివరకు 123.1 ఓవర్లలో 379 పరుగులకు ఆలౌటైంది. దానిశ్ మాలేవర్ (285 బంతుల్లో 153; 15 ఫోర్లు, 3 సిక్సలు) క్రితం రోజు స్కోరుకు మరో 15 పరుగులు జత చేసి వెనుదిరిగాడు. యశ్ ఠాకూర్ (25), కెప్టెన్ అక్షయ్ వాడ్కర్ (23) కాసేపు పోరాడగా... యశ్ రాథోడ్ (3) విఫలమయ్యాడు. పదోకొండో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన నచికేత్ (38 బంతుల్లో 32; 1 ఫోర్, 2 సిక్సలు) ధాటిగా ఆడటంతో విదర్భ జట్టు మంచి స్కోరు చేయగలిగింది. కేరళ బౌలర్లలో నిధీశ్, ఎడెన్ టామ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా... బాసిల్ రెండు కీలక వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. మొదట సెంచరీ హీరో దానిశ్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన బాసిల్... ఆ తర్వాత యశ్ ఠాకూర్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఒకదశలో 290/5తో విదర్భ జట్టు భారీ స్కోరు చేయడం ఖాయమే అనిపించగా... కేరళ బౌలర్లు పట్టువిడవకుండా ప్రయత్నించారు. వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ... ప్రత్యర్థిని మరింత స్కోరు చేయకుండా కట్టడి చేశారు.

స్కోరు వివరాలు

విదర్భ తొలి ఇన్నింగ్స్: పార్థ్ (ఎల్బీడబ్ల్యూ) (బి) నిధీశ్ 0; ధ్రువ్ షోరే (సి) అజహరుద్దీన్ (బి) ఎడెన్ టామ్ 16; దర్శన్ (సి) బాసిల్ (బి) నిధీశ్ 1; దానిశ్ మాలేవర్ (బి) బాసిల్ 153; కరుణ్ నాయర్ (రనౌట్) 86; యశ్ ఠాకూర్ (ఎల్బీడబ్ల్యూ) (బి) బాసిల్ 25; యశ్ రాథోడ్ (సి) రోహన్ (బి) ఎడెన్ టామ్ 3; అక్షయ్ వాడ్కర్ (సి) అజహరుద్దీన్ (బి) ఎడెన్ టామ్ 23; అక్షయ్ కర్నెవర్ (సి) రోహన్ (బి) జలజ్ సక్సేనా 12; హర్ష్ దూబే (నాటౌట్) 12; నచికేత్ (సి) అజహరుద్దీన్ (బి) నిధీశ్ 32; ఎక్స్‌ట్రాలు 16; **మొత్తం (123.1 ఓవర్లలో ఆలౌట్) 379. వికెట్ల పతనం:** 1-0, 2-11, 3-24, 4-239, 5-290, 6-295, 7-297, 8-333, 9-335, 10-379. **బౌలింగ్:** నిధీశ్ 28.1-7-61-3; ఎడెన్ టామ్ 31-6-102-3; ఆదిత్య సర్వతే 13-2-49-0; బాసిల్ 24-6-60-2; జలజ్ సక్సేనా 20-1-72-1; అక్షయ్ చంద్రన్ 7-0-22-0.

కేరళ తొలి ఇన్నింగ్స్: అక్షయ్ చంద్రన్ (బి) దర్శన్ 14; రోహన్ కున్నుమ్మల్ (బి) దర్శన్ 0; ఆదిత్య సర్వతే (బ్యాటింగ్) 66; అహ్మద్ ఇమ్రాన్ (సి) (సబ్) అమన్ (బి) యశ్ ఠాకూర్ 37; సచిన్ బేబీ (నాటౌట్) 7; ఎక్స్‌ట్రాలు 7; **మొత్తం (39 ఓవర్లలో 3 వికెట్లకు) 131. వికెట్ల పతనం:** 1-1, 2-14, 3-107. **బౌలింగ్:** దర్శన్ నల్కండే 8-2-22-2; యశ్ ఠాకూర్ 8-0-45-1; నచికేత్ 4-1-16-0; హర్ష్ దూబే 13-2-26-0; పార్థ్ రేఖడె 5-0-20-0; అక్షయ్ కర్నెవర్ 1-0-1-0.

‘గృహ హింస’ వివాదంలో భారత కబడ్డీ జట్టు మాజీ కెప్టెన్

భర్తపై కేసు పెట్టిన బాక్సర్ స్వీటీ బూరా



చండీగఢ్: దేశానికి ప్రాతినిధ్యం వహించిన ఇద్దరు క్రీడాకారుల దాంపత్యంలో పెను వివాదం రేగింది. కుటుంబ కలహాలతో పరిస్థితి పోలీసు కేసు వరకు వెళ్లింది. హరియాణాకు చెందిన మాజీ కబడ్డీ ఆటగాడు దీపక్ హుడా, భారత బాక్సర్ స్వీటీ బూరాకు 2022లో పెళ్లి జరిగింది. 2018 జకార్తా ఆసియా క్రీడల్లో కాంస్యం గెలిచిన భారత జట్టులో సభ్యుడైన హుడా 2019 నుంచి 2022 వరకు భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. అంతేకాకుండా ప్రో కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్, పుణేరి పల్టన్, పట్నా పైరేట్స్ జట్ల తరఫున బరిలోకి దిగాడు. మరోవైపు స్వీటీ బూరా 2023 ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో 81 కేజీల విభాగంలో స్వర్ణ పతకం సాధించింది. అయితే ఇప్పుడు హుడా తనను అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని స్వీటీ పోలీసులను ఆశ్రయించింది. గతంలోనే డిమాండ్ ప్రకారం లగ్జరీ కారును ఇచ్చినా... మరింత డబ్బు కావాలంటూ తనను కొడుతున్నాడని స్వీటీ ఫిర్యాదు చేసింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న పోలీసులు భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 85 ప్రకారం హుడాపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. దీనికి సంబంధించి 2-3 సార్లు నోటీసులు జారీ చేసినా... అనారోగ్యాన్ని కారణంగా చూపుతూ హుడా ఇప్పటి వరకు పోలీసు విచారణకు హాజరు కాలేదు. త్వరలోనే తాను పోలీసుల ముందుకు వస్తానని, అయితే స్వీటీపై తాను ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయనని అతను స్పష్టం చేశాడు. మరోవైపు కేసుపై మరింత సమాచారం ఇచ్చేందుకు స్వీటీ నిరాకరించింది. 2024 హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో మేహమ్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి హుడా ఓటమి పాలయ్యాడు.

యూపీ వారియర్స్ జట్టులో జార్జియా



న్యూఢిల్లీ: జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించేందుకు శ్రీలంక స్టార్ ప్లేయర్ చమరి అటపట్టు మహిళల ప్రీమియర్ లీగ్ నుంచి వైదొలిగింది. దాంతో చమరి స్థానంలో యూపీ వారియర్స్ ఫ్రాంచైజీ ఆస్ట్రేలియా టాపార్డర్ బ్యాటర్ జార్జియా వాల్‌ను ఎంపిక చేసుకుంది. ఆస్ట్రేలియా జాతీయ జట్టు తరఫున 3 టి20 మ్యాచ్‌లాడిన 21 ఏళ్ల జార్జియా వాల్‌ను యూపీ వారియర్స్ జట్టు రూ.30 లక్షలకు తీసుకుంది. ‘యూపీ వారియర్స్ ఫ్రాంచైజీ జార్జియా వాల్‌ను ఎంపిక చేసుకుంది. శ్రీలంక బ్యాటర్ చమరి అటపట్టు జాతీయ జట్టు తరఫున ఆడేందుకు లీగ్‌కు దూరం కావడంతో... డబ్ల్యూపీఎల్‌లో మిగిలిన మ్యాచ్‌లకు జార్జియా వాల్ అందుబాటులో ఉండనుంది’ అని డబ్ల్యూపీఎల్ పాలక మండలి గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. చమరి అటపట్టు ఫిబ్రవరి 26 వరకు మాత్రమే డబ్ల్యూపీఎల్‌కు అందుబాటులో ఉంటానని గతంలోనే వెల్లడించగా... మలి దశ మ్యాచ్‌లకు ముందే ఈ శ్రీలంక బ్యాటర్ స్వదేశానికి తిరుగు పయనమైంది. త్వరలో శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు న్యూజిలాండ్‌లో పర్యటించనుంది.

సెమీస్‌లో సాకేత్-రామ్ జోడీ


సాకేత్

బెంగళూరు: ఆద్యంతం ఆధిపత్యం చలాయించిన సాకేత్ మైనేని-రామ్‌కుమార్ రామనాథన్ (భారత్) జోడీ... బెంగళూరు ఓపెన్ ఏటీపీ-125 చాలెంజర్ టెన్నిస్ టోర్నీలో సెమీఫైనల్లోకి అడుగు పెట్టింది. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో సాకేత్-రామ్ జంట 6-3, 6-3తో హైనెక్ బార్టన్ (చెక్ రిపబ్లిక్)-ఎరిక్ వాన్‌షెల్‌బోయిమ్ (ఉక్రెయిన్) జోడీపై గెలిచింది. 55 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సాకేత్-రామ్ తమ ప్రత్యర్థి సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేసింది. ఇతర క్వార్టర్ ఫైనల్స్‌లో అనిరుధ్ చంద్రశేఖర్ (భారత్)-రే హో (చైనీస్ తైపీ) 7-6 (7/5), 7-5తో ప్రజ్వల్ దేవ్-ఆర్యన్ షా (భారత్)లపై, సిద్ధాంత్-పరీక్షిత్ సోమాని (భారత్) 7-5, 6-0తో బెర్నాడ్ టామిక్ (ఆస్ట్రేలియా)-నికోలస్ మెజియా (కొలంబియా)లపై, బ్లేక్ బేల్డన్-మాథ్యూ రోమియోస్ (ఆస్ట్రేలియా) 6-2, 6-4తో ఆదిల్ కల్యాణ్‌పూర్-కరణ్ సింగ్ (భారత్)లపై గెలుపొంది సెమీఫైనల్లోకి ప్రవేశించారు.

తొలిసారి ఆసియా కప్ బరిలో ఒమన్

ఈ ఏడాది సెప్టెంబర్‌లో టోర్నీ



న్యూఢిల్లీ: ఆసియాకప్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఈసారి 8 జట్లు పాల్గొననున్నాయి. ఒమన్ జట్టు తొలిసారి ఆసియా కప్ టోర్నీకి అర్హత సాధించింది. గత ఏడాది జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ప్రీమియర్ కప్‌లో తొలి రెండు స్థానాల్లో నిలువడం ద్వారా యూఏఈ, ఒమన్ జట్లు ఆసియా కప్ టోర్నీకి అర్హత పొందాయి. ఈ రెండు జట్లతోపాటు హాంకాంగ్ జట్టు కూడా ఆసియా కప్‌లో ఆడనుంది. 2026లో టి20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో ఈసారి ఈ టోర్నీని టి20 ఫార్మాట్‌లో నిర్వహిస్తారు. 2023 వన్డే ప్రపంచకప్‌నకు ముందు జరిగిన ఆసియా కప్‌ను వన్డే ఫార్మాట్‌లో నిర్వహించారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఆసియా కప్ జరిగే అవకాశమున్నట్లు ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వర్గాలు వెల్లడించాయి. ఆసియా కప్ ఆతిథ్య హక్కులు భారత్ వద్ద ఉన్నప్పటికీ... తటస్థ వేదికపై టోర్నీ జరగనుంది. ప్రస్తుతం పాకిస్తాన్ ఆతిథ్యమిస్తున్న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఆడేందుకు రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు పాకిస్తాన్‌కు వెళ్లకుండా... దుబాయ్‌లోనే అన్నీ మ్యాచ్‌లు ఆడుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో పాకిస్తాన్ జట్టు కూడా భారత్‌లో పర్యటించబోమని గతంలోనే వెల్లడించింది. దీంతో ఆసియా కప్‌ను యూఏఈ, శ్రీలంకలో నిర్వహించనున్నారు. ఆసియా కప్ చరిత్రలో భారత్ 8 సార్లు విజేతగా నిలిచి విజయవంతమైన జట్టుగా కొనసాగుతోంది.

వరుణుడు కరుణిస్తే...



నేడు ఆస్ట్రేలియాతో అఫ్గానిస్తాన్ ‘ఢీ’

- గెలిచిన జట్టు దర్జాగా సెమీస్‌కు
- వర్షంతో మ్యాచ్ రద్దయితే అఫ్గాన్ ఖేల్‌ఖతం
- ఓడిపోతే ఆసీస్‌కు ఇంగ్లండ్ గతే!
- మధ్యాహ్నం గం. 2:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

లాహోర్: చాంపియన్స్ ట్రోఫీలో ఇంగ్లండ్, అఫ్గానిస్తాన్‌ల మ్యాచ్ ఫలితం మొత్తం గ్రూప్ ‘బి’ సమీకరణాలనే మార్చేసింది. నాలుగు జట్లలో ఒక్క ఇంగ్లండ్ తప్ప దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, అఫ్గానిస్తాన్‌లు సెమీఫైనల్ రేసులో ఉన్నాయి. ఈ రోజు నాకౌట్ దశ బెర్త్ కోసం ఆసీస్, అఫ్గాన్‌లు కాచుకున్నట్లే ఆసక్తికరంగా మ్యాచ్‌ను ఆపేందుకు వర్షం కూడా కాచుకుంది. శుక్రవారం వానముప్పు ఉందని స్థానిక వాతావరణ కేంద్రం తెలిపింది. ఒకవేళ మ్యాచ్‌ను ముంచేసే వాన కురిస్తే మాత్రం అఫ్గానిస్తాన్ కథ ఇక్కడితోనే ముగుస్తుంది. 4 పాయింట్లతో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో మిగిలున్న మ్యాచ్‌తో సంబంధం లేకుండా దక్షిణాఫ్రికా (ప్రస్తుతం 3 పాయింట్లు) సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. తాజా పోరు విషయానికొస్తే ఆస్ట్రేలియాను ఓడించడం అఫ్గాన్‌కు అంత సులువైతే కాదు. కానీ ఇది క్రికెట్. స్థిరమైన ఫలితాలేవీ ఉండవు. మేటి జట్టా, గట్టి ప్రత్యర్థా... అనేవి, గత గణాంకాలు పనికిరావు. శుక్రవారం ఏ జట్టు బాగా ఆడితే ఆ జట్టే గెలుస్తుంది. అఫ్గాన్ ఈ టోర్నీలో సంచలనానికి సీక్వెల్ చూపిస్తే మాత్రం దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ మ్యాచ్ ఫలితం, ఇతర ఏ సమీకరణంతో సంబంధం లేకుండా దర్జాగా సెమీస్ చేరుతుంది. ఆసీస్ మాత్రం దక్షిణాఫ్రికా మ్యాచ్ ఫలితం కోసం నిరీక్షించక తప్పదు. ఆస్ట్రేలియా కంటే దక్షిణాఫ్రికా రన్‌రేట్ మెరుగ్గా ఉండటంతో సఫారీ జట్టు ఓడిపోయినా సెమీఫైనల్ చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ఇరు జట్లకు తెలిసిన పిచ్‌పై...

లాహోర్‌పై ఇటు అఫ్గాన్‌కు, అటు ఆసీస్‌కు అవగాహన ఉంది. ఇరు జట్లు కూడా తమ బ్యాటింగ్ సత్తాతోనే తమ తమ మ్యాచ్‌ల్లో గెలిచాయి. కాబట్టి ఇక్కడి పిచ్ పరిస్థితుల్ని బాగా ఆకళింపు చేసుకున్నాయి. దీంతో సహజంగా టాస్ కీలకపాత్ర పోషించే అవకాశముంది. ఏ రకంగా చూసిన మాజీ చాంపియన్ ఆస్ట్రేలియా గట్టి ప్రత్యర్థి. కానీ అజేయమైన ప్రత్యర్థి కాదు. ఈ ‘చాంపియన్స్’ చరిత్రలో 2009 తర్వాత మొన్న ఇంగ్లండ్‌పై మాత్రమే గెలిచిన కంగారూ జట్టు మధ్యలో జరిగిన రెండు టోర్నీల్లో ఓటమి లేదంటే రద్దు ఫలితాలతో నిరాశపరిచింది. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 352 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన ఆస్ట్రేలియా బౌలింగ్ దళం చాలా బలహీనంగా ఉంది. పేస్ త్రయం కమిన్స్, స్టార్క్, హాజల్‌వుడ్‌ల లోటు కనిపిస్తోంది. బౌలింగ్ విషయంలో అఫ్గాన్ కాస్త మెరుగే అయినా... స్మిత్, లబుషేన్, హెడ్, ఇన్‌గ్లిస్, మ్యాక్స్‌వెల్‌లాంటి బ్యాటింగ్ లైనప్‌ను ఢీకొంటుందా అనే సందేహం కూడా ఉంది.

పిచ్, వాతావరణం

లాహోర్ పూర్తిగా బ్యాటింగ్ పిచ్. ఆస్ట్రేలియా-ఇంగ్లండ్... అఫ్గాన్-ఇంగ్లండ్ జట్ల మధ్య నాలుగుసార్లు 300 పైచిలుకు స్కోరు సులువైంది. దీంతో మరో భారీస్కోరు ఆశించవచ్చు. ఇదే జరిగితే బౌలర్లకు కష్టాలు తప్పకపోవచ్చు. కానీ భారీ వర్షసూచన కూడా ఉంది.

4 ఆస్ట్రేలియాతో అఫ్గానిస్తాన్ జట్టు ఇప్పటి వరకు 4 వన్డేలు ఆడింది. నాలుగింటిలోనూ ఆస్ట్రేలియానే గెలిచింది.

తుది జట్లు

ఆస్ట్రేలియా: స్టీవ్ స్మిత్ (కెప్టెన్), షార్ట్, హెడ్, లబుషేన్, జోస్ ఇన్‌గ్లిస్, అలెక్స్ కేరీ, మ్యాక్స్‌వెల్, డ్వార్షుయిస్, నాథన్ ఎలిస్, ఆడమ్ జంపా, జాన్సన్. **అఫ్గానిస్తాన్:** హష్మతుల్లా (కెప్టెన్), గుర్బాజ్, ఇబ్రహీమ్ జద్రాన్, సిద్ధిఖుల్లా, రహ్మత్ షా, అజ్మతుల్లా ఒమర్జాయ్, నబీ, గుల్బదిన్, రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, ఫజల్‌హక్.

భారత బాక్సింగ్‌ను ముందుకు తీసుకెళ్తా!

బాక్సింగ్ సమాఖ్య ఎన్నికల్లో పోటీచేస్తా • భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ వ్యాఖ్య



న్యూఢిల్లీ: దేశంలో బాక్సింగ్‌కు మరింత వన్నె తెచ్చేందుకు తన వంతు కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు భారత స్టార్ బాక్సర్ విజేందర్ సింగ్ పేర్కొన్నాడు. అందు కోసం అవసరమైతే భారత బాక్సింగ్ సమాఖ్య (బీఎఫ్ఐ) ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా వెనకాడనని వెల్లడించాడు. భారత్ నుంచి ఒలింపిక్స్‌లో పతకం నెగ్గిన ఏకైక పురుష బాక్సర్ అయిన విజేందర్ సింగ్... బీఎఫ్ఐ ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించాలని ఆకాంక్షించాడు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన విజేందర్ సింగ్... 2015లో ప్రొఫెషనల్ బాక్సర్‌గా అవతారమెత్తాడు. గత మూడేళ్లుగా ప్రొఫెషనల్ సర్క్యూట్‌లోనూ యాక్టివ్‌గా లేని 39 ఏళ్ల విజేందర్ తాజాగా బీఎఫ్ఐ ఎన్నికలపై సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించాడు. ‘ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేయాలనుకుంటున్నా. నా జీవితం మొత్తం పోరాటాలే. ఇది కొత్త తరహాది అనుకుంటా. అయితే ఎన్నికల్లో మద్దతు లభిస్తుందా లేదా అనే అంశాలను పట్టించుకోవడం లేదు. ఆటకు నా వల్ల ప్రయోజనం చేకూరుతుందనుకుంటే తప్పకుండా పోటీలో ఉంటా. మార్పు తెచ్చే అవకాశం ఉంటే దాని కోసం నా వంతు కృషి చేస్తా. ఎన్నికల్లో పోటీ చేసినంత మాత్రాన బాక్సర్‌గా రిటైర్‌మెంట్ ప్రకటిస్తున్నట్లు కాదు. నేనెప్పటికీ అలా చేయను’ అని అన్నాడు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సౌత్ ఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయిన విజేందర్ 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలో చేరాడు.

విదేశీ శిక్షణ ముఖ్యం

భారత యువ బాక్సర్లు విదేశాల్లో శిక్షణ తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశాలున్నాయని విజేందర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. ‘బాక్సింగ్ సమాఖ్యను మరింత బలోపేతం చేసేందుకు వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి. ప్రభుత్వం ఏదైనా బాధ్యత అప్పగిస్తే దాన్ని నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నా. మన దేశం క్రీడల్లో వేగంగా వృద్ధి చెందుతోంది. మరో మూడేళ్లలో లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్ జరగనున్న నేపథ్యంలో విశ్వక్రీడల్లో మరిన్ని పతకాలు సాధించాలంటే భారత బాక్సర్లు విదేశీ బాక్సర్లతో తరచూ తలపడాలి’ అని విజేందర్ ‘ఎక్స్’లో పేర్కొన్నాడు. ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్ (2009)లో పతకం నెగ్గిన తొలి భారత పురుష బాక్సర్‌గా రికార్డుల్లోకి ఎక్కిన విజేందర్... గతంలో ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకర్‌గానూ కొనసాగాడు. బాక్సింగ్ సమాఖ్య పరిపాలన సంబంధించిన విధులను ఇటీవల భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అడ్‌హక్ కమిటీకి అప్పగించిన నేపథ్యంలో... విజేందర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఫిబ్రవరి 3తోనే బీఎఫ్ఐ ఆఫీస్ బేరర్ల పదవీ కాలం ముగియగా... ఎన్నికల నిర్వహణలో సమాఖ్య జాప్యం చేస్తుండటంతోనే ఐఓఏ ఈ చర్యకు పూనుకుంది. దీనిపై బీఎఫ్ఐ అధ్యక్షుడు అజయ్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఓఏ ఆదేశాలు చట్టవిరుద్ధమని... దీనిపై ఢిల్లీ హైకోర్టులో సవాలు చేయనున్నట్లు వెల్లడించారు. కాగా... బీఎఫ్ఐ ఆఫీస్ బేరర్లు ఆర్థిక అవకతవకలకు పాల్పడిన నేపథ్యంలోనే ఐఓఏ అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేసింది. భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) మాజీ కోశాధికారి మధుకాంత్ పాఠక్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. సమాఖ్యలో గందరగోళం కారణంగా బాక్సర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. పారిస్ ఒలింపిక్స్‌లో రిక్తహస్తాలతో వెనుదిరిగిన మన బాక్సర్లు... ఆ తర్వాత అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడమే గగనమైంది. ఇక మహిళల జాతీయ బాక్సింగ్ చాంపియన్‌షిప్ వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఇటీవల బల్గేరియాలో జరిగిన ప్రతిష్టాత్మక స్ట్రాంజా మెమోరియల్ టోర్నీలోనూ మన బాక్సర్లు పాల్గొనలేదు.

సాక్షి ప్లస్
శుక్రవారం। 28-2-2025

మణిపూర్ సీఎంగా మైతేయి వర్గం నేత..!

సాక్షి, న్యూఢిల్లీ: రాష్ట్రపతి పాలనలో ఉన్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీ ప్రయత్నాలు ప్రారంభించింది. మైతేయి వర్గానికి చెందిన ఎమ్మెల్యేకే ముఖ్యమంత్రిగా మళ్లీ అవకాశం ఇవ్వాలని బీజేపీ అధిష్టానం భావిస్తోంది. ఈ వర్గానికి చెందిన ముగ్గురి నేతలు రేసులో ఉండగా వీరికి 22 మంది ఎమ్మెల్యేలు సానుకూలంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో మార్చి 10న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యేలోగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి. సీఎం రేసులో శాసనసభ ప్రస్తుత స్పీకర్ తోక్చోమ్ సత్యవ్రత్ సింగ్ కూడా ఉన్నారు. బిరేన్ సింగ్ రెండు పర్యాయాలు సీఎంగా ఉన్నప్పుడు తోక్చోమ్ కేబినెట్ మంత్రిగా పనిచేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్న హింసపై బిరెన్ సింగ్‌కు వ్యతిరేకంగా బహిరంగంగా మాట్లాడి తోక్చోమ్ వార్తల్లో నిలిచారు. ముఖ్యమంత్రి రేసులో ఉన్న రెండో నేత యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్. ఈయన 2017– 2022 సంవత్సరాల మధ్య మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. బిరేన్ సింగ్ రెండోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయన కేబినెట్‌లో ఉన్నారు. తోక్చోమ్ రాధేశ్యామ్ సింగ్ సీఎం రేసులో ఉన్న మూడో నేత. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, సీఎం సలహాదారుగా ఉన్న రాధేశ్యామ్ సింగ్ 2017 -2022 మధ్య విద్య, కార్మిక, ఉపాధి శాఖల మంత్రిగా ఉన్నారు.

రేసులో ముగ్గురు కీలక నేతలు
- వీరికి మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతుందంటున్న బీజేపీ
- మార్చి 10కి ముందే ప్రభుత్వం ఏర్పాటుకు ప్రయత్నాలు


ఎమ్మెల్యేల్లో రెండు గ్రూపులు

బిరేన్ సింగ్ రాజీనామా తర్వాత, మైతేయి వర్గానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యేలు రెండు శిబిరాలుగా విడిపోయారు. బిరేన్‌సింగ్‌ను మళ్లీ సీఎం చేయాలని ఒక వర్గం కోరుతుండగా, మరో వర్గం వ్యతిరేకిస్తోంది. అయితే మార్చి 10వ తేదీ నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. మణిపూర్ విషయంలో బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నించే అవకాశాలున్నాయి. అందుకే ఆలోగా కొత్త సీఎంను ఎంపిక చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పార్టీ భావిస్తోందని బీజేపీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోతే మాత్రం రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను మరింత కాలం కొనసాగించే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

బలమున్నా.. కరువైన ఏకాభిప్రాయం

మాజీ ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ కూడా మైతేయి వర్గానికి చెందినవారే. అయితే, కుకీలతో పాటు బీజేపీకి చెందిన పలువురు మైతేయి ఎమ్మెల్యేలు ఇప్పుడు ఆయనకు వ్యతిరేకంగా ఉన్నారు. కుకీ–మైతేయి వర్గాల మధ్య 2023 మే 3వ తేదీన మొదలైన హింసకు ఇప్పటికీ అడ్డుకట్టపడలేదు. హింసాకాండ సమయంలో కుకీలకి వ్యతిరేకంగా మైతేయిలను బిరెన్ సింగ్ ప్రేరేపించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆయన ఫిబ్రవరి 9వ తేదీన సీఎం పదవికి రాజీనామా చేశారు. కొత్త సీఎం ఎంపికపై ఎమ్మెల్యేల మధ్య ఏకాభిప్రాయం రాకపోవడంతో ఫిబ్రవరి 13న రాష్ట్రంలో కేంద్రం రాష్ట్రపతి పాలన విధించింది. రాష్ట్రంలో ఇంకా అసెంబ్లీని రద్దు చేయని కారణంగా మార్చి 10 లోగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. 60 స్థానాలున్న మణిపూర్ అసెంబ్లీలో బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో 27 మంది మైతేయిలు, ఆరుగురు కుకీలు, ముగ్గురు నాగాలు, ఒక ముస్లిం ఉన్నారు. నేషనల్ పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్)కు చెందిన ఐదుగురు సహా ఎన్డీఏకు మొత్తం 42 మంది ఎమ్మెల్యేలున్నారు.

సందడంతా సద్దుమణిగిన వేళ...



మహా కుంభమేళా ముగిసిన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమస్థలిలో గురువారం బోసిపోయి కన్పిస్తున్న మహాకుంభ్ నగర్. జనవరి 13న మొదలైన మేళా నెలన్నరపాటు వైభవంగా సాగి బుధవారం శివరాత్రితో ముగియడం తెలిసిందే. దేశ విదేశాల నుంచి ఏకంగా 66 కోట్ల మందికి పైగా మేళాలో పాల్గొన్నట్టు యూపీ సర్కారు ప్రకటించింది.

ఆ'పాత' నావ



ఇదేమిటో తెలుసా? అలనాటి భారతీయ నౌకా పాటవానికి నిదర్శనం. వేల ఏళ్ల క్రితమే సముద్రాలపై రాజ్యం చేసిన వైనానికి తిరుగులేని గుర్తు. ఐదో శతాబ్దం దాకా సముద్రాలపై భారతీయులకు ఆధిపత్యం కట్టబెట్టిన విశాలమైన నావలివి. ఇనుము వాడకుండా కేవలం కలప దుంగలు, చెక్క, తాళ్లు తదితరాలతో వీటిని తయారు చేసేవారు. అయినా ఇవి అత్యంత ప్రతికూల వాతావరణాలను కూడా తట్టుకుంటూ సదూర సముద్రయానాలకు ఎంతో అనువుగా ఉండేవి. ఈ భారతీయ నావలకు అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా యమ గిరాకీ ఉండేదట. ఇంతటి చరిత్ర ఉన్న పురాతన భారతీయ నావకు వాయుసేన, కేంద్ర సాంస్కృతిక శాఖ ఇప్పుడిలా ప్రాణం పోశాయి. వారి ఆలోచనలకు రూపమిస్తూ గోవాకు చెందిన నౌకా నిర్మాణ సంస్థ హోడీ ఇన్నొవేషన్స్ అచ్చం అలనాటి విధానంలోనే దీన్ని రూపొందించింది. బాబు శంకరన్ సారథ్యంలో కేరళకు చెందిన నిపుణులైన పనివాళ్లు అహోరాత్రాలు శ్రమించి దీన్ని పూర్తి చేశారు. అప్పట్లో మాదిరిగానే ఈ నావను ముందుగా రెండు అర్ధ భాగాలుగా నిర్మించారు. తర్వాత కొబ్బరి నార నుంచి అల్లిన తాళ్ల సాయంతో ఒడుపుగా ఒక్కటిగా బిగించారు. సముద్ర జలాల్లో తడిసి పాడవకుండా నావ అడుగు, పక్క భాగాలకు అప్పటి పద్ధతుల్లోనే సార్డిన్ ఆయిల్ తదితరాలతో పూత పూశారు. మన్నిక కోసం టేకు, పనస వంటి చెక్కలు మాత్రమే వాడారు. ఈ తరహా భారతీయ నావల హవా క్రీస్తుశకం ఐదో శతాబ్ది దాకా ప్రపంచమంతటా నిర్నిరోధంగా సాగింది. ఆ ఘన వారసత్వాన్ని పునరుద్ధరించే ప్రయత్నంలో ఇదో ముందడుగని నేవీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ ఆ'పాత'నావకు ఇంకా పేరు పెట్టాల్సి ఉంది. ఇది బుధవారం ఘనంగా జలప్రవేశం చేసింది. ఈ ఏడాది చివర్లో 15 మంది నేవీ అధికారులతో ప్రాచీన సముద్ర మార్గాల్లో ఈ నావ మస్కట్, ఇండొనేసియాలకు తొలి ప్రయాణం ప్రారంభించనుంది. దీన్ని నడిపే విధానం తదితరాలపై వారు ముందస్తు శిక్షణ కూడా పొందనున్నారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

ఢిల్లీ అసెంబ్లీ గేట్ వద్ద ఆప్ ఎమ్మెల్యేల నిరసన

న్యూఢిల్లీ: ఆప్‌కు చెందిన ప్రతిపక్ష నేత ఆతిశీ సహా సస్పెండైన ఎమ్మెల్యేలు గురువారం ఢిల్లీ అసెంబ్లీ గేట్ వద్దే ధర్నాకు దిగారు. వారంతా అసెంబ్లీ ఆవరణలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో, గేటు వెలుపలే నిరసన చేపట్టారు. మంగళవారం అసెంబ్లీలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రసంగం సమయంలో ఆప్ సభ్యులు అంతరాయం కలిగించారు. సీఎం కార్యాలయంలో ఉన్న భగత్ సింగ్, అంబేడ్కర్ చిత్రపటాలను బీజేపీ ప్రభుత్వం తొలగించడంపై ప్లకార్డులతో నిరసనకు దిగారు. దీంతో, ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానం మేరకు ఆప్‌కు చెందిన 22 మంది ఎమ్మెల్యేలకుగాను సభలో ఉన్న 21 మందిని మూడు రోజులపాటు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ విజేంద్ర గుప్తా ప్రకటించారు. అనంతరం ఆప్ ఎమ్మెల్యేలందరూ అసెంబ్లీ ప్రాంగణంలో నిరసన తెలిపారు. తిరిగి గురువారం అసెంబ్లీ ప్రారంభమవగానే ఆవరణలోకి వచ్చేందుకు ఆప్ ఎమ్మెల్యేలు ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది గేటు వద్దే వారిని అడ్డుకున్నారు. దీనిపై ఆతిశీ మండిపడ్డారు. బీజేపీ నియంతృత్వ పోకడలకు హద్దే లేకుండా పోతోందన్నారు. అసెంబ్లీ గేటు వెలుపలే పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆమె ధర్నాకు దిగారు. అంబేడ్కర్ ఫొటోలున్న ప్లకార్డులను చేబూని 'జై భీం, బీజేపీ నియంతృత్వం చెల్లదు'అంటూ కంజర వాయిస్తూ నినాదాలు చేశారు. 'అసెంబ్లీలో జై భీం అని నినాదాలు చేసినందుకే మమ్మల్ని మూడు రోజుల పాటు సస్పెండ్ చేశారు. ఈ రోజు, మమ్మల్ని అసెంబ్లీ ప్రాంగణంలోకి కూడా అడుగుపెట్టనివ్వలేదు. ఇది చాలా తప్పు. ప్రతిపక్షం గొంతు మీరెలా నొక్కుతారు? యావత్తూ ప్రతిపక్షాన్ని అసెంబ్లీకి దూరంగా ఎలా ఉంచుతారు?'అని ఆప్ ఎమ్మెల్యే కుల్దీప్ కుమార్ ప్రశ్నించారు.



ఢిల్లీ సీఎం కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటాలను తొలగించారంటూ గురువారం అసెంబ్లీ గేటు వద్ద ఎమ్మెల్యేలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న విపక్ష నేత ఆతిశీ

మాకు సమయమివ్వండి..: రాష్ట్రపతికి ఆప్ లేఖ

శాసన సభ్యులను అసెంబ్లీ ఆవరణలోకి రాకుండా అడ్డుకోవడంపై ఆప్‌నకు చెందిన ప్రతిపక్ష నేత, మాజీ సీఎం ఆతిశీ గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ రాశారు. 'రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్, షహీద్ భగత్ సింగ్‌ల చిత్రపటాలను బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల నుంచి తొలగించింది. ఈ చర్య ఈ ఇద్దరు మహనీయులకే కాదు, దళితులు, వెనుకబడిన, అణగారిన వర్గాల వారికీ అవమానం. ఈ చర్యను ఆప్ వ్యతిరేకించింది. అసెంబ్లీలో దీనిపై ప్రస్తావించేందుకు ప్రయత్నించిన ఆప్ ఎమ్మెల్యేలను స్పీకర్ మూడు రోజులపాటు అప్రజాస్వామికంగా సస్పెండ్ చేశారు' అని ఆ లేఖలో ఆతిశీ వివరించారు. 'గురువారం, అసెంబ్లీ గేటు వద్ద భారీ బారికేడ్లు, పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసిన బీజేపీ ప్రభుత్వం శాసనసభ్యులను అసెంబ్లీ ఆవరణలోకి రానివ్వలేదు. ప్రజలెన్నుకున్న ప్రజాప్రతినిధులను శాసనసభలోకి రానివ్వకపోవడం అప్రజాస్వామికం. తీవ్రమైన ఈ విషయంలో మీరు తక్షణమే జోక్యం చేసుకుని, 28వ తేదీన మీతో మాట్లాడేందుకు ఆప్ ఎమ్మెల్యేలకు సమయం ఇవ్వగలరు' అని అందులో కోరారు.

రాయిటర్స్, ఏపీపై నిషేధం

ట్రంప్ కేబినెట్ భేటీకి అనుమతి నిరాకరణ

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలి మొదటి మంత్రివర్గ సమావేశానికి రాయిటర్స్, అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ) సహా పలు వార్తా సంస్థల రిపోర్టర్లకు వైట్‌హౌస్ బుధవారం అనుమతి నిరాకరించింది. ఏపీ ఫొటో గ్రాఫర్, రా యిటర్స్, హఫ్‌పోస్ట్, జర్మన్ వార్తాపత్రిక డెర్ టాగెస్పీగెల్‌కు చెందిన రిపోర్టర్లను శ్వేతసౌధంలోకి అనుమతించలేదు. ఏబీసీ, న్యూస్‌ఫాక్స్‌కు టీవీ సిబ్బందితో పాటు ఆక్సియోస్, బ్లేజ్, బ్లూమ్‌బర్గ్ న్యూస్, ఎన్‌పీఆర్ కరస్పాండెంట్లకు మాత్రం కార్యక్రమాన్ని కవర్ చేసే అవకాశమిచ్చింది. ఓవల్ ఆఫీస్ వంటి చిన్న ప్రదేశాల్లో అధ్యక్షుడికి సంబంధించిన వార్తలను ఏ మీడియా సంస్థలు కవర్ చేయాలో ఇకపై వైట్‌హౌసే నిర్ణయిస్తుందని మంగళవారం ప్రకటించడం తెలిసిందే. తదనుగుణంగానే బుధవారం పలు మీడియా సంస్థలను బహిష్కరించింది. వైట్‌హౌస్ పూల్ లో ఏపీ, బ్లూమ్‌బర్గ్, రాయిటర్స్ శాశ్వత సభ్యులు. అవి దశాబ్దాలుగా వైట్‌హౌస్ వార్తలను ప్రచురిస్తున్నాయి. ప్రభుత్వ కొత్త విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆ సంస్థలు ఒక ప్రకటన విడుదల చేశాయి. ''ఇది పత్రికా స్వేచ్ఛను ఉల్లంఘించడమే. ప్రభు త్వ సంబంధిత వార్తలను స్వతంత్ర, స్వేచ్ఛాయుత పత్రికల ద్వారా తెలుసుకోవడం ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కు''అని హఫ్‌పోస్ట్ ఆగ్రహం వెలిబుచ్చింది.

రష్యాకు మరిన్ని ఉత్తరకొరియా బలగాలు

సియోల్: ఉక్రెయిన్‌తో జరిగే యుద్ధంలో రష్యాకు సాయంగా ఉత్తరకొరియా మరిన్ని సైనిక బలగాలను పంపించినట్లు దక్షిణ కొరియా నిఘా విభాగం చెబుతోంది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధ క్షేత్రంలో మోహరించిన తమ బలగాలకు భారీగా నష్టం వాటిల్లడంతో అదనంగా సైనికులను పంపించిందనీ, అయితే వారి సంఖ్యపై స్పష్టత రావాల్సి ఉందని నేషనల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ(ఎన్‌ఐఎస్) గురువారం తెలిపింది. ఈ అదనపు సైన్యాన్ని ఉక్రెయిన్ ఆక్రమించిన రష్యాకు చెందిన కర్స్క్ ప్రాంతంలోకి ఫిబ్రవరి మొదటి వారంలో పంపినట్లు తెలిపింది. రష్యా, ఉత్తర కొరియా బలగాలను తమ సైన్యం కర్స్క్‌లో ఎదుర్కొంటున్న విషయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఫిబ్రవరి 7వ తేదీన ధ్రువీకరించారు. రష్యాకు పెద్ద మొత్తంలో సంప్రదాయక ఆయుధాలతోపాటు ఉత్తరకొరియా 10 వేల నుంచి 12 వేల సైనికులను కూడా తరలించినట్లు అమెరికా, దక్షిణ కొరియా, ఉక్రెయిన్ నిఘా అధికారులు అంటున్నారు.

రెండో విడత బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ బిల్లు

న్యూఢిల్లీ: వక్ఫ్ బిల్లును రెండో విడత బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లుపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ చేసిన 14 సవరణ ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఫిబ్రవరి 19వ తేదీన జరిగిన భేటీలో ఆమోదం తెలిపింది. మార్చి నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఈ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ సమావేశాల్లో ఆమోదం పొందే అవకాశాలు కూడా ఉన్నాయని ఆ వర్గాలు పేర్కొన్నాయి. బీజేపీ ఎంపీ జగదాంబిక్ పాల్ సారథ్యంలోని 31 మంది సభ్యుల సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఫిబ్రవరి 13వ తేదీన తన నివేదికను పార్లమెంట్‌కు సమర్పించింది. ఈ కమిటీ అందజేసిన నివేదికను నిరసిస్తూ ప్రతిపక్షాలు సభ నుంచి వాకౌట్ చేయడం తెల్సిందే. వక్ఫ్ ఆస్తుల నమోదును క్రమబద్ధం చేయడంతోపాటు దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ బిల్లును తెస్తున్నట్లు కేంద్రం చెబుతోంది.

నేషనల్ హెరాల్డ్ కేసు విచారణపై స్టే పొడిగింపు

ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసులో ట్రయల్ కోర్టు విచారణపై స్టేను పొడిగిస్తూ ఢిల్లీ హైకోర్టు గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీలో నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన ఆస్తులను కొల్లగొల్లడానికి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కుట్ర పన్నారని, వారిపై దర్యాప్తు జరపాలని కోరుతూ బీజేపీ సీనియర్ నేత సుబ్రమణ్యస్వామి తొలుత కింది కోర్టును ఆశ్రయించారు. అక్కడ ప్రతికూలంగా తీర్పు రావడంతో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వికాస్ మహాజన్ గురువారం విచారణ విచారణ చేపట్టారు. పిటిషనర్ సుబ్రమణ్యస్వామితోపాటు గాంధీల తరఫున సీనియర్ అడ్వొకేట్ ఆర్.ఎస్.ఛీమా హాజరయ్యారు. ఈ కేసులో విచారణపై స్టే ఇవ్వాల్సిన అవసరం లేదని స్వామి వాదించారు. స్టేను రద్దు చేయాలని కోరారు. ఛీమా స్పందిస్తూ.. ఇది ప్రైవేట్ వ్యక్తులు దురుద్దేశపూర్వకంగా దాఖలు చేసిన కేసు అని స్పష్టంచేశారు. కేసులో పస లేదని పేర్కొన్నారు. దీంతో కేసు విచారణపై స్టేను పొడిగిస్తున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు. తదుపరి విచారణను జూలై 28వ తేదీకి వాయిదా వేశారు.

ఆయుష్‌పై మోదీ సమీక్ష

న్యూఢిల్లీ: ఆయుష్ రంగ ప్రగతిపై ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. యోగ, నాచురోపతి, ఫార్మా రంగం తదితరాల్లో సమగ్ర రీతిలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. విధాన మద్దతు, పరిశోధనలు, ఇన్నొవేషన్ల ద్వారా తాయుష్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆయుష్ విభాగంలో వృద్ధికి ఉన్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించినట్లు ప్రధాని కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 2014లో మోదీ తొలిసారి ప్రధాని అయ్యాక కేంద్రంలో ప్రత్యేక ఆయుష్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం తెలిసిందే. 2014లో 2.85 బిలియన్ డాలర్లుగా ఉన్న ఆయుష్ మార్కెట్ 2023కల్లా 23 బిలియన్ డాలర్లకు విస్తరించిందని పీఎంవో వివరించింది.

కాంగోలో పేలుళ్లు.. 11 మంది మృతి

బుకావూ: ఆఫ్రికా దేశం కాంగోలోని బుకావూ నగరంలో జరిగిన పేలుళ్లలో 11 మంది చనిపోగా 65 మంది వరకు క్షతగాత్రులయ్యారు. ఈ నగరం ఇటీవలే ఎం23 తిరుగుబాటుదార్ల హస్తగతమైంది. తమ గ్రూపు గురువారం చేపట్టిన ర్యాలీ సందర్భంగా పేలుళ్లు సంభవించినట్లు కారైయిల్ అనే నేత నాంగా తెలిపారు. గాయపడిన 65 మందిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. కాంగో ప్రభుత్వమే పేలుళ్లకు కుట్ర పన్నిందని ఎం23 ఆరోపించింది. ఎం 23 తిరుగుబాటుదార్లకు పొరుగు దేశం రువాండాకు చెందిన 4 వేల మంది సైనికులు మద్దతుగా నిలిచారు. వీరి దన్నుతో కేవలం మూడు వారాల్లోనే తిరుగుబాటుదార్లు ప్రధాన నగరం గోమా, రెండో అతిపెద్ద నగరం బుకావూలను స్వాధీనం చేసుకున్నారు. కిన్షాసా దిశగా ముందుకు సాగుతామంటూ హెచ్చరికలు పంపుతున్నారు.

జగ్గీ వాసుదేవ్‌కు థ్యాంక్స్ చెప్పిన డీకే

అసంతృప్తి వ్యక్తం చేసిన కాంగ్రెస్ కార్యదర్శి మోహన్

బెంగళూరు: ఈషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్ ఆధ్వర్యంలో జరిగిన మహా శివరాత్రి వేడుకలకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హాజరవడం వివాదం రేపింది. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలకు దగ్గరగా ఉన్న జగ్గీ వాసుదేవ్ తమిళనాడులోని కోయంబత్తూర్‌లో చేపట్టిన ఈ ఆధ్యాత్మిక వేడుకలో హోం మంత్రి అమిత్ షా కూడా పాల్గొనడం విశేషం. అనంతరం, కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు కూడా అయిన శివకుమార్ తనను ఆహ్వానించిన జగ్గీకి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యక్రమ వేదికపై అమిత్ షా పక్కన కూర్చుని ఉన్న ఫొటోను 'ఎక్స్'లో షేర్ చేశారు. దీనిపై కాంగ్రెస్ కార్యదర్శి పీవీ మోహన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక లౌకిక పార్టీకి రాష్ట్ర సారథిగా ఉన్న వ్యక్తి ఇలాంటి చర్యలతో పార్టీ మూల సిద్ధాంతాన్నే దెబ్బతీసినట్లవుతుందన్నారు. రాహుల్ గాంధీని విమర్శించిన వ్యక్తికి కృతజ్ఞతలు ఎలా తెలుపుతారంటూ శివకుమార్‌ను మోహన్ ప్రశ్నించారు. 'నేనేమీ విమర్శలు చేయడం లేదు. సైద్ధాంతికపరమైన శివకుమార్ చర్యలపై నా అభిప్రాయం మాత్రమే వెల్లడిస్తున్నాను. జగ్గీ వాసుదేవ్ బోధనలు బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లకు అనుకూలం. మేం ఆర్‌ఎస్‌ఎస్‌కు పూర్తి విరుద్ధం. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలను అనుసరించే వారు ఎవరైనా సరే పార్టీని వీడి వెళ్లిపోవచ్చని మా నేత రాహుల్ గాంధీ పదే పదే చెబుతుంటారు'అంటూ ఆయన 'ఎక్స్'లో వ్యాఖ్యానించారు. శివకుమార్ ఆలయాలకు వెళ్లడంపై తనకెలాంటి అభ్యంతరమూ లేదన్నారు. అయితే, ఆయన చర్యలు మాత్రం పార్టీ విలువలను తప్పనిసరిగా ప్రతిబింబించాలని వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్ నిర్వహించే కార్యక్రమాలకు వెళ్లడం పార్టీ శ్రేణులను తప్పుదోవ పట్టించడమే అవుతుందని మోహన్ అభిప్రాయపడ్డారు. సీఎం పదవిని పంచుకోవడంపై సిద్దరామయ్యతో విభేదాలు కొనసాగుతున్న వేళ శివకుమార్ కోయంబత్తూరు కార్యక్రమానికి వెళ్లడం అనుమానాలకు తెరతీసింది. అయితే, పుట్టుకతోనే కాంగ్రెస్ వాదినయిన తాను, హిందువును కూడా అంటూ శివకుమార్ సమర్థించుకోజూశారు.

వీసా అధికారులు మమ్మల్ని వెళ్లిపొమ్మన్నారు

అమెరికాలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువతి తండ్రి ఆవేదన

ముంబై: మహారాష్ట్ర ప్రభుత్వం తమకు ఎలాంటి చేయూత ఇవ్వడం లేదని అమెరికాలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువతి తండ్రి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసరంగా వీసా ఇవ్వాలంటూ ముంబైలోని అమెరికా వీసా కార్యాలయానికి వెళ్లగా తమను బయటకు వెళ్లిపొమ్మన్నారని తెలిపారు. మహారాష్ట్రలోని సతారాకు చెందిన నీలం షిండే అమెరికాలో చదువుకుంటోంది. కాలిఫోర్నియాలోని సాక్రమెంటోలో ఫిబ్రవరి 14వ తేదీ సాయంత్రం రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న ఆమెను గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి ఢీకొట్టి వెళ్లిపోయింది. తల, కాళ్లు చేతులకు తీవ్రగాయాలతో కోమాలోకి వెళ్లిపోయిన నీలంను ఆస్పత్రిలో చేర్పించారు. రెండు రోజుల తర్వాత నీలం స్నేహితురాలు సతారాలోని కుటుంబసభ్యులకు ఈ సమాచారం తెలిపింది. నీలం పరిస్థితి విషమంగా మారడంతో వెంటనే రావాలంటూ ఆస్పత్రి వైద్యులు కుటుంబసభ్యులకు మెయిల్ పంపారు. దీంతో, తమకు అత్యవసరంగా వీసా కావాలంటూ సతారాకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులను వారు వేడుకున్నా ఫలితం లేకపోయింది. ముంబైలోని వీసా కార్యాలయానికి వెళ్లగా వారికి అక్కడ సరైన సమాధానమే కరువైంది. ఆఫీసు నుంచి బయటకు వెళ్లకుంటే పోలీసులను పిలవాల్సి ఉంటుందని వారు తమను హెచ్చరించారని తండ్రి ఆనంద్ షిండే ఆవేదన చెందారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ విషయమై అమెరికా అధికారులను సంప్రదించిందని, స్లాట్లు అందుబాటులో లేకపోవడంతో తక్షణమే వీసా జారీ చేయడం కష్టంగా మారిందని నీలం స్నేహితులు తెలిపారు.

ఇండియాలో క్యాన్సర్ విస్ఫోటం

నానాటికీ పెరిగిపోతున్న కేసులు, మరణాలు | **ప్రపంచవ్యాప్తంగా మూడో స్థానంలో భారత్** | **మరణాల్లో చైనా తర్వాత రెండోస్థానం** | **పురుషుల కంటే మహిళలకే ముప్పు అధికం** | **లంగ్ క్యాన్సర్ వల్ల అత్యధిక మరణాలు** | **వెల్లడించిన ఐసీఎంఆర్ నివేదిక**

దేశంలో క్యాన్సర్ తీవ్రత ప్రమాదకర స్థాయిలో పెరిగిపోతోందని భారత వైద్య పరిశోధన మండలి(ఐసీఎంఆర్) ఆందోళన వ్యక్తంచేసింది. ప్రతి ఐదుగురు క్యాన్సర్ బాధితుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోతున్నట్లు వెల్లడించింది. పురుషులతో పోలిస్తే మహిళలే అధికంగా క్యాన్సర్ బారినపడుతున్నట్లు తెలియజేసింది. భవిష్యత్తులో క్యాన్సర్ కేసుల సంఖ్య భారీగా పెరగనుందని హెచ్చరించింది. ఈ మేరకు ఐసీఎంఆర్ తాజాగా విడుదల చేసిన నివేదికను లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించారు. గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ–2022 అంచనాల ఆధారంగా గణాంకాలు రూపొందించారు. ఇందుకోసం 36 రకాల క్యాన్సర్లు, నాలుగు రకాల వయసు గ్రూప్‌లను పరిగణనలోకి తీసుకున్నారు.

- ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసుల్లో ఇండియా మూడోస్థానంలో ఉంది. మొదటి రెండు స్థానాల్లో అమెరికా, చైనా ఉన్నాయి.
- క్యాన్సర్ సంబంధిత మరణాల్లో చైనాది మొదటిస్థానం కాగా ఇండియాది రెండోస్థానం.
- ఇండియాలో బ్రెస్ట్ క్యాన్సర్ బాధితుల్లో మహిళలే అధికంగా ఉంటున్నారు.
- పురుషులు, మహిళల్లో లంగ్ క్యాన్సర్ వల్ల అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయి.
- భారత్‌లో అధిక జనాభా కారణంగా మొత్తం క్యాన్సర్ రేటు తక్కువగా కనిపిస్తోంది.
- యువతీ యువకుల కంటే వృద్ధులకు క్యాన్సర్ ముప్పు అధికంగా పొంచి ఉంది.
- ప్రస్తుతం దేశంలో యువ జనాభా అధికంగా ఉంది. రానున్న రోజుల్లో వృద్ధుల జనాభా పెరిగిపోనుంది. తద్వారా క్యాన్సర్ రేటు సైతం పెరగనుంది.
- మధ్య వయస్కులు, వృద్ధులతో పోలిస్తే చిన్నారులు, యువతకు క్యాన్సర్ ముప్పు అంతగా లేదు.
- మహిళల్లో క్యాన్సర్ సంబంధిత మరణాలు ప్రతిఏటా 1.2 శాతం నుంచి 4.4 శాతం పెరుగుతున్నాయి. పురుషుల్లో ఇది 1.2 శాతం నుంచి 2.4 శాతంగా ఉంది.
- 2022 నుంచి 2050 వరకు క్యాన్సర్ సంబంధిత మరణాల రేటు 64.7 శాతం నుంచి 109.6 శాతానికి పెరిగే అవకాశం కనిపిస్తోంది.
- దేశంలో 2012 నుంచి 2022 వరకు క్యాన్సర్ కేసులు 36 శాతం పెరిగాయి. 2012లో 10.1 లక్షల కేసులు నమోదు కాగా, 2022లో 13.8 లక్షల కేసులు నమోదయ్యాయి.
- అదే సమయంలో క్యాన్సర్ సంబంధిత మరణాలు 30.3 శాతం పెరిగాయి. 2021లో 6.8 లక్షల మంది, 2022లో 8.9 లక్షల మంది క్యాన్సర్ వల్ల మృతి చెందారు.
- క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నవారిలో ఏకంగా 70% మంది మధ్య వయస్కులు, వృద్ధులే ఉంటున్నారు.
- క్యాన్సర్ నియంత్రణపై ప్రభుత్వాలు తక్షణమే దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. క్యాన్సర్ కేసులు, మరణాల సంఖ్య పెరిగిపోతుండడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై పెనుభారం పడుతోందని పేర్కొంటున్నారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

సామాన్యుల జేబులు ఖాళీ.. అదే వికసిత్ భారత్: ఖర్గే

న్యూఢిల్లీ: అదనంగా ఎలాంటి ఆదాయం లేక కోట్లాది మంది భారతీయులు నానా అగచాట్లు పడుతున్నారని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో సామాన్యుల జేబులు ఖాళీ చేసి, మిత్రులైన మిలియనీర్ల బొక్కసాలను నింపడమే ప్రధాని మోదీ చెబుతున్న వికసిత్ భారత్ లక్ష్యంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఖర్గే గురువారం 'ఎక్స్'లో..'నరేంద్ర మోదీ జీ, 100 కోట్ల మందికి ఖర్చు చేసేందుకు ఎలాంటి అదనపు ఆదాయం లేదు. జీడీపీలో 60 శాతం కేవలం వినియోగంపైనే ఆధారపడి ఉంది. కానీ, దేశంలో టాప్ 10 శాతం మంది మాత్రమే ఆర్థిక వృద్ధి, వినియోగంలో భాగస్వాములవుతుండగా మిగతా 90 శాతం మంది రోజు వారీ అవసరాలను సైతం తీర్చుకోలేని స్థితిలో ఉన్నారు' అని వివరించారు. మధ్యలో ఉన్న 50 శాతం మంది పన్ను చెల్లింపుదారులు గత పదేళ్లుగా వేతనాల్లో పెరుగుదలకు నోచుకోక ఇబ్బందుల్లో పడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో వేతనాల్లో తిరోగమనమే కనిపిస్తోంది. కొందరి వద్దే సంపద పోగుపడుతోంది. మీ ప్రభుత్వ విధానాల వద్ద ఆదాయం సమాజంలోని అందరికీ పంపిణీ కావడం లేదు'అని ఖర్గే విమర్శించారు.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్‌కు సంబంధించిన స్టడీమెటీరియల్, సిలబస్, గైడెన్స్, ప్రీవియస్ పేపర్స్, మోడల్ పేపర్స్ మొదలైన వాటి కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీకు కావాల్సిన సమాచారం తెలుసుకోండి.

రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

భారత రాజ్యాంగ రచన- రాజ్యాంగ పరిషత్

రాజ్యాంగ రచనా పద్ధతులు

సాధారణంగా రాజ్యాంగాన్ని రూపొందించడానికి రెండు పద్ధతులు పాటిస్తారు. రాజ్యాంగాన్ని ఆ దేశ పార్లమెంటు రూపొందించడం ఒకటి కాగా, రాజ్యాంగ రచనకు ప్రత్యేక పరిషత్ లేదా సంస్థను ఏర్పాటు చేసి తద్వారా రాజ్యాంగాన్ని రచించడం రెండోది.

ప్రపంచంలో తొలిసారిగా రాజ్యాంగ రచనకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించిన దేశం అమెరికా. 1787లో ఫిలడెల్ఫియా సమావేశంలో రాజ్యాంగ రచనకు పూనుకున్నారు. 1789లో ఫ్రాన్స్‌లో 'కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ'ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని రచించారు.

భారత రాజ్యాంగ రచన

భారతీయ ప్రజాప్రతినిధులతో కూడిన రాజ్యాంగ పరిషత్ అనే భావన స్వాతంత్ర్యోద్యమంలో అంతర్గతంగా ఉన్న ముఖ్య డిమాండ్. భారత జాతీయ కాంగ్రెస్ తొలిసారిగా 1918 డిసెంబర్‌లో ఢిల్లీలో జరిగిన సమావేశంలో స్వయం నిర్ణయాధికారం అనే భావనతో ఒక తీర్మానం చేసింది. ఇదే విషయాన్ని 1922 జనవరి 5న యంగ్ ఇండియా పత్రికలో స్వరాజ్యం అనేది బ్రిటిషర్లు ఇచ్చే ఉచిత కానుక కాదని, అది భారత ప్రజల స్వయం వ్యక్తీకరణగా మహాత్మాగాంధీ పేర్కొన్నారు.

1927 మే 17న బాంబే సమావేశంలో మోతీలాల్ నెహ్రూ రాజ్యాంగ రచన ఆవశ్యకత గురించి ప్రస్తావించారు. అందులో భాగంగా అఖిలపక్ష కమిటీ 1928 మే 19న మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన 9 మంది సభ్యులతో ఒక ఉపసంఘాన్ని రాజ్యాంగ రచనకు నియమించింది. ఈ కమిటీ ఇచ్చిన నివేదికను 'నెహ్రూ రిపోర్ట్' అంటారు. ఇది భారతీయులు సొంతంగా రాజ్యాంగ రచనకు చేసిన తొలి ప్రయత్నం. ఎం.ఎన్.రాయ్ 1934లోనే రాజ్యాంగ పరిషత్ అనే భావనను మొదటిసారిగా ప్రకటించారు. 1935లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీపరంగా తొలిసారి రాజ్యాంగ పరిషత్ ఏర్పాటును డిమాండ్ చేసింది. 1942లో క్రిప్స్ రాయబారం రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. 1946లో కేబినెట్ కమిటీ రాయబార సిఫారసుల మేరకు రాజ్యాంగ పరిషత్ ఏర్పాటైంది.

రాజ్యాంగ పరిషత్ నిర్మాణం

కేబినెట్ కమిటీ రాయబార సిఫారసుల మేరకు రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంఖ్య, ఎన్నిక విధానం, ఇతర ప్రక్రియలను నిర్ణయించారు. 1946 జూలై, ఆగస్టులో రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికలు జరిగాయి.

- ప్రతి ప్రావిన్స్ నుంచి సుమారు 10 లక్షల జనాభాకు ఒక సభ్యుడి చొప్పున ప్రాతినిధ్యం వహించారు.
- బ్రిటిష్ పాలిత ప్రాంతాల్లో మహమ్మదీయులు, సిక్కులు, జనరల్ కేటగిరీలకు దామాషా ప్రకారం సీట్లు కేటాయించారు.
- రాజ్యాంగ పరిషత్‌లోని మొత్తం సభ్యుల సంఖ్య 389. ఇందులో 292 మంది బ్రిటిష్ ఇండియా నుంచి ఎన్నికయ్యారు. వీరిని బ్రిటిష్‌పాలిత ప్రాంతాలు లేదా గవర్నర్ ప్రావిన్స్‌లనుంచి ఎన్నికైన శాసనసభ్యులు నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఎన్నుకున్నారు. నాడు మొత్తం 11 ప్రావిన్స్‌లు ఉండేవి. అవి మద్రాసు, బొంబాయి, యునైటెడ్ ప్రావిన్స్, బిహార్, సెంట్రల్ ప్రావిన్స్, ఒరిస్సా, పంజాబ్, నార్త్‌వెస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్స్, సింధ్, బెంగాల్, అస్సాం.
- 93 మంది ప్రతినిధులు స్వదేశీ సంస్థానాల నుంచి నామినేట్ అయ్యారు. నలుగురు సభ్యులను చీఫ్ కమిషనర్ ప్రాంతాలైన ఢిల్లీ, అజ్మీర్, మేవార్, కూర్గ్, బ్రిటిష్ బెలూచిస్తాన్ నుంచి తీసుకున్నారు.

రాజ్యాంగ పరిషత్ ఎన్నికల్లో జాతీయ కాంగ్రెస్ 208 స్థానాలు, ముస్లిం లీగ్ 73 స్థానాలు, యూనియనిస్ట్ ఒక స్థానం సాధించాయి.

మతాలు, సామాజిక వర్గాల వారీగా సభ్యుల సంఖ్య

హిందువులు-160, క్రిస్టియన్లు -7,
సిక్కులు-5, ఆంగ్లో ఇండియన్లు-3,
దళితులు-33, మహిళలు-15,
పార్శీలు-3, ముస్లింలు-3.


ప్రత్యేక పాకిస్తాన్ డిమాండ్‌తో ముస్లిం లీగ్ రాజ్యాంగ పరిషత్ నుంచి నిష్క్రమించింది. తర్వాత దేశవిభజన జరగడంతో రాజ్యాంగ పరిషత్‌లో సభ్యుల సంఖ్య 299కి తగ్గింది. ఇందులో బ్రిటిష్ పాలిత ప్రాంతాల నుంచి 229 మంది ఎన్నికైన సభ్యులు, స్వదేశీ సంస్థానాల నుంచి 70 మంది సభ్యులు కలిపి రాజ్యాంగ సభలో స్థానాలను 299కి కుదించారు.

రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికైన వివిధ వర్గాల ప్రముఖులు

ముస్లింలు	మౌలానా అబుల్ కలాం ఆజాద్, సయ్యద్ సాదుల్లా
సిక్కులు	సర్దార్ బలదేవ్ సింగ్, హుకుంసింగ్
మైనారిటీలు	హెచ్.సి.ముఖర్జీ
యూరోపియన్లు	ఫ్రాంక్ ఆంథోని
అఖిల భారత షెడ్యూల్డ్ కులాలు	బి.ఆర్.అంబేద్కర్
కార్మిక వర్గాలు	బాబు జగ్జీవన్ రామ్
పార్శీలు	హెచ్.పి.మోడి
అఖిల భారత మహిళా సమాఖ్య	హన్సా మెహతా
హిందూ సభ	శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, ఎం.ఆర్.జయకర్

మహిళా సభ్యులు

దుర్గాబాయి దేశ్‌ముఖ్, రాజకుమారి అమృత్ కౌర్, విజయలక్ష్మీ పండిట్, సరోజినీ నాయుడు, హన్సా మెహతా, అమ్ముస్వామినాథన్, అన్‌మాస్కెర్నెనాథ్, బేగం అజీజ్ రసూల్, ద్రాక్షాయణి వేలాయుధన్, కమలా చౌదరి, లీలా రే, మాలతి చౌదరి,



పూర్ణిమా బెనర్జీ, రేణుక రే, సుచిత్రా కృపలానీ.

రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికైన తెలుగువారు

టంగుటూరి ప్రకాశం, నీలం సంజీవరెడ్డి, పట్టాభి సీతారామయ్య, దుర్గాబాయి దేశ్‌ముఖ్, కళా వెంకట్రావు, కల్లూరు సుబ్బారావు, మోటూరు సత్యనారాయణ, ఎన్జీ రంగా, వీసీ కేశవరావు, ఎం.తిరుమలరావు, బొబ్బిలి రాజా రామకృష్ణ రంగారావు.

రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశం

- రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశం 1946 డిసెంబర్ 9న ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో జరిగింది. తొలి సమావేశానికి 211(9 మంది మహిళా సభ్యులు సహా) మంది హాజరయ్యారు. ఈ సమావేశం డిసెంబర్ 12 వరకు కొనసాగింది.
- డిసెంబర్ 9న రాజ్యాంగ పరిషత్‌లో సీనియర్ సభ్యుడైన డాక్టర్ సచ్చిదానంద సిన్హాను తాత్కాలిక అధ్యక్షుడిగా(ఫ్రాన్స్‌లో ఈ పద్ధతి అమల్లో ఉంది), ఫ్రాంక్ ఆంథోనిని ఉపాధ్యక్షుడిగా నియమించారు. డిసెంబర్ 11న డాక్టర్ ఆర్.రాజేంద్రప్రసాద్‌ను రాజ్యాంగ పరిషత్ శాశ్వత అధ్యక్షుడిగా జె.బి.కృపలానీ ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హెచ్‌సీ ముఖర్జీని ఉపాధ్యక్షుడిగా పట్టాభి సీతారామయ్య ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తర్వాత వి.టి.కృష్ణమాచారిని కూడా రాజ్యాంగ పరిషత్ ఉపాధ్యక్షుడిగా నియమించారు.
- అంతర్జాతీయ న్యాయవాది బెనగల్ నరసింగరావును రాజ్యాంగ పరిషత్ ముఖ్య సలహాదారుగా నియమించారు. ఈయన బర్మా(మయన్మార్) రాజ్యాంగ రచనలో కూడా పాల్గొన్నారు.

ఆశయాల తీర్మానం

1946 డిసెంబర్ 13న జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాల తీర్మానాన్ని (Objectives Resolution) ప్రతిపాదించారు. ఈ ఆశయాల తీర్మానమే రాజ్యాంగ తత్వానికి, ఆదర్శాలకు, లక్ష్యాలకు మూలం. ఇది ప్రవేశికకు ప్రధాన ఆధారం. ఆశయాల తీర్మానాన్ని రాజ్యాంగ పరిషత్ 1947 జనవరి 22న ఏకగ్రీవంగా ఆమోదించింది.

రాజ్యాంగ పరిషత్ సమావేశాలు

ముసాయిదా కమిటీ రెండు డ్రాఫ్ట్‌లను తయారు చేసింది. రాజ్యాంగ ముసాయిదా 1948 ఫిబ్రవరి 21న ప్రచురితమైంది. రాజ్యాంగ ప్రతిపై 7,635 సవరణలు ప్రతిపాదించగా అందులో 2,473 చర్చకు వచ్చాయి. రాజ్యాంగ పరిషత్ ఈ ముసాయిదాను 115 రోజుల్లో పరిశీలించింది. ముసాయిదాను రాజ్యాంగ పరిషత్ 1949 నవంబర్ 26న ఆమోదించి చట్టంగా మార్చింది. రాజ్యాంగ రూపకల్పన కోసం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. మొత్తం 11 సమావేశాలు జరిగాయి.

భారత రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశం 1950 జనవరి 24న జరిగింది. ఆ రోజు సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య 284. ఈ సమావేశంలో నూతన రాజ్యాంగం ప్రకారం భారత గణతంత్ర ప్రథమ అధ్యక్షుడిగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్‌ను రాజ్యాంగ పరిషత్ ఎన్నుకుంది.

రాజ్యాంగ పరిషత్ కమిటీలు

రాజ్యాంగ పరిషత్‌లో వివిధ అంశాల పరిశీలనకు 22 కమిటీలను ఏర్పాటు చేశారు. ఇందులో 12 విషయ కమిటీలు, 10 ప్రక్రియ కమిటీలు. వీటికి అనుబంధంగా 7 ఉప కమిటీలు, 15 మైనర్ కమిటీలను కూడా నియమించారు. ఈ కమిటీల్లో అత్యంత ముఖ్యమైంది డ్రాఫ్టింగ్ (ముసాయిదా) కమిటీ. 1947 ఆగస్టు 29న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షతన ఆరుగురు సభ్యులతో ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారు.

రాజ్యాంగ పరిషత్ ముఖ్య కమిటీలు - అధ్యక్షులు

రాజ్యాంగ పరిషత్‌లో అతి ముఖ్యమైంది ముసాయిదా కమిటీ, అతిపెద్ద కమిటీ- సలహా కమిటీ.

ముసాయిదా కమిటీ: సభ్యుల సంఖ్య 6
చైర్మన్: బి.ఆర్.అంబేద్కర్.
సభ్యులు:

- ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
- అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
- డాక్టర్ కె.యం.మున్షి
- సయ్యద్ మహమ్మద్ సాదుల్లా
- ఎన్.మాధవరావు (అనారోగ్య కారణంగా బి.ఎల్.మిత్తల్ రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో సభ్యుడయ్యారు)
- టి.టి.కృష్ణమాచారి (డి.పి.ఖైతాన్ మరణంతో ఆయన స్థానంలో వచ్చారు.)

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. రాజ్యాంగ సదస్సులోని వివిధ కమిటీలు, వాటి అధ్యక్షులకు సంబంధించి ఈ కింది వాటిలో సరికానిది?
   ఎ) రూల్స్ కమిటీ - రాజేంద్రప్రసాద్
   బి) అడ్వయిజరీ కమిటీ - పటేల్
   సి) స్టీరింగ్ కమిటీ - జవహర్‌లాల్ నెహ్రూ
   డి) ప్రాథమిక హక్కుల ఉపసంఘం - జె.బి.కృపలాని
2. రాజ్యాంగ మౌలిక లక్షణం కానిది?
   ఎ) సమాఖ్య
   బి) లౌకికవాదం
   సి) న్యాయ సమీక్షాధికారం
   డి) న్యాయస్థాన క్రియాశీలత
3. భారత రాజ్యాంగ తొలి ముసాయిదా ఎప్పుడు తయారైంది?
   ఎ) అక్టోబర్ 1946 బి) అక్టోబర్ 1947
   సి) అక్టోబర్ 1948 డి) పైవేవీ కాదు
4. భారతదేశంలో రాజ్యాధికారానికి మూలం?
   ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
   సి) ప్రజలు డి) న్యాయ శాఖ
5. మౌలిక రాజ్యాంగంలోని ప్రకరణల సంఖ్య?
   ఎ) 395 బి) 315
   సి) 420 డి) 465

సమాధానాలు

1) సి; 2) డి; 3) సి; 4) సి; 5) ఎ.

కమిటీ పేరు	చైర్మన్
ముసాయిదా కమిటీ	డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
సలహా కమిటీ, హక్కుల కమిటీ, రాష్ట్రాల రాజ్యాంగాల కమిటీ	సర్దార్ వల్లభాయ్ పటేల్.
సారథ్య కమిటీ, జాతీయ పతాక తాత్కాలిక కమిటీ, ఫైనాన్స్ అండ్ స్టాఫ్ కమిటీ, రూల్స్ కమిటీ	రాజేంద్ర ప్రసాద్
కేంద్ర అధికారాల కమిటీ	జవహర్‌లాల్ నెహ్రూ
కేంద్ర రాజ్యాంగ కమిటీ, రాష్ట్రాల సంప్రదింపుల కమిటీ సుప్రీంకోర్టుపై తాత్కాలిక కమిటీ	వరదాచార్య
హౌస్ కమిటీ, చీఫ్ కమిషనర్స్ ప్రావిన్స్‌ల కమిటీ	భోగరాజు పట్టాభి సీతారామయ్య
రాజ్యాంగ పరిషత్ విధుల కమిటీ	జి.వి.మౌలాంకర్
సభా వ్యవహారాల కమిటీ	కె.యం.మున్షి
రాజ్యాంగ ముసాయిదా ప్రత్యేక కమిటీ, క్రెడెన్షియల్ కమిటీ	అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
భాషా కమిటీ	మోటూరి సత్యనారాయణ

జనరల్ నాలెడ్జ్ ఫర్ గ్రూప్స్

బ్రిటిష్ పాలనా కాలంలో ప్రధాన చట్టాలు

చట్టం	గవర్నర్ జనరల్	సం॥	అంశం
రెగ్యులేటింగ్ యాక్ట్	వారన్ హేస్టింగ్స్	1773	బెంగాల్ గవర్నర్.. గవర్నర్ జనరల్‌గా మార్పు. కలకత్తా అధీనంలోకి బొంబాయి, మద్రాసు ప్రెసిడెన్సీలు. కలకత్తాలో సుప్రీంకోర్టు స్థాపన.
1781 చట్టం	వారన్ హేస్టింగ్స్	1781	గవర్నర్ జనరల్ కౌన్సిల్, సుప్రీంకోర్టుల న్యాయాధికారాల నిర్ధారణ.
పిట్స్ ఇండియా యాక్ట్	వారన్ హేస్టింగ్స్	1784	గవర్నర్ జనరల్ కౌన్సిల్ సభ్యుల సంఖ్యను నాలుగు నుంచి మూడుకు తగ్గింపు. బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఏర్పాటు.

రసాయనాల రాజు అని దేన్ని అంటారు?

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

భౌతిక రసాయన శాస్త్రం

ఫాస్ఫరస్, సల్ఫర్, దాని సమ్మేళనాలు: సాధారణ ఉప్పు, దాని ఉత్పన్నాలు

- **సల్ఫర్ ధాతువులు:** కాపర్ పైరటీస్- CuS, ఐరన్ పైరటీస్ - FeS, గెలీనా PbS, సిన్నబార్ - HgS, జింక్ బ్లెండ్ ZnS
- భూగర్భ ఉపరితలంలో లభించే ధాతువుల నుంచి సల్ఫర్‌ను సంగ్రహించే పద్ధతి సిసిలీ పద్ధతి.
- భూమి పొరల నుంచి సల్ఫర్‌ను సంగ్రహించే పద్ధతి ఫ్రాష్ పద్ధతి.
- సిసిలీ పద్ధతిలో ఉపయోగించే కొలిమి - కాల్కరోని
- సల్ఫర్ అణువు ఆకృతి - కిరీటం
- సల్ఫర్ పరివర్తన ఉష్ణోగ్రత 96°C
- ఫ్లవర్ ఆఫ్ సల్ఫర్ 444°C వద్ద ఏర్పడుతుంది.
- CaSను కాగిత పరిశ్రమలో విరంజనకారిగా ఉపయోగిస్తారు.
- **గన్‌పౌడర్ సంఘటనం:** సల్ఫర్ + బొగ్గుపొడి + KNO_3
- చర్మవ్యాధుల నివారణలో ఉపయోగించేది - HgS
- SO_2 వాయువు గాలి కంటే 2½ రెట్లు బరువైంది.
- ఫౌంటెన్ ప్రయోగం వల్ల SO_2 నీటిలో కరుగుతుందని, దానికి ఆమ్ల లక్షణం ఉంటుందని నిరూపించవచ్చు.
- SO_2 వాయువు విరంజన చర్యకు కారణం - **నవజాత హైడ్రోజన్ ఏర్పడటం**
- స్పర్శాపద్ధతిలో ఉపయోగించే ఉత్ప్రేరకం - V_2O_5
- నీలి కాపర్ సల్ఫేట్‌కు H_2SO_4ను కలిపినపుడు రంగును కోల్పోతుంది. ఈ ప్రక్రియను నిర్జలీకరణం అంటారు.
- సల్ఫ్యూరిక్ ఆమ్లాన్ని రసాయనాల రాజు అంటారు.
- సల్ఫ్యూరిక్ ఆమ్లాన్ని డిటర్జెంట్స్, పేలుడు పదార్థాల తయారీలో ఉపయోగిస్తారు. బ్యాటరీలను నిల్వచేయడానికి వాడుతారు.
- సల్ఫ్యూరిక్ ఆమ్లం Au, Pt వంటి లోహాలతో చర్య జరపదు.
- అగ్నిపర్వతాల నుంచి వెలువడే వాయువు H_2S
- H_2S తయారు చేయడానికి ఉపయోగించే పరికరం - **కిప్పు పరికరం**
- H_2S గాలి కంటే బరువైంది. ఆమ్ల లక్షణాన్ని కలిగి ఉంటుంది.
- లెడ్ ఎసిటేట్‌లో ముంచిన వడపోత కాగితాన్ని H_2S నల్లగా మారుస్తుంది.
- ఓలియంను నీటితో చర్య జరిపిస్తే H_2SO_4 ఏర్పడుతుంది.
- H_2S క్షయకరణ కారకంగా పనిచేస్తుంది.
- సల్ఫర్ రూపాంతరాల్లో అత్యంత స్థిరమైంది - **రాంబిక్ సల్ఫర్**
- $K_2Cr_2O_4$లో ముంచిన వడపోత కాగితాన్ని SO_2 వాయువు ఆకుపచ్చగా మారుస్తుంది.
- ఫాస్ఫోరైట్ ఫార్ములా $Ca_3(PO_4)_2$
- మెటా ఫాస్ఫారిక్ ఆమ్లం ఫార్ములా HPO_3
- ఫాస్ఫరస్ పరిశ్రమలో పనిచేసే శ్రామికులకు వచ్చే జబ్బు - **ఫాసిజా**
- భాస్వరాన్ని గాలిలో ఉంచితే నెమ్మదిగా మెరుస్తుంది. దీన్ని ఫాస్ఫారిజన్స్ అంటారు.
- ఎలుకలను చంపడానికి తెల్ల భాస్వరాన్ని ఉపయోగిస్తారు.
- ఫాస్ఫర్ బ్రాంజ్ మిశ్రమలోహం - Cu + Sn + P
- అగ్గిపుల్లలోని పదార్థాలు $KClO_3$, Sb_2S_3, బంక
- అగ్గిపెట్టె పక్కభాగంలోని పదార్థాలు - ఎర్రభాస్వరం, Sb_2, గాజుముక్కలు.
- ఫాస్ఫారిక్ ఆమ్లం ఒక త్రిక్షార ఆమ్లం.
- సూపర్ ఫాస్ఫేట్ ఆఫ్ లైమ్ ఒక ఫాస్ఫేటిక్ ఎరువు.
- గాఢ ఉప్పు ద్రావణంలోనికి HCl వాయువును పంపి శుద్ధమైన ఉప్పును పొందుతారు.
- ఉప్పునీటి ద్రావణాన్ని బ్రైన్ ద్రావణం అంటారు.
- సోడియం లోహం మెర్క్యూరీతో కలిసి సోడియం అమాల్గంను ఏర్పరుస్తుంది.
- క్లోరిన్.. ఆకుపచ్చ పసుపు రంగు ఉన్న వాయువు.
- తడిపిన పూలు క్లోరిన్ సమక్షంలో రంగును కోల్పోవడానికి కారణం నవజాత ఆక్సిజన్ ఏర్పడటం.
- బ్లీచింగ్ పౌడర్ ఫార్ములా $CaOCl_2$
- ఫాస్‌జీన్ ఫార్ములా - $COCl_2$; టియర్ గ్యాస్ - CCl_3NO_2; క్లోరోఫామ్ - $CHCl_3$;

మాదిరి ప్రశ్నలు

1. కిందివాటిలో సల్ఫర్ ధాతువు కానిది?
   ఎ) కాపర్ పైరటీస్ బి) హెమటైట్
   సి) గెలీనా డి) సిన్నబార్
2. సల్ఫర్ పరివర్తన ఉష్ణోగ్రత?
   ఎ) 106°C బి) 86°C
   సి) 90°C డి) 96°C
3. అత్యంత స్థిరత్వం ఉన్న సల్ఫర్ రూపాంతరం?
   ఎ) ప్లాస్టిక్ సల్ఫర్
   బి) మోనోక్లినిక్ సల్ఫర్
   సి) రాంబిక్ సల్ఫర్
   డి) ఫ్లవర్ ఆఫ్ సల్ఫర్
4. సిసిలీ పద్ధతిలో సల్ఫర్ ధాతువును ఉంచే కొలిమి పేరు?
   ఎ) బ్లాస్ట్ కొలిమి
   బి) షాఫ్ట్‌కొలిమి
   సి) కాల్కరోని కొలిమి
   డి) రివర్బరేటరీ
5. గన్ పౌడర్ అంటే?
   ఎ) ఫాస్ఫరస్, చార్‌కోల్, మెగ్నీషియం పౌడర్
   బి) సల్ఫర్, బొగ్గుపొడి, KNO_3 మిశ్రమం
   సి) Se, దీపాంగారం
   డి) బొగ్గుపొడి, NCl_3 ల మిశ్రమం
6. $2SO_2 + O_2 \xrightarrow{400-500°C} 2SO_3$ (స్పర్శాపద్ధతి) ఈ చర్యలో ఉత్ప్రేరకం?
   ఎ) Ni బి) Mo
   సి) Fe డి) V_2O_5
7. రసాయనాల రాజు అని దేన్ని అంటారు?
   ఎ) H_2SO_4 బి) H_2SO_3
   సి) $H_2S_2O_7$ డి) H_3PO_4
8. నీలి కాపర్ సల్ఫేట్‌కు సల్ఫ్యూరిక్ ఆమ్లాన్ని కలిపినపుడు రంగుని కోల్పోతుంది. ఈ ప్రక్రియను ఏమంటారు?
   ఎ) ఆక్సీకరణం బి) నిర్జలీకరణం
   సి) క్షయకరణం
   డి) ఫెర్మెంటేషన్
9. సల్ఫ్యూరిక్ ఆమ్లం ఏ లోహాలతో చర్య పొందదు?
   ఎ) Zn, Mg బి) Cu, Ca
   సి) Au, Pt డి) Ag, Sn
10. ఫెర్రస్ సల్ఫైడ్.. హైడ్రోక్లోరిక్ ఆమ్లంతో చర్య పొందినపుడు ఏర్పడే వాయువు?
    ఎ) SO_2 బి) SO_3
    సి) H_2S డి) NH_3
11. $K_2Cr_2O_7$ ద్రవంలో ముంచిన వడపోత కాగితాన్ని ఏ వాయువు దగ్గరకు తీసుకెళ్తే లేత ఆకుపచ్చ రంగుని పొందుతుంది?
    ఎ) H_2S బి) SO_2
    సి) N_2O డి) NO
12. చర్మవ్యాధుల నివారణకు ఉపయోగించేది?
    ఎ) ZnS బి) CaS
    సి) HgS డి) PbS
13. ఓలియంను నీటితో చర్య జరిపితే ఏర్పడే ఆమ్లం?
    ఎ) HNO_3 బి) H_2SO_4
    సి) H_2SO_3 డి) H_3PO_3
14. ఫాస్ఫరస్ మూలకం?
    ఎ) P_8 బి) P_4
    సి) P_6 డి) P_3
15. కిందివాటిలో నిర్జలీకరణి?
    ఎ) H_3PO_4 బి) $Ca_3(PO_4)_2$
    సి) P_2O_5 డి) Na_3PO_4
16. సూపర్ ఫాస్ఫేట్ ఆఫ్ లైమ్ ఒక?
    ఎ) నత్రజని ఎరువు
    బి) ఫాస్ఫాటిక్ ఎరువు
    సి) పొటాషియం ఎరువు
    డి) కాల్షియం ఎరువు
17. అగ్గిపుల్ల తలలో ఉండే రసాయనిక పదార్థాలు?
    ఎ) $KClO_3$, Sb_2S_3, బంక
    బి) KCl, $SbCl_3$, బంక
    సి) $NaCl$, Sb_2S_3, బంక
    డి) P_4, Sb_2S_3, గాజుముక్కలు
18. కాల్షియం ఫాస్ఫేట్ ——— ను కలిగి ఉంటుంది.
    ఎ) $CO_2(PO_2)_3$ బి) $CaHPO_2$
    సి) $Ca_3(PO_4)_2$ డి) $Ca(H_2PO_4)_2$
19. P_2O_5 ను చల్లని నీటిలో కరిగించినపుడు ఏర్పడేది?
    ఎ) H_3PO_4 బి) HPO_3
    సి) PH_3 డి) PH_3, H_3PO_4
20. ఫాస్ఫర్ బ్రాంజ్ అనే మిశ్రమలోహం సంఘటనం?
    ఎ) Cu + Sn + P
    బి) Cu + Zn + P
    సి) Cu + Sn
    డి) Cu + Mg + S
21. తెల్ల ఫాస్ఫరస్‌ను దేనిలో నిల్వ ఉంచుతారు?
    ఎ) Cs_2 బి) కిరోసిన్
    సి) నీరు డి) CCl_4
22. చీకటిలో భాస్వరాన్ని గాలిలో ఉంచితే నెమ్మదిగా మండి మెరుస్తుంది. దీన్ని ఏమంటారు?
    ఎ) ప్రతిదీప్తి బి) రసాయనశక్తి
    సి) ఫాస్ఫారిజన్స్ డి) జీవదీప్తి
23. కిందివాటిలో ఏది ఫాస్ఫారికామ్ల లవణం కాదు?
    ఎ) NaH_2PO_4 బి) Na_2HPO_4
    సి) Na_3PO_4 డి) H_3PO_4
24. కిందివాటిలో దేన్ని ఎలుకల మందుగా ఉపయోగిస్తారు?
    ఎ) కాల్షియం ఫాస్ఫైడ్
    బి) జింక్ ఫాస్ఫైడ్
    సి) మెగ్నీషియం ఫాస్ఫైడ్
    డి) ఫాస్ఫీన్
25. సముద్ర నీటిలో ఉప్పుశాతం?
    ఎ) 3.2% బి) 2.8%
    సి) 4.6% డి) 5.2%
26. క్లోరిన్ వాయువు రంగు
    ఎ) ఎరుపు బి) నీలం
    సి) ఆకుపచ్చ-పసుపు
    డి) నలుపు
27. నీటిలో హైడ్రోజన్ క్లోరైడ్ స్వభావం?
    ఎ) క్షారం బి) ఆమ్లం
    సి) తటస్థ డి) ద్వంద్వ
28. టియర్ గ్యాస్ ఫార్ములా
    ఎ) $COCl_2$ బి) $CaOCl_2$
    సి) CCl_3NO_2 డి) $CaSO_4$
29. $CHCl_3$ను ఏమంటారు?
    ఎ) బ్లీచింగ్ పౌడర్
    బి) ఫాస్‌జీన్
    సి) క్లోరోఫాం
    డి) అమాల్గం
30. బ్రైన్ ద్రావణం అంటే?
    ఎ) ఉప్పు+ నీరు
    బి) చక్కెర+ నీరు
    సి) యూరియా+ నీరు
    డి) గ్లూకోజ్ + నీరు

సమాధానాలు

1) బి; 2) డి; 3) సి; 4) సి; 5) బి; 6) డి; 7) ఎ; 8) బి; 9) సి; 10) సి; 11) బి; 12) సి; 13) బి; 14) బి; 15) సి; 16) బి; 17) ఎ; 18) సి; 19) బి; 20) ఎ; 21) సి; 22) సి; 23) డి; 24) బి; 25) బి; 26) సి; 27) బి; 28) సి; 29) సి; 30) ఎ.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. సల్ఫ్యూరిక్ ఆమ్లంలోని మూలకాలు (DSC-1996)
   ఎ) నత్రజని, సల్ఫర్, ఆక్సిజన్
   బి) హైడ్రోజన్, సల్ఫర్, ఆక్సిజన్
   సి) సల్ఫర్, ఆక్సిజన్
   డి) ఫాస్ఫరస్, సల్ఫర్, హైడ్రోజన్
2. వాసనలేని ఆమ్లానికి ఉదాహరణ (DSC-2001)
   ఎ) HNO_3 బి) H_3PO_4
   సి) HCl డి) H_2SO_4
3. రంగులేని, చిక్కటి నూనె వంటి ఆమ్లం? (DSC-2002)
   ఎ) H_2SO_4 బి) H_3PO_4
   సి) HNO_3 డి) HCl
4. ఫాస్ఫారిక్ ఆమ్ల సంకేతం (DSC-2003)
   ఎ) H_3PO_4 బి) H_2SO_4
   సి) HNO_3
   డి) CH_3COOH
5. జడవాయువు కాని దానికి ఉదాహరణ (DSC-2000)
   ఎ) క్లోరిన్ బి) హీలియం
   సి) నియాన్ డి) ఆర్గాన్

సమాధానాలు

1) బి; 2) డి; 3) ఎ; 4) ఎ; 5) ఎ;



కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

తెలంగాణ ప్రాంతంలో రైతు ఉద్యమ నిర్మాత

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

తెలంగాణ వైతాళికులు

ఆరుట్ల రామచంద్రారెడ్డి

భువనగిరి ప్రాంతంలో తెలంగాణ సాయుధ పోరాటం, గెరిల్లా పోరాటాల్లో ఆరుట్ల రామచంద్రారెడ్డి ప్రముఖపాత్ర వహించారు. ఈయన విద్యార్థి దశలోనే 1930 నాటికి రాజకీయాల్లో ప్రవేశించారు. 1948–1952 మధ్య కాలంలో వివిధ జైళ్లలో దారుణ నిర్బంధాలను అనుభవించారు. అనేక చిత్రహింసలకు గురయ్యారు. స్వాతంత్ర్యానంతరం మెదక్ జిల్లా రామాయంపేట నియోజకవర్గం నుంచి 1952, 1957, 1962లలో శాసనసభకు ఎన్నికయ్యారు. కమ్యూనిస్టు అగ్రనాయకులుగా కొనసాగారు. ప్రజాసేవలో ఆయనకు సహధర్మచారిణి కమలాదేవి కూడా సహకరించారు.

బాల్యం - విద్యార్థి దశ

రామచంద్రారెడ్డి 1909లో నల్లగొండ జిల్లాలోని భువనగిరి తాలూకా కొలనుపాకలో జన్మించారు. గ్రామంలో ఒకే ఉపాధ్యాయుడు ఉండే జాగీరు పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు. 1926లో భువనగిరిలో మాధ్యమిక పాఠశాలలో ఫస్టు, సెకండ్ ఫారం, 1928లో హైదరాబాద్ గోషామహల్ మిడిల్ స్కూల్లో థర్డ్ ఫారం పూర్తి చేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని రెడ్డి బాలుర వసతి గృహంలో చేరి, నాంపల్లి హైస్కూల్‌లో 1930లో మెట్రిక్యులేషన్ మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

జాతీయోద్యమ ప్రభావం

1930 ఏప్రిల్‌లో గాంధీజీ దండి సత్యాగ్రహం ప్రారంభించారు. దేశమంతటా జాతీయ ఉద్యమం వాయువేగంతో విస్తరించింది. విప్లవ వీరులైన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ఉరికంబాలకు ఎక్కి ప్రాణత్యాగం చేశారు. తెలంగాణ ప్రాంతం నుంచి కామ్రేడ్లు.. రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి కాకినాడ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. బ్రిటిషర్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నాడు స్వదేశీ లీగ్ పేరుతో హైదరాబాద్‌లోని వికాజీ హోటల్ (అబిదాషాపు) ఆవరణలో బహిరంగ సభలు నిర్వహించేవారు. ఈ జాతీయోద్యమ ప్రభావం రామచంద్రారెడ్డిపై పడింది.

కొత్వాల్ రాజా వెంకట్రామారెడ్డి హైదరాబాద్‌లో 'రెడ్డి బాలుర వసతి గృహం' స్థాపించి, ఎంతో అభివృద్ధి చేశారు. ఈయన సహకారంతో రామచంద్రారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు 'బాలికల వసతి గృహం' ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో ఇదే మొట్టమొదటి బాలికల వసతి గృహం.

ఆంధ్ర మహాసభలు

1931–32లో ఆరుట్ల రామచంద్రారెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చేరిన కాలంలోనే ఆర్య సమాజం, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, ఆంధ్ర మహాసభ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1930లో మెదక్ జిల్లా జోగిపేటలో సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షతన ప్రథమాంధ్ర మహాసభ నిర్వహించారు. రావి నారాయణ రెడ్డి నాయకత్వంలో సైకిల్ యాత్రా దళంలో వలంటీరుగా పాల్గొని ఆరుట్ల రామచంద్రారెడ్డి ఈ సభకు హాజరయ్యారు. ఆ తర్వాత 1944లో రావి నారాయణ రెడ్డి అధ్యక్షతన భువనగిరిలో 11వ ఆంధ్ర మహాసభ జరిగింది. దీనికి రామచంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించి సభను విజయవంతం చేశారు. ఆంధ్ర మహాసభ మితవాద నాయకులైన కొండా వెంకట రంగారెడ్డి, మందుముల నర్సింగరావు భువనగిరి మహాసభను బహిష్కరించారు. తమదే నిజమైన ఆంధ్ర మహాసభగా పేర్కొంటూ 1945లో వీరు పోటీగా మడికొండలో మరో ఆంధ్ర మహాసభ నిర్వహించారు. 1945లో రావి నారాయణ రెడ్డి అధ్యక్షతన ఖమ్మంలో 12వ ఆంధ్ర మహాసభ జరిగింది. పాలకుర్తి కుట్ర కేసులో ఏడాది పాటు హైదరాబాద్ సెంట్రల్ జైల్లో నిర్బంధంలో ఉండటం వల్ల రామచంద్రారెడ్డి ఈ సభకు హాజరు కాలేకపోయారు. ఈ సమావేశంలో వెట్టిచాకిరీ రద్దు, రైతులు, హైదరాబాద్ సంస్థానంలో ప్రజారాజ్య స్థాపనకు సంబంధించిన తీర్మానాలు చేశారు. 1946లో నిజాం నవాబు ఆంధ్ర మహాసభలపై నిషేధం విధించాడు. మితవాద నాయకులు జమలాపురం కేశవరావు అధ్యక్షతన 1946లో కందిలో ఆంధ్ర మహాసభ నిర్వహించారు. ఇదే సంవత్సరం హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌పై నిజాం నిషేధం ఎత్తేశాడు. తర్వాత మితవాదుల ఆంధ్ర మహాసభ కాంగ్రెస్ పార్టీలో విలీనమైంది.

నవయువకులైన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, డాక్టర్ రాజబహద్దూర్ గౌర్, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, సర్వదేవభట్ల రామనాథం, పెరవెళ్లి వెంకటరమణ ఆంధ్ర మహాసభ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. వీరు తమ ఉపన్యాసాల ద్వారా తెలంగాణ ప్రజానీకాన్ని ప్రజా పోరాటాల దిశగా సమీకరించారు. ఆంధ్ర మహాసభలో అతివాద భావాలతో పనిచేస్తున్న యువకులంతా మితవాద నాయకత్వాన్ని దీని నుంచి దూరం చేయాలనే ఉద్దేశంతో 1941లో నల్లగొండ జిల్లా చిలుకూరు (హుజూర్ నగర్)లో రావి నారాయణ రెడ్డి అధ్యక్షతన 8వ ఆంధ్ర మహాసభ నిర్వహించారు. ఇది పూర్తిగా రాజకీయ స్వరూపాన్ని సంతరించుకుంది. బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనే ఆంధ్ర మహాసభ ఆశయంగా సమావేశ వేదిక నుంచి ప్రకటించారు. చిలుకూరు సభలోనే ఆంధ్రమహాసభ అతివాదులు, మితవాదులుగా చీలిపోయింది.



హరిజనులు - దేవాలయ ప్రవేశ హక్కులు

అస్పృశ్యతా నివారణపై ఆంధ్ర మహాసభ వేదికల నుంచి తీర్మానాలు చేశారు. కొన్ని మహాసభల్లో సహపంక్తి భోజనాలు చేసేవారు. ఆ రోజుల్లో హరిజనులకు దేవాలయ ప్రవేశం ఉండేది కాదు. మూడో ఆంధ్ర మహాసభ పులిజాల వెంకట రంగారావు అధ్యక్షతన 1934లో ఖమ్మంలో నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న ప్రతినిధుల్లో కొందరు సనాతన ధర్మ పారాయణులు ప్రత్యేక వంటలు చేయించుకొని, మడిబట్టలు ధరించి భోజనాలు చేశారు.

ఆరుట్ల రామచంద్రారెడ్డి హరిజనులతో యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రవేశం చేయించారు. భువనగిరి తాలూకాలోని పాముకుంట, జాల, కుర్రారం, నమిలె, బేగంపేట, రాజాపేట, నర్సాపురం, రేణుకుంట మొదలైన సుమారు 35 గ్రామాలకు చెందిన 400 మంది హరిజనులను సమీకరించి దీన్ని నిర్వహించారు. కుర్రారం రంగారెడ్డి ఈ విషయంలో రామచంద్రారెడ్డికి విశేషంగా సహకరించారు. ఈ హరిజన సమూహాన్ని చూసి దేవాలయ పూజారులు ఎలాంటి అభ్యంతరం తెలపకుండా వారందరికీ తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు.

నిజాం కుటిల పన్నాగం

హైదరాబాద్ సంస్థానంలో నూటికి 90 మంది హిందూ మతానికి, 10 మంది ముస్లిం మతానికి చెందినవారు. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల్లో వరసగా ఆంధ్ర మహాసభ, మహారాష్ట్ర పరిషత్తు, కర్ణాటక పరిషత్తు.. ప్రాంతీయ మహాసభల కార్యకలాపాలు, ప్రజా పోరాటాలు నిర్వహించాయి. ఇదే సమయంలో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ తన నిరంకుశ ప్రభుత్వాన్ని శాశ్వతం చేయాలని భావించాడు. బహదూర్ యార్ జంగ్ ముస్లిం మతతత్వవాది, మంచివక్త. నిజాం ప్రభుత్వానికి ముప్పు ఏర్పడుతుందని గ్రహించి, దీన్ని కాపాడగలిగేది ముస్లిం మతస్థులేనని భావించాడు. ముస్లింలు అల్ప సంఖ్యాకులుగా ఉన్నందువల్ల మత మార్పిడి ద్వారా వారి సంఖ్య పెంచుకొని రాజ్యాన్ని రక్షించుకోవాలని బహదూర్ యార్ జంగ్ సమగ్ర పథకం వేశాడు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడిన కులాలకు చెందినవారిని, హరిజనులను ఇస్లాం మతంలోకి మార్చడానికి పూనుకున్నాడు. దొరలు, భూస్వాములకు చేస్తున్న వెట్టిచాకిరీ రద్దవుతుందని ప్రజలను మభ్యపెట్టాడు. దీంతో తీవ్ర యాతనలకు గురైన చాకలి, మంగలి, హరిజన తదితర పీడిత ప్రజలు ఇస్లాం మతంలోకి మారారు. జనగాం తాలూకాలో విసున్రూరు దేశ్‌ముఖ్ కటార్ రామచంద్రరావు; నరసింహారావు, పూనుకూరు రాఘవరావు లాంటి వెలమ దొరలు, పేరు మోసిన భూస్వాములు.. ముండ్రాయి, కటార్, రామాపురం, ముంచుప్పల, ధర్మాపురం, రామన్నగూడెం గ్రామాలపై ఏకచ్ఛత్ర పాలన సాగించేవారు. పథకం ప్రకారం బహదూర్ యార్ జంగ్ ముందుగా ఈ గ్రామాల్లోనే మతమార్పిడిని ఉధృతం చేశాడు.

మతమార్పిడులు ఊపందుకోవడంతో భూస్వాములు, దొరలు, దౌర్జన్యపరులంతా విసున్రూరు రామచంద్రారెడ్డి అధ్యక్షతన హిందూ సమితి పేరుతో దొరలతో కూడిన మత సంస్థను స్థాపించారు. హిందూమతం ఉనికి ప్రశ్నార్థకమైందని, మతాన్ని రక్షించే సాకుతో పాతకాలం నాటి బానిస విధానం, దోపిడీ, వెట్టి చాకిరీని యథాప్రకారం కొనసాగించుకోవచ్చనే దుష్ట తలంపుతో దీన్ని ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో ఆర్యసమాజం నిజాం ప్రభుత్వ విధానాలు, మత మార్పిడికి వ్యతిరేకంగా పోరాడింది. ఇస్లాం మతం స్వీకరించిన వారిని తిరిగి హిందూమతంలో చేర్చుకోవడానికి ఉద్యమం చేసింది. ఆర్య సమాజం నాయకులైన నరేందర్ జీ, శంకర్ రెడ్డి దీని కోసం విశేష కృషి చేశారు. 1944–45 సంవత్సరాల మధ్య జనగామ తాలూకాలో జమీందారీ వ్యతిరేక పోరాటం ఉధృతంగా జరిగింది. 1944లో ఆరుట్ల రామచంద్రారెడ్డిని తన స్వగ్రామం కొలనుపాక విడిచి ఎక్కడికీ వెళ్లకూడదని ప్రభుత్వం గృహనిర్బంధం విధించింది.

వేళ్లూనుకున్న వెట్టి చాకిరీ వ్యవస్థ..



తెలంగాణలోని ప్రతి గ్రామంలో దేశ్‌ముఖ్, దేశ్‌పాండే, బంజర్‌దార్, ఇనాందార్, ముఖ్తాదార్ తదితర అధికారులు ఆయా గ్రామ ప్రజానీకంపై పెత్తనం చెలాయించేవారు. వీరు ప్రజలపై విపరీతమైన దౌర్జన్యకాండ సాగించారు.

నిజాం నవాబు ప్రత్యక్ష పాలన కింద ఉండే గ్రామాలను 'ఖల్సాలు'గా పేర్కొనేవారు. సంస్థానాధీశులు, జాగీర్దార్ల పాలన కింద ఉండే గ్రామాలను ఖల్సేతర ప్రాంతాలుగా వ్యవహరించేవారు. సాధారణంగా గ్రామాల్లో చాకలి, మంగలి, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, తమ్మలి, హరిజన, బేగరి (గుర్రాల మాలీష్, పాకీ పని), మసుకూర్, నీరడి (నీరు తెచ్చేవారు) మొదలైన పన్నెండు కులాలవారు ఉండేవారు. పైన పేర్కొన్న రెండు రకాల గ్రామాలకు రెవెన్యూ, పోలీసు, అటవీ, మద్యపాన తదితర శాఖల అధికారులు వచ్చినప్పుడు ఈ కులాలకు చెందినవారు ఉచిత సేవ చేయాలి. ఈ పనులన్నింటినీ ఎలాంటి ప్రతిఫలం ఇవ్వకుండా నిర్బంధంగా చేయించుకునేవారు. అందువల్ల వీటిని 'వెట్టి పనులు' అంటారు.

వంతులవారీగా..

చిల్లర దుకాణాలు నిర్వహిస్తూ జీవనం సాగించే కోమట్లు.. గ్రామాలకు ప్రభుత్వ, జాగీరు ఉద్యోగులు వచ్చినప్పుడు ఆ అధికారులకు కావలసిన సన్నబియ్యం, మసాలా, నెయ్యి, నూనె, పప్పు, చింతపండు, పప్పు దినుసులు, సిగరెట్లు, బీడీలు, సబ్బులు మొదలైనవాటిని ఉచితంగా సరఫరా చేయాల్సి ఉండేది. అదేవిధంగా దొరలు ఈ ప్రభుత్వాధికారులకు వంతుల ప్రకారం విందు ఇచ్చేవారు. దీని కోసం మసుకూర్లతో గొర్రె మందల నుంచి బలవంతంగా గొర్రెలు, మేకలను పట్టి తెప్పించేవారు. హరిజనవాడల నుంచి వంతుల ప్రకారం కోళ్లను పట్టి తెచ్చేవారు. గౌడ కులస్థులు ఉచితంగా కల్లు సరఫరా చేసేవారు. ప్రభుత్వాధికారులకు ఎన్ని విన్నపాలు చేసుకున్నా ప్రయోజనం లేదని, తాము వెట్టి చాకిరీ చేయడానికే పుట్టామని, మా బతుకులింతేనని ప్రజలు నిరాశ, నిస్పృహలతో కుమిలిపోయేవారు. దొరల కోపతాపాలకు గురై శారీరకంగా, మానసికంగా చిత్రహింసలు ఎదుర్కొనేవారు. ఈవిధంగా తెలంగాణ ప్రజానీకం మధ్యయుగం నాటి బానిసత్వాన్ని చాలాకాలం పాటు అనుభవించింది.

గల్లా వసూళ్ల అక్రమాలు

నాటి నిజాం ప్రభుత్వం ప్రతి చిన్నా, పెద్ద రైతుల నుంచి నిర్బంధ లెవీ వసూలు చేసేది. పంట పండినా, ఎండినా ప్రజలు వీటిని కచ్చితంగా చెల్లించాల్సి వచ్చేది. ఆంధ్ర మహాసభల ఉద్యమం ఫలితంగా అతి చిన్న రైతులను లెవీ నుంచి మినహాయించి మిగిలినవారి నుంచి గ్రేడ్ పద్ధతిలో లెవీ వసూలు చేసేవారు. ప్రభుత్వం రైస్‌మిల్లర్లనే ఏజెంట్లుగా నియమించుకునేది. ఈ ఏజెంట్లు ధాన్యం తూకం, డబ్బు చెల్లింపుల్లో అనేక అక్రమాలు చేసి ప్రజలను మోసగించేవారు.

The program in Bangalore was held in..

MODEL QUESTIONS

BANK EXAMS REASONING

Directions (Q.No.1-6): Study the given information carefully to answer the given questions.

Seven people - A, B, C, D, E, F and G - are sitting in a straight line with equal distance between each other, but not necessarily in the same order. Some of them are facing north and some are facing south.

Only two people are sitting to the left of G. Only two people sit between G and B. A sits second to the left of B. The immediate neighbors of A face opposite directions (ie if one of the neighbors faces south then the other faces north and vice versa). Only one person sits between A and C. F sits third to the left of C. D is not an immediate neighbor of B. Both the immediate neighbors of C face the same direction (i.e. if one neighbor faces south then the other neighbour also faces south and if one neighbor faces north than the other neighbor also faces north). A faces the same direction as C. E faces north. B sits on the immediate left of E.



1. Who among the following sits exactly between G and the one who is sitting on the immediate left of B?
   1) A 2) C
   3) Other than those given as options
   4) E 5) F
2. Who among the following sits exactly in the middle of the line?
   1) D 2) A 3) F
   4) E 5) C
3. Which of the following statements is TRUE as per the given information?
   1) D faces south
   2) G sits third to the left of B.
   3) None of the given options are true
   4) D sits exactly between C and A
   5) F sits in the immediate right of A
4. Which of the following pairs represents the people sitting at the two extreme ends of the line?
   1) BC
   2) Other than those given as options
   3) EF 4) DB 5) DE
5. Who among the following sits second to the right of D?
   1) F 2) G 3) B
   4) Other than those given as options
   5) A
6. Which of the following pairs represents the immediate neighbors of B?
   1) EF 2) BA 3) AC
   4) EG 5) GF

Directions (Q.No.7-12): Study the given information carefully and answer the given questions.

Seven Personality Development Sessions are conducted in seven different cities of India - Chennai, Bangalore, Nagpur, Mumbai, Delhi, Bhopal and Hyderabad - not necessarily in the same order during the first seven months of the year (starting in January and ending in July). Each program was held only in one city during a month. There are exactly four programs held in four cities between the Hyderabad program and the Nagpur program. The Hyderabad program was not held in June. Only one program was held between the Hyderabad program and the Chennai program. The Mumbai program was held immediately after the Hyderabad program. The Delhi program was held immediately before the Bhopal program. The Bhopal program was not held in May.

7. How many programs were held between the Mumbai program and the Delhi program?
   1) One 2) Two 3) Three
   4) None 5) More than three
8. Which of the following statements is true according to the given sequence?
   1) Mumbai program was held in July
   2) Delhi program was held in April
   3) Nagpur program was held before May
   4) Hyderabad program was held in January
   5) None is true
9. Four of the following five are alike in a certain way based on the given sequence and hence form a group. Which does not belong to the group?
   1) January - Hyderabad
   2) March - Chennai
   3) June - Nagpur
   4) May - Bhopal
   5) February - Chennai
10. During March, the program was held in which of the following cities?
    1) Chennai 2) Hyderabad
    3) Mumbai 4) Nagpur
    5) None of these
11. The program in Bangalore was held in which of the following months?
    1) July 2) May
    3) February 4) March
    5) January
12. How many programs were held between the Bangalore program and the Nagpur program?
    1) Four 2) Two 3) Three
    4) Five 5) One

Direction (Q.No.13-18): Study the following arrangement of symbols, letters and numbers to answer the questions given below it.

= β 1 H F 2 * K S 7 5 # $ P V 8 @
U E 6 Q G © 9 3 & T Y £ B % R
J + L M ÷ D A Δ 4 ≠ δ J

13. How many such symbols are there in the above arrangement which is immediately followed by a number and immediately preceded by a letter?
    1) One 2) Two 3) Three
    4) Four 5) Five
14. Which of the following is exactly in the middle of the thirteenth form the left end and the fifteenth from the right end in the above arrangement?
    1) P 2) 3) G
    4) Q 5) None of these
15. How many such symbols are there in the above arrangement each of which is either immediately followed by a number or immediately preceded by a letter?
    1) Seven 2) Eight 3) Nine
    4) Four 5) Five
16. Four of the following five are similar in relation to their positions in the above sequence and hence form group. Which one does not belong to that group?
    1) H7@ 2) *$6 3) 78©
    4) $E3 5) Y+4
17. Which of the following indicates the total number of symbols, letters and numbers respectively which get eliminated from the sequence when every second element of the sequence from your left is dropped from the sequence?
    1) 7, 8, 6 2) 6, 9, 7
    3) 7, 9, 6 4) 5, 9, 8
    5) None of these
18. Which of the following will be the twelfth to the left of the eighteenth letter/number/symbol from the left end?
    1) F 2) 2 3) *
    4) K 5) None of these

Directions (Q.No. 19- 23)Read the following questions carefully and choose the appropriate answer.

19. If it is possible to make a meaningful word with the 1st, 2nd, 5th, 6th, 8th and 9th letters of the word SIMULTANEOUS, which of the following will be first letter of that word? If only one such word can be formed, give 'D' as the answer. If only two such words can be formed, give 'P' as the answer. If three or more than three such words can be formed, give 'Z' as the answer, and if no such word can be formed, give 'X' as the answer.
    1) D 2) X 3) P
    4) Z 5) None of these
20. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
    1) Dolphin 2) Whale
    3) Bat 4) Tiger
    5) Lizard
21. If A and B interchange their places, C and D interchange their places, E and F interchange their places and so on, which letter will be in midway between the 20th letter from the left and the 12th letter from the left?
    1) L 2) M 3) N
    4) O 5) None of these
22. If the letters in the word OBVIATE are rearranged as they appear in the English alphabet, the position of how many letters will remain unchanged after the rearrangement?
    1) None 2) One 3) Two
    4) Three 5) More than One
23. If the letters of the word POWERFUL which are at the even numbered position in the English alphabet are picked on and arranged in alphabetical order from left and if they are now substituted by Z, Y, X and so on, beginning from left, which letter will get substituted by X?
    1) No letter will get substituted by X
    2) L 3) P 4) R
    5) None of these

Key with Solutions

(1 - 6):

↑	↓	↑	↓	↓	↑	↑
D	C	G	A	F	B	E

1) 1; **2)** 2; **3)** 2;
4) 5; **5)** 2; **6)** 1;

(7 - 12):

Month	City
January	Bangalore
February	Hyderabad
March	Mumbai
April	Chennai
May	Delhi
June	Bhopal
July	Nagpur

7) 1; **8)** 5; **9)** 5;
10) 3; **11)** 5; **12)** 4;

(13-18):

13) 2; G©9, AΔ4 **14)** 4; (Q)

15) 3;
Symbols followed by Number:
β1, ©9, Δ4
Symbols preceded by Letter:
G©, Y£, B%, J+, M÷, AΔ

16) 3;
Five elements are skipped between the first and the second element in the forward direction, and six elements are skipped between the second element and the third element in the forward direction. Third option is not matching.

17) 3;
Following are the symbols, letters and numbers eliminated.
Symbols:
β, #, ©, £, %, ÷, δ ...... (7)
Letters:
H, K, P, U, Q, T, J, L, A ...... (9)
Numbers:
2, 7, 8, 6, 3, 4 ......(6)

18) 2;
18th element from the left end is 'U'
12th element to the left of U is '2'
Quicker method:
18 – 12 = 6th from the left end which is '2'

19) 4;
TINSEL, LISTEN, SILENT,

20) 5;
All the remaining are mammals whereas lizard is a reptile.

21) 4;
Odd number position letter interchanges with the next even numbered position letter. Hence, 19th positioned letter 'S' interchanges with the 20th positioned letter 'T'.
And 11th positioned letter 'K' interchanges with the 12th positioned letter 'L'.
BADCFEHGJILKNMPORQTSV UXWZY
SO, middle letter between K and S is 'O'

22) 4;

O	B	V	I	A	T	E
A	B	E	I	O	T	V

There are three letters - B, I and T which remain unchanged after the rearrangement.

23) 3;
The value of each letter is given in the bracket.
P(16) O(15) W(23)
E(5) R(18) F(6)
U(21) L(12)
Even numbered position letters in the alphabetical order as follows:
F(6) L(12) P(16)
R(18)
F is substituted by Z, L is substituted by Y, P is substituted by X.